ఆంధ్రభవిష్యపర్వము

(పద్యప్రబంధము)

జమీందారు లగు

శ్రీ ముళ్లపూడి తిమ్మరాజుగారు

సమాదరణమున వెలసినది.

ఇది

ఆంధ్రవిశ్వకలాపరిషత్కలాశాలా విశ్రాంతులును,

శ్రీజమజ్జయపుర సంస్థానాధీశ్వర సాహిత్య సమ్రాట్

కలాప్రపూర్ణ డాక్టరు బిరుదాంచితు లగు

శ్రీ విక్రమ దేవవర్మ మహారాజా

సాహేబువారి గౌరవాస్థాన

పండితులు నయిన

బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు

నిర్మించినది.

ప్రకాశకుడు

షష్టిపూర్తి సన్మాన సంఘ కార్యదర్శి.

తణుకు రాయల ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.

1941

సర్వస్వామ్యములు కృతికర్తవి.

THE ANDHRA BOOK HOUSE
SULTAN BAZAR, HYDERABAD-DN.

నివేదన

శ్రీ ముళ్లపూడి తిమ్మరాజుగారు బహుశ్రుతులు. ఆగర్భ శ్రీమంతులు; నిరాడంబరులు, దివ్యజ్ఞానులు, విశేషించి కవితాభిలాషులు. కావుటంజేసియే అచ్చుఁగూటము నెలకొల్పినారు. నెలకొల్పునాఁడె నేను ఇట్లా శీర్వదించితిని.

“ముంగలి గోస్తనీనది కడ పూర్వవిలాసము నావహించు శు
భ్రాంగణ కావ్యహర్మ్యమునకయందు సుఖంబుగఁ గూరుచుండి స
ర్వాంగ సలక్షణంబులుగ వ్రాయు కవీశుల గ్రంథజాలముల్
పొంగుచు నచ్చుగూర్చి పెనుకపుంగొనురాయలయచ్చుఁగూటమా!
రాయలతోడనే తెలుఁగు రాజ్యము పోయెను దానితోడనే
పోయిరి సత్కవీశులను మూర్ఖజనావళిమాట చెల్లఁగా
నీయనటంచుఁ జాటుటకె నిల్చెను ‘రాయల’ యచ్చుఁగూటమా!
రాయల తిమ్మరాజు నినుఁ బ్రాభవము న్గనిపించి మించుమా!”

“ఈముద్రాక్షరశాల మీది అనఁగాఁగవులది. మహాకవుల గ్రంథములనుద్ధరించుటకే యిది నెలకొల్పఁబడినది. దీనఁ బ్రతిఫలాపేక్ష నాకు లేదు. అసలుకు మోసము లేకుండ దీనిని మీయిష్టమువచ్చినట్లు ఉపయోగించుకొనుఁడు. దీనిమూలమున భాషాసేవ, మానవసేవ జరుగునట్టులు చూడుఁడు. ఇంతే నావాంఛ. నామకరణము మీరేచేయుఁడు’ అన్నారు శ్రీ తిమ్మరాజుగారు శ్రీ నాదెళ్ల కృష్ణమూర్తిగారితోడను; నాతోడను. మేము నిర్భరానందము చెందినాము. వారి తండ్రిగారి పేరుతో ‘రాయల ముద్రాక్షరశాల’ అని నామకరణము చేసినాము. ఇంగ్లీషులో ‘రాయల్’ తెలుఁగులో ‘రాయల’ అయి చాలచక్కఁగా ఉన్నదన్నారు శ్రీ తిమ్మరాజుగారు. సరేయంత్రాలువచ్చినవి. పనిసాగినది. రెండు మూఁడేండ్లు కడచినవి. ‘పరిస్సు’ ఒక అనువు. ఉగలాగు టీకాని పైకిఁ దేలనీయదు.

అనుకొన్న పని నెఱవేఱలేదు. మా మొగముగాంచి శ్రీ తిమ్మరాజుగారు వారి మొగముచూచి మేము వెలవెల పాటుచెందవలసిన వారమైతిమి. ఇంతలోఁ గొంత వెలుఁగు చూపట్టినది. యజ్ఞమిల్లి వేంకటాచలము మేనేజరైనాఁడు. మాకు శిష్యుఁడు అయినింటబిడ్డ. ఆర్థిక విషయము లందాటితేటినవాఁడు. 'ఫరవా' లేదన్నాఁడు. క్రింద మీఁద పడ్డాఁడు. నిలఁద్రొక్కినాఁడు. ఇంతలో ఉపాధ్యాయ పండిత పరిషత్తు జరిగినది పెనుగొండలో; శ్రీ సూర్యనారాయణశాస్త్రిగారు భవిష్యపర్వము తెచ్చినారు. కవికులాలంకారునికి వినిపించినారు. చెంత నేనును ఉన్నాను. కవిత్వము మృదుమధురముగా ఉన్నది. 'వ్రతానాముత్తమంవ్రతమ్మ' న్నట్లుకాదు. వాఙ్మయోద్ధారకుఁడు శ్రీ జవ్వాది లక్ష్మయ గారు పుత్త్రిని వివాహ సందర్భములో విశ్వజిద్యాగము చేసినారు. ఇంకను వారిపై ఈభారము పెట్టుట తగదని తోఁచినది.

మా ముద్రాక్షరశాల ఆశయము తటాలున జ్ఞప్తికి వచ్చినది. మిత్త్రులు కృష్ణమూర్తిగారు నేను యోజించుకొన్నాము. శ్రీ తిమ్మ రాజుగారి చెవిని వేసినాము. "ఒక విశ్వకళాపరిషత్పండితుని గౌరవించి నామన్న యావదాంధ్రదేశమును గౌరవించినామన్నమాట కానిండు పుస్తకము తెప్పింపుఁడు" అన్నారు జమీందారుగారు. ఆయుష్మంతుఁడు వేంకటాచలమును బిల్చినారు సంగతి చెప్పినారు. ఇఁకఁ గావలసినదే మున్నది. మేమే కోరికతో ఈముద్రాక్షరశాల నెలకొల్పితిమో అది నెఱవేఱినది.

పిమ్మట శాస్త్రిగారు వచ్చినారు. నేను శాస్త్రిగారు కలిసి శ్రీ తిమ్మరాజుగారి దర్శనానికిఁ బొలములోనికి నెళ్లినాము. పగలు పండ్రెండు గంటలువేళ. కన్నులు పండువుగాఁ బెరిఁగియున్నది పసుపుఁ దోఁట. ఆతోఁటలుచుట్టును జక్కని చిక్కని కొబ్బరిమొక్కలు తోరణ గట్టియున్నవి. తూర్పుగాలి మందమందముగా వీచుచున్నది. ప్రశాంత

మగునమయము. కూలివాండ్రు కలుపు తీయుచున్నారు. కొబ్బరి మొక్క-నీడను గూర్చుండి 'కళ్యాణకల్పతరువు' అను వేదాంతపత్త్రిక చదువుకొనుచున్నారు శ్రీ తిమ్మరాజుగారు. మమ్ములను చూచుచునే లేచినారు. 'రండి దయచేయండి' అన్నారు. ముగ్గురము కూర్చుండినాము. “మన సమావేశము వసుమందోటలో జరిగినది. ఇది పరమేశ్వర విలాసము. శుభోదర్కము. [illegible] రాజుగారు చెప్పినారు సంగతి అంతయు పుస్తకము వచించండి” అన్నారు ఆదర పూర్వకముగా. పిమ్మట శాస్త్రిగారు, నేనును సెలవు తీసికొన్నాము. పుస్తకము వచ్చినది. అచ్చైనది.

నన్నయాదొట్టి యింతవరకు భవిష్యపర్వము తెలిగింపబడకుండ నెంమలలో ఉండిపోయినది. నాటికి నేడు శాస్త్రిగారికి మాట దక్కినది. భారతము అంతా తెలిగింపబడినది. ఆదికవి నన్నయ తణుకువాడని చాలమంది నిశ్చయము. తాత్పర్యముగా “నన్నయ భట్టుగారు యజనం బొనరించిన చోటు నిమ్మచెట్టున్నది. తణుకు తూర్పున” అను పట్టిపట్టి సరస్వతీ నాగనాధుల పృథుచరిత్రలోని పద్యపాదమును జూపుచున్నారు. ఇంకను 'క్రతు' అను నాటి గొందులు చూపుచున్నారు.

అయితే భారతారంభ భారతోపసంహారములు పూర్తి గావించిన యదృష్టము తణుకునకు లభించినది. గోదావరినది కావలి గొంజ్జిన రాజరాజనరేంద్రుడు, ఈవలి యున్నది శ్రీ తిమ్మరాజుగారు. ఈవల తణుకునందు నాగనశాసనుడు—ఆవల కడియమువాడు అభినవ నాగనశాసనుడు—నాగనశాసనుడు రాజరాజును ఆశీర్వదించినాడు-అభినవ నాగనశాసనుడు-తిమ్మరాజుగారును ఆశీర్వదించినారు. నలువురు ధన్యులు! పువ్వులలోని దారముగూడ మేమును ధన్యులము!

ఇతి శివమ్

తణుకు
18.8.41.

పండిత సత్యనారాయణ రాజు.

విజ్ఞప్తి

బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి షష్టిపూర్తి సంపుటము లాటింటిలో నొకటి యగుదీనినిగూర్చి యించుకమనవి.

ప్రాచీనార్వాచీనకవితాశైలులకలయికయై "సంగః కస్య హి న స్యాదేత మనసే మాధ్వీకమృద్వీకయోః" అన్నట్లు గుణగ్రహణపారీణుల హృదయమాకర్షింపఁదగిన యాంధ్రభవిష్యపర్వ మన్న యీపద్యప్రబంధమును దాము రచియింపఁబూనినకారణమును శ్రీ శాస్త్రిగారే గ్రంథావతారికలోఁ దెలిపియున్నారు. వారీగ్రంథము 119వ పుటలో నడుగునఁ దెలిపినదానినిబట్టి యిది 1919 లో సుమారు రెండాశ్వాసముల గ్రంథమైనపిదప నాఁగిపోయి మరల 1938 లోఁ బూర్తిగాంచినట్లు తెలియుచున్నది. ఆమధ్యకాల మిరువదిసంవత్సరములలో వారెన్నోకృతులు నిర్మించి ప్రకటించియు దీనిని బూరింపక యట్లే విడిచినందు కాలోచింపవలసినది లేదుగాని, యుత్తమపద్యప్రబంధములలో నొకటిగా గణింపఁదగినయిది నేఁటికైనను బ్రకటితమగుట యాంధ్రసారస్వతభాగ్యమే యని సంతోషింపవచ్చును.

షష్టిపూర్తి సమ్మానసంఘమువారు శ్రీ శాస్త్రిగారియముద్రిత గ్రంథముల ముద్రణమునకు భాషాభిమానుల ప్రోత్సాహ మభిలషించుచున్న సమయమునం దనఁగా 1940 డిసెంబరులో, ఉపాధ్యాయపండిత పరిషద్వార్షికసభలు పశ్చిమగోదావరిజిల్లా పెనుగొండలో జరిగినవి. అపుడు పరిషదుద్ధారకులైన శ్రీ [illegible] లక్ష్మయ్యనాయుఁడుగారి యింట శ్రీ శాస్త్రిగారుదీనిలోని కొన్ని భాగములు చదువఁగావిని ఇది శ్రీతిమ్మరాజుగారి సమాదరణమున ముద్రితమగుటభవ్యమని సంభావించి శ్రీపెన్మెచ్చ సత్యనారాయణరాజుగా రందుకుఁ దగినయేర్పాటు గావించిరి. ఉదార

హృదయులును వదాన్యులును సమాతృభాషాభిజ్ఞులు
రాజుగారు శ్రీ శాస్త్రిగారితో సంభాషించి యీగ్ర[illegible]
పద్యములు విని యానందించి "మనపరస్పరసంపర్కస[illegible]
పసుపుతోటలో జరిగినవి. ఇది యెంతయు శుభోదర్క[illegible]
నే నచ్చువేయించెద" నని సెల విచ్చి యాప్రతిజ్ఞ నిర[illegible]
పోషక ప్రశంసలో ప్రతిఫలించినసుగుణసంపద నలర[illegible]
రాజుగారికిని, వారిని ప్రోత్సహించిన గుణసముపా[illegible]
పురోన్నతపాఠశాలోపాధ్యాయులునైన కవిత్రాంగిశార[illegible]
సత్యనారాయణరాజుగారికిని, శ్రీనా వెఖ్ఖ కృష్ణమూర్తి[illegible]
ర్తి సమ్మానసంఘము పక్షమున కృతజ్ఞత [illegible] ర్వ[illegible]
రించుచున్నాను. మఱియు నీకృతి ముద్రణదోషములు
టింపవలె నని యెంత యత్నించినను, తుద కివి తప్పిన
పత్రమునఁజూపినవి గాక, థ-ధ, ర-ఱ, ట-ఠ, వర్ణములు [illegible]
మొదలుగా-ప్రథమ-అపరాధ-వంటివి ముద్రణ[illegible] యుం[illegible]
పాఠకులు సవరించు కొందురుగాక.

ఇట్లు

దివాకర్ల వెంకటావధాని, ఎం.

షష్టిపూర్తి సమ్మాన

కృతిపోషక ప్రశంస

శ్లో. శ్రీ ముళ్లపూడి కులర
త్నాకరరాకాసుధాకరం సుమతిమ్,
శ్రీ తిమ్మరాజ మనిశం
శ్రీమన్నారాయణః పాయాత్!

ఉ. కమ్మకులమ్మునందు నుతిఁ గాంచిన వేంకటకృష్ణుపౌత్త్రుఁడ
క్కమ్మకుఁ బెద్దబాపయకుఁ గాదిలి పుత్త్రుఁడు ధర్మతత్పర
త్వమ్మున వన్నెకెక్కినయుదారుఁడు వంశవివర్ధనుండునై
తిమ్మయ ముళ్లపూడికులదీపకుఁ డయ్యెను గోస్తనీతటిన్.

క. అతనికి నాశాలాంబా
సతియం దుదయించి సుజనసమ్మతుఁ డగుచున్
నుతి గను వేంకటరాయఁడ
ప్రతియూరను ముళ్లపూడిరాయుం డయ్యెన్.

సీ. ఆడినమాట కొక్కఁడుగైన దాఁటని
యట్టినిజాయతీ కాటపట్టు
తలఁచినకార్య మొక్కటిముక్కరంబైనఁ
గడముట్టఁ జూచెడుకార్యదీక్ష
పెండ్యాలసంశాఖిసమృద్ధి తదైశ్వర్య
వృద్ధి గావించినబుద్ధిగరిమ
బంధుమిత్త్రులు దైన్యపాలుగాకయుండ
సాహాయ్య మొనరించుసచ్చరిత్ర

గీ. అనఁగఁ జెలంగి పరధర్మమునకుఁ బోక
నిజకులోచితధర్మనిష్ఠ్రుఁ డగుచు
దేవభాషాపదిష్టింపు తిమ్మయార్య
రాయుఁ డలరారుఁ బెనుకొండపురంబునందు.

క. అతనికి సుగుణసుశీలాన్విత యక్కాయమ్మకును జనించెను వంశ
స్థితికరుఁడై సత్వగుణాంచితమతియై తిమ్మరాజు శ్రీమంతుండై.

ఉ. తోరపుభాగ్యభోగ్యములతోఁ దులఁదూఁగుచుఁ గర్వి గాక వి
ద్యారస మాన నాస గొని యాంధ్రము నాంగ్లము నభ్యసించి త
త్సార మెఱింగి తాత్త్వికవిచారణ సల్పుచుఁ దత్త్వ వేత్తలన్
గౌరవబుద్ధిఁగొల్చుగుణగణ్యుఁడు రాయుని తిమ్మరాజిలన్.

సీ. సర్వార్థసంపూర్ణసంసారసౌఖ్యసం
పన్నుఁడౌఁగాని లంపటుఁడు కాఁడు
గౌరవోద్యోగాధికారనిర్వాహప్ర
గల్భుఁడేగాని యక్రముఁడు కాఁడు
ధర్మమార్గప్రవర్తన మెచ్చుకొనుఁ గాని
కులమతభేదసక్తుండు కాఁడు
నిత్యసంతుష్టుఁడై నెగడునుగాని య
న్యాయార్జనార్థచింతనుఁడు కాఁడు

గీ. అనుచుఁ బొగడొందుచుండ సజ్జనహితుండు
భారతాదిమహాగ్రంథపాఠకుండు
భక్తివిజ్ఞానసాధనాభ్యాసరతుఁడు
ధీరగంభీరభావుండు తిమ్మరాజు.

చ. అతఁడు సమస్తధర్మపురుషార్థపదం బగుభారతంబునన్
శతతమపర్వమై నవరసం బగు శ్రీహరివంశవర్ణనాం
చితము భవిష్య మేఁ దెనుఁగుచేయుట మిత్రులవల్ల వించు నీ
కృతి వెలయించుకీర్తి గనె కృష్ణకథాశ్రవణప్రహృష్టుఁడై.

చ. మితహితభాషణంబు మెఱమెచ్చులయీవి పరోపకారశీ
లత పరమార్థదృష్టియుఁ జెలంగినయాతఁడు తిమ్మరాజు శ్రీ
పతికరుణాకటాక్షమునఁ బత్నియుఁ దానును బుత్త్రపౌత్త్రసం
తతియును సర్వసౌఖ్యములుఁ దామరతంపరగాఁ దలిర్చెడున్.

కృతిపోషకులు: శ్రీ ముళ్లపూడి తిమ్మరాజు గారు

జమీందారు, తణుకు.

విషయసూచిక.

—:o:—

పుట.

గ్రంథావతారిక.
జనమేజయ వంశము. 5
రాజసూయ ప్రసక్తి. 8
కలి ప్రభావము. 13
జనమేజయు నశ్వమేధము. 23
పుష్కరోదంతము. 27
పౌష్కరసర్గము. 38
బ్రహ్మయుగము. 42
వరాహప్రాదుర్భావము. 52
నరసింహప్రాదుర్భావము. 58
హిరణ్యకశిపు వధ. 63
బలిజైత్రయాత్ర. 71
ఇంద్రుని సమరోద్యోగము. 80
దేవాసురయుద్ధము 83
బలిచక్రవర్తి విజయము. 110
ఇంద్రాదులు బ్రహ్మపాలికేఁజనుట. 113
కశ్యపాదులు–నారాయణ స్తవము. 118
వామనావతారము. 121
వామనుని విశ్వరూపము. 131
బలి వామనుని స్తుతించుట. 132
రుక్మిణి కృష్ణుని బుత్త్రవరమడుగుట. 140
కృష్ణుఁడు యాదవులకు ద్వారక యొప్పగించుట. 143
కృష్ణుఁడు బదరికాశ్రమమేగుట. 146
నరనారాయణాశ్రమము–ఘంటాకర్ణుని వృత్తాంతము. 149
కృష్ణుఁడు కైలాసమున కేగుట. 162
హరుఁడు హరికి దర్శనమిచ్చుట. 165
శివుఁడాది విష్ణుతత్త్వమెఱిఁగించుట. 167
హరిహరైక్య ప్రశంస. 170

పుట.

పౌండ్రక గర్వము – నారదుఁడు నిరసించుట. 173
పౌండ్రకుఁడు ద్వారకపై దండెత్తుట. 178
యాదవ పౌండ్రక సేనల యుద్ధము. 180
కృష్ణుఁడు పౌండ్రకుని సంహరించుట. 186
ఏకలవ్యుఁడు పాఱిపోవుట. 189
కృష్ణుఁడు రుక్మిణ్యాదులఁజూచుట. 190
హంసడిభకుల జననాదికము. 192
వారు యతులను బాధించుట. 195
దుర్వాసుఁడు తమబాధ కృష్ణుని కెఱిఁగించుట. 202
కృష్ణుని ప్రతిజ్ఞ–యతిపూజ. 207
హంసడిభకులు బ్రహ్మదత్తుని రాజసూయము చేయుమనుట–జనార్దనుఁడడ్డము చెప్పుట. 210
జనార్దనుఁడు జనార్దను దర్శించుట. 213
హంసునివార్త – కృష్ణుని కోపము. 217
సాత్యకి హంసడిభకుల చెంతకేగుట. 219
హంసుఁడు జనార్దనుని దూషించుట. 220
హంస సాత్యకి సంభాషణము. 221
యాదవుల పుష్కర ప్రయాణము. 224
హంసడిభకుల యుద్ధసన్నాహము. 225
ఘోరసంగ్రామము. 227
గోవర్ధనముపై రెండవనాఁటియుద్ధము. 233
హంసుఁడు యమునలో నణఁగారుట. 237
డిభకుఁడు యమునలోఁబడి చచ్చుట. 238
రామకృష్ణులు–యశోదానందులు. 240
మునీంద్రులు కృష్ణుని స్తుతించుట. 241
త్రిపుర సంహారోదంతము. 242
భారతపఠన శ్రవణఫలము. 247

శ్రీరస్తు.

ఓం నమః పరబ్రహ్మణే

ఆంధ్ర భవిష్య పర్వము.

ప్రథమాశ్వాసము.

గ్రంథావతారిక.

శ్లో॥ ఓం నమ స్సర్వవేదాన్తవేద్యాయ పరమాత్మనే
బ్రహ్మవిష్ణుమహేశాంశై ర్జగజ్జన్మాదికారిణే. 1

శ్రీవాణీపరమేశ్వరీరమణమూర్తిం దాల్చి యాత్మీయమా
యావిర్భూతజగత్త్రయీస్థితికిఁ బ్రాపై నిల్చి సంసారమో
హావేశంబునఁ గ్రీడ సల్పుతనుఁ దానానందియై చూచుస
ద్భావుం జిన్మయు నద్వితీయుఁ బరమాత్మన్నిత్యు భావిం
చెదన్. 2

ఉ. శ్రీకరు జానకీవరు వశీకృతసద్గుణలోకు నుత్తమ
శ్లోకుని వేదవేద్యుఁ బరిశుద్ధుని రాముని గావ్యనేతఁ గాఁ
జేకొని యాదికావ్యము రచించినతాపససార్వభౌము వా
ల్మీకిని వశ్యవాణిని సమీహితసిద్ధికి నాత్మఁ గొల్చెదన్. 3

ఉ. శ్రీరమణీమనోహరువిచిత్రచరిత్రఁ బవిత్ర మామహా
భారతసంహితం బ్రజలభాగ్యముగా నొనరించినట్టియా
భారతవంశవర్ధను నపారతపోధనుఁ దత్త్వబోధనుం
గారుణికాగ్రణిం దలఁతుఁ గామితసిద్ధికి బాదరాయణున్. 4

చ. తెలుఁగును దోడిభాషలు నుతింప ననర్గళధార యాచితీ
కలితపదార్థభావరసకల్పన మొప్పఁగ నాంధ్రభారతం
బనఁ దొలుఁబల్కు లిచ్చినమహాత్ముని సత్కవితావిధాత వి
ద్యలనిధి నన్నపార్యుఁ గొనియాడెద సత్కవిమార్గదర్శకున్. 5

చ. అనుపమభావశుద్ధియు సమర్థపదాంచితి యర్థపుష్టియుం
బనుపడ జిహ్వకున్ రుచిగ భారతమందు పదేనుపర్వముల్
తెనుఁగున నిల్పి లోకమునుతిం గనువాఙ్మయమూర్తిఁ దిక్కయ
జ్వను గవిలోకనాథు నుతిసల్పెద సత్కవిమార్గవర్ధనున్. 6

క. ఆరణ్యపర్వశేషముఁ
బూరించి కవిత్రయంబుఁ బూరించినవి
స్ఫారయశుఁ దలఁతుఁ గవితా
పారగు నెఱ్ఱనఁ బ్రబంధపరమేశ్వరునిన్. 7

క. ఉత్తరహరివంశము బుధ
సత్తములు నుతింప వ్రాసి సర్వజ్ఞుఁడు నా
నుత్తమబిరుదము గనువి
ద్వత్తల్లజు సోమనాథుఁ దలఁచెదఁ జేర్మిన్. 8

గీ. సర్వలోకప్రసిద్ధయశస్కులైన
భాసకాళిదాసాదుల భక్తిఁ బొగడి
దలఁచెదను సత్కవిత్వావదాతకీర్తు
లైనశ్రీనాథసూరనార్యాదికవుల. 9

గీ. అనఘు నిరతాన్నదానవిఖ్యాతు శబ్ద
శాస్త్రగురుఁ జర్లబ్రహ్మయశాస్త్రిఁ గొలిచి
బ్రహ్మవిద్యాగురుం డగుభవ్యచరితు
మంథచెన్నయశాస్త్రి నెమ్మది భజింతు. 10

సీ. వెలనాటివైదిక ప్రవిదితవేదశ్రోతు
మల్లాదివంశసమ్మాన్యు హారీత
గోత్రు నాపస్తంబసూత్రు లక్ష్మీనర
సింహావధాని భజించి తాత
తండ్రిని, వేదశాస్త్రజ్ఞు రామస్వామి
శాస్త్రి నారాధించి జనకజనకు
వంచితస్వాధ్యాయు ననఘు వేదాంతవి
జ్ఞాని శ్రీరామావధాని జనకుఁ
తే. దలఁచి గురుభక్తి నియతివ్రతంబు మెఱయ
వేదమయు నిత్యు నాదిత్యు వినుతిచేసి
యిష్టసిద్ధిని బడసినశిష్టచరిత
జనని యగు వేంకమాంబ కంజలిఘటింతు. 11

వ. అనియిష్టదేవతాశిష్టకవిగురుజనవందనం బాచరించి శ్రీపరమేశ్వ
కరుణాకటాక్షసమాసాదితమదీయకవిత్వంబును దదీయమహిమాతి
వర్ణనంబునఁగృతార్థంబుఁగావించుటయొక గ్రన్థంబుగా సము[illegible]
హాలవికసితాంతఃకరణుండనై యొక్కనాఁ డిక్కరణిం దలంచితి. 12

సీ. తెనిఁగించి విదురనీతిని బూర్తిగా మున్ను
శ్రీధర్మబోధినీకృతి యొనర్చి
స్వకపోలకల్పనసత్యకీర్తి రచించి
విస్మృతాంధ్రకవీంద్రవితతిఁ దెల్పి
ఆంధ్రీకరించి మహావీరచరితము
నుత్తరరామచరితంబు సరస[illegible]
ఘటియించి సంస్కృతకవిజీవితము ప్రతి
జ్ఞాశాంతనవనాటకంబు నుడివి

దశరూపకంబు నాంధ్రమొనర్చి సవిమర్శ
భారతోదంతంబు పరిఢవించి
భవభూతినాటకభాసరూపకముల
వచనకావ్యంబులు రచనచేసి
శృంగార మాంధ్రము చింతామణియు నాఁగఁ
జక్కనివ్యాసముల్ పెక్కు వ్రాసి
సురభారతిని బ్రహ్మసూత్రార్థదీపిక
సంస్కృతభాషాప్రశస్తి యువతి

గీ. పరిణయవిమర్శనంబును బలికినాఁడ
నింతకును జవ్వనం బింక నింత గలుగఁ
బరమపురుషార్థమున కాలవాల మైన
గ్రంథ మేదేని తెలిఁగింపరాదె యనుచు. * 13

వ. అట్టిదాని నన్వేషించుచుఁ దుదకు మహాభారతం బనుపంచమవేదం
బున కుపనిషత్తునాఁ బరగుహరివంశం బామూలాగ్రం బవలోకించి
మదుద్యోగంబు సద్యోగంబుగా నానందించి— 14

మ. హరివంశంబును విష్ణుపర్వము భవిష్యం బన్నపర్వత్రయిన్
హరివంశం బలరారెడున్ ఖిలపురాణాఖ్యన్ సదాఖ్యానసుం
దరమై సాత్యవతేయవాగమృతమై, దానన్ భవిష్యంబు శ్రీ
హరితత్త్వప్రతిపాదకంబు శతపర్వామ్నాయశీర్షం బగున్. 15

గీ. ఆది నించుక గాని నెఱ్ఱనార్యుఁ డందు,
తుది నొకించుక సోమనాథుండు గానియొ,
గాన వా రిద్దఱేఁ దలంచి దాని నిపుడు
పూర్తిగాఁ దెనిఁగించుట పోలదొక్కొ? 16

---

* ఇందలికృతులా నాఁటికి రచియించినవి. తరువాత రచియించినవి, ఆంధ్రభాషానుశాసన సంస్కృతవాఙ్మయచరిత్రాదులు.

వ. అని యూహించి తత్కార్యంబునఁ గృతనిశ్చయుండనై మహా
భారతకవుల మరల నొక్కమాఱు వచశ్శుద్ధికై స్మరియించి పర
మేశ్వరానుగ్రహపురస్సరంబుగా సకలశ్రేయోఽభివృద్ధిగా నాయొన
ర్పంబూనిన మహాభారతమకుటమనెడియాంధ్రభవిష్యపర్వంబునకుఁ
గథాక్రమం బెట్టులనిన— 17

కథాప్రారంభము

జనమేజయవంశము

గీ. రమ్యతరమైన నైమిశారణ్యమందు
సత్రయాగంబు జరిగెడిసమయమందు
సకలమునికులపతియైన శౌనకుండు
కథకుఁ డుగ్రశ్రవసున కిక్కరణిఁ బలికె. 18

చ. భరతకులేతిహాస మగుపంచమువేదము సర్వధర్మసం
భరిత మనేకరాజమునివల్లభవృత్తము విష్ణుతత్త్వబం
ధుర మగు దాన నింతకును దొంబదితొమ్మిదిపర్వముల్ మహా
దరమునఁ దెల్పి నీవు మము ధన్యులఁ జేసితి రౌమహర్షణీ! 19

చ. తెలివిని జెందె మామనము దివ్యపరాశరసూనునిర్మితో
జ్జ్వలభరతాన్వవాయహరివంశకథాసుధఁ గ్రోలి యింక న
వ్వలికథ యేమొకో వినఁగ వాంఛ దలిర్చెను మాకుఁ దెల్పుమా
ఖిలముల నద్భుతం బనెడికీర్తిని గన్నభవిష్యపర్వమున్. 20

క. జనమేజయభూవరనం
దనులం దెవ్వండు పాండునందనకులవ
ర్ధనుఁ డయ్యె? సర్పయాగం
బున కవ్వల నాతఁ డేమి వొనరిచెఁ జెప్పుమా! 21

మ. అనఁగన్ సూతసుతుండు తాపసులయాహ్లాదంబు నీక్షించి యి
ట్లని చెప్పన్ జనమేజయుండు కనెఁ గాశ్యాదేవియందున్ యశో
ధనుఁడై యన్వయవర్ధనుం డయినచంద్రాపీడుఁడున్ బ్రహ్మవి
ద్యనుబూర్ణుండయి యాత్మవేత్త యగుసూర్యాపీడుఁడన్పుత్రులన్. 22

క. కలిగిరి చంద్రాపీడున
కలఘులు నూర్వురు కుమారు, లన్వయకరులై
వెలసినవారలఁ దొలివాఁ
డిల నేలెను సత్యకర్ణుఁ డిభపురపతియై, 23

క. వారాణసపురపతి యా
శూరాగ్రణి రాజ్య మేలి సుతునికి నుర్వీ
భారం బొసంగి పూర్వా
చారంబున సతిని గూడి చనె వనమునకున్. 24

ఉ. ఆనరనాథుసూనుఁడు మహాహవవీరుఁడు శ్వేతకర్ణభూ
జాని యదూద్వహుం డగుసుచారునిపుత్త్రిని మాలినీమణిన్
మానినిఁ బెండ్లియాడి జనమానితుఁడై భువి నేలి యేలి సం
తానము లేమి నేలుబడిఁ దద్దయు రోఁత జనించినంతటన్. 25

గీ. ధరణిరాజ్యంబు మంత్రులపరము చేసి
యెల్లభోగంబులను మది కెడముచేసి
నీడవలెఁ దోడ వచ్చుమాలినియు, దాను
నరిగె నారణ్యకవ్రతమాచరింప. 26

చ. వనగతుఁడైనయాతఁ డతిభక్తి మహేశసపర్య, లామె య
జ్ఞనపతిపాదపద్మపరిచర్యలుఁజేయుచునుండునంత న
య్యనుపమశీలమాలినికి నయ్యెను గర్భము దైవయుక్తి నం
తన నవమాసముల్ గడచెఁ దత్సమయంబున శ్వేతకర్ణుఁడున్. 27

క. మానస మతివైరాగ్యముఁ
బూనఁగ నిజవంశపూర్వపురుషులత్రోవన్
మానిత మైనమహాప్ర
స్థానము చేయంగఁ దలఁచి చయ్యనఁ గదలెన్. 28

చ. తనగతి చూడ కట్లు మమతారహితాత్మత నేగుచున్నభ
ర్తను బెడఁబాయ నోపక భరం బగు గర్భముతోన యాతనిన్
వెనుకొని మానినీసతి వనీస్థలిలోఁ బ్రసవించి కన్నపు
త్రుని విడనాడి యేగెఁ బతితో మును ద్రౌపది యేగినట్లుగా. 29

సీ. పతిభక్తిపేర్మి నపత్యమోహంబును
విడనాడి తనతల్లి వెడలినంత
నెండతాఁకునఁ గంది యేఁడ్చునక్కసుగందు
గతి కచేతనములు కరఁగె ననఁగ
నంబుదంబులు నీడ నతనిపైఁ బఱపెడి
సమయమం దాదారిఁ జనుచునున్న
శాంతచిత్తులు శ్రీవిష్ఠాపుత్త్రు లగుపిప్ప
లాదుండు కౌశికుఁ డనెడివారు

గీ. కూర్మి నబ్బాలుఁ గొనిపోయి కొండకాల్వ
బండపై నిడి కడుగుచునుండ వాని
ప్రక్క లారాతిరాపిడిఁ బొక్కియల్ల
నల్లవాఱె క్రమంబుగ నల్లవాఱె. 30

గీ. అప్పు డజపార్శ్వములయట్టు లతనిప్రక్క
లెసఁగ నజపార్శ్వుఁ డనునామ మిడి నృపసుతు
వారు గొనిపోయి వేమకవనిత కిచ్చి
రామె యాబాలు నాత్మజప్రేమఁ బెంచె. 31

ఉ. వేమకిపుత్త్రుఁడై పెరిగి పెద్దయి యాతఁడు గానఁ దన్ను ము
న్నోమినవారు మంత్రులుగ నున్నతపూరుకులక్రమాగత
శ్రీమహితాత్ముఁడై గుణగరిష్ఠత భూతలమేలెఁ దన్మహా
ధామునివంశ మాతనిప్రధానులవంశమునిండె నెల్లెడన్. 32

గీ. పాండువంశప్రతిష్ఠ యిట్టిది నుండెఁ
బౌరవాన్వయనిష్ఠ నుపన్యసించి
పద్య మొండు యయాతి చెప్పండె తొల్లి?
దానిఁజదివెద వినుఁడు మేధావులార! 33

శ్లో. "అచంద్రార్కగ్రహా భూమి ర్భవే దపి న సంశయః
అపౌరవా నతు మహీ భవిష్యతి కదాచన" 34

రాజసూయప్రసక్తి—వ్యాసునిరాక

వ. ఇది యిట్లుండె నింకఁ బరీక్షిన్నందనువృత్తాంతంబు వినిపించెద వినుండు. జనమేజయభూనాయకుం డట్లుసర్పయాగంబు సమాప్తి గావించి పదంపడి యశ్వమేధం బొనరింపఁ గృతాభిలాషుండై యొక్కనాఁ డాసర్పసత్రప్రదేశమందలియొక్కశిబిరంబున ఋత్విక్పురోహితాచార్యాదులకుం దనసంకల్పంబు విన్నవించి తదనుమతి నంతఁ దదాహవయోగ్యం బైనహయరత్నంబు విడువ సన్నాహంబు సల్పుచున్నయెడయోగదృష్టి నతనిమనోరథం బెఱిఁగిన త్రికాలజ్ఞుం డగుకృష్ణద్వైపాయనుండు కామగమనంబున నచ్చటికి వచ్చి సాక్షాత్కరించె. అప్పుడమితేఁడును సంభ్రమాశ్చర్యసంతోషపరీతచేతస్కుఁడై ప్రత్యుత్థానాభివందనపూర్వకంబుగ నర్ఘ్యపాద్యాదివిధులాచరించి యమ్మహాత్ము నుచితాసనాసీనుం గావించి సకలవేదపురాణార్థసంగతంబు లగువివిధకథాప్రసంగంబులఁ గొంతప్రొద్దు గడపి యనంతరంబుతనతాతముత్తాతయుఁ గౌరవాన్వయస్థితికరుండు

ఉ. వేమకిపుత్త్రుఁడై పెరిగి పెద్దయి యాతఁడు గానఁ దన్ను ము
న్నోమినవారు మంత్రులుగ నెనున్నతపూపకులక్రమాగత
శ్రీమహితాత్ముఁడై గుణగరిష్ఠత భూతలమేలెఁ దన్మహా
ధామునివంశ మాతనిప్రశభానులవంశమునిండె నెల్లెడన్. 32

గీ. పాండువంశప్రతిష్ఠ యిప్పగిది నుండెఁ
బౌరవాన్వయనిష్ఠ నుపన్యసించి
పద్య మొండు యయాతి చెప్పెండె తొల్లి!
దానిఁజదివెద వినుఁడు మేధావులార! 33

శ్లో. "అచంద్రార్కగ్రహా భూమి ర్భవే దసి న సంశయః
అపౌరవా నతు మహీ భవిష్యతి కదాచన" 34

రాజసూయప్రసక్తి—వ్యాసునిరాక

వ. ఇది యిట్లుండె నింకఁ బరీక్షిన్నందనువృత్తాంతంబు వినిపించెద వినుండు. జనమేజయభూనాయకుం డట్లుసర్పయాగంబు సమాప్తి గావించి పదంపడి యశ్వమేధం బొనరింపఁ గృతాభిలాషుండై యొక్కనాఁ డాసర్పసత్త్రప్రదేశమందలిమొక్క శిబిరంబున ఋత్విక్పు రోహితాచార్యాదులకుం దనసంకల్పంబు విన్నవించి తదనుమతి నంతఁ దదాహవయోగ్యంబైనహయరత్నంబు విడువ సన్నాహంబు సల్పుచున్నయెడ యోగదృష్టి నతనిమనోరథం బెఱింగిన త్రికాలజ్ఞుం డగుకృష్ణద్వైపాయనుండు కామగమనంబున నచ్చటికి వచ్చి సాక్షా త్కరించె. అప్పుడమిఱేఁడును సంభ్రమాశ్చర్యసంతోషపరీతచే స్కుఁడై ప్రత్యుత్థానాభివందనసమ్పూజ్యంబుగ నర్ఘ్యపాద్యాదివిధు లాచరించి యమ్మహాత్ముని నుచితాసనాసీనుం గావించి సకలవే పురాణార్థసంగతంబు లగువివిధకథాప్రసంగంబులఁ గొంతప్రొ గడపి యనంతరంబుతనతాతముత్తాతయుఁ గౌరవాన్వయస్థితికరుం

నైనయప్పరాశరసూనుతో మహాభారతప్రశంసాపూర్వకంబుగ
నిట్లనియె. 35

ఉ. వీనులవిందు మానసమునకు వేడుక నాలుకతీపి యైనయా
ఖ్యానము సాంగవేదపరమార్థనిదానము సర్వధర్మసం
స్థానము పౌరవాన్వయనిధానము భక్తజనేష్టసిద్ధిసం
ధానము భారతంబును సదా వినుచుందును వీనులారఁగన్. 36

గీ. కాని, శంఖపయోధార♦కరణిఁ బరమ
పావనంబును హృద్యమై ♦పరగునీదు
దివ్యకవితాసుధాధార♦తీపి మరగు
నాదుమది కిప్పటికిఁ దృప్తి ♦లేదు సుమ్ము. 37

గీ. కాక,సుధ నారగించుట ♦నాకసుఖము
గాంచుటం గూడఁ దనివోవఁ♦గలను గాని
భారతకథాసుధారసా♦స్వాదనమున
నొక్కనిముసంబు నాపోవ ♦నోపనేను. 38

క. అనవరత మట్లు భారత
మును విన ననుమాన మొకటి ♦పొడమెను దానిన్
విని తీర్పుము మున్మనుమనిఁ
గని కూర్మిఁ దపోనిధాన ♦కరుణాభరణా! 39

సీ. ఆదిని రాజసూ♦యము సోముఁడొనరింపఁ
దారకామయసంప్ర ♦ హార మయ్యె,
అటుపైని వరుణుఁ ♦డయ్యాగంబు సాగింప
నుగ్రదేవాసుర♦యుద్ధ మయ్యె,
అంత హరిశ్చంద్రుఁ ♦డాజన్న మొలయింప
ఘనతరాడీబక♦కలహ మయ్యె,

అట ధర్మజుఁడు దాని ♦నాచరింపఁగఁ గురు
పాండవానీకంబు♦ప్రాప్తమయ్యె,

గీ. రాజసూయంబు దారుణ♦క్రతువు గాదె?
ధరణి కది యత్యుపద్రవ♦కరము గాదె?
యదియు కురువంశ మేర్చిన♦యగ్ని గాదె?
యింతయును నీ వెఱుఁగని♦దే మునీంద్ర! 40

క. అలవికి మీఱినయంగం
బులు పెక్కులు రాజసూయ♦మున కవి యెల్లన్
దలమే జరపఁగ?నొక్కటి
తలఁగిన జనసంక్షయంబు ♦తప్పదుగాదే? 41

గీ. ఇంత యెఱిఁగియు ధర్మజుం ♦డేల గడఁగె
నన్వయక్షయమూల మ♦య్యజ్ఞమునకు
నాగతానాగతజ్ఞుఁడ ♦వైన నీవు
దాని మాన్పఁగ లేదేల ♦మానినాథ! 42

గీ. కానివారల నమ్మిన♦హీనమతులు
ననదలును దారితప్పుట ♦చనునుగాని
ఘనమనీషులు నీశిక్ష ♦గన్న వారు
పాండవులు త్రోవ తొలఁగుట ♦పాడియౌనె? 43

వ. అని యడిగిన నభిమన్యుపౌత్రునకుఁ బాండవపితామహుం డిట్టు
లనియె. 44

ఉ. కాలము దాఁట నేరికిని ♦గాదు తనద్భుతవేగ మాఁగఁగాఁ
జాలునె మానవుండు తన♦శక్తి?గానఁ బ్రజావినాశ మా
చాలునఁ జేయఁ జూచువిధి♦చాపలభావ మెదుర్కొనంగఁ దాఁ
బోలక ధర్మజుం డపుడు ♦పుట్టినబుద్ధిన పోయె బాలకా! 45

ఉ. కాలవశంబదుం డగుటఁ ♦ గాఁగలకార్యము నట్టులుంట న
న్నేల యుధిష్ఠిరుం డడుగు? ♦ నియ్యది యూ నిది గా దటంచు నే
నేల వచింతు నాతని క ♦ పృష్టుఁడనై? యది గాక త్రోవఁగం
బోలునె నాకుఁ గాలకర ♦ ముద్రితమానవఫాలలేఖలన్? 46

ఉ. నీ విపు డశ్వమేధమున ♦ నిక్కపుఁగూరిమి గల్గి యిట్టులీ
త్రోవకు వచ్చినాఁడ వని ♦ తోఁచిన దెంతయుఁ, దెల్ల మయ్యె నీ
భావము, దైవయత్నమునఁ ♦ బౌరుష మడ్డము గాదు గాని మే
ధావివి గానఁ జెప్పెదను ♦ దాల్మి భవిష్యము నాలకింపుమీ! 47

ఉ. రాజుల కశ్వమేధము గ ♦ రం బుచితం బగు, దాని కీవు పే
రోజఁ గడంగు, దన్విధికి ♦ నోర్వక వాసవుఁ డడ్డుచేయు ను
త్తేజముతోడ, నట్టు లని ♦ తీర్పఁగఁ బూనినదాని మానఁగా
నీజతనంబు చెల్లునె? గ ♦ ణించునె దైవము పౌరుషంబులన్? 48

క. కావున నీహయమేధం
బీవిధముగ నగు నటంచు ♦ నిపుడు తెలిసినన్
నీ వప్పుడు పురుహూతుని
కావించినపనికి నలుక ♦ గాంచవు వత్సా! 49

ఉ. ఇప్పటి కశ్వమేధ మిది ♦ యే భువిలోఁ నిఁకమీఁద నుండ దం
చప్పరమేష్ఠిశాసన మ ♦ హా! యిది సమస్తయజ్ఞముల్
ముప్పునఁ బోవు వానిఫల ♦ ముల్ తెగనమ్మెడివిప్రజాతిచేఁ
దప్పక సర్వభూతములు ♦ తత్ప్రళయంబునఁ బోవుకై వడిన్. 50

వ. కావున సచరాచరం బైనయీసకలప్రపంచంబు దైవాధీనం బగుటం
జేసి పురుషుండు పౌరుషంబున నించుకేని ప్రతీకారంబు చేయ
నోపం డని భావింపు మన్న నంతనన్నరనాయకుం డిట్లనియె. 51

గీ. అనఘ! యియ్యాగ మింక మీఁద ♦ నాఁగిపోవ,
గారణం బెటిఁగింతువేఁ ♦ గరుణతోడ
దానిఁ దొలఁగింపఁ జూతు నేఁ ♦ డైనఁ గాని
నీదుదీవనకతమున ♦ నేర్పుకొలఁది. 52

మ. అనినన్ సాత్యవతేయుఁ డిట్లనుఁ గుమా♦రా! నీకు భద్రంబు, చా
లును దానిం దొలఁగింతునంట, యట నా♦లోచింపు లోకేశు శా
పనిమిత్తం, బిఁక భూమి యుండఁగ మహీ♦పాలావళి న్నీకుఁ ద
క్క నొరుం డొక్కని కశ్వమేధమునవం♦కం జూడఁ గాదేనియున్. 53

చ. అనవుడు భూవరుండు చతు♦రాస్యుని శాపము సోఁకి యింక భూ
మిని హయమేధ మాఁగఁగ ని♦మిత్తము నేనయి దుర్యశంపుబం
ధనమునఁ జొత్తునేని యురి♦త్రాళులఁ జిక్కినరాజహంసచ
ర్యను గనఁజాల విష్ణుపద♦మంచు భయంపడి యమ్మునీంద్రుతో. 54

గీ. యోగిజనవందనీయ! నీ♦ యోగదృష్టిఁ
దురగమేధనివృత్తిహే♦తువును గాంచి
నట్లు తత్పునరావృత్తి ♦ నరసి తేని
తెలిపి కూరిమి నావంత ♦ దీర్పు మనఁగ. 55

గీ. వ్యాసుఁ డిట్లు వచించె ది♦నాంతవేళ
నఖిలతేజంబు భాస్కరు♦నం దణంగు
నట్లు లీహయమేధంబు ♦ నణఁగియుండు
బ్రాహ్మణోత్తములందు గీ♦ర్వాణులందు. 56

వ. అట్టియాగంబు పెక్కువేలేండ్లు వారియందు విలీనమై యుండినంతఁ గలియుగంబునఁ గాశ్యపగోత్రుం డైనసేనాని యనుద్విజశ్రేష్ఠుండు తనతపోయోగనిష్ఠ కునికిపట్టయినభూబిలంబు భేదించుకొని యీవలికి వచ్చి యశ్వమేధంబును మరల నవనిపైఁ బ్రవర్తిల్లఁ జేయును.

తరువాత మఱికొంతకాలంబునకుఁ దత్కులంబున మఱియొకఁ డుదయించి ప్రలయము శ్వేతగ్రహంబునట్లు రాజసూయ మావిష్కరింపఁ జేయఁగలండు. తదాదిగాఁ గ్రతువులు మానవుల శ్రద్ధాభక్తుల ననుసరించి ఫలించునుగాని,కలియుగాదిగా మనుష్యుల హృదయంబులు సనాతనాచారదూరంబులై దుర్బలంబు లగును. దానంజేసి చాతుర్వర్ణ్యధర్మంబు లడుగంటును. అయిన నక్కాలంబునఁ గోటి కొక్కం డెవ్వఁడేని ధర్మపరుం డున్నచో నతఁ డల్ప ధర్మకార్యంబుననే యధిక ఫలంబు గాంచఁగలం డనుచు నక్కాణింప జనమేజయుండు వెండయు నిట్లనియె. 57

చ. కలియుగపూర్వసంధి యిది గావున నింతకు ధర్మకర్మముల్
తలఁగక యుండె నింతట నధర్మము జాతుల నాశ్రమంబులం
గలఁచుట యల్పకర్మ మధికం బగుధర్మము గూర్చు టన్ననీ
పలుకుల విస్మయం బగుఁ గృపన్ వినిపింపు కలిప్రభావముల్. 58

• అని యడిగిన నాద్వైపా
యనముని నిజయోగదృష్టి నరసి కలియుగం
బున నయ్యెడిపలువింతలు
వినిపింపఁ దొడంగె నిట్లు విబుధులు పొగడన్. 59

కలిప్రభావము

మారణసాధనవృద్ధియు
దారుణయుద్ధములు ఘోరతరవర్షములున్
గ్రూరతరపాలనము ని
ష్కారణజనహింస దుష్టకలిలక్షణముల్. 60

పరులకష్టసుఖంబు లరయక నరపతుల్
బలిమిమై నదిమి కప్పములు గొందు

రక్షత్రియులు భూమి ♦కధ్యక్షులగు చాత్మ
భోగభాగ్యంబులఁ ♦బొంగుచుండు
రవనిదేవతలు శూ♦ద్రాశ్రయంబునఁ జిక్కి
కష్టజీవనమును ♦గడపుచుండు
రాశూద్రు లవనీశు♦రాచారు లగుదురు
బ్రాహ్మణు లాయుధ♦పాణు లగుదు

గీ. రఖిలవేదోక్తకర్మంబు ♦లంతరించు
నెల్లజాతులవారలు ♦నేకపంక్తి
నారగింతురు పానమాం♦సాశనములఁ
గాంక్ష హెచ్చును బ్రజలకుఁ ♦గలియుగమున. 61

క. ధనమున్నకుం గలగౌరవ
మున నొకపీసంబు సుగుణ♦ముల కబ్బదు నీ
చున కయ్యెడి తెఱఁగున స
జ్జనునకు నొకచిన్నపనియు ♦సాగదు కలిలో. 62

గీ. అన్న మమ్ముదు రూరూర ♦నఖిలజనులు
వీథివీథిని విప్రులు ♦వేదములను
వెల కొసంగెద,రందందు ♦కులముకులము
కాంత లమ్ముదు రంగముల్ ♦కలియుగమున. 63

గీ. కపటసన్యాసులు వితంతు♦కామినులును
బుత్త్రముఖవీక్షణసుఖంబు ♦పొందఁగలరు
పదియు నాఱేండ్లు నిండని♦బాలకులును
గలిని బిడ్డలతండ్రులై ♦వెలయఁగలరు. 64

క. తెలు పగుపండ్లను నున్నని
తలలును దండంబు శమము♦దమ మేర్పడుప
ల్కులు కావిరంగుబట్టలు
నలవడఁ గలివేళ బోడ ♦లగుదురు కాఁపుల్. 65

గీ. ఉచితకర్మంబు లెల్లరు ♦నుజ్జగింప
బ్రహ్మవాదంబు నెపముగాఁ ♦బడయఁగలరు
కులమతభ్రష్టు లనియెడి♦కొఱఁత లేక
పతితు లందఱమన్ననఁ ♦బడయఁగలరు. 66

గీ. ఏమి యేమోయి యేమండి ♦యేమిర యని
యెచ్చుతగ్గులు కనిపెట్టి ♦యెచ్చరించు
నట్టిపిలుపులు తాఱుమా♦ ఱగుచునుండుఁ
తలఁగు నుత్తమమధ్యమా♦ధమవివక్ష. 67

చ. ఋతువులు తల్లక్రిం దగును ♦వృష్టియుఁ జిత్రవిచిత్రఖండప
ద్ధతిఁ గురియంగఁజొచ్చు గడి ♦తప్పనిదూడలు దుక్కిటెద్దు లౌఁ
గుతలము చౌడువాఱి జిగి ♦గోల్పడుఁ గోడులు మెట్టచే లగున్
హితరుచిఁబాయుధాన్యములు♦ నెల్ల ఫలంబులుఁగూరగాయలున్. 68

క. పుడమికడ నున్నమ్లేచ్ఛులు
నడుభూమికి వత్తు రల్ల♦నడుచోటిజనుల్
కడఁ జొత్తు రిందు నందును
గుడియెడమలు లేక వారి♦కోర్కులు తీరున్. 69

క. కొనియమ్ముట మోసంబున
ధన మార్జించుటయు దొంగ♦తనమునఁ గలిమిం
గని త్రుళ్ళిపడుట పదరుట
యనునివి సామాన్యగుణము ♦లగు నందఱకున్. 70

క. చెడునడవడిఁ బూర్వార్జిత
మెడిలించిసమస్తభోగ♦హీనుం డగుచున్
గడియింపనేర కుండిన
జడమతిఁ బెండ్లాము ప్రోచు♦సమయము వచ్చున్. 71

క. అందఱు వాణిజ్యంబున
కుం దిగుదురు, తగ్గిపోవు ♦ గోకుల, మూల్లం
జెందును వృకశార్దూలము
లందఱు ధర్మార్థశూన్యు ♦ లగుదురు కలిలోన్.

క. విడనాడి సిగ్గు శీలము
తొడవులు, జడముడియె తమకుఁ ♦ దొడవుగఁ బడఁతుల్
చెడు తెరు వంటుట పడుచుల
గడితము మగవారికొఱఁత ♦ కలిలక్షణముల్.

గీ. వయసు మీఱక వచ్చెడి ♦ వార్ధకంబు
హద్దు మీఱినకోర్కెలు ♦ వ్యసనములును
దక్షణజనము నణంచు నం ♦ దఱ నణంచుఁ
దస్కరాగ్నినృపత్రయో ♦ త్పాతభీతి.

క. వికలాంగు లగుచు నాఁకట
నకనకఁ బడువారియార్త ♦ నాదము వెలిగా
నొకనిముస ముండ దట్టులె
యొకకబళము పెట్టునిల్లు ♦ నుండదు కలిలో.

క. ఈసును ద్రోహంబును బే
రాసయుఁ బరదూషణంబు ♦ నాత్మస్తవమున్
రోసము బ్రహ్మద్వేషము
దోసపుఁజేఁతలును జనుల ♦ తోడన పుట్టున్.

క. వడగండ్లవాన వేండ్రము
వడగాలియు గాలివాన ♦ వనపావకమున్
బిడుగులు నుల్కాపాతముఁ
గడువడిఁ దలసూపుచుండుఁ ♦ గలియుగమందున్.

సీ. వేదాంతవిద్యావి♦వేకంబు సంసార
పోషణసాధనం♦బుగ ఫలించు
ధర్మశాస్త్రపురాణ♦దక్షత్వ మభినవా
చారముల్ సాధింప ♦సందడించుఁ
జదివినకొంచెంబు ♦సాధుసమ్మతిఁ బాసి
సర్వజ్ఞభావంబు ♦సంతరించు
శబ్దార్థభావసౌ♦ష్ఠవదూరనిస్సార
నవనవకావ్యస♦న్తతి జనించు

గీ. నంత్యవర్ణంబులు ద్విజత్వ ♦మనుకరించు
నగ్రవర్ణంబులమహత్త్వ ♦మంతరించు
దయయు సత్యంబు శౌచంబు ♦దత్తఱించుఁ
గనఁదరంబొకో కలికాల♦జనము సంచు? 78

గీ. సమయములఁ బత్రముల సాక్షి♦శపథములను
స్వీయకరలేఖనంబుల ♦వేఱుచేసి
యుత్తమర్ణాధమర్ణు ల♦యోగ్యవిధులఁ
బాడితప్పుదు రన్యాయ♦వాదు లగుచు. 79

క. పరలోకంబును బూర్వో
త్తరజన్మంబులును బండి♦తమ్మన్యులచే
నరమరఁబడు శాస్త్రంబుల
పరమార్థం బప్రమాణ♦పద్ధతి నరుగున్. 80

క. కులమతనిందితకృత్యం
బులు చేసెడివాఁడు సంఘ♦మునఁ బెద్ద యగున్
గులటాపుత్త్రు లపాత్రే
యులు క్రతువులు చేయఁగడఁగు♦చుందురు కలిలో. 81

గీ. పాపచింతయుఁ గపటంబు ♦వంచనంబు
సత్యశూన్యత లేవడి ♦స్వార్థపరత
స్త్రీసమృద్ధియుఁ బూరుష♦క్షీణదశయు
లజ్జలేమియుఁ గలికాల♦లక్షణములు. 82

గీ. తల్లిదండ్రుల దండించుఁ ♦దనయుఁడెందు
నత్తమామలఁ గోడలు ♦నాడిపోయు
నాలు మగని మగం డాలి ♦నతకరించి
తిరుగుదురు శిష్యుఁ డెదిరించు ♦గురుని గలిని. 83

క. ఉపకారము శూన్యం బగు
నపకారము హెచ్చు నతిథి ♦నభ్యాగతునిం
గృపఁ జూచుగృహ స్థుండఁడు
జపహోమసురార్చనాది♦సత్క్రియ లణఁగున్. 84

క. అందఱు కవనము చెప్పుదు
రందఱు నీతులు వచింతు ♦రందఱు దుర్నీ
తిం దిరుగుదు రొరులధనం
బందఱు చవిచూతు రంద ♦ఱధికులు కలిలోన్. 85

క. లోకం బివ్విధి బహుపా
పాకీర్ణము రోగమయము ♦నల్పాయుష్కం
బై కాఱియపడియెడు హా
హాకారము పెల్లుగా మ♦హాకలియందున్. 86

చ. అని వివరింప నాతఁ డన♦ఘా! జగ మివ్విధిఁ బుణ్యహీనమై
ఘనతరపాపపావకశి♦[illegible]తం బయి మండుచుండఁగా
జన మెటు లక్కలిం గడవఁ ♦జాలికృతంబును జేరఁ దెల్పు నా
కనవుడు నక్కుమారోత్తమున ♦కమ్మునినాథుఁడు నవ్వి యిట్లనెన్. 87

మ. కలికాలం బొకమాత్రఁ బోవునొకొ? యీ♦కార్పణ్య మాడంబమ
క్కలుషం బక్కలహంబు మచ్చరము నే♦కంబై జగంబెల్లఁ జి
చ్చులఁ బోఁద్రోయఁగ రూపుమాపి విడఁజూ♦చుం గాని యవ్విప్రవృ
త్తుల జాత్యంతరు లాక్రమించుటయె యం♦దు న్నాశమూలంబగున్. 88

చ. వినఁ గన రానిభూవలయ♦భీషణ ఘోరరణంబు, సస్యనా
శన మొనరించి నో రణఁచు♦సంతతవృష్టియు, దిక్కులెల్ల తు
త్తునియలుగాఁ బగుల్చుబహు♦తూర్ణనినాదము, జంతుకోటికిన్
ఘనతరభీతిగాఁ గలియు♦గంబుతుదం బొడచూపు భూవరా! 89

చ. ఎవనికి వాఁడె యెల్లజగ♦మేలఁగఁ బూనినలోభవృత్తిచే
నవనితలంబు నల్గడల ♦నాహవ మేర్పడి కీడుమూఁడు భూ
ధవులు విధించుపన్ను లమి♦తం బగు భూములోకింతయేని పం
డవు కఱ వెంతయుం బొడన♦డంచును లోకులు దాస వారలున్. 90

ఉ. దారుణ మైనయాఁకటికిఁ ♦దాళక యిం డ్లెడఁబాసి దేశసం
చారము చేసిచేసి యొక♦చక్కిని నూఁకను గుడ్డ లేక కాం
తారసముద్రతీరవసు♦ధాధరభూములఁ జొచ్చి శోషులున్
నారలుఁజీర, లాకు లశ♦నంబుగ బొందెల నుందు రెట్టులో. 91

గీ. బహుజనం బట్లు దేశముల్ ♦వాసి పోవ
గడమవారలు నట్టులె ♦కుడుపులేక
కటకటంబడి బహురోగ♦కలితు లగుచు
నూళ్ళ నుందురు ప్రాణంబు ♦లూడినట్లు. 92

క. అప్పుగిధి ముప్పు లొప్పిన
నెప్పటి కప్పుడె ప్రజాభి♦వృద్ధి యగుటయున్
ముప్పదియేండ్లకు మీఱక
యప్పటిమానవుల కాయు ♦వగుటయుఁ గలుగున్. 93

గీ. అట్లు లోకంబు కృతకృత♦లాడునపుడు
పుడమి నిస్సారమై గొడ్డు♦పోవునపుడు
తారకంబులు తమగతుల్ ♦తప్పునపుడు
మొదలు లేకుండ ధర్మంబు ♦పోవునపుడు. 94

వ. సకలప్రపంచసంక్షోభం బుప్పతిల్లు దానంజేసి మానవులకుఁ బ్రాణభీతియు దానిచే మనోవ్యథయుఁ దన్నిమిత్తంబున బలగ్లానియుఁ దత్కారణంబున వ్యాధివైవర్ణ్యంబులును వానిచే నాయుష్క్షయంబును సంభవించు. అంత గలియుగం బంత కంతకుఁ బరిసమాప్తిం గాంచుచుండఁ గృషివాణిజ్యాదివివిధవృత్తిచ్ఛేదంబున నిర్ధనంబును నిర్వేదంబున నిష్కామతయు నిష్కామత్వంబున నిరహంకారతయు నిరహంకృతి సత్యాభిలాషయు దాన సత్యచింతయు బొడముటంజేసి ధర్మజిజ్ఞాసువు లగుకొందఱు ప్రచ్ఛన్నవేషంబుల నందందు నివసించుమహాత్ము లగుతపోధనులచెంత కరిగి సవినయభక్తిప్రణామపురస్సరంబుగాఁ దమయాపదలు వాకుచ్చి వానికిం దగినప్రతిక్రియలు వారివలన నెఱింగి వచ్చి తదుక్తప్రకారంబున శ్రేయోదాయకంబు లగుసత్కర్మంబు లాచరింతురు. వారిం జూచి తక్కినవారు నట్లే శుభకర్మధర్మపరాయణు లగుదు రంతకు మున్ను క్రమక్రమంబుగ ధర్మహాని కలిగినట్లే యంతటినుండి ధర్మంబున కుత్తరోత్తరాభివృద్ధి సంభవించుసూచన లేర్పడు నది యె కృతయుగారంభంబై పరిణమించు నంత 95

చ. అమితవిపత్పరంపరల ♦నవ్విధిఁ జేడ్పడియున్నవారి కా
హిమరుచి రాహునోట వెలుఁ♦గేచె పదంపడి తోఁచినట్లుగాఁ
గ్రమముగ హీనమై కలియు♦గంబుతుదన్ మొద లూడినట్టియా
యమలినధర్మ మాకృతయు♦గాదిని గన్నులపండు వయ్యెడున్. 96

వ. అని చెప్పి కుమారా! యింతకుఁ బరమార్థంబుగ నొక్కమాట
చెప్పెద వినుమని మఱియు నిట్లనియె. 97

గీ. ఒక్కటే కాల మది ధర్మ♦యుక్త మైనఁ
గృత మగును గాని చోఁ గలి,♦యిదియ భేద
మిందుఁ డొక్కండె యతఁడు పూ♦ర్ణేందుఁ డనియు
క్షీణచంద్రుండు నాఁ బేరు ♦చెంద లేఁడె? 98

ఆ. సర్వతోగతంబు ♦సంపూర్ణ మవికార
మవ్యయంబు కాల ♦మది నిజంబు
పగలు రేయి నెలయు ♦వత్సరం బనుపేళ్లు
గ్రహగతులనుబట్టి ♦కల్పితములు. 99

ఆ. వేదశాస్త్రవిహిత♦వివిధవర్ణాశ్రమ
ధర్మవిధులగతుల♦తారతమ్య
మనుసరించి కృతయు♦గాదిసంజ్ఞలు గూడఁ
గల్పితంబు లయ్యెఁ ♦గాలమునకు. 100

వ. కావున లోకంబు పాపభూయిష్ఠం బైనకతంబునఁ గలి యనఁబడు.
కాలంబ చాతుర్వర్ణ్యంబు స్వస్వధర్మనిష్ఠం బై పుణ్యావర్తనంబున
నున్నయెడఁ గృతమనఁబడు ననియు నవికార్యం బైనకాలంబునకుఁ
బుణ్యపాపంబులు లే వనియుఁ గాలము పరమేశ్వరస్వరూప మనియు
భావింపు మనుచుఁ గాలతత్త్వంబు నుపదేశించి వెండియు నిట్లనియె. 101

గీ. అతిసుఖప్రద మైనయా♦కృతయుగమున
మరల ధరణిని సమస్తసం♦పదలఁ బొదలు
నఖిలజనులకు శతమాన♦మాయు వలరు
ధర్మ మప్పుడు నాల్గుపా♦దముల నడచు. 102

క. ప్రతియుగమును బురుషార్థము
లతితరవిపదాకులంబు లగుచుండఁగ ద
త్ప్రతిహతి యొనరిచి వానిన్
బ్రతికింతురు యోగమహిమఁ బరమమునీంద్రుల్. 103

క. పరమేశ్వరాజ్ఞ యుగముల
పరివర్తనములనుబట్టి బహుకాలముగాఁ
దిరుగుచు వృద్ధిక్షయముల
వరుసన నరలోక మిట్లు వచ్చుచునుండెన్. 104

వ. మఱియు నిందొక్క విశేషంబు పుష్కరప్రాదుర్భావంబునకు
సూత్రభూతంబును సకలశాస్త్రరహస్యంబు నైనది కల దది
యాకర్ణింపుము. 105

మ. పరమాత్ముండె యనాదితత్త్వము జగద్భానంబుకోర్కిం జరా
చరమై నాతఁడె ప్రత్యగాత్మ యన సంసారభ్రమన్ విస్మృతే
శ్వరభావుం డయి కాలచక్రవశుఁడై వర్తిల్లు నాతండె వే
దరహస్యజ్ఞత బంధముక్తిని దనుం దాఁ గాంచు నానందియై. 106

గీ. ముఱికి పట్టినమణి మట్టిముద్ద యగుచుఁ
బులు గడిగినంత రత్నమై వెలయునట్లు
తెలివి సంసారబంధంబు తొలఁగఁజేసి
నంత జీవాత్మ పరమాత్మయై వెలుంగు. 107

చ. అని పరమాత్మతత్త్వము ననాగతమున్ విశదీకరించి, య
జ్జనపతియున్ సభాసదులు సన్నుతిచేసి నమస్కరించి, త
న్ననుపఁ బరాశరాత్మజుఁ డనంతమహామహిముండు వారి వీ
డ్కొని నిజయోగశక్తిఁ దనకోరినచోటికి నేగెఁ బిమ్మటన్. 108

చ. హితమితభాషి యైనజనమేజయుఁ డాసహాయాయులం బురో
హితులను గూడి కొల్వునకు నేగి యథావిభవంబుగా మహా
వ్రతులను ఋత్విజుల్ హితులు రాజులు మున్నగువారికిన్ యథో
చితకనకాంబరాభరణజీవధనాదు లొసంగి పేర్మిమై. 109

గీ. సర్పమారణమునఁ దనచలము నుడిపి
తక్షకునిచావు తప్పించి ధన్యచరితుఁ
డైనయాస్తీకమునికి సమానవిధుల
వేడ్క సలిపియు నందఱ వీడుకొలిపి. 110

జనమేజయుని యశ్వమేధము—విశ్వావసుని హితోపదేశము

క. పరివారంబును దానును
గరిపురముం జొచ్చి మెచ్చఁగాఁ బ్రజ లెల్లన్
ధరనేలు చంత నొకతఱిఁ
దురగంబును విడిచెఁ గ్రతుకుతూహల మలరన్. 111

వ. అదియు నాయుధపాణు లైననెఱజోదులు వెంట రా నిరంత
రాయంబుగ ధరాతలం బెల్లఁ ద్రిమ్మరి క్రమ్మఱి వచ్చి యథోక్త
భూరిదక్షిణల భూసురుల కాహ్లాదంబు సమకూర్చుచు నాజనమేజయుం
డున్నయాగశాలఁ జొచ్చినంత నధ్వర్యుండు నయ్యాజమానుండును
దానినాలంభమంత్రోదకప్రోక్షణంబున నపగతప్రాణంబుఁ గావించి
యారేయి దానిచెంత నిద్రింప యజమానురా లగువపుష్టమను
నియోగించి తా మంతంత నుండిరి. ఆకాశ్యయు విధివిహితకర్మా
యత్తయై యట్లుండ నయ్యెడ నెఱింగి వాసవుం డామెఁ గామించి
కామరూపంబున నాగుఱ్ఱంబుమేనం బ్రవేశించి యాదేవిం జెనక
నుంకింపఁ దద్వికారం బెఱింగి యారాణి యధ్వర్యుం బిలిచి
ఘోటకంబు కదలుచున్నది యని చెప్పె. అంత నతండు జ్ఞానదృష్టిం

బరికించి యది యింద్రునిపని యని తేనికి విన్నవించె. అది విని యతండు
మహోఖీలరోషానలజ్వాలలు గ్రక్కుచు శాత్రంబు దాల్చి
దిగ్గనలేచి— 112

చ. శ్రుతివిహితక్రియాచరణశూరుడ నేని సధర్మపాలిత
క్షితివలయుండ నేని మునిసేవనపావనమూర్తి నేని యూ
ర్జితసితకీర్తి నేని ననుఁ జెందినయాఫలమాన,యుర్వి నీ
క్రతువు మహీశుఁ డింక సురరాజునుగూర్చి యొనర్పకుండెడున్. 113

చ. అని శపియించి ఋత్విజుల నందఱఁ జేర్కొని మీయశక్తిచే
తన కిదె సాదుజన్మము వృథా యవమానిత మయ్యెఁ జాలు మీ
పని యిఁక నాదురాజ్యమును బాసి సపుత్త్రికళత్రమిత్రులై
చనుఁ డని పల్క నల్క వెలుచన్ జెలుచంగని వారు చెచ్చెరన్. 114

క. చనిరి నిజావాసములకు,
జనమేజయుఁ డంత యజ్ఞశాలం దనకాం
తను జుట్టియున్నసుదతులఁ
గనుఁగొని రూక్షస్వరంబుగా నిట్లనియెన్. 11

మ. పరరాజన్యకిరీటరత్నరుచిభాస్వత్పాదపద్ముండ ని
ర్జరభూనిర్జరకీర్తితామలయశస్సద్ముండ నై మించునా
శిర మీపాంసుల పాంసులాంఘ్రిహతిఁ గాసింబెట్టె యీజన్నముం
గురువంశంబుయశంబు నామహిమ మున్మూలించె దుశ్శీలలై. 11

చ. పరపరిచుంబితోష్ఠి యగుభార్యను గూడి సుఖింపఁ గోరుకా
పరుఁడును గుక్క ముట్టికొనుపాపపుఁగూటికి నాసపడ్డకా
పురుషుఁడు వేఱొకొ?కమలిపోయినతమ్మిని బోనిదీనిమో
మరయఁగఁ జాలఁ ద్రోయుఁ డిపుడావహశాలకు దవ్వులం బడన్. 11

క. అను చతఁడు వపుష్టమపైఁ
గినియుతటిన్ దివమునుండి క్రిందికి దిగివ
చ్చినవిశ్వావసు వచ్చటి
జను లచ్చెరు వొంద నిట్లు జనపతి కనియెన్. 118

ఉ. ఏమిది కౌరవేంద్ర! తగునే? తగ వేదినమాటలాడి నా
రీమణి రాణి నిట్టు లొనరింపఁగఁబోలునె? వాసవుం డసూ
యామతి నీమజన్నమున కడ్డముపెట్టిన వట్టిమాయకున్
నీమది తప్పుదారిఁ బడె నీసతిదోషము లే దొకింతయున్. 119

చ. నలువుగ మూఁడునూర్ల సవనంబులొనర్చినవాఁడ వీవు నాఁ
జలమున నీమఘంబు కొనసాగినచోఁ దనుఁ బోలు దీవు నాఁ
దలఁపున దీని కీపదను తప్పినఁ దప్పక కీడు మూఁడు నాఁ
దలఁకున వజ్రియశ్వమున దాఁగుటయాత్రము దోషమందువా? 120

ఉ. ఇంతకు నొక్కమాట విను మీవు వపుష్టముగాఁ దలంచు ని
య్యింతి బలారిపీట సుఖయించినరంభ తదాజ్ఞఁ గాశిభూ
కాంతునిపుత్రి నీదుకులకాంతయు నయ్యెను గాన నేలు మా
వంతయుఁ దప్పు లేనియమరాంగన నీజగదేకసుందరిన్. 121

చ. ఇదియును గాక యింద్రుఁ డన నేమనుకొంటి? మహానుభావు లా
త్రిదశుల నేలుసద్గుణగరిష్ఠుఁడు గాఁడె? పతివ్రతామణిన్
మదిఁ దలపెట్టునట్టిమదమత్తుఁడె? జన్మమునం దెఱింగి యి
మ్ముదితను రంభఁ జేసి నిను మోసముచేసెను గాక యన్యమే? 122

క. అనుమానింపకు మిఁకఁ దన
మునిమనుమనికోడ లగువపుష్టమఁ జెనకం
గనునంతటి మూర్ఖుఁడు గాఁ
డనఘుఁడు మఘవంతుఁ డామెయతిసాధ్వియగున్. 124

గీ. అతిపవిత్రచరిత్రకుకులాంగనలకు
నన్యసంస్పర్శమున దోషమంటఁబోదు
మలినతరవస్తుజాతసంపర్కదోష
మగ్నిచంద్రార్కదీప్తులకంటు నొక్కొ? 12

క. మఱియుఁ బతివ్రత లగుసుం
దరులు నమస్కార్య లనుచుఁ దత్త్వజ్ఞులు చె
ప్పిరి యని యెఱుఁగవె? సన్నుత
చరితకుఁ గులసతికిఁ గీడు సలుపఁగ నగునే? 125

వ. అదియునుం గాక. 126

ఉ. ఆధరణీసురోత్తముల నందఱి నింత యనంతభక్తి నా
రాధన చేయు చిప్పు డపరాధ మొనర్చితి, గాని యింద్రుఁ డే
బాధ పడంగఁ గారణ మపారతపోమహిమాత్మతత్త్వసం
బోధబలాఢ్యు లాద్విజులపూన్కికి జంకుటగాఁ దలంచితే? 127

ఉ. కావున సర్వలోకమునుగాలవశంబును గాఁ దలంచి పూ
జావిధి వాసవున్ మఱి ప్రసన్నునిజేసి మహీసురాళిసం
భావనచేసి నిల్పి యనవద్యగుణాభరణాభిరామ నీ
దేవిని గారవింపు నర దేవమునిస్తుతు లొప్ప నెండియున్. 128

క. కృతయాగశతత్రయుఁడగు
చతురుఁడ వఖిలార్థబోధశాలివి నగుటన్
సతతైశ్వర్యసమాహిత
మతిభూతలశక్రకీర్తి మనియెద వధిపా! 129

వ. అని యనునయింప నజ్జనమేజయుండు ప్రసన్నహృదయుండై వైప
మలంఘ్య మని వేదవ్యాసుండు తొల్లి చెప్పిన నీతివచనంబులు
స్మరించి కోపవేగంబుతో నయ్యశ్వమేధయాగంబునకును శాంతి

చెప్పి తనకుఁ జిత్తశాంతి గలిగించిన యాగంధర్వశ్రేష్ఠుఁ గృతజ్ఞతా
పూర్వక ప్రణామపురస్సరంబుగా వీడ్కొలిపి శతక్రతునియెడ వీత
మన్యుండై తనయనాదరణంబు వడసిన యవనీసురోత్తముల మరలఁ
బిలిపించి తోడ్కొంటికై వడి గౌరవసత్కారంబు లాచరించి వపుష్టమం
బ్రీతితో రావించి మృదుమధురాలాపంబుల ననునయించి పదంపడి
సకలపరివారసమేతంబుగా యజ్ఞశాల వెలువడి వచ్చి యిభపురంబు
చొచ్చె. 130

చ. యజనము దానభాజనధరామరపూజన మిష్టదేవతా
భజనము సర్వబాంధవసభాజన ముత్సవయోజనంబుఁ దా
ఋజుమతిఁ జేయు చాత్మహృదయేశ్వరిఁ గాశ్యనుగూర్మిఁ జూచుచున్
బ్రజలు సుఖింప ధర్మపరిపాలన భారతవర్ష మేలుచున్. 131

మ. ఒకనాఁ డాప్తగురుప్రధానతతితో వొడ్డోలగంబుండి య
య్యకలంకం బగుభారతంబు హరివంశాఖ్యానముం బ్రీతితో
సకలంబున్ వినిపించినట్టిముని వైశంపాయనుం జూచి పు
ణ్యకథాగోష్ఠికి డెంద మాసపడసన్మానంబుతో నిట్లనెన్. 132

పుష్కరోదంతము.

సీ. కమలనాభుం డెంతకాలంబు వారాశి
నీరంబులో యోగనిద్ర నుండు ?
కాలకారణుఁ డాతఁ డాలీల నేలొకో
పవళించు? మరల నెప్పటికి లేచు ?
లేచి వెండియు నాత్మలీల నెవ్విధి బహు
చిత్రచరాచరసృష్టి చేయు ?
ఎందఱు బ్రహ్మ లైరింతకుఁ ? బుష్కరం
బున నెట్లు పొడమిరి మునులుసురలు ?

గీ. సకలభూతప్రపంచంబు సమయునప్పుడు
పరమపూరుషుఁ డాతఁ డెచ్చ్పగిది నుండు ?
ననెడి నాసంశయము లెల్ల నణఁగఁ గరుణఁ
బద్మనాభప్రభావం బుపన్యసింపు. 133

మ. అన నత్తాపసుఁ డిట్లు వల్కె జననాథా! బ్రహ్మజిజ్ఞాస మీ
ఘనవంశంబున నుగ్గపా లగుటచేఁ గాంక్షించి తీ విట్లు పా
వననారాయణకీర్తికీర్తనము, నీప్రశ్నాళి కాయూథబో
ధనిరూఢాత్ములు గాక యన్యులు సమాధానంబు లీ నేర్తురే? 134

సీ. కార్యంబు కర్తయుఁ గారణంబును, శాస్త
శాసనీయంబును శాసనంబు,
జ్ఞానంబు జ్ఞేయంబు జ్ఞాతయు, దృశ్యంబు
దష్టయు దృక్కును, దాన యగుచు
సంకల్పనిర్మితస్థావరజంగమ
సర్గంబునకు నధిష్ఠాన మగుచుఁ
బ్రకృతిపూరుషభేదభావమై విలసిల్లు
వేదవేద్యంబు సంవిన్మయంబు

గీ. సత్యసంకల్పసర్వజ్ఞసర్వశక్తి
సచ్చిదానందరూపమై సర్వజగము
నావరించిన నారాయణాఖ్యమైన
యాత్మతత్త్వంబు బోధింప నగునె నాకు ? 135

ఉ. ఐనను బాదరాయణమహాముని సద్గురుఁ డాగమాంతవి
ద్యానిధి నాకుఁ జెప్పినవిధంబున నాదిపురాణమర్మవి
జ్ఞానధనాదితేయముని చంద్రపరంపర తెల్పినట్టిచం
దానఁ బరాత్మతత్త్వము యథామతి నీకు నుపన్యసించెదన్. 136

వ. *దేవమానంబున నాలుగువేలయెనిమిదివందలసంవత్సరములు కృతయుగము. అందు తపశ్శౌచదయాసత్యము లనునాలుగుపాదంబుల ధర్మము నడచును. నాలుగువర్ణములవారును స్వధర్మనిరతులై యుందురు. మూఁడువేలయాఱువందలయేండ్లు త్రేతాయుగము. అందు ధర్మము మూఁడుపాదంబులఁ బ్రవర్తిల్లును. చతుర్వర్ణముల వారును మనోదౌర్బల్యంబున లౌల్యము నొందుదురు. రెండువేల నాలుగువందలవర్షంబులు ద్వాపర యుగము. అందు ధర్మము రెండుపాదంబుల నడచు. నాలుగుజాతులవారును రాజసంబున స్వార్థపరు లగుదురు. క్షుద్రజాతు లావిర్భవించును. కృతయుగమం దలిధర్మసేతువులు తలక్రిందగును. ఒకవేయిరెండువందల హాయనంబులు కలియుగము. అం దొక్కపాదంబున నడచుధర్మంబునకు నాలుగుపాదముల నడచునధర్మము బాధకమగును. సర్వవర్ణముల వారును దామసావిష్టులై కామక్రోధాది దుర్గుణములకు వశ్యు లగుదురు. దయాసత్యశౌచము లంతరించును. వర్ణాశ్రమాచారములు విపర్యయముగాంచును.

ఇట్లు సంధికాలాబ్దములతోడి నాలుగుయుగముల సంవత్సరములు పండ్రెండువేలు. ఆకాల మొక్కదివ్యయుగమనఁబడును. అట్టిదివ్యయుగము డెబ్బదియొక్కమాఱు తిరిగినచో నొకమన్వంతర మగును. సంధికాలములందలి డెబ్బదిరెండువేలదివ్యాబ్దంబులతోడి యట్టిమన్వంతరములు పదునాలుగు జరుగునప్పటి కగువేయిదివ్యయుగముల

* మూఁడువందలయఱువది సౌరమాన సంవత్సరము లొక్కదేవమానసంవత్సరమగును. అనఁగా, సౌరమానమునఁ గృతయుగప్రమాణము ౧౭౨౮౦౦౦ సంవత్సరములు — దేవమానంబున నొకకృతయుగప్రమాణము మన్వంతరసంధికాలము. పూర్వాపరసంధులఁగూడిన పదునాలుగు మన్వంతరసంధులు పదియేనగుటచే సంధికాలాబ్దములు ౭౨ వేలదివ్యాబ్దము లగుచున్నవి.

చ. అనుపమయోగయజ్ఞమున కగ్నులు ఋత్విజు లాగమంబులుం
దనర నిజాంతరంగమునఁ దత్పరమాత్ముఁడు యజ్ఞకర్తయై
యనితరవేద్యరూపమున నట్టు లనేకయుగంబు లాజలం
బున శయనించి యుండునని పూర్వులు చెప్పఁగ వింటి భూవరా! 139

వ. త్రికాలమూర్తియు సచ్చిదానందమూర్తియు నగునప్పురుషోత్తముని యేకార్ణవశయనోదంతము గతమహాప్రలయకాలమున నప్పరమేశ్వరునియవ్యాజానురాగంబునకుఁ బాత్రుండు ననేకయుగసహస్రజీవియు నగుమార్కండేయుండు పునస్సృష్టం బైనయీప్రపంచమున ముముక్షువుల కుపదేశించుటం జేసి యింతమాత్రం బేని దేవతాపసక్రమోపలబ్ధమై తెలియవచ్చుచున్నది గాని లేకున్న నప్పరాత్పరునియనన్యదుర్గ్రాహం బైనయాప్రలయమందలి మహత్త్వ మెఱుఁగ నెవరితరము? కావున నీప్రశ్నముల కెల్ల నొక్కటియే సదుత్తరంబుగా నతివిస్మయానందజనక మైనయాచిత్రకథ వినిపించెద నవధరింపుము. 140

మార్కండేయుఁడు ప్రళయమునఁ బరమాత్మను దర్శించుట.

మ. ప్రలయం బొందిన యీజగంబు తనగర్భంబందు లీనంబుగా
జలజాక్షుం డటు పవ్వళించినతఱిన్ సర్వంసహాతీర్థయా
త్రలు సాగించు చిరాయురున్నతుఁడు మార్కండేయుఁ *డక్షీణపు
ణ్యాలసద్యోగసమార్జితేశ్వరవరావ్యాపన్నుఁడై జాకృతిన్. 141

ఉ. ఆపరమేశ్వరోదరగతాఖిలతీర్థము లాడియాడి యా
త్రాపరితుష్టచిత్తుఁ డయి క్రమ్మఱి తన్ముఖమార్గగామియై
వే పయి వచ్చి యెల్లెడలఁ బెల్లగుచీఁకటిఁ బ్రేటు నాటి చూ
పేపఱి క్రిందఁగూలఁబడియెన్ భయసంభ్రమవిహ్వలాంగుఁడై. 142

* అక్షీణపు । ణ్యాలసద్దివ్యతపస్సమాధి బలనిర్వ్యాపన్న...... పా. అం.
అక్షీణని । ర్మల పుణ్యాంచిత దివ్యయోగబలనిర్వ్యాపన్న–...

శా. ఆయేకార్ణవ మట్లు చొచ్చి యతఁ డాహా స్వప్నమా భ్రాంతియా!
మాయావేశమ? యేమివింత యిది? నిర్మర్యాదగాఢాంధకా
రాయత్తం బయి లోక మిట్లనిలచంద్రాదిత్యతారాదులం
బాయంగారణ మేమి? యేమిగతి యిఁకపై నాకు జీవింపఁగన్.? 143

మ. ధరణీభాగము కానరాదు గిరిబృందం బంతరించెన్ లతా
తరుగుల్మాదులు లేవు జంతుతతి శబ్దం బేని లే దీదశాం
తరముం జొచ్చి జగంబు చేడ్పడుట సత్యం బౌనె? కాకున్న దు
స్తరలోకాంతరమో యి దంచు బహుచింతామోహనిర్మగ్నుఁడై.

చ. అరయఁగలేక సత్య మప్పడాపద దాఁట నుపాయశూన్యుఁడై
మరణము నిశ్చయించుకొని మానస మాతఁడు నూలుకొల్పి యీ
శ్వరభజనంబు సల్పి హిమశైలనిభంబును గోటిసూర్యభా
స్వరమును నీలమేఘసదృశంబగు తత్పురుషోత్తమాకృతిన్. 145

చ. కనుఁగొని యాతఁ డెవ్వఁ డని కన్గొనఁ జేరఁగఁ బోయి యజ్ఞనా
ర్దనువదనానిలంబువడిఁ దజ్జఠరంబును వెండి చొచ్చి ని
ద్రను గని మేలుగాంచినవిధంబునఁ దన్నుఁ దలంచి తొంటియో
జను జగతీతలాటనము సల్పఁగ వెల్వడి యల్లనల్లనన్. 146

చ. హరియుదరంబులోని విపినాంబుధిశైలనదీనదంబుల
ధ్వరములు నాత్మధర్మపరతంత్రము జాతిచతుష్టయంబుఁ దా
నరసి యనంతకాల మచలాంతము గానక యెంత కేని వే
సరి తనచొచ్చినట్టిగతి చాలున వెల్వడివచ్చి వెండియున్. 147

చ. మునుపడినట్టియబ్ధిఁ బడిమున్గుచుఁ దేలుచు నీఁదు లాడుచున్
దనగతి యట్టులౌటఁ బరితాపము నొందుచు నంత ముందటన్

* ఘనవటశాఖ నడ్డముగఁ గ్రాలినకొమ్మపయిం బరుండి యుం
డినయుదయార్కతేజు నొకడింభకుఁ గన్గొని కౌతుకంబునన్. 148

చ. ఇది యొకవేళువింత మును పీవటవృక్షము గానరాదు నా
మది నలరించునీరవిసమానుఁడు బాలుఁడు లేఁడు గాని యేఁ
జదురుఁడ నొక్క యీశిశువుసన్నిధిఁ జేరఁగ నిట్టిమేలు నా
కొదవునొకో?యటంచు వగ నూర్చుచు నమ్మని తల్లడిల్లుచున్.

శా. ఆలోకాంతకుఁ డాజగన్నిలయుఁ డాయాదిత్యనీకాశుఁడా
కాలాత్ముం డగుచిన్నిబాలుకుఁడు మార్కండేయ·వత్సా! భయం
బేలా?నీ కిటు రమ్మ ధీరుఁడవు గావే?యైన నియ్యబ్ధిలోఁ
జాలా డస్సితి వెంతకష్ట మని యాశ్వాసించె నమ్మౌనియున్.

మ. విని యాపల్కులు కోపగించి యెవఁడో పీఁ డిట్లు పేరెత్తి న
న్ననుమానింపక పిల్చె,నాతపము నాయాయుస్సు తేజస్సు నుం
గనఁ డౌరా!నిజ మీప్రమత్తునకుఁ బోఁగాలంబు దాపించెఁ,జే
రొక్కనె నే నన్నిటులా పితామహుఁడు రుద్రుండచ్యుతుం డెన్నఁడేన్?

గీ. ఆత్రిమూర్తులు నన్ను దీర్ఘాయు వనుచుఁ
బిలిచెదరు గాని పేరెత్తి పిలుచువారె?
యిట్లు నన్నవమానింప నిక్కమారుఁ
డేను ఘోరశిరుండ నా నెఱుఁగఁ డేమొ? 152

చ. అనుటయుఁ జిన్ననవ్వు నగి యవ్వటశాయి కుమార!నేనసీ
జనకుఁడు నొజ్జదైవమును సర్వము,నీపిత పుత్త్రికాంక్ష ము
న్ననఘతపంబు చేయఁగఁ జిరాయువుఁ బావకతేజు నిన్ను న
మ్మౌని కిడినాఁడఁ గావునవె పోకట దాఁటితి వీలయంబునన్. 153

* ఘనవట శాఖిశాఖల నొకానొక యాకునఁ బవ్వళించి — ఇది పురాణాంతర వాక్యమునను సరించి వ్రాసినపాఠము.

క. నీ వింతకు బ్రతుకుటయును
నావర్తన మెఱుఁగుటయును నాకతమున నే
కావునఁ గొంకక గురుసం
భావనమతి నన్నుఁ జేరు మార్కండేయా! 154

చ. అన విని భక్తివిస్మయభయంబులు ముప్పిరిగొన్న మానసం
బున మునినాథుఁ డప్పుడు "నమో భవతే జగత్పతే"
యని భగవత్కృపాశ్రయమునందె వటంబెగఁ బ్రాకి యప్పురా
త్మని గని గోత్రనామములతో నిరుగేలు మొగిడ్చి
మ్రొక్కుచున్. 155

చ. కనుఁగవ మానసంబును మొగంబుఁ గలంక దొఱంగ నెంతయున్
వినయవినమ్రగాత్రు డయి వేడ్క మెయిన్ వినుతించి యోసనా
తనపురుషోత్తమా! లయవిధానము సర్గవవర్తనంబు నీ
యనుపమ యోగతత్త్వము దయామతిఁ జెప్పి యనుగ్రహింపవే!

చ. అనుఁడుఁ బరాత్పరుండు విభుఁ డవ్వటశాయి "కుమార! తొల్లి నీ
కనిన సమస్తసృష్టికిని గర్తయు భర్తయు హర్త యైన బ్ర
హ్మను జగదంతరాత్మను జరాచరజాలమ నేన నాతలం
పున మును పంచభూతములు పుట్టును బిమ్మట వానికూడికన్. 157

క. స్థిరచరరూపంబులు స్త్రీ
పురుషవిభేదంబు లగుచు భువనంబులు చె
చ్చెర నేర్పడుఁ బదునాలుగు
వెరవుల బహునామరూపభేదంబులతోన్ 158

క. ఈరీతిని జనియించిన
యీ రేడుజగంబులందు నెందును నే నై
నారాయణనామంబుఁ ద
యారూపముఁ గలుగ నుందు నిచ్ఛాశక్తిన్. 159

గీ. త్రివిధకాలంబు దశవిధదిశలు రేయుఁ
బవలు నెలలును ఋతువు లబ్దములు యుగము
లఖిలతేజంబులు సురాసురాదిగణము
వివిధవర్ణాశ్రమాచారవిధులు నేన. 160

క. శమదమములు సత్యము వే
దము యజ్ఞము పురుషుఁడుం బ్రధానంబును యో
గము సాంఖ్యముఁ దపమును జ్ఞా
నము ధర్మము నాదువిలసనంబులు పుత్రా! 161

క. ఇది యది యని వివరింతునె?
యెది వినఁ గనఁ దినఁగ నఁగ నీయఁగఁ గొనఁగా
నొదవును లోకంబుల న
య్యది యంతయు మామకంబ యగు నిక్కముగా. 162

క. ఈవిధమునఁ బలు తెఱఁగుల
నావిర్భావంబు నొందు నవ్విశ్వమునా
భావనఁ బెంపొంది తిరో
భావంబును గాంచుచుండు బహుచిత్రముగన్. 163

క. యుగయుగమును నేనిట్టులె
జగములు కల్పించి పెంచి సమయింతును నా
దగుమాయ,నఖిలవిశ్వం
బగపడు నాకుక్షి నీలయావసరమునన్. 164

వ. అని యాత్మప్రభావం బెఱింగించి యంత. 165

చ. వనజభవాదు లైనసురవర్యులు కాశ్యపుఁ డాదిగాఁ దపో
ధనులును నాదుకుక్షి నిజధర్మపరాయణులై చరింతు రా
ఘనులను గూడి నామహిమఁ గాంచి సుఖింపఁడు మీ వటంచు నా
తని మరల న్నిజోదరపదంబునఁ జేర్చెను దొంటికైవడిన్. 166

క. ఈవిధి మార్కండేయుం
డావిశ్వేశ్వరునితత్త్వ మారసి తద్గ
ర్భావిష్టుం డయి నిశ్చల
భావంబునఁ బరమహంసభావనుఁ డయ్యెన్. 167

చ. హరిహరమూర్తి యప్పరమహంసయు నట్టి చిరంబు దన్నుఁ దా
నరయుచు యోగదృష్టిని నిరంతనిరంతర తోయసూక్ష్మగ
హ్వరమున నుండి యుండి పరమాద్భుత మైనతపం బొనర్చి యాం
తరసకలప్రపంచముఁ బరంపడి వెల్వడఁ జేయుకోరికన్. 168

సీ. ఆమహార్ణవ మించుకంత గలంచిన
దాన నేర్పడియె రంధ్రంబొకింత
యాచిన్నయాకాశమందు శబ్దంబుతోఁ
గలిసి మొక్కించుక గాలి పొడము
నాగాడ్పు పెద్దదై యర్ణవంబును గడు
వడిఁ గలంచిన దాన వహ్ని పుట్టె
నాయగ్ని వర్ధిల్లి యర్ణవం బింకింపఁ
బెరిగినచదల నావిరియు నిండె.

గీ. దాన వాన జనించెఁ దద్వర్షజలము
నడుము పరమాణుసంఘటనంబు పేర్మి
బురదయై గడ్డగట్టంగఁ బుడమి పొడమెఁ
బద్మనాభునిబొడ్డునఁ బద్మమగుచు. 169

గీ. సురభిళంబు సమున్నతము రుచిరంబు
నగ్నిసూర్యప్రకాశంబునై చెలంగ
సచ్చిదానందసంకల్పజనిత మైన
పార్థివం బగుతన్నాభిపద్మ మప్పుడు 170

మ. పరమాత్ముండును బంచభూతముల నాపాదించి యానందసం
భరితుండై మది లోకసర్గమును సంభావింపఁ దన్నాభిపు
ష్కరగర్భంబున బ్రహ్మ పేరఁ జతురాస్యుండై తదంశంబు గో
చర మయ్యెన్ వివిధప్రపంచరచనాసామర్థ్యసంపన్నమై. 171

చ. అతఁడె హిరణ్యగర్భుఁ డఖిలాగమమూర్తి విధాత నా జగ
న్నుతుఁ డగు,నాహిరణ్మయ మనోహరపుష్కర మే నదీసరి
త్పతికులపర్వతాదికలితం బయి యే డగుదీవు లొప్పు నీ
క్షితి యని కీర్తి కెక్కె మునిశేఖరగీతపురాణపద్ధతిన్. 172

వ. అది యెట్లంటేని వినుము. నారాయణోదరసంజాతంబును బార్థివ లక్షణలక్షితంబు నయి యాపుష్కరంబునం దిమిడియున్న సారవద్భాగంబులె దేవగణావాసయోగ్యంబు లైనహిమాలయాదిపర్వతంబులై దానికర్ణిక మేరుశైలంబై దానినడుమ స్రవించుచమృతోపమానం బైనజలంబె దివ్యసరిత్తులై తదగ్రభాగంబునఁ దొలఁగు సలిలంబె చతుస్సముద్రములై దానికేసరంబులె యసంఖ్యాతధాతుమహీధరంబులై తదూర్ధ్వపత్రంబులె దుర్గమశైలచితంబు లైనమ్లేచ్ఛదేశంబులై దానిక్రిందిరేకులె పాతాళనామంబున దైత్యభుజంగమనివాసదేశంబులై వానికంటెను గ్రింద నున్నభాగంబె మహాపాతకకర్మంబు లొనరించినవారిపాపానుభవంబునకుఁ దగినయుదకసంజ్ఞితంబైనఘోరనరకంబై యేర్పడె ననియు,నందు తొలుత సూచించిన హిమ మేరు నీల నిషధ కైలాస ముంజవ ద్గంధమాదన త్రిశిఖర కాంత మద నోద యాస్త కందర వింధ్య నామకంబులు దేవగంధర్వయక్షకిన్నరాదులక్రీడామందిరంబులై విలసిల్లెననియు,ఆహిమాలయ వింధ్యాదిమహాపర్వతంబుల నానుకొని జీవనదీసరోవరకాననంబుల నలరారుచు వేదోక్తధర్మపరాయణులై నిజవర్ణాశ్రమాచారవిధుల

వర్తించుమానవుల కాకరం బయి భూభాగంబు జంబూద్వీపనామం బున యజ్ఞయాగాదియోగ్యం బైన కర్మభూమి నాఁ బ్రఖ్యాతం బయ్యె ననియు, సకలపురాణజ్ఞు లైనపురాణమునులు ప్రశంసింతురు. ఇదియ యవాఙ్మనసగోచరంబు నప్రతిమానం బమేయంబు నయిన పరమేశ్వరునిత్యసంకల్పప్రభావంబున నావిర్భవించినసకలజగన్మయం బగునాభీపుష్కరము నుదంత మని సనాతనదేవర్షిబ్రహ్మర్షిపరంపరా యత్తమై కర్ణాకర్ణికగా వచ్చుచున్నదని చెప్పి వెండియు వైశంపా యనుండు జనమేజయున కిట్లనియె. 173

పౌష్కరసర్గము

ఉ. ఆకమలాసనుండు పరమాత్మునియాశయముం దలంచి మా
యాకరణంబు చేకొని యనంతరసృష్టిఁ దలంచునంత ము
న్నాకమలాక్షుకుక్షి నణఁగారుతమంబు రజంబునున్ మహా
భీకరరాక్షసాకృతుల వెల్వడియెన్ మధుకైటభాకృతిన్. 174

ఉ. ఘోరశరీరముల్ నిమనకోటులు కామగతుల్ చెలంగ నీ
లారుణవస్త్రధారు లగునద్దనుజుల్ నడగొండలట్లు సం
చారము చేయు చవ్విభునిచక్కి జలంబు గలంచి నూడుచున్
గేరుచు వచ్చి యాభువననిర్మితి చేయువిధాత నల్కమై. 175

చ. కనుఁగొని నీ వెవండవు? మొగంబులు నాలుగు వచ్చె నెట్లు? నీ
జనకుఁ డెవండు? నీ విపుడు సల్పెడికర్జ మ దేమి? మమ్ము మా
ఘనతరబాహుదర్పమును గాంచక యిట్టులు కూరుచుండు దే?
యని మొనరింపర మ్మని మహాహంకృతిఁ బైఁ బడఁబోవునంతటన్. 176

గీ. కమలసంభవుఁ డట్టులే కదలకుండి
యిట్టులనె, నోర నన్నుమీ రెఱుఁగ రొక్కొ?
యెవని నెవ్వా రెఱుంగక యెవ్వఁ డందు
రతఁడు పుట్టించె నను స్రష్ట యనగుదు నేను. 177

చ. అనుటయు దానవుల్ కినిసి ఽయోర! ప్రపంచమునందు మాకుఁ ద
క్కఁ నెగడెనే యెవం డనఁగఁ?ఽగప్పుడు మేము రజస్తమోరజం
బున జగముం ద్రికాలము నఽమోఘముగా నతిలోభమోహక
ల్పనమున నర్థకామసుఖఽబద్ధముఁ జేయుదు మెల్లలోకముల్. 178

క. కావున నెల్లయుగంబుల
మావలనవె విశ్వ మెల్లఽమసలుట గనుచున్
నీ వనినయెవ్వఁ డనువాఁ
డీవును నస్మన్మహత్త్వఽమిపుడెఱుఁగఁ దగున్. 179

చ. అనవుడు నాచతుర్ముఖుఁడు ఽనక్షరసత్యపరాత్మసత్త్వసం
జనితుఁడ నే నతం డఖిలఽసాత్త్వికరాజసతామసప్రపం
చనిలయుఁ డాత్మయోగమునఽసన్మయుఁడై పవళించె నిందె యా
తని బిలువుండు పోకిరి మఽదం బణఁగించు నటంచుఁ బల్కుడున్. 180

చ. సరి యని పోయి వారు జలఽశాయిని గన్గొను శాంతదర్పులై
కరములు మోడ్చి యోవరద!ఽకాలమయా! భువనోదరా! దయా
భరణ! యమోఘదర్శన! యఽపారతపోమహిమా! మహేశ్వరా!
శరణు నమస్కృతంబులు ప్రఽసన్నత చెంది వరం బొసంగవే! 181

మ. అనియర్థించుడు నీశ్వరుండు నగి మీఽరభ్యర్థనీయంబు జీ
వనమా? నాశనమా? వచింపుఁడనఁగా ఽవా "రెవ్వరు న్మన్న చా
వనిచోట న్మరణంబు మాకు లభియింఽపన్నీదుగర్భంబునన్
జనియింపన్నినుఁ గోరువార" మనుడు ఽనారాయణుం డత్తఱిన్. 182

చ. అనయము మీదుకోర్కె ఫల ఽమందును రాఁగలకల్పమందు నా
తనయులుగా జనింతు రది ఽతప్ప దటంచు వచించి యాత్మసం
జనితరజస్తమోమయు లఽసాధ్యపరాక్రము లైనవారలన్
దనతొడలం దణంచె జలఽతల్పగతస్థిరసత్త్వమూర్తియై. 183

వ. అనంతరంబు బ్రహ్మయు నూర్ధ్వబాహుండై మధ్యందిన ప్రభాకరుం బోలి దివ్యతేజఃప్రభాభాసమానుండై పరమాత్ము నాత్మ నెలకొల్పి యుగ్రతపం బాచరింప నవ్యయుండు శివకేశవాత్ముండు నర్ణవశయనుండు నగునప్పరమహంసునియుత్తమాంశంబులై సాంఖ్యాచార యోగాచార్య ఖ్యాతి గపిలనారాయణు లనుమహర్షు లుద్భవిల్లి యప్పద్మసంభవుం జేరి తనతపోబలంబున నుదయించినతమ్ముం జూచి యానందించునతనితోఁ దొలుతఁ దమమతంబులం గలభేదంబులును బరస్పరవిరుద్ధవిషయంబులు నుగ్గడించి చర్చించి తుదకుఁ బరమార్థంబున నుభయమతంబుల కైక్యంబు సిద్ధాంతీకరించి యతనియనుగ్రహంబునకుఁ బాత్రులై రంత నప్పరమేష్ఠియు వ్యాహృతిత్రయంబున లోకత్రయంబును మానసంబునఁ బుత్త్రత్రయంబును సృజింప నమ్మానసపుత్త్రు లతనికి నమస్కరించి తండ్రీ!మాకర్తవ్యం బాన తిమ్మని ప్రార్థించిరి. అప్పుడు బ్రహ్మ తనయంతికంబున నున్నకపిలనారాయణుల సాభిప్రాయంబుగ నీక్షించె నమ్మహామునులును వారిం గనుంగొని "పురుషా న్న పరం కిఞ్చి త్సా కాష్ఠా సా పరాగతిః" అనుశ్రుతిం బ్రతిపాదితం బైనసత్యజ్ఞానానంతమ్ము నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావమ్ము నగునిర్గుణపరబ్రహ్మంబును ధ్యానింపుఁ డని యుపదేశించి వారిం దోడ్కొని తమదారిం జని రంత నప్పితామహుండు వెండియు. 184

చ. అనఘతపం బొనర్చి తనకయంగమునందు సగంబుఁ గాంతఁ గా
నొనరించి యన్నిటం దనకు నుద్ది యనం దగునాలతాంగిపొందున
నఖిలప్రజాపతులఁ గదోయధుల న్నదులన్ సృజించి యం
తన ధవళాంగియు న్నిగమధాత్రియు నైనకుమారికం గనెన్. 185

సీ. అట్లు లోకేశుండు గాంచినవిశ్వేశ ధర్మ దక్ష మరీ చ్యత్రి పులస్త్య
పులహ క్రతు వసిష్ఠ గౌత మాంగిరో భృగు మనువు లనుత్రయో

దశప్రజాపతులును దేవర్షి బ్రహ్మర్షి రాజర్షివంశంబులకుఁ గర్తలైరి. వారిలో దక్షుని కుదయించిన యదితి దితి దను కా లానాయు స్సింహికా ముని ప్రబోధా సురసా క్రోధా వినతా కద్రువు లను పండ్రెండుగురుపుత్త్రికలును మరీచిబ్రహ్మపుత్త్రుం డగుకశ్యపప్రజాపతికిని రోహిణ్యాదిసంజ్ఞలు గలసప్తవింశతితనూజలు చంద్రునికిని భార్య లైరి. అందు కశ్యపుని కదితిగర్భంబున నింద్ర విష్ణు భగ త్వష్టృ వరుణాం శార్యమ రవిపూష మిత్ర మను పర్జన్యు లనుద్వాదశవిధదివాకరులు వరిష్ఠులై యాదిత్యు లన నుదయించిరి. దితియందు దైత్యులును దనువునందు దానవులును కాలయందు కాలకేయాసురరాక్షసులును అనాయువునం దాధివ్యాధులును సింహికయందు గ్రహములును మునియందు గంధర్వులును ప్రబోధయం దప్సరసలును సురసయందు సరీసృపములును క్రోధయందు భూతపిశాచయక్షగుహ్యకులును గోవులు గాక తక్కినచతుష్పాదంబులును వినతయం దరుణగరుడులును కద్రువునందు సర్పరాజంబులు మహీధరంబులు నుదయించిరి. మఱియుఁ బరమేష్ఠిగాంచినలక్ష్మి కీర్తి సాధ్యా విశ్వా మరుత్వతీ నామక లైనపంచకన్యలును ధర్మునకు ధర్మపత్ను లైరి. అందు లక్ష్మికిఁ గాముఁడు కీర్తికి క్రథునాదులు సాధ్యకుసాధ్యులువిశ్వకు విశ్వేదేవులు మరుత్వతికి మరుత్గణంబును బుట్టిరి. బ్రహ్మతొలికూఁతు రగుగాయత్రికి నాలుగువేదంబులు నుదయించె. మఱియు నయ్యబ్జయోని కామరూపిణి యగుతనయార్ధాంగిని గోరూపధారిణి యగుసురభిని గావించి దానిపొందున నిర్ఋతి సజైకపా త్పినాకి మృగవ్యాధ దహ నేశ్వ రాహిర్బుధ్న్య కపాలి రుద్ర సేనానులను నేకాదశరుద్రులను గోవృషభంబును నానావిధధాన్యంబులను బహువిధలతా తరుగుల్మంబులు నోషధీసమూహంబు నుత్తమం బైనయమృతంబు నసుంధ

త్యారుణీసురభీనామకం బైనపుత్రీత్రయంబును చ్యవనాదితనూజులను సృజయించె. అందుసురభి ధర్మునకు సహధర్మచారిణియై యష్టవసువులం గనియె. ఇట్లు లోకత్రయంబు పుష్కరమూలంబుగ నావిర్భవించి వర్ధిల్లె. ఈపౌష్కరసర్గవృత్తాంతంబు సకలదురితహరణంబు గోప్యంబు నగు నని వివరించినంత నాఱేఁడు సంతుష్టాంతరంగుఁడై మునీంద్రుని కిట్లనియె. 186

బ్రహ్మయుగము

చ. పరమమునీంద్ర! నీకరుణఁ బంకజనాభమహత్త్వతత్త్వసం
భరితము నద్భుతంబు నగుపౌష్కరసర్గ మెఱింగితిన్ సవి
స్తరముగ, సాంఖ్యయోగములసత్యము తేటపడంగ వ్యాసవా
క్పరిచిత మైనబ్రహ్మయుగవర్ణన మింక ననుగ్రహింపుమీ! 187

చ. అనుటయు మౌని యిట్లనె ధరాధిప! సుస్థిరచిత్తవృత్తివై
వినుము త్రికాలసత్యము నవేద్య మచింత్య మనామరూపవ
ర్తనము నఖండ మైనపరతత్త్వ మొకండు సదాత్మకంబు దాఁ
దనకు నిమిత్తమై యవిదితస్వపదంబు ననాదియై తగున్. 188

చ. అదియె పరాత్పరుండు పరమాత్ముఁడు పూరుషుఁ డాద్యుఁ డంచుఁ బ్రాఁ
జదువులు వల్కు నవ్విభుఁడు సర్వజగంబు సృజింతు నేను నా
ముదమున బ్రహ్మభావమునుబొంది యహంపదవాచ్యుఁ డయ్యె న
ప్పదమునఁ బంచభూతములు భౌతికముల్ జనియించె నెల్లెడన్. 189

చ. అరయ నతం డహమ్మనుట యప్పద మందు సమస్త మీచరా
చరజగ ముప్పతిల్లుటయు సన్నుతి కెక్కె స్వభావ మంచు, స
ప్పురుషుఁడె నైజమాయ జగముల్ గలిగించియు నిండియుండ దదం
తరచరుఁ డయ్యు ద్రష్టయయుఁ దాఁ గన రాక వెలుంగుజ్యోతియై. 190

మును వివరించినట్లు మునుమున్ను తదీశ్వరమాయచే జనిం
చినవియదాదిభూతములఁ జేవయు లావును గల్గు పృథ్వి నీ
టను బడి మున్గిపోవుచుఁ "గటా! పయినుండఁగఁ గోరి క్రింది కిం
కను దిగజాఱుచుంటి గతి గల్గదొకో నను నుద్ధరింపఁగన్!" 191

అని కడు మొఱ్ఱవెట్టఁ బరమాత్మ తదార్తరవంబు విన్నచో
ప్పుననె వరాహరూపమును బూని తటాలున దూఁకి యర్ణవం
బున నడుగంట మున్గి తన పో టగుకోఱలఁ బట్టి యెత్తి భూ
మిని బయి నిల్పి తా నధిగమించెను వెండియు బ్రహ్మాభావమున్. 192

అట్టిబ్రహ్మమయంబు దివ్యంబు నైన
తేజ మాకాశ మనఁగ నుతింపఁబడియె
అందు జనియించి బ్రహ్మ విధాత యగుచు
సర్వభూతపితామహసంజ్ఞ వడసె. 193

నాఁటఁగోలెను బ్రహ్మమానసముబలిమి
నేఁటి దనుకను ధర యిట్లునిలిచియుండెఁ
దాదృశజ్ఞానయోగమే ధర ధరించు
శేషకూర్మాదు లని ప్రశంసింపఁబడును. 194

ఇమ్మగ నట్లు నిల్చిన మహీసతిగర్భమునుండి వచ్చునీ
రమ్మునఁ గల్గినట్టివివరమ్మున మేరువు పొల్చె దానియ
గ్రమ్మున సూర్యమండలము గ్రాలెఁ బ్రభాకర మాచు దానిమ
ధ్యమ్మున నుండి వెల్వడె సుధామయకాంతులఁ జంద్రబింబమున్. 195

ఉమ యనఁగ బ్రహ్మవిద్య యాయమను గూడి
సోముఁ డనఁగ సనాతనధామభూతుఁ
డైనయాబ్రహ్మ తన్మండలాభిమాని
బ్రాహ్మణాధ్యక్షుఁ డగుచును బరఁగె నట్లు. 196

క. ఆసోమునియాస్యంబున
శ్వాసం బక్షరమయంబు సర్వార్థసము
ద్భాసక మగు తేజంబున
భాసిల్లుచు వెడలె వేద వాఙ్మయ మగుచున్. 197

గీ. మఱియుఁ బరమాత్మమహిమసంభవము లైన
యాచతుర్వేదములయర్థ మాత్మఁ దలఁచి
యాధిదైవికనిర్మాతకమైనసృష్టి
కడఁగి యాధ్యాత్మికార్థసంఘటన కపుడు. 198

చ. సలిలము మాంసశోణితవసామదమజ్జలు,భూమి చర్మ మె
మ్ములు,గగనంబు కర్ణములు మున్నగుచిల్లులు,పావకంబు క
న్నులు,పవనంబు ప్రాణములునుం గలిగింపఁగ ముఖ్యకారణం
బులుగఁ దలంచె దివ్యుఁ డగుపూరుషు నొక్కని జీవసంజ్ఞునిన్. 199

గీ. ఆసనాతనపురుషుఁడే యట్లు జీవ
పురుషుఁడై యింద్రియంబులఁ బొందుకతన
నాత్మతత్త్వంబు మఱచి మాయావశుఁ డయి
మసలుచుండు శరీరాభిమాని యగుచు. 200

గీ. ఆతఁ డెంతకు నిజతత్త్వ మరయలేఁడొ
యంతదనుకను సంసార మాశ్రయించి
పూర్వపూర్వానుగతకర్మభోక్త యగుచు
మరణజననప్రవాహనిర్మగ్నుఁ డగును. 201

గీ. ఇంద్రియంబుల నిర్జించి యెపుడు యోగ
శక్తిచేఁ దన్నుఁ దాఁ గనఁ జాలు నతఁడు
సర్వబంధంబు లప్పుడే సడలిపోవ
బ్రహ్మభావంబు గాంచి కైవల్య మొందు. 202

వ. ఇయ్యది యఖిలవేదాంతవిజ్ఞానసునిశ్చితం బైనపరమాద్వైతసిద్ధాంతం
బింక దీని నిటుంచి ప్రకృత ప్రసంగం బాకర్ణింపుము. 203

గీ. ఆది నవ్యక్తుఁడై యట్లువ్యక్తరూప
మలర నావిర్భవించిన యట్టిపంచ
భూతమయుఁ డైనయాదివ్యపూరుషుండె
బ్రహ్మ పరమాత్మ స్రష్టనాఁ బరగుఁ జుమ్మి. 204

ఉ. ఆతఁడు దివ్యపూరుషసమాఖ్యుఁడు నై జశరీరకాంతి వి
ద్యోతితమేరుపృష్ఠమున నుండి సనాతన మాత్మ తేజమున్
జేతమునందు నిల్పి గురునిష్ఠఁ దపం బొనరించెఁ దా నసం
ఖ్యాతసమంబు లాత్మజని తాగమతత్త్వపరాయణాత్ముఁడై. 205

గీ. అతనితపమున కునికిపట్టయినయట్టి
యతివిశాలంబు రమణీయ మైనమేరు
శిఖరమే బ్రహ్మలోకమై చెన్నుమీఱె
నతఁడు నట్లుండి సృష్టి చేయయందలంచి. 206

గీ. తాన యానందలీల ద్వంద్వంబు గాక
నలరి క్రీడించి యవ్యక్తమక్షరంబు
నైనతన తేజమున నభివ్యక్తపఱిచి
క్షరము నామరూపాత్మకసర్గ మతఁడు. 207

గీ. బ్రహ్మవిష్ణు మహేశ్వరాహ్వయము లలర
సకలభౌతిక జగదధిష్ఠాన మఖిల
కారణంబును సర్వకార్యంబు నగుచు
విశ్వరూపంబు ధరియించి వెలసె నంత. 208

క. తొలి వెలసిన వేదంబుల
నలు మొగములఁ దాల్చినట్టి నలువముఖమునం
గలిగిరి బ్రహ్మోక్తవిధుల్
వెలయింపఁగఁ జాలునట్టి విప్రులు తొలుతన్. 209

గీ. బ్రహ్మముఖమున జనియించి బ్రహ్మ మెఱిఁగి
బ్రహ్మపారాయణ మొనర్చి బ్రహ్మవిధుల
నాచరించుట బ్రాహ్మణు లైరి వారు
వారె పురుషార్థముల కాలవాల మైరి. 210

గీ. బ్రహ్మములు లీనమై యుండు బ్రహ్మమందు
బ్రహ్మములయందు లీనమై బ్రహ్మ ముండు
ననెడిపరమార్థ మెఱుఁగు బ్రాహ్మణుఁడె బ్రహ్మ
వేత్త నా వేదవేత్త నా వినుతి కెక్కు. 211

వ. మఱియు విజ్ఞానఘనుం డగునప్పరమపురుషుని నేత్రంబుల ఋగ్యజుస్సులును, జిహ్వాగ్రంబున సామంబును, మూర్ధంబున నథర్వవేదంబును బొడముటం జేసి పురుషోత్తమోత్తమాంగ సంభూతంబైన వేదచతుష్టయం బెల్లవిద్యలకు శీర్షంబై బ్రహ్మయజ్ఞాంగంబై పరిఢవిల్లె నిత్యబ్రహ్మయజ్ఞనిష్ఠుండై యింద్రియ నిగ్రహంబున నరివర్గంబు నిర్జించి సాధనచతుష్టయసంపన్నుండై సత్త్వగుణప్రధానుండై యమనియమాద్యష్టాంగ యోగాభ్యాసంబున నాత్మతత్త్వానుసంధానంబు గావించు బ్రాహ్మణుండు సర్వబంధవిముక్తుండు జీవన్ముక్తుండు పునరావృత్తిరహితుండునై శాశ్వతంబైన బ్రహ్మానందభావంబు నొందు నిట్లు సత్త్వప్రవృత్తిని సకలఫలత్యాగపూర్వకంబుగ నిఖిలవేదోక్తకర్మంబు లాచరించుచు నిర్వికల్పసమాధిని బ్రహ్మానంద మనుభవించు సమయంబె బ్రహ్మయుగము నాఁబడు నదియునుం గాక యిప్పట్టున నింకొక విశేషంబు వక్కాణించెద సావధానుండవై యాకర్ణింపుము. 212

బ్రహ్మ యజ్ఞము చేయుట.

చ. అనఘతపోగరిష్ఠులు జటాజినవల్కలధారు లాత్మవ
ర్తనులు జితాంతరంగు లగు బ్రాహ్మణవర్యులు మేరుపర్వతం
బున నతిపావనం బగుతపోవనమం దొకనాఁడు పంకజా
సనుఁ గని భక్తిమైఁ గ్రతువు సల్పఁగఁ బ్రేరణచేసి రంతటన్. 213

ఉ. ఆపరమేష్ఠి వల్లె యని యాహవయోగ్యపదార్థ సంతతుల్
దాపున నవ్వనీస్థలిఁ జెలంగ సరస్వతిఁ గూడి యజ్ఞదీ
క్షాపరుఁడయ్యె మంత్రములుఁ గర్తయుఁ భోక్తయుఁ దానుగాఁగ స
త్తాపసు లెల్ల ఋత్విజులు ద్రష్టలు వేత్తలు గాఁగ నయ్యెడన్. 214

గీ. అధ్వరాంగంబు నాగ్నేయ మైనజమ్మి
చేవ నరణిఁగఁ జేసి త్రచ్చెను విధాత
దాన జనియించె నగ్నిహోత్రంబు దానిఁ
బ్రజ్వలింపఁగఁ జేసె నధ్వర్యుఁ డెలమి. 215

ఉ. అంతట యాగకల్పవిహితాఖిలహోమము లాచరించుచున్
శాంతమనస్కు లాగమవిశారదు లైనమహీసురోత్తముల్
స్వాంతముఁ జేసి రాసలిలజాసనుజన్మము సర్వభూతజా
తాంతరవర్తి యైనపరమాత్ముని కర్పణ మంచు నత్తఱిన్. 216

చ. సరసిజసంభవుండు తనజన్మముఁ గూరిమిఁ దీర్చినట్టియా
ధరణిసురాళికిం దగినదక్షిణ గాఁగ నొసంగె రమ్యకం
దరము సుగంధిపుష్పఫలసన్మలతాతరుసుందరంబు భా
స్వరమణిహేమరంజితవిశాలతటం బగుమేరుశైలమున్. 217

ఉ. దానిఁ బ్రతిగ్రహించి వసుధామరు లెల్లరు మున్ను లేనిదు
ర్మానము మానసంబు లలమం దమపాళులకై పెనంగి యొ
వ్వానికి వాఁడె పెద్ద దగుభాగము గైకొనఁగా దురాశ న
ద్దానిఁ బగుల్పఁ జేసి యమితం బగుయత్నము నెల్లభంగులన్. 218

గీ. గోరంతపసిండియే న
మ్మేరువునన్ గిల్లికొనెడికోమెయి గానక వే
సారుచుఁ జదికిలఁబడి ని
ట్టూరుపు పుచ్చుచును లేవఁ నోపక యుండన్. 219

గీ. ఆపుడమివేల్పు లట్లు నిరర్థకముగఁ
బడుప్రయాసంబు గాంచి యోర్వంగ లేక
యాహిరణ్మయధరణీధ రాభిమాన
దేవత వచించె నిట్టు కలదృశ్య యగుచు. 220

మ. వినుఁడీ బ్రాహ్మణులార! సుస్థిరము దుశ్ఛేద్యం బహార్యంబు నీ
కనకక్ష్మాధర మేడ? నొండొరులపైఁ గ్రౌర్యంబు మాత్సర్యముం
గనలుం బూనినమీర లేడ? నిటు లాకల్పాంత మీపర్వతం
బును భేదింపఁ గడంగి తీయుదురొకో పూసంతబంగార మేన్? 221

క. మీ రెంత కీపరస్పర
వైరంబు వహింతు రంతవఱకు నిజం బీ
మేరువున నింతముక్కయుఁ
జీరఁగ మీతరము గాదు సిద్ధము సుండీ! 222

మ. అనుపర్వతదేవతోక్తులను దా నాలించి యవ్విప్రు లె
క్కునకోపంబును డించి శాంతి మదిలోఁ గీలించి యన్యోన్యమై
త్రిని బాటించి ధనార్జనంబుపయి నిర్వేదంబునం దొంటిభం
గిని విజ్ఞానధనార్జనంబునకు రక్తిం జూపి రొక్కమ్మడిన్. 223

సీ. బ్రహ్మయజ్ఞమునఁ బావన మైనయమ్మేరు
భూధరం బానాఁడు మొదలుగాఁగ
బ్రహ్మలోకఖ్యాతిఁ బరఁగె నాబ్రాహ్మణు
లాపుణ్యభూమియం దధివసించి

శ్రమాచారసంపన్నులై యంత
రరివర్గ మల్లన నణఁగఁద్రొక్కి
పస్స్వాధ్యాయకర్మతత్పరు లయి
బ్రహ్మవిద్యాగోష్ఠిఁ బరవశులయి
బజగదంతరాత్ముఁ డనాదిమధ్య
ఁడు సర్వాత్ముఁ డానందమయుఁడు నైన
పూరుషు సేవించి భవ్య మైన
మార్గంబు గాంచిరి మోదమలర. 224

లింద్రియనిగ్రహంబు బలరఁ నెవ్వ
వేదోక్తకర్మంబు లాచరించి
విద్యాగరిష్ఠులై పరగుచుందు
హాత్ములు మోక్షంబు నందఁగలరు. 225

పలికిన యమ్మునిఁ గని
జయుఁ డవ్వరాహచరితము నరసిం
పుణ్యకథయు వామను
సంతంబు తెల్పు మని యడుగుటయున్. 226

ఇది
భాషానుశాసన ప్రేమతత్త్వకలివిడంబన సంస్కృతవాఙ్మయ
చరిత్రాద్యనేకకృతికర్తయు, ఆంధ్రవిశ్వకలాపరిషత్కలా
శాలాసంస్కృతాంధ్ర భాషాధ్యాపకుఁడునైన
మల్లాది సూర్యనారాయణశాస్త్రిరచించిన
యాంధ్ర భవిష్య పర్వమునందు
ప్రథమాశ్వాసము

ఆంధ్ర భవిష్య పర్వము

ద్వితీయాశ్వాసము

శ్లో. చరాచరజగత్సర్వం,య దిచ్ఛామాత్రనిర్మితమ్,
సచ్చిదానంద మవ్యక్తం తత్తేజ స్సంస్మరామ్యహమ్

వ. దేవా!వైశంపాయనుండుజనమేజయునకిట్లని చెప్పందొడంగె

—బ్రహ్మ యింద్రాదులకాధిపత్యము లిచ్చుట.—

క. కారణకారుణుం డగు శ్రీ
నారాయణునాజ్ఞం బూని సనలినాసనుం డీ
యీరేడుజగంబుల నొగిం
దీరిచి తన్నాయకుల విరధింపం దలంపన్.

గీ. దివ్య మాదిత్యతేజంబుగ తేజరిల్ల
నదితిగర్భంబునం బుట్టె నఖిలలోక
పాలకుం డైనవిష్ణువుగ వజ్రకవచ
ధారియై సుమనోమనోహారి యగుచు.

క. జనియించినయబ్బాలుని
మునినాథులు సకుశహస్తములం గూరిమి నె
త్తినకారణమునంగ గౌశికుం
డనుపేరం బరంగె నాతండ డాదిత్యులలో.

చ. జలజభవుండు నాకుణమగ సర్వకళాపరిపూర్ణు దేవతా
కులపతితిలకుణాంచితు నశకుంఠిత తేజు నుదారుం గౌశికున్
గొలువంగ నెల్లనిర్జరులు,గోరి భజింపంగ నెల్లతాపసుల్,
తొలి యభిషిక్తుం జేసి సురగలోకముం బ్రోవంగ నంత నేమిమిన్.

సీ. బ్రాహ్మణౌషధి తపో గ్రహ తారకా యజ్ఞ
ములవిభుత్వంబు సోమున కొసంగి,
యఖిలనదీసాగరాధిపత్యంబును
వరుణదేవున కిచ్చి, వాయువునకు
నాకాశశబ్దబలాధిపత్యంబును,
యమునకుఁ బితృలోకసమభిరక్ష,
వహ్నికి బహువిధప్రాణిసంరక్షణ,
మర్థవిభుత్వంబు యక్షపతికి,

గీ. నైరృతునకు నిశాచరనాయకత్వ
మాదరంబున నొసఁగి యత్యంతభక్తి
నఖిలలోకలయాధిపత్యంబుతోడ
సకలభూతేశ్వరత్వ మీశ్వరుని కిచ్చె. 6

వ. మఱియు నప్సరోగణంబులకుఁ గామదేవుని గంధర్వులకుఁ జిత్రరథుని సాధ్యుల కరుణని దైత్యరాజ్యదానవరాజ్యంబులకు హిరణ్యాక్షహిరణ్యకశిపులను, అనాయుషాపుత్రులకు వృత్రుని గాలకేయులకు మహాకాలుని నిఖిలచతుష్పాదజాతులకు నందిని వివిధవిహంగకులంబులకు వినతానందనుని సకలసరీసృపంబులకు శేషవాసుకితక్షకులను బహుళోత్పాతంబులకు రాహువును దినపక్షమాసాయనంబులకు సంవత్సరుని బయోదంబులకుఁ బర్జన్యుఁ బర్వతంబులకు హిమవంతుని నాయకులఁ జేసి వారెల్లరు తమయాధిపత్యంబులు నిరంతరాయముగ నిర్వహించుచుండఁ దాను సర్వద్రష్టయై యానందించుచు బుష్కరంబున నుండె నంత నొక్కసమయంబున.

వరాహప్రాదుర్భావము.

క. పరమేశ్వరు మాయ ధరా
ధరములు పై కెగసి పక్షదర్పంబున ని
ర్జరమార్గంబునఁ బడమటి
కరిగి హిరణ్యాక్షుపురముఁ గనారసి లీలన్.

చ. ధరణికి డిగ్గి యేన్గులు ప్రాకదంబును జొచ్చి కలంచుభంగి నా
ప్పురముఁ గలంచి యాడె "సురకష్టంగవృపీడకు నోర్చి నె యీ
సురరిపుప్రోలు? నేఁడె యిది కచూర్ణముగాదె?" యనుచు నెల్లమం
దిరములు నేలమట్టముగఁ గదిగ్గనఁ గూలఁగ ద్రొక్కి యార్చెఁగన్. 9

ఉ. తల్లికి బిడ్డ యన్నలకుఁ గదమ్ముఁలు చెల్లెలి కక్క తండ్రికిం
దల్లియుఁ బిల్ల లెక్కడఁ గనంబడకప్పుడు పోయి తొల్గినన్
బెల్లగు నేడ్పు లార్పులును గబొబ్బ లవెల్లను బొల్పు నొప్పఁగన్
గొల్లున గోలుగో లనుచుఁ గూయిడు చేగిరి పౌరులెల్లరున్. 10

చ. అపుడు హిరణ్యనేత్రుఁడు గసహార్యదురాక్షతఁ దూలకింపక సం
కుపితమనస్కుఁడై కొలువుకూటము చేరి యమాత్యవర్గయో
ధపతులఁ గాంచి నాబలము దర్ప మెఱుంగక యిట్లు శత్రువా
చపుఁబనికిం గడంగె నిద సహ్యము లెంత దెసకనుగ్రతన్. 11

చ. అని వచియించి పౌరతతి నాపదకుం దొలఁగించి నెమ్మనం
బునిచి యమాత్యవర్గముఁ యోధపతుల్ చతురంగసైన్యముస్
గొని తనతోడ రాఁ గదలెఁ ఘోరరణాచరణాభిలాష సం
ధనసహితంబుగా నమర నాథపురంబును ముట్టడింపఁగన్. 12

క. తనపురికి హిరణ్యాక్షుం
డని సల్పఁగ వచ్చుచుండె ననని చారులచే
వినిన సహస్రాక్షుండును
ఘనవాహినితోడ నెదురుగాఁ జనుదెంచెన్.

ం నొక్కట
ము కాలిక్కోదధులగతిన్
భ ట
ధ క వాద్యధ్వనితో. 14

డు సురాసురవీరు లొనర్చునస్త్రశ
స్త్రానిశితాయుధకుంతగదాకుఠారదు
ర్గరిఘపట్టిసతోమరభల్లచాపవి
పరుషధ్వని భీకర మయ్యె నయ్యెడన్. 15

విశాలవక్షుఁ పిశంగస్ఫీత కేశుండు నం
దుగ్రరూపుఁడు హరిశ్మశ్రుఁడు కల్పాంతమృ
హిరణ్యనేత్రుఁడు "చనుండో ద్దండు పోరుం"డటం
చికొల్పి చే విసరుచుం జొత్తెంచినంతన్ సురల్. 16

లునసురాధిపతిం గని యీషదుచ్ఛల
స్సాజ మగుమానము పేరిమి నాయుధంబులం
ముందు చన బోరునఁ బోరికిఁ బోయి శస్త్రసం
శాచరగణంబులయా పణఁగించునట్టిచిన్. 17

వేగమున దైత్యులు దేవబలంబు నంత న
భగ్నరథపుంజము మ్రొగ్గినదంతివాజిరా
యుధోత్కరము చోఁలలు,గండలు గండుమీలు, భూ
లస మంబువుగ సాగర మయ్యె భయంకరంబుగన్. 18

బుఁ గంధరయుగంధర జుట్టును జుట్టుఁ బట్టి ని
వరాల్ బ్రితుకు చావు లెఱుంగక ఘోర మల్లసం
వ వారిపదఘట్టన గ్రిక్క దలెన్ ధరిత్రి త
స్ట్ర జానుభుజఘాతములన్ మఱుమ్రోఁగె దిక్కులున్. 19

చ. దనుజులయుమ్మహోద్ధతికిఁ§దాళక వెన్కకు జంకి నిర్జరుల్
ఘనతరభీతి నల్గడఁ గ§కావికలై పఱవంగ వారలన్
బనుకుచు నింద్రుఁ డోడకుఁడు§ పాఱకుఁ డంచును మందలించి ని
ల్పినతఱి దైత్యు లెల్లరు ని§లింపపతిన్ వడి ముట్టడించుచున్. 20

చ. పరిఘము లాయుధంబులును§ బాణములుం బరగింప నొచ్చియుం
బరవస మొప్ప వాసవుఁడు§ బాణకృపాణశతారధారలన్
జెరచెర వారలన్ జెలఁగి§ చీల్చుచు నంబుధిఁ ద్రచ్చినట్టిమం
దర మన దిర్ధిరం దిరిగె§ దానవసేనఁ గలంచు చయ్యెడన్. 21

ఉ. పున్నమనాఁటిసాగరుని§పోలికిఁ బొంగుచు భీమరోషసం
పన్నుఁడు దైతన్యనాధుఁడు సు§పర్వులపైఁ బడి వారలన్ గదా
భిన్నశిరస్కులం బరిఘు§పీడితబాహుల ఖడ్గసాయక
చ్ఛిన్నపదోరువక్షులను§ జేసి దిశల్ పగులంగ నార్చుచున్. 22

చ. ఉరవడిఁ బోయి న న్నెదిరి ♦యోర్చు మి దే చనుదెంచితిన్ సురే
శ్వర!నిలు మంచు వజ్రముఖ♦వహ్ని శిఖావలి నంపవానలం
గురిసి శమింపఁ జేసి యెద♦కున్ గుఱిపెట్టుచు స్తంభనాస్త్రముం
బరప నతండు మ్రాన్పడె సు♦పర్వులు చూడఁగ ఱిచ్చపాటునన్.23

ఉ. చేవ తొఱంగి మ్రాన్పడి శ♦చీపతి యట్టులె వ్రాలియుండ నై
రావతకుంభపాళిని,బ♦రాజితులై సురవీరు లాత్మర
క్షావిధి లేక కట్టువడి ♦సంకట మొంద జగత్త్రియంబు త
న్నే వరియించినట్లు లసు♦రేశ్వరుఁడుద్ధతుఁ డయ్యె నయ్యెడన్. 24

చ. మును మధుకైటభాసురుల♦పోత్ర మణంచినసత్త్వమూర్తి వా
ర్ధిని దిగఁబడ్డభూమిఁ బయి♦దేల్చినయాదివరాహమూర్తి ద్రె
క్కొనినసమస్తలోకములఁ♦ గుక్షిని దాల్చినవిశ్వమూర్తియై
తనరినవిష్ణుమూర్తి విబు♦ధస్థితి నారసి యుగ్రమూర్తియై. 52

గీ. శంఖచక్రగదాఖడ్గ♦శార్ఙ్గహస్తుఁ
డగుచుఁ దొంటివరాహదే♦హంబు దాల్చి
యాహవస్థలిఁ బొడసూపి♦ యరులగుండె
లవియఁ బూరించెఁ బాంచజ♦న్యంబునంత. 26

క. ఆనినదము విని దనుజుల
మానసములు బెగ్గడిల్లె ♦ మరుదాననముల్
దీనత విడనాడెను జతు
రాననుఁడును వచ్చినిలిచె ♦ నాహరిపజ్జన్. 27

గీ. అట్లు మాయా వరాహమై ♦ యరుగుదెంచు
నరుణకమలాక్షుఁ బుండరీ ♦ కాక్షుఁ జూచి
యాహిరణ్యాక్షుఁ డపుడు ర ♦ క్తాక్షుఁ డగుచు
సేనఁ బురికొల్పి తా విల్లుఁ ♦ జేతఁ బట్టె. 28

ఉ. అత్తఱి దైత్యవీరులు శ♦తారసమానములైన యమ్ములుం
గత్తులుఁగోల లీ♦ఁటెలును గాటముగా విసరంగ నన్నిటిం
దుత్తునియల్ వొనర్చుచుఁ జ♦తుర్భుజుఁ డందఱి కన్నిరూపులై
మిత్తి మసంగినట్లు రణ♦మేదిని దైత్యులఁ గూలఁగొట్టినన్. 29

చ. అనలునిమాడ్కి మండిపడి ♦ యాదనుజేశ్వరుఁ డొక్కశక్తిఁ జే
కొని పరుగెత్తివచ్చి నినుఁ ♦ గూల్చెద నంచు వరాహమూర్తిఱొ
మ్మున గుఱిచేసి వేయ నగు♦మోమున దానిని జేరనిచ్చి య
య్యనఘుఁడు హుమ్మనంగ నది♦యంతన బెండయి కూలె నేలపై.

చ. అపుడు విరించి మేలు బళి ♦ యంచు నుతింపఁగఁ గిన్క హెచ్చి య
చ్చపలుఁడు విల్లు పట్టి విష♦సాయక మేయఁగఁ బోవఁ జక్రియా
రిపునిశిరంబు వ్రేల్మిడి ధ♦రిత్రిని గూల్చెను జక్రధారచే
నపహతశేష మైనదను♦జావళి దిక్కఱి దిక్కులంటఁగన్. 31

గీ. దానవాన్వయనాశనార్థము వరాహ
మైనయాచక్రపాణి య♦ట్లద్భుతముగ
రక్కసుల పీఁచ మణఁచి హిరణ్యనేత్రుఁ
గూల్చి యమరేంద్రు బంధవి♦ముక్తుఁ జేయ. 32

ఉ. పోయినప్రాణముల్ మరలఁ♦ బొందెలఁ జేరినయట్లు లేచి నా
రాయణుఁ జూచి మ్రొక్కి యమ♦రప్రభువాదిగ దేవతల్ మహా
పాయమునుండి మమ్ము నెడఁ♦బాపితి వోనిగమాంతవాస! నీ
సాయము గల్గకున్న మముఁ ♦జంపును దప్పక దైత్యుఁ డింతకున్.

గీ. నీదుకూరిమికలిమిని ♦నిశ్చయముగ
నంతకునినోటినుండి పై ♦కరుగుదెంచి
యమ్మకడుపునఁ బుట్టితి♦మయ్య మరల
నిన్ను నేమని పొగడంగ నేర్తుమింక? 34

క. పరమేశ్వర కరుణాకర!
పురుషోత్తమ దేవదేవ ♦బుధవత్సల! నీ
చరణంబులె శరణంబుగఁ
బరిచర్య లొనర్చి బ్రతుక ♦వర మి మ్మనుడున్. 35

వ. సకలలోకరక్షకుం డైనయప్పుండరీకాక్షుండు దుందుభిస్వనంబుం బురుడించుగంభీరకంఠస్వరంబున మధురాక్షరంబు లెసంగ బృందారకుల నెల్ల నాశ్వాసించి. 36

చ. మనముల వంత మాని మును♦ మన్నన మీకు నొసంగినట్టిసం
దనవనసుందరంబయిన♦నాకపురంబు సుఖంబు చేరి మీ
పని నెఱవేర్చుచున్ సవన♦భాగము లందుచు ధర్మపాలసం
బొనరుచుఁ డంచుఁ బల్కి పురు♦హూతుని గన్గొని కూర్మి నిట్లనెన్. 37

సీ. నిజకులోచితధర్మ♦నిష్ఠాగరిష్ఠులు
యాయజూకులు నన♦సూయమతులు
సత్యసంధులు ధర్మ♦సంగ్రామశూరులు
త్యాగులు యోగులు♦తాపసులును
నాకలోకసుఖంబు♦చేకొన నర్హులు,
మోహకామక్రోధ♦మూఢమతులు
బ్రహ్మవిద్వేషులు ♦పాపవర్తనులును
నాస్తికు లర్హులు, ♦నరకమునకు.
గీ. ననుచు నియమం బొనర్చితి♦ నమరనాథ!
దీని నడపుట నీకు వి♦ధేయకృత్య
మనుచు శాసించి బ్రహ్మదు ♦లరయుచుండ
నందె యంతర్హితుం డయ్యె ♦నద్భుతముగ. 38
క. తరువాత నలువ మున్నగు
సుర లెల్లరు సర్వరాహ♦సురుచిరమూర్తిన్
బరమేశ్వరుఁ గొనియాడుచు
నరిగిరి నిజనిలయములకు ♦నంబరవీథిన్. 39
గీ. కూళ లైనట్టిదైత్యులు ♦కూలుకతన
స్వస్థురా లయ్యె భూదేవి♦చావు తప్పి
యమరు లాత్మాధికారంబు ♦లంది రిందు
నిఖిలలోకాధిపత్యంబు♦నిత్య మయ్యె. 40
వ. అంత. 41
క. గిరిబృందంబులు నలుఁగడఁ
దిరుగుటఁ బాటిల్లువెఱపు ♦దీఱిచి పుడమిం
దిరముగ నిలుప శచీపతి
పరివారముతోడ వెడలి ♦వచ్చి యవనికిన్. 42

క. ఇలకును జంతుగణంబుల
కలజడి లేకుండ నెగిరి యల్లన మరలన్
మెలపున దిగి తమ నెలవుల
నిలువఁగ ముద లిచ్చి శైలనిచయము నంతన్. 43

ఉ. పిఁక దలిర్పఁగా నిశితవిస్తృతకోటికఠోరవజ్రమున్
జేకొని జంతుజాలము లశేషసురావళి మెచ్చ నొక్కమై
నాకుని దక్కఁ దక్కినఘనస్థిరపక్షబలంబుఁ బర్వతా
నీకము నొక్కపున్కి మెయి నిర్గతపక్షముఁ జేసె నెల్లడన్. 44

క. పరమపవిత్రము శ్రేయ
స్కర మగునియ్యది వరాహచరితం, బిఁక భూ
వర! సావధానమతి వై
నరసింహునిపుణ్యకథ వినందగు భక్తిన్. 45

నరసింహప్రాదుర్భావము

వ. తొల్లి కృతయుగాది నాదిపురుషుండు దైత్యరాజ్యంబునకు యువ
రాజుగ నియమించినహిరణ్యకశిపుఁడు తనయన్న యనంతరము సార్వ
భౌముఁడై సకలదైత్యరాజ్యం బేలుచుఁ దనయాసతి యప్రతిహ
తంబు గావింప నూహించి యాధిపత్య మమాత్యునియం దుంచి
తపం బాచరింప నుత్సాహంబునఁ బురంబు వెలువడి యొకపుణ్యా
నదిం జేరి. 46

చ. పదియు నొకండు వే లయిదుసవంచల యేండ్లు నదీజలంబునం
గదలక యుండి యాంకమలసగర్భునిగూరిచి లోక మెల్ల పె
ల్లదరఁ దపంబుచేయఁగ మసహావ్రతనిష్ఠఁ బితామహుండు స
మ్మద మొదవంగ దేవమునిసమండలి సేరిమి వెంబడింపఁగన్. 47

చ. మదకలహంసఁ బూన్చివవిమానము నెక్కి బిఱాన వచ్చియా
నదికడ డిగ్గి యోదనుజనాయక! నీదుతపంబు నాకు స
మ్మద మొనరించెఁ జాలు నిఁక మాను తపోవ్రతనిష్ఠఁ దెల్పు నీ
యెదఁ గలకోర్కి యీక్షణమ యిచ్చెద నన్న నిశాచరేంద్రుఁడున్.

క. పరమానందముతో నది
దరికిం జనుదెంచి భక్తితాత్పర్యములం
గరములు శిరమున మోడిచి
పరమేష్ఠికి మ్రొక్కి యిట్లుపలికె మృదూక్తిన్. 49

సీ. సురసిద్ధసాధ్యరక్షోనాగగంధర్వ
మానవాదులచేత మడియకుండ
బహువిధశస్త్రాస్త్రబాణకృపాణాద్రి
పాదపాదుల మృతిఁ బడయకుండ
నార్ష శాపంబుల నార్ద్రశుష్కపదార్థ
సర్పవిషాదులఁ జావకుండ
స్వర్గాంతరిక్షభూపాతాళములదిన
రాత్రిసంధ్యలఁ జావు రాకయుండ

గీ. వర మొసంగుము దేవ! యెవ్వండు నన్ను
వట్టిచేతులతోఁ గొట్టి మట్టువెట్టు
నాతఁడే నాకు మృత్యువై యలరుఁ గాని
యొండుగతి నాకుఁ జావు లేకుండుఁగాక. 50

గీ. మఱియుఁ బంచమహాభూత మహితలోక
పాలరవి సోమ నక్షత్ర పాటవంబు
నాకు లభియింప రణభూమి నన్నుఁ జేరఁ
బరమదివ్యాస్త్రములు కూర్మి వరము లిమ్ము. 51

క. అని యర్థించిన నిచ్చితి
నని పల్కి విరించి యరిగె హంసవిమానం
బున నిజలోకంబునకొ
య్యన దేవత లంత నజున కని రిబ్బంగిన్. 52

ఉ. అంబుజగర్భ! నీ వొసఁగినట్టివరంబుల వాఁడు మమ్ము లో
కంబుల నెల్ల నుక్కణఁచుఁ గావున నాతఁడు చావఁగా నుపా
యంబు దలంపు మన్నఁ జతురాస్యుఁడు నవ్వి విచార మేల? సి
ద్ధంబది వానిమాటలనె తద్వరముల్ తుదముట్టు దానితో. 53

క. సవరించిన తపముఫలం
బవసానము నొందుపిదప నాతని వెన్నుం
డవసానము నొందింపఁగ
నవతారం బెత్తు ననఁగ నమరులు వేడ్కన్. 54

గీ. జలజగర్భుని బొగడుచుఁ జనిరి యిండ్ల
కంత నక్కడ వరలబ్ధి కాత్మ నలరి
కఠినశాసనుఁడు హిరణ్యకశిపుఁ డుగ్ర
బాహుదర్పంబు మెఱయంగ బయలు దేఱి. 55

సీ. పుడమిఁ గల్గినపురంబులఁ గొల్లగొట్టించి
పల్లియల్ నల్లిండ్లు పాడుచేసి,
ఆశ్రమంబుల నగ్ని కాహుతిగావించి
తాపసశ్రేష్ఠుల దఱుమఁగొట్టి
పాతాళముం జొచ్చి పాపజేని జయించి
యందలిసర్వస్వ మపహరించి
సురలోకమున కేగి సురరాజు నీడ్చించి
యతని భద్రాసనం బాక్రమించి

గీ. అమరగృహములు సూఱగభాగ్యగర్వితలును
దైత్యుల కొసంగి భటుల సుఘనస్త్ర నిలిపి
నిజపురంబున కరుదెంచె నిఖిలలోక
విజయభేరీనినాదంబు విన్నుముట్ట. 56

గీ. అప్పు డాదైత్యనాయకుం డసురులందు
బందెగొనిపోవ మిగిలిన వార లింద్ర
గురులు ముందట నడువ వైకుంఠమునకు
బోయి వైకుంఠు దర్శించి మ్రొక్కు లిడుచు. 57

ఉ. దేవర! నీదుపాదములు దిక్కుగ నమ్మినమాకు నాకమం
దేవెత కల్గఁ బో దనుచు నెంచితి మింతకుఁ గాని సర్వసా
ఖ్యానమహైశ్వర్యములు సంతసించెడి భాగ్యరేఖలన్
మానవసంబులఁ మడిచె నద్భుత దైత్యవిభుండు నేఁటికిన్. 58

ఉ. బోరన నాహిరణ్యకశిపుం డసుదెంచిన నాఁడె వేడినో
తీరున నోర్చి యెట్లు కడతేఱఁగ యుంటిమొ మున? చెప్పఁజాల మ
మ్మారి మసంగిన ట్లతఁడు మాపయి వచ్చుట లోఁ దలంచినన్
గారణకోత్తమా! యుపుడు కంపము పుట్టెడు మానసంబులన్. 59

చ. సురభటు లాయుధాలిఁ గొని చుట్టును గావలియుండ దిక్పతుల్
గురుఁడును దేవనాయకుఁడు గొల్వున నుంతన మున్నవేళఁ దాఁ
బరుగున వచ్చి యొక్కరుఁడ బాహుబలంబున దన్ని యీసురే
శ్వరుతల పట్టి యీడ్చె నను శక్రుఁడు డే మని చెప్ప మీశ్వరా! 60

ఉ. పాలన చేసి నీమలోఁ గట్టినమగ్గతి పట్టి యున్నది
క్ష్మాలకు లక్ష్మికష్టములు చాలుఁ బసి దన్యులకష్టపాటు లిం
కేల వచింపనిర్ఘులు కల్లతనోమము యీను దేంద్రుఁ డ
ప్పాలను బాలికం బడినకష్టములు నోట వచించునట్టివే? 61

ఉ. సురపురి కిట్టిచేటు మును చూడఁగ లే దిఁకఁ జూడఁబోము మ
త్సరమున వచ్చినయ్యసుర దాడికిఁ దాళఁగలేక వేల్పు లె
వ్వారికిని వారె యై యమర భావము నెంచక జీవితాశఁ గా
తరు లయి పాఱిపోయిరి యథాయథలై సుతదారదూరులై. 62

సీ. సురతాపసస్నానశుచులైనమిన్నేటి
రేవు లన్నియుఁ జాకిరేవు లయ్యె
స్నాతానులిప్తసిక్తాగరిష్ఠార్ధసో
పానముల్ చేఁపలబండ లయ్యె
బ్రహ్మవేత్తలకు నావాసంబులగు తీర్థ
శాలలు గుఱ్ఱపుసాలలయ్యె
నగ్నికుండంబు లయ్యశ్వంబులకుఁ బెట్టు
గుగ్గిళ్ల నుడకించుగుంట లయ్యె,

గీ. కల్పతరుసుందరానందకందనంద
నంబు దైత్యులచేతుల నల్లియయ్యెఁ
జెప్పెడి దిఁ కేమి!సురపురి చెన్ను దొఱఁగి
పాడుపడిముయి నట్లుండెఁ బరమపురుష! 63

క. సురవరాంగన లాతని
వరవుధులై రమరభటులు బానిస లై రీ
శ్వర!యొక్క నమస్కారము
సురపురి,కిం దునిచి మమ్ముఁ జూడుము కరుణన్. 64

వ. అని పలు తెఱంగులఁ గుయ్యిడుచుఁ దమపడినపాట్లెల్ల విన్నవింప నప్పరమాత్ముఁడు నిజకృపాపాంగవీక్షాసుధారసధారలవారిహృదయాగ్నిఁ జల్లార్చి "మీ కభయ మిచ్చితి నే నిదె బయలువెడలి యామదోన్మత్తు నఖిలబలంబులతోఁ బరిమార్చి మీయభిమతంబు సమకూర్చెద మీరు నాకంబున కరిగి మీమీనివాసంబుల సుఖంబుండుఁడని వారిం బనిచి. 65

హి ర ణ్య క శి పు వ ధ

చ. అరిగి హిమాలయంబునకు నప్పరమాత్ముఁడు వైరి గన్న యా
వరముల ధిక్కరించెడియుపాయ మొకండు తలంచి కోటిభా
స్కరశతకోటిపావకులకన్నను మిన్నయి తేజరిల్లుసుం
దరనరసింహరూపమును దాలిచి దైత్యకులేంద్రుప్రోలికిన్. 66

మ. పరమోజస్కరసహాయుఁడై చని పురోభాగంబునం గాంచె నం
బరవీథీవలమాన కేతుశిఖరప్రాసాద మేరుక్షమా
ధరపాదాయితదుర్గమావరణమధ్యప్రోన్నతాట్టాలకో
పరిసంచారిభటాళిరక్షితము గీర్వాణద్విషద్దుర్గమున్. 67

సీ. అం దిందుకాంతకు♦డ్యంబును మరకత
ద్వారకవాటవా♦తాయనంబు
వజ్రనీలాంచిత♦స్వర్ణలిప్తతలంబు
సర్వరత్నాంచితా♦చ్ఛాదనంబు
కామచారము విశ్వ♦కర్మనిర్మితము ను
మణిసాలభంజికా♦మండితంబు
హేమరత్నాసంది♦కాసీనదేవగం
ధర్వదానవదైత్య♦నరవరంబు
వివిధపుష్పలతాతరు♦వేష్టితంబు
సకలలోకైకరామణీ♦యకపదంబు,
అతివిశాలమహోన్నతా♦త్యాయతంబు
నైనయాస్థానమండపం ♦బరసి యందు. 68

గంధర్వులు విపంచికాశ్రుతి మేళగిం
చినపాట వీనులఁ దనుపుచుండ
నూర్వశీరంభాతిలోత్తమాదులు నృత్య
కలఁ గన్నులకు హాయి గొలుపుచుండ

బందీకృతామరపంకజనేత్రలు
వింజామరంబులు వీచుచుండ
సురయక్షకిన్నరాసురవందిమాగధుల్
దిగ్విజయంబు కీర్తించుచుండ,

గీ. దివ్యకుండలకవచప్రదీప్తుఁ డగుచు
హైమసింహాసనాసీనుఁ డైనయట్టి
రత్నమకుటాభిరాము హిరణ్యకశిపుఁ
గాంచి యాతనిమ్రోల సాక్షాత్కరించె. 69

ఉ. ముందఱ వచ్చి నిల్చినసమున్నతవక్షము శంఖచంద్రికా
కుందనిభాంగముం జలితకుంచితదీర్ఘసటంబు నైనయా
సుందరనారసింహమును జూచి నిశాచరరాజు నిక్క మే
నెందును జూడ నిందనుక నిట్టిమృగం బని విస్మయంపడెన్. 70

చ. కనుఁగొన శాంతమై నివుఱుగప్పిననిప్పయి హాస్య మద్భుతం
బును బయిఁ దోఁచు రౌద్రమయి భూమికఁ దాల్చులయార్కతేజమై
దనుజులపాలిమృత్యు వనఁ దార్కొనునన్నరసింహుఁ జూచి కొ
ల్వునఁ గలవారు దానవవిభుం గని రెంతయు భీతచిత్తులై. 71

క. నరసింహాకృతి వచ్చిన
పరమేశ్వరుతత్త్వ మరసి భయసంభ్రమసం
భరితుండై ప్రహ్లాదుఁడు
పరమార్థము తండ్రి కెఱుకపడ నిట్లనియెన్. 72

చ. దనుజవరేణ్య! నీవు పెదదారిని బోయి విచిత్రజంతుభా
వనఁ గనుచున్నయీపరమ♦పావనమూర్తి సమస్తదైత్యమ
ర్దనము తలంచి యిట్టు లవతారము నెత్తినవిష్ణుమూర్తి నా
మనమున నిశ్చయింపు మనుమానము మాను మదుక్తి నమ్ముమీ! 73

ఉ. ఈమహనీయరూపమున♦ నెల్లనదీనదసింధుశైలభూ
వ్యోమరసాతలంబులు త♦పోధనమానవదానవామర
స్తోమము తారకాగ్నిశశి♦సూర్యసమీరదిశావితాననా
నామృగపక్షికీటక♦గణంబులు గానఁగవచ్చుఁ జూడుమీ! 74

గీ. ఎల్లదైత్యులతోఁ గూడి ♦యీవు నితని
నోటఁ గన్పట్టుచున్నావు ♦నాసటిమీఁద
వెలయుచున్నారు ♦శూలియు ♦నలువ యింక
సందియం బేల! సచ్చిదా♦నందుఁ డితఁడు. 75

చ. అనుటయు దానవేంద్రుఁ డవు♦రా! వెడమాట లటంచు భృత్యులం
గనుఁగొని దీనిఁ బట్టుకొని ♦కట్టుఁడు కొట్టమునందు పట్టనీ
యనియెడఁ జావఁగొట్టుఁ డని ♦యానతి చేయఁగ వారు పగ్గముల్
గొని హరిఁ బట్ట నల్గడలఁ ♦గూడి రదల్చుచు నంత విష్ణుఁడున్. 76

చ. నగములు మాఱుమ్రోఁగ మద♦నాగము లెల్లెడ భీతిఁ బర్విడం
బగతురు మూర్ఛిలం బ్రళయ♦వారిదమట్టులు గర్జచేసి పై
కెగిరి భుజాయుగంబు పయి♦కెత్తి విదిర్చిన యంతఁ దల్లక్రిం
దుగఁ బడెఁ గొల్వుకూట మతి♦దూరతలంబున ముక్కముక్కలై. 77

సీ. అపుడు దానవనాథుఁ ♦డల్కమై నసురయో
ధుల నెల్లఁ బురికొల్పి, ♦తలఁచినంత
సన్నిధిఁ జేరిన♦శస్త్రసందోహంబు
కాలచక్రాదిచ♦క్రవజ్రంబు
బ్రహ్మశిరోముఖ్య♦బహువిధాస్త్రచయంబు
శూలముద్గరకుంత♦జాల మెల్ల
నరసింహమూర్తిపైఁ♦ బరగింప నవిసహ
స్రాంశునికరముల ♦నణఁగునట్టి

గీ. మంచుచినుకుల కైవడి ♦మాయ మైన,
మఱియు నాతండు జాజ్వల్య♦మానవివిధ
ఖడ్గబాణశతఘ్నికా♦కాండ మతని
మీఁదఁ గురియించెఁ బ్రళయప♦యోదభంగి. 78

గీ. దైత్యవీరులు నట్టులే ♦దారుణాస్త్ర
శస్త్రబాణకృపాణపా♦షాణవృష్టి
పాశశూలగదాశిత♦ ప్రాసముసల
కోటిధారాపరంపర ♦గురిసి రంత. 79

ఉ. ఆనిశితాయుధప్రకర ♦మహీమశైలముమీఁదివర్షధా
రానిచయంబుపోల్కిఁ రుచి♦రస్థితిఁ గూర్చ నకంపితాత్ముఁడై
భానుసహస్రమూర్తి లయ♦పావకతేజుఁడు నై నృసింహుఁడ
ద్దానవరాజసేనలకు♦ దారుణరూపము చూపె నత్తఱిన్. 80

క. పెనుగాలివడికిఁ గదలెడి
వననిధిభంగంబులట్లు ♦భయకంపితు ల
య్యును దనుజవీరు లొక్కట
మునుకొని హరి నంపవాన ♦ముంచిరి కిన్కన్. 81

గీ. అగ్నిలోఁ బడుమిడుతల♦యట్లు లవియు
నానృసింహుని తేజంబు♦నం దణంగ
వివిధచక్రాయుధావళి ♦విసరి రదియు
నతనిముఖగహ్వరంబునం ♦దణఁగిపోయె. 82

గీ. అప్పుడు హిరణ్యకశిపుఁ డా♦హా యటంచు
నగ్నికణములు వెదచల్లు♦నట్టిశక్తిఁ
బఱపఁగా నది నరసింహ♦వదనజనిత
మైనహుంకారమున ముక్క♦లగుచుఁ బడియె. 8

వ. ఆసమయంబున దైత్యయోధు లత్యంతక్రుద్ధులై తమమాయం జేసి ఝంఝామారుతంబు గల్పించియు గాఢాంధకారంబు గలిగించియు రాళ్ళు రువ్వియు నీళ్ళు చిమ్మియు నిప్పులు కురిసియు నిసుమంతయేని ప్రయోజనంబు గానక తమచేత లెల్ల పొల్లగుటకు వగచి యప్పరమాత్మునిదివ్యాంగతేజఃప్రతాపాగ్నికిఁ దాళఁజాలక భయసంభ్రమపరీతచేతస్కులై విషణ్ణవదనంబులతో హిరణ్యకశిపు శరణుచొచ్చి రట్టియెడ. 84

ఉ. ఆరజనీచరేంద్రుఁడు భ♦యానకరౌద్రరసానురూపకో
పారుణనేత్రుఁడైన భువి ♦యల్లలనాడె సపర్వతంబుగా
నీరనిధుల్ కలంగె శశి♦నీరజమిత్రులు కాంతిఁ దప్పి ర
త్తారలు త్రుళ్ళె వాయువు య♦థాయథ లయ్యెను బర్వెఁ జీఁకటుల్ 85

ఉ. రక్కసు లెల్ల పో నవస♦రం బిది యంచును దెల్ప నొక్కచోఁ
జుక్కలతేనిఁ జుట్టుకొనెఁ జుక్కలు గాములు నేఁడు, వేఱుగా
నొక్కట నుండె రోహిణి భ♦యోన్నతిఁ దెల్పఁ జరాచరాళికిన్,
దిక్కులు మాసె లోకభయ♦దీక్షితదుర్గ్రహముల్ బయల్పడెన్. 86

చ. దితిసుతనాశకాలమును♦ దెల్పెడితీఁగలు చెట్లు పూసె న
ద్భుతముగఁ బండ్లఁ బండులును♦బువ్వులఁ బువ్వులుఁ బుట్టె నూళులన్
బ్రతుకువిహంగముల్ పను ల♦రణ్యముఁ జొచ్చెను రక్త బిందుసం
తతి గురిసెన్ మహోల్కలును ♦దారుణభంగిని భూమిపైఁ బడెన్. 87

ఉ. ఆయమరారియింటి కెదు♦రై చదలం గనవచ్చె నీలదే
హాయతబాహుపాద మగు♦నట్టికబంధ మొకండు, వానియ
శ్వాయుధగేహదుర్గశయ♦నాలయముల్ మధుమక్షికావిహా
రాయతనంబు లయ్యెను శి♦వాళి కూసెను వానినల్గడన్. 88

గీ. అట్టియుత్పాతములుచూచి ♦యాహిరణ్య
కశిపుఁ డాచార్యు శుక్రుని ♦గాంచి యిట్టి
యశుభసూచన లేలొకో ♦యవతరించె?
ననఁగ నాతండు పలికె ♦నయ్యసురపతికి. 89

ఉ. దైవము దుర్విలాసమునఁ ♦దార్కొనునిట్టియరిష్టసూచనల్
భూవలయంబుచేటునకు ♦మూలము లయ్యెను దైత్యరాజ్యదై
త్యావనిపాలనాశసమ♦యంబును సూచన చేయుచుండెడిన్
గావున నేర్పుమైఁ గనుము ♦కర్జము నీకు శుభంబు గల్గుతన్. 90

చ. అని వచియించి యాతఁడు గృ♦హంబున కేగిన,దైత్యనాథుఁడున్
మును విధి యిచ్చినట్టివర♦ముల్ దితివంశవినాశదైవసూ
చనలుఁ దలంచి కొంతవడి ♦సైనికులం బిలికొల్పి నారసిం
హుని బరిమార్తు నంచుఁ గడు♦నుద్ధతిఁ బెన్గద పట్టి వెల్వడెన్. 91

వ. అట్టిబలదర్పసమగ్రుఁ డగువానివికటపదఘట్టనంబునకుఁ జతుర్జలధి వేలావలయితం బైనయిలాతలంబు వణఁకఁజొచ్చె నట్టియెడ నాదిత్యవిశ్వవసురుద్రాదులు కామరూపంబుల నరుదెంచి యాకసంబున నిలిచి యఖిలభూతనిలయుం డైననరసింహునిసందర్శించి కరంబులు జోడించి మ్రొక్కి వేదసూక్తంబులఁ బ్రస్తుతించి దేవా!సకలలోక కంటకుం డైనయీపాపాత్మునిఁ బరిమార్పకున్న ముల్లోకంబులకు ముప్పు వాటిల్లు. నీకుఁ దక్క నన్యునకీకార్యంబుసాధ్యంబుకాదు. నిఖిలజగత్కారణుండ వైననీవ మాకెల్లరకు శరణంబవై యుండ ని న్నే మని నుతింప నేర్తుము!మాసర్వంబునకు నీయనుగ్రహంబు పరమగతి యని విన్నవించినంత. 92

ఉ. వారలపల్కులన్ విని య♦వారణభంగి నృసింహుఁ డప్పుడి
గ్వారణకర్ణరంధ్రపుట♦పాటనపాటవ మైనఘోరగ
ర్జారవ మాచరింప దితిజ♦ప్రకరం బతికంపితాంగమై
ధారుణి వ్రాలె దేవతలు ♦తాండవమాడిరి వేడ్కఁ న త్తఱిన్.

ఉ. సింగము కావరించి రొద ♦చేయునె యంచు బుజంబు లల్కఁ ను
ప్పొంగఁగ నాహిరణ్యకశి♦పుండు నృసింహుని దాఁకినంతఁ జే
రంగద మేన లేచు భయ♦దానలకీలలు నింగిఁ బర్వ సా
రంగము మీఁది కేగుమృగ♦రాజముకై నడి నాతఁ డుద్ధతిన్.

మ. దురితాత్ముండు మదాంధుఁ డాఖలునిపై ♦దోర్దండముల్ చాఁచి కం
ధరముం బట్టి యణంచి దాన నొకపా♦దం బాని వేఱొండుకా
లురుదేశంబున నొక్కిపెట్టి ఘనబా♦హాబక్వాంచ్ఛముం గట్టి పే
రురమున్ గోళ్లుల వ్రచ్చి చచ్చె నితఁ డో♦హో యంచు గర్జించినన్.

గీ. అఖిలలోకమనశ్శల్య♦ మగుహిరణ్య
కశిపుమరణంబునకు సిద్ధ♦గరుడయక్ష
నాగగంధర్వదేవమా♦నవగణంబు
నుల్లమానందవారిధి ♦నోలలాడె. 96

చ. కమలభవుండు వాసవుండు ♦కశ్యపుఁ డాదిగఁ గల్గువార లా
సమయమునం బరాత్పరుని♦సన్నిధిఁ జేరి ముకుంద ! పూరుషో
త్తమ!జగదీశ!నీకరుణ ♦దానవనాథునిబాధ తప్పె లో
కములు సుఖించు నింక భవ♦కర్మవినాశన ! పాపమోచనా! 97

క. మును లెల్లరు నీమహిమం
బును నీనరసింహరూప♦మును హృదయములం
గొనియాడుదు రనవరతము
నిను నర్చించెదరు భక్తి ♦నిర్జరులు నరుల్. 98

క. పరమేశ్వర!నీచరితము
పరతత్త్వం బనుచుఁ బుణ్య♦వర్తనులు పరా
పరవేత్తలు ధర్మజ్ఞులు
పరమానందంబుతోడఁ ♦బఠియింతు రొగిన్. 99

గీ. ఆదిమధ్యాన్తరహితుండ ♦వవ్యయుండ
వఖిలలోకైకవాసుండ ♦వచ్యుతుండ
వక్షరుండ వచింత్యుండ ♦వఖిలవిదుఁడ
వద్వితీయుండ వీవ వే♦దాన్తవేద్య! 100

క. పదునాలుగులోకంబుల
నుదయించుట వృద్ధి గనుట ♦యుక్కడఁగుటయున్
సదసద్వివేకమునిజన
సదనా!నీచిద్విలాస♦సరణిని గాదె? 101

సీ. పరమాగమార్థంబు♦ పరమదైవంబును
బరమమంత్రంబును ♦బరమతపము
పరమధర్మంబును ♦బరమయశంబును
బరమాధ్వరంబును ♦బరమహోత్ర
పరమహోమంబును♦ బరమధామంబును
బరమయోగంబును♦ బరమవాణి
పరమసత్యంబును♦ బరమశమంబును
బరమరహస్యంబు♦ పరమవిద్య

గీ. పరమగతి పరమగురుండు ♦పరమధాత
పరమకర్త పరమభర్త ♦పరమహర్త
నీ వనుచు విశ్వసింతురు♦ నిఖిలమునులు
దేవ!నారాయణా! హరీ! ♦దీనశరణ! 102

చ. అని వినుతింప శ్రీహరి భయంకర మైననృసింహదేహమం
తన దిగనాడి యాత్మవిహితం బగుదివ్యపురాణరూపముం
గొని యమృతాబ్ధియుత్తరపుఁగూలము చేరెను బంచభూతవా
హనఘటితాష్టచక్రఘనయానమునన్ జగమెల్ల మెచ్చఁగన్. 103

వ. అంతఁ బితామహపురస్సరులై బృందారకసురతాపసేంద్రులును గంధర్వాదులును బరమోత్సాహంబుతో నారాయణనామసంకీర్తనంబు గావించుచు నిజధామంబుల కరిగిరి. ఇంద్రుండు సురపురంబు సుఖావాసంబుగఁ ద్రైలోక్యపాలన మాచరించుచుండె. ఇయ్యది నరసింహావతారవృత్తాంత మింక వామనచరిత మభివర్ణించెద నాకర్ణింపు మనుచు జనమేజయునకు వైశంపాయనుం డిట్లు వక్కాణింపఁ దొడంగె. 104

బలిచక్రవర్తిచరిత్ర

చ. అతులతపోగరిష్ఠుఁడు మహామహిమాంచితుఁ డబ్జయోనికిన్
సుతుఁ డగునమ్మరీచిమునిసూనుఁడు దేవతపోధనాళిసం
స్తుతచరితుండు నిర్మలయశోభరితుం డగుకశ్యపప్రజా
పతిని మహాపురాణములఁ బల్కెలు విందువు కౌరవోత్తమా! 105

గీ. అతఁడు దక్షప్రజాపతితనయఁ గూఁతు
లందు పన్నిద్దఱను బెండ్లియాడె ననుచు
మున్ను వినియుంటి వారిలో నన్నియెడల
నదితి దితియును నమ్ముని కనుఁగు లైరి. 106

సీ. అతని కయ్యదితియం దధికతేజోమూర్తు
లగువివస్వంతుండు నర్యముండు
త్వష్టయు మిత్రుండు ధాత పర్జన్యుండు
వరుణుండు పూషాంశువాసవులును

భగుఁడు విష్ణుఁడునాఁ బండ్రెండుగురు పుత్త్రు
లనఘాత్ము లుదయించి రాదియందు,
మఱియును దితియందు మదమత్తపాపవ
ర్తనహిరణ్యాక్షహిరణ్యకశిపు
గీ. లనఁగ నిర్వురు జనియించి, రాహిరణ్య
కశిపునకుఁ బుట్టె సుతపంచకంబు, నందు
పరమభాగవతోత్తమప్రథితకీర్తి
యైనప్రహ్లాదుఁ డాద్యుఁ, డయ్యనఘమతికి. 107
క. జనియించె విరోచనుఁ డను
ఘనబలుఁ డొక్కఁడు, వానికడుపున నుదయిం
చెను బరిపూర్ణపరాక్రమ
ధనుఁ డగుబలిచక్రవర్తి దైత్యవిభుండై. 108
చ. దితిసుతవంశవర్ధనుఁడు ధీరుఁ డుదారుఁడు వేదశాస్త్రభూ
షితమతి ధర్మకర్మపరచిత్తుఁడు నీతివిశారదుండు సూ
నృతహితుఁ డస్త్రశస్త్రములనేర్పరి యైనయతండు యౌవనాం
చితుఁ డయి రాజ్యపాలనముఁ జేయ సమర్థత గాంచినంతటన్. 109
ఉ. ఈతఁడు నీతిమర్మముల నెల్ల నెఱింగినబుద్ధిశాలి ము
త్తాతను బోలుశూరుఁడు వదాన్యుఁడు పాలనధర్మసూక్ష్మవి
జ్ఞాత యటంచు వృద్ధగురుసాధుపురోహితమంత్రు లాతనిం
బ్రీతిని నిల్పి దైత్యవిభుపీఠమునన్ శుభలగ్నసిద్ధిగన్. 110
గీ. కనకకలశసమానీతగంధపుష్ప
కలితసింధునదీజలంబుల శిరమున
విధియుతంబుగ నభిషేకవిధి యొనర్చి
పట్టముం గట్టి రధికవైభవము మీఱ. 111

వ. ఆసమయంబునందు 112

సీ. కరతాళములతోడి♦ఘనజయధ్వానంబు
కొలువునల్గడ మాఱు♦చెలఁగుచుండ
వేదార్థములతోడి♦విద్వదాశీర్వాద
నినద మ్ముల్లంబును♦ దనుపుచుండ
స్తవపాఠములతోడి♦సంగీతనాదంబు
వీనులవిందు గా♦వించుచుండఁ
బుష్పాంజలులతోడి♦భూవరార్పితహేమ
మణిగణధ్వని చూడ్కి ♦మలపుచుండ,

గీ. పూర్వదేవత లెల్ల ను♦ప్పొంగుచుండ
హైమసింహాసనాసీనుఁ ♦డగుబలీంద్రుఁ
డమరరాజ్యాభిషిక్తుఁడై ♦యలరినట్టి
దేవనాథునివిభవంబు ♦ధిక్కరించె. 113

వ. అట్లతండు కులక్రమాగతరాజ్యలక్ష్మీసమాలింగితవక్షుండై యప్రతి
హతంబుగఁ బరిపాలనంబు చేయుచు నొక్కనాఁడు సకలసామంత
మంత్రిచమూనాయకబంధుమిత్రపురోహితసహితుండై పేరోలగం
బున్నయంతఁ బ్రధానసచివులు కరంబులు జోడించి దేవా! నీ వింతకు
మున్ను నీప్రపితామహునియుదంతము విన్నవాఁడ వైనను రాజ్య
కార్యపరతంత్రుఁడవగుట మఱచియుందువు గావున నీకావిషయ
మిప్పుడు స్మృతికిఁ దెచ్చుట కనుజ్ఞ గోరుచు విన్నవించుచున్నారము
సావధానుండవై యాకర్ణింపు మనుచు నిట్లు విన్నవించిరి. 114

శా. నీముత్తాత నరామరాహిపతుల ♦లన్నిర్జించి లోకత్రయ
స్వామిఖ్యాతి గడించె, నాఘను ధను♦స్స్వాధ్యాయపారీణు మా
యామార్గంబునఁ జంపెఁ ♦కేశవుఁ డమ♦ర్త్యప్రార్థనన్ దానఁ దా
నీముల్లోకము లేలఁ గల్గె నిపుడా♦యింద్రుండు దైత్యేశ్వరా! 115

శా. ఆతం డేలినలోకముల్ మరల నీ వార్జించి ముత్తాతవి
ఖ్యాతిం దప్పక నిల్పఁబెట్టె దని కొండంతాసతో నున్న మా
చేతోవల్లరి పల్లవింపఁగ జగజ్జేగీయమానుండవై
పాతాళామరమర్త్యరాజ్యముల సంపాదింపు ముత్సాహివై. 116

క. నీ కున్న యంగబల మా
నాకేశున కున్నదొక్కొ? నరనాగేశుల్
నీ కరియప్పన మీఱరె? త్రి
లోకీజయలక్ష్మి నీకు లోనగు టరుదే? 117

క. కావునఁ జతురంగబల
ప్రావీణ్యము దోఁప ముందు స్వర్గంబుపయిం
గావింపు జైత్రయాత్రను
దేవేంద్రునిగుండె లవియ దితికులజేంద్రా! 118

చ. అనుటయుఁ జిన్ననవ్వు నగి యయ్యసురేంద్రుఁడు కొల్వునల్వలం
కను గలయం గనుంగొని ముకుందునిగర్వ మణంగ ముజ్జగం
బును గడియించు టెంతపని? ముందుగ నాకముమీఁది కెత్తుఁడం
చనుమతి యిచ్చి లేవ నపు డందఱు జేయని లేచి రంతటన్. 119

క. అమితోత్సాహము మీఱఁగ
సమరప్రస్థానభేరిశబ్దము దిఙ్నా
గములకుఁ జెవు డొదవింపఁగ
నమరారిబలంబు వెడలె నద్భుతభంగిన్. 120

వ. అది యెట్లంటేని వినుము మహాపద్మ నికుంభ కుంభకర్ణ కాంచనాక్ష కపిస్కంధ వజ్రనాభ విద్యుదక్ష గజోదర గజస్కంధ గజేక్షణ ప్రభృతు లగుమున్నూఱుగురు మహారథికులు హిరణ్యకవచధారులై పదివేలగజంబులతోఁ బురోభాగంబునను, అష్టదంష్ట్రిచతుర్దంష్ట్రి,

చతుర్భుజ శతాంగ శతలోచన సహస్రపాద సహస్రబాహు రణోత్కట ప్రముఖు లగునేనూర్వురు రథికవీరులు దివ్యాస్త్రధారులై యిరువదివేలగుఱ్ఱంబులతో దక్షిణపార్శ్వంబునను, ధూమ్రాక్ష శిఖినేత్ర శిఖిధ్వజ సరభ శలభ మహాబల ముఖ్యు లగుముప్పదివేల మహాశ్వికులు చండగదాకుంతకృపాణధారులై యెడమప్రక్కను, బహువిధాస్త్రశస్త్రసంపన్నంబు లగునలువదివేలయరదంబులతో నెనుబదివేలకాల్బంటులు వాలఖిల్యు లంశుమంతునిం బోలి తన్ననుసరించి వెనుకప్రక్కనునడువ, మేరుశిఖరంబులందలిపుష్పితకింశుకంబులం బోనియవ్వీరవరులకుఁ బ్రావృట్కాలజలదంబుమాడ్కి ముఖవికాసకారియై వారినడుమ వజ్రకవచరత్నకిరీటధారి యగు బాణాసురుం డనుబలినందనుండు సుబాహు మేఘనాద భీమగర్భ కనకమూర్ధ కేతుమంతు లనువీరాతివీరులం గూడి రజతచక్రంబును బతంగప్రతిమానంబును గాలాబ్దగర్జనఘోషంబు నగుకాంచనరథం బెక్కియు నతనివెనుక శతసహస్రరథికవీరపరివృతుం డైనయనాయుషాపుత్త్రుం డగుబలాసురుండు వేయిమెలుంగుల బూన్చినయుక్కరథం బెక్కియు నతనివెంటఁ బెక్కువేలయోధవరుల ఖరవాహంబులైనయఱువదివేలయరదంబు లెక్కిచుట్టుముట్టి యరుదేరఁ బరిభాతంబున క్షీరసాగరమధ్యవర్తి యగుసహస్రాంశునిం బోలి విరాజిల్లు నప్రతిమానపరితాపశాలి యైననముచి పెద్దపులులం బూన్చినకంచురథం బెక్కియువానిపిఱుంద నర్ధలక్షస్యందనంబులు వెంట నంట మహాశూరకీర్తనీయుం డగుమయుండు సింహధ్వజం బెత్తినయచ్ఛభల్లరథం బెక్కియు దేవలోకజిగీషంజనిరయ్యెడ వెండియు— 121

చ. అనుపమసత్త్వసంయుతమర్హాంగసహస్రముఁ బూన్చినట్టి పే
రినుపరథంబు నెక్కి కదుర్నేత్రై నేగెఁ బసిండిరేకుకూ
ర్చినపిడితోడి వెండిగద ర్చేకొని యర్వదివేల తేరులె
క్కిన్కవిలుకాండ్రు సంబరపుర్గేకల వెంటఁ బడం బులోముఁడున్. 122

ఉ. దేవపురంబుపై బయలుర్దేఱె మహానగధీరుఁ డాహయ
గ్రీవుఁడు నాక మెల్ల తలర్క్రిందుగఁ జేయఁగఁ జూచునుద్ధతిన్
గ్రావసమానలక్షురథర్రాజి వహించినపంచలక్షుదం
తావళపంక్తిబృంహితనిర్నాదము లింద్రునివీనులం బడన్. 123

ఉ. ఆదరణీయసత్యకరుర్ణాభరణుండు శతాధ్వరుండు వి
ద్యాదయితుండు వీరుఁడు నుర్దారుఁడు సింధుగభీరుఁ డైనప్ర
హ్లాదుఁ డసంఖ్యవీరరథిర్కావృతుఁడై సురసేవ్యమానవా
ణీదయితుండు నా వెడలెర్ నేర్పునఁ దాడిసిడంపుఁదేరిపై. 124

గీ. అతనిసోదరుఁ డగుననుర్హ్లాదుఁ డంతఁ
బంచలోహరథంబుపై ర్బయలుదేఱెఁ
బరశుభల్లశతఘ్నికార్పాశహస్తు
లైదులక్షలకాల్బంటు ర్లనుగమింప. 125

ఉ. లక్షరథాధినాథుఁడు విర్లక్షణవేషుఁడు మాయఁ గాంచు క
ల్పక్షయకాలవాయుజవర్లక్షితకోటితురంగవాహినీ
రక్షకరక్షకుండు నవర్రత్నకిరీటుఁడు ఖాదిరాగ్నిర
క్తాక్షుఁడు నైనశంబరుఁ డర్హర్మ్యముఁ బోలినతేరిపైఁ జనెన్. 126

ఉత్సా. బాహుదర్పవీరమల్లర్వార మెల్ల నాజి కు
త్సాహ మొప్పఁ జేర నస్త్రర్శస్త్రపూర్ణుఁ డద్భుత
వ్యూహసంవిధానవేత్త ర్యోగవేత్త మిత్రసం
దోహయుక్తుఁ డావిరోచర్నుండు పోరికిం జనెన్. 127

గీ. పోరు చేయంగ బుజము లుౝప్పొంగ నతని
తమ్ముఁడు కుజంభుఁ డనువాఁడుౝ తరలి వెడలె
దండశరచాపకలిత వాౝదండుతోడ
వెండితేరులు పదివేలు ౝవెంబడింప. 128

తరల. అతనివెంబడి నద్రిపాదపౝహస్తఘోరనిశాచరా
యుతయుతుం డయి పర్వతాయుధుౝ డుగ్రబాహుఁడు నీరదా
సితశరీరుఁడు చక్రనేత్రుఁడు ౝచిత్రరత్నకిరీటభూ
షితశిరుం డసిలోమ్ముఁ డాలముౝ చేయఁగా వెడలెన్. వడిన్. 129

మానిని. వానిబడిన్ సురవైరిచమూపతి ౝవల్లభుఁ డాహవఘోరుఁడు దు
ర్మానుఁ డహీనపరాక్రమశాలి కౝరాళశరీరుఁ డనాయుషయు
స్మానినిప్రత్తుఁడు నాఁబడువృత్రుఁ డౝనంతబలంబుల వెల్వడెఁ గో
పానలకీలలు పర్వఁగ నెల్లెడ ౝనాఁకలిగొన్నమృగేంద్ర మనన్. 130

సీ. అంతటఁ గాలచౝక్రాభీలబహుచక్ర
చక్రంబుతో నేకౝచక్రుఁ డేగ
నతనితోఁ గాలాంతౝకాకారిసాగర
గంభీరమోఘచౝక్రంబు వెడలె
దానికి వెనుకను ౝదాళకార్ముకుఁడు వృ
త్రునియన్న వీర్యవంౝతుండు సరిగ
వానివెంబడి ధనుౝర్బాణతూణీరముల్
దాల్చినజోదులౝదండు తరలె

గీ. అంత శతమస్తకోదరుఁ ౝడతివిచిత్ర
బర్హిబర్హోపమాయుసౝవర్మకలితుఁ
డనుశకోటికి సేనానిౝ యగుఘనుండు
సింహికానందనుండు వేంౝచేసెఁ బిదప. 131

సీ. బ్రహ్మకు వర మిచ్చి వరము గైకొన్నమ
హాతాపసుఁడు కశ్యపాత్మజుండు
వేయిజన్మములు గావించిన కర్మకుఁ
డణిమాదిసిద్ధుల నలరువాఁడు
కైలాసశిఖరసంకాశాష్టనల్వహి
మాద్రిసన్నిభరథం బమరువాఁడు
శరదభ్రములపోల్కిఁ జెద లంటి వచ్చుమ
హాకాయభటకోటిక కాశ్రియుండు
గీ. పాండురచ్ఛత్రచామరభర్మవర్మ
మకుటుఁ డగువిప్రచిత్తినామకుఁడు పుత్ర
పౌత్రు లెల్లరు తేరులపై వసించి
తోడ రా దేవనగరికి దాడివెడలె. 132
గీ. వేయికారెనుపోతులు మోయునట్టి
కోటిగంటల తేరిపై గూరుచుండి
నూఱుచేతులు వందకన్నులు చెలంగు
దైత్యవీరుఁడు కేశియుఁ దరలె నని. 133
వ. కార్చిచ్చుమంటలం గాలి యెఱ్ఱవడినబంగరు కొండకొట్టకొనం బోని చారుచామీకరమయం బగు బొమిడికంబు దాల్చి వేల్పులపాలిటి యకాలకాలుండు నా హంసధ్వజం బెత్తినరాకేందుకుందసితశత పతాకంబు ద్విలోకవిజయనామకంబు నగు శతాంగం బెక్కి వెడలిన యావిప్రచిత్తిని బురస్కరించుకొని రజతాద్రి విరాజమానశరీరులు నవదాతమాల్యాంబరధరులు శ్వేతాతపత్రులు పాండురదండమండి తహస్తులు నై యర్ధచంద్రాకారంబు లై నవాడికోఱలతోడి భీకరా ననంబులతో సార్ధలక్ష దానవయోధులు మయాసురనిర్మితంబు లగు మాయామయస్యందనంబు లెక్కి యనుగమించి రంత వెండియు;

గీ. పూసి తాలిచి కట్టెయుఁ గభోలుపు మీఱ
దనుజవీరులు తండోపతండములు గ
వెంటరా వృషపర్వుఁడు గప్పెండ్లి కేగి
నట్లు వాద్యఘోషములతోడఁ గనరిగె నపుడు. 135

వ. ఇట్లు పేరు మోసినబిరుదులు పెక్కండ్రు కయ్యంపు వేడుకఁ గట్టా యితంబై లెక్కకు మీఱినచతురంగబలంబులతో దిక్కులు పిక్కటిల్ల దివంబునకుం దరలినంతఁ, దనకు విజయంబు కోరుచు వేదంబులు పఠియించి మంత్రంబులు జపించి తంత్రంబు లాచరించి హోమంబులు పచరించి యోషధు లిచ్చి పరమోత్సాహంబు చూపినబ్రాహ్మణోత్తము లొక్కొక్కరికి నిష్కసహస్రంబు నష్టోత్తరశతగోధనంబు వస్తుహవానంబు లిచ్చి వీడుకొలిపి, శరచ్చంద్రచంద్రికాసుందరంబు లగుకౌశేయాంబరంబులు సంతప్తజాంబూనదభూషణంబులు నవరత్నకిరీటవజ్రకవచంబులు ధరియించి శక్తిచక్రశతఘ్నికాదిసంగరోపకరణంబులు కూర్చినపంచలోహమయంబగుసమున్నతస్యందనంబు లధిరోహించి సంగ్రామసమయపరిస్ఫాధనంబులుధరించిన మహాకాయులు మహామాయులు మహాబలులు నగుదైత్యవీరులు గుంపులు గుంపులై సంచరద్రత్నాకరంబులమాడ్కి నిరుకెలంకుల సంకులస్వనంబుతో బయలుదేఱఁ బురోభాగంబున వందిమాగధజయజయఘోషంబులు నృత్తగీతవాద్యస్వనంబులు రణభేరీభాంకారంబులు సందడింప నయశ్శిరశ్శతాక్షప్రభృతులు పదిమంది దానవభటులు రథాంగంబులు రక్షింపఁ బుష్పమాలాలంకృతు లగుపుణ్యజనులు శ్వేతచ్ఛత్రచామరధారులై యిరువలంకుల నిల్వ నసురతాపసులు సలప్రక్కలఁ బరివేష్టింప సువర్ణరసవిచిత్రితవృకధ్వజప్రదీప్తంబు మేఘసన్నిభ దేశీయంబు వైడూర్యహేమోపచితషోడశనల్వంబు

విద్యుత్ప్రభంబు సహస్రహయరత్నయుక్తంబు నగుమణిమయరథ
బధిరోహించి సకలదైత్యదానవచక్రవర్తి యగుబలీంద్రుఁడు. 136

సీ. అభినవాంభోజదామాంగరాగంబులు
శృంగారరసము పోషించుచుండ,
తటిదాభశితచక్రదండచండాయుధం
బులు వీరరసము పైఁ జిలుకుచుండ,
బాలసూర్యప్రభాభాసమానకిరీట
కాంతిపుంజము మింటఁ గ్రమ్ముచుండ;
చండాంశుభానుభాస్వరవర్మవజ్రరో
చుల నాల్గుదిక్కులు వెలయుచుండ,

గీ. తనకు దక్షిణనాయకత్వంబు జగతి
వెలయఁగా నొక్కమాఱుగ విజయలక్ష్మి
నమరపురలక్ష్మిఁ బెండిలియాడఁ గోరి
వెడలెఁ గడువేడ్కతోఁ బెండ్లికొడుకువోలె. 137

ఇద్రునిసమరోద్యోగము

ఉ. ఈగతి నెత్తివచ్చెడిబలీందునికయ్యపుఁబూనికన్ మరు
ద్వేగులు వేగు లేగి వినిపింపఁగ బంగరుగద్దె వెన్కకున్
జాఁగిలికూరుచున్నసురనాథుఁడు ముందుకు వంగి నివ్వెఱన్
వేగులవాండ్రమాటలను వింటిరె యంచు సుధర్మనల్గడన్. 138

మ. కలయంగన్గొని పేరువేర సుమనోగంధర్వవిద్యాధరా
దులఁ బేరెక్కినపెద్దలం బిలిచి యాదుష్టాత్ము దైత్యేంద్రు నిం
దులఁ గాల్ద్రొక్కమున్న కూల్పవలయుం దద్దోర్న మామిాబలం
బులతో సిద్ధము కం డటంచు నయనంబుల్ కందఁగా లేచినన్. 139

క. సురలోకనాథునానతి
శిరమునఁ గొని లేచి వారు జేజే యనుచున్
బరిపరివిధములఁ దమతమ
పరివారంబులను సిద్ధపఱచినయంతన్. 140

చ. హరితరుచిం జెలంగినసహస్రహయంబులఁ బూన్చినట్టిభా
స్వరశతభాస్వరం బగుసువర్ణరథంబున నెక్కి దైత్యసం
హరణచణంపుఁజక్ర మసురాదిని ప్రోదిని కేలఁ బూని యా
హరిహయుఁ డేగె మాతలి మహారభసంబునఁ దేరు ద్రోలఁగన్. 141

చ. అమలినతారహీరమణిహారము వెన్నెలగాయ వక్త్రబిం
బము వడి నెండగాయ మదమత్తబలీంద్రవినాశకాలచి
హ్నముగఁ గ్రమంబు తప్పి గగనంబున నొక్కటఁ గూడినట్టిపు
ష్యము వెలలేవెలుంగు లన నాకవిభుం డని కేగునత్తఱిన్. 142

ఉ. పాలకుఁ డేగె నా సపరివారము♦నా నుడిమూఁడ్కిఁ దారకా
జాలముఁబోలె వేలుపుల♦సంఘము నేగెను రాజువెంబడిన్,
వేలుపుటొజ్జ సప్తముని♦వీరులు నాహరివెన్క గాములం
బోలుచుఁ బోయి రేకమయి♦పూర్వసురేంద్రునికీడుమూఁడెనాన్. 143

చ. పరశుగదాసికుంతశర♦పాశశరాసనపాణులై నిశా
చరులు శతఘ్నికాభిదుర♦సాయకహస్తులు యక్షవీరులుం
బరుగులు వాఱుచుం గదలి♦పాయలునా నిరువంక సాగఁగా
హరిహయునెత్తికోలు చరి♦తార్థముగా ధనదుండు వెల్వడెన్. 144

ఉ. తేజమెలర్ప భూతపితృ♦దేవగణంబు భజించి వెంటరాఁ
దేజులు నూఱు లాగునొక♦దివ్యరథంబునఁ గూరుచుండి వి
భ్రాజితదండచాపశర♦పాశధరుండు క్రుధారుణాక్షుఁ డ
వ్యాజపరాక్రముండు నగు♦నంతకుఁ డేగె ననంతసేనతో. 145

చ. పగతురపాలిమిత్తి యగు♦పాశము పట్టి శిరస్త్రయూష్యప
న్నగములఁ బూన్చినట్టిదశ♦నల్పరథంబున నెక్కి నింగి న
ల్మొగము జయధ్వనుల్ చెలఁగ♦ బోరన నాగబలంబు తోడురా
నగవరధీరుఁ డైనజలనాథుఁడు ♦పోరికిఁ బోయెఁ బిమ్మటన్. 146

సీ. ద్వాదశాదిత్యు లే♦కాదశరుద్రులు
నమరభిషగ్వరు ♦లష్టవసువు
లఖిలగంధర్వగు♦హ్యకసిద్ధసాధ్యులు
కిన్నరచారణ♦కింపురుషులు
ధాత పర్జన్యుండు ♦త్వష్ట చంద్రుండును
విశ్వదేవతలును ♦విశ్వకర్మ
యాత్మీయదివ్యవా♦హనసమారూఢులై
కవచశిరస్త్రాణ♦కలితు లగుచు

గీ. బహువిధాయుధకలితులై ♦భండనమున
నమరవిభురాజ్యలక్ష్మి క♦య్యసురనాథు
బలిని బలియిచ్చి వత్తు మ♦న్ప్రతిన పూని
బయలువెడలిరి బాహుద♦ర్పంబు మెఱయ. 147

మ. మనుజేంద్రా! యిఁక వీరు వా రని గణిం♦పన్ శక్యమే దైత్యమ
ర్దనదీక్షం గొని చన్నయాదివిజబృం♦దంబందుఁము న్నాబలీం
ద్రునిదాడిం జవిగొన్నలోకముల నా♦దుర్మార్గుపై రన్నఁ జే
యనువా రందఱు నేగి రొక్కవడిఁ దా♦ మాబాలగోపాలమున్. 148

వ. అట్లుసంభ్రమోత్సాహభరితంబు లైనదైత్యాదిత్యబలబులు రెండును బ్రళయకాలజలధులం బోలి యొక్కటఁగలసినంత. 149

క. శరపాతము తోమరము
ద్గరఘాతము కుంతభల్లఖడ్గచ్ఛురికా
క్షురికోద్ఘాతము సరిపడ
నిరువాఁగులు కలియఁబడియె నేడ్తెఱ నంతన్. 150

క. ఒక్కొని కొక్కఁడు నెదురుగఁ
ద్రొక్కి నిలిచి పోరు చేయఁ దొడఁగుట మొనన
ల్వ్రక్కల నెక్కటికయ్యము
లక్కజముగ జరిగె నట్టియాలను వినుమీ! 151

దేవాసురయుద్ధారంభము

వ. సావిత్రుండు నాఁబడుపంచమమరుత్తునకు బాణుండును, ధ్రువనామకుఁడగువసువునకు బలాసురుండును, అధ్వరునికి నముచియు, వాయువునకుఁ బులోముండును, పూషనామకాదిత్యునకు హయగ్రీవుండును, భగదేవునకు శంబరుండును, విష్వక్సేనునకు విరోచనుండును, అంశునకుఁ గుజంభుండు నుద్ది తద్దయుం దగ నొక్కెడ నెదురై నిలిచి పోరుటయు; మఱొక్కెడ దేవాసురవిశ్వకర్మలకు దేవదానవశీతకరులగుసోమశరభులకు సురాసురదివాకరులగుభాస్కరశలభులకును, అసిలోమమారుతులకు వృత్రాశ్వీదేవతలకు రుద్రవృషపర్వులకుఁ గేశిధనేశ్వరులకు నుగ్రసంగ్రామంబయ్యె. అంత సైంహికేయహిరణ్యగర్భులు ప్రహ్లాదదండధరులు వరుణవిప్రచిత్తులు ననుహ్లాదచిత్రరథులు నింకొకచక్కి నసహాయసంగరం బాచరించుచుండి రయ్యెడ వారివారియెక్కటికయ్యం బాలోకింప సంజాతకుతూహలభరితాంతఃకరణుం డగుబలీంద్రుండు దైత్యరాజ్యనిర్మూలనబద్ధదీక్షుఁ డగుసహస్రాక్షుని బోరికిం జీరె. అట్లు దేవదానవచక్రవర్తు లిర్వురు తలపడుటయుఁ దక్కినయమరాసురవీరు లెల్లరు నొండొరులపైఁ గవిసి

కత్తివ్రేటు వీఁకెలనాటులు పిడికిటిపోటులు వింటిమ్రోఁత లార్పు
లదల్పులు పెడబొబ్బలు నెసఁగ ఘోరరణంబు సలిపి రట్టియెడ. 152

క. కలఁగం బాఱెను జలధులు
కులగిరులును వీఁగె రేఁగె ఘోరానిలముల్
తలచూపెఁ బుష్కలాదిక
జలదంబులు భాస్కరుండుఁ జండిమఁ జూపెన్ 153

వ. అట్లు మహోత్పాతంబు లుప్పతిల్లుతఱి. 154

చ. సనకసనందనాదిమునిచంద్రులు సన్నుతిచేయ నాత్మనం
దనులు పులస్త్యముఖ్యులు యథామతి గొల్వఁగ సాంగవేదముల్
మనవు లొనర్పఁగా మణివిమానము నెక్కి చరించుచున్ సనా
తనుఁడు పితామహుండు రణధామము చూచుచునుండె
నయ్యెడన్. 155

ఉ. సైనికసింహనాదములు సజ్యశరాసనశింజినీస్వనం
బానకగోముఖారజముహాపటహాదినినాదముం గదా
ధ్వానము దిక్కులెల్లఁ గలపన్ దుములాహవయజ్ఞదీక్షఁ గా
సేనలు రెండు పాల్పడె నశేషజగంబును దల్లడిల్లఁగన్. 156

వ. అమ్మహాయోధనయాగంబునకుఁ బ్రహ్లాదుం డున్నేతయు విరోచనుం
డధ్వర్యుండును నముచి హోతయు వృత్రుండు స్తోతయు మయుం
డుద్గాతయు ననుహ్లాదుండు ప్రస్తోతయు బలుండు పోతయు వృషపర్వుండు
ప్రతిప్రస్థాతయు హయగ్రీవుండు ప్రతిహర్తయు బాణుండు బ్రహ్మయు
నసిలోమాదులు తక్కినఋత్విక్కులుంగా బలీంద్రుండు యజమా
నుండై, రథపంక్తులు యూపంబులు, సురలు యజ్ఞపశువులు, కృపా
ణంబు లిధ్మంబులు, పరిఘంబులు పరిధులు, తోమరంబులు సోమకల
శంబులు, శిరంబులు పురోడాశంబులు, రుధిరం బాజ్యంబు, బాణంబులు

స్రుక్స్రువంబులుగా, వైరేంధనసమీరితం బగురణాగ్నిహోత్రింబుఁ
బ్రజ్వలింపఁజేసి జంభకుజంభాదులు సదస్యులై యభినందింప విప్రచిత్తి
యుపద్రష్టయై యుత్సాహంబు గొలుప శంబరుండు శామిత్రంబు
నడప సమరుల నందు వేల్చుచుండెనంత. 157

బాణుఁడు సావిత్రి నోడించుట

చ. సురభటులుం బరాజయముసోఁకున కోర్వనిభంగిఁ దన్నిశా
చరపరిరబ్ధయాగమును సాగఁగ నీయక యంపవానలం
గురిసి మహోగ్రదీప్తముఖకుండము ముంపఁగఁ జొచ్చి రంత ము
ష్కరుఁ డగుబాణుఁ డయ్యమరసైనికకోటికి నడ్డువాఱుచున్. 158

మ. విమతానీకము నూఁతగా నిలుచుసావిత్రుండు పైరాఁగఁ జా
పమునం దొమ్మిదియమ్ములం దొడిగి తద్వక్షంబునం దేసి య
ర్యమకల్పుం బగుబాణకోటి సురసైన్యాంభోధి నింకింప న
య్యమరశ్రేష్ఠుఁడు బాణు నేపడఁచె రౌద్రాగ్నేయశస్త్రంబులన్. 159

ఉ. దానికి నోర్చి బాణుఁ డొకదారుణబాణము వింటఁ గూర్చి నీ
మే నిదె ముక్కలయ్యెఁ గనుమీ యని యేయ నతండు రెండుగా
దానిని ద్రుంచి రక్కసునెదం గుఱిచేసి శతఘ్నిశక్తిస
మ్మానిత మైనశక్తి నసమానబలంబున నేసె వేసినన్. 160

చ. బలితనయుండు నవ్వి యొకబాణమున న్నడుదారి దాని ము
క్కలుగ నొనర్చ నయ్యమరనాయకుఁ డల్గి నిశాతధారల
న్నలు వగుదానవార్దనమునాఁ జనుఖడ్గము నేసి వానిచే
విలు దెగఁగొట్టె నంత నరిభీకరబాహుఁడు బాణుఁ డుద్ధతిన్. 161

ఉ. ఒండొకవిల్లు చేతఁగొని యోరిసురాధమ! నీవు బాణుదో
ర్దండిమ కోర్తువే? యని కృశానుశిఖాభశిలీముఖోత్కరం
బొండొకటిం దగుల్కొనఁగ నోహరిసాహరి నేయ వానియు
ద్దండశరాళి తాఁకునకుఁ దాళఁగఁజాలక భీతిఁ దూలుచున్. 162

క. సురవరుఁ డగుసావిత్రుం
డరదంబు మరల్చికొంచు ననవ్వలి కరిగెన్
సురవైరియోధవర్గము
పరమానందంబు నొందె బాణుఁడు పిదపన్. 163

చ. అనితల నోహటించి చనునాతనివెంబడిఁ బోఁక పాడి గా
దని తలపోసి వేటొకట నాహవదర్పము చూపుపాకశా
సనునరదంబువంకకు నిజంబగు తేరు మరల్చికొంచుఁ జ
య్యనఁ జనె నంతలోపల బకాసురుఁడున్ ధ్రువుఁ దాఁకి యేట్రైబన్.

బ లా సు రుఁ డు ధ్రు వు ని గె లు చు ట

క. బలితపుఁబెనుగద నాతని
తలపై విసరంగ దానితాఁకున ధ్రువునా
దల బొప్పికట్టె బుజములు
నలఁగెను గవచంబు పగిలి నలినలి యయ్యెన్. 165

క. అయ్యెడఁ దక్కినవసువులు
చయ్యన నరుదెంచి బలునిసారథి హయముల్
డయ్యఁగ నబ్బలునరదము
వ్రయ్యఁగ శరవృష్టి గురియ వాఁడును గిన్కన్. 166

ఆ. తేరు డిగ్గనుఱికి దీర్ఘగదాదండ
మొండు త్రిప్పుకొనుచు నురవడించి
వారిపైఁ బడంగ వజ్రాయుధముఁ బోలు
దానివేగమునకుఁ దాళలేక. 167

క. అరదంబులతో నలుదెస
నరిగిరి భయ మంది యప్పు డాదిత్యభటుల్
శరకుంతభల్లతోమర
పరిఘుంబులు బలునిమేనఁ బరపినఁ గినుకన్. 168

చ. అమితబలంబుకల్మిని మహాబలుఁడౌ యన సబ్బలాసురుం
డమరులదండుపైఁ బడి గదాహతి వారలబాహుపాణిపా
దములను నుగ్గుచేసి భువిఁ దల్లడ మందఁగ నార్చుచో నరిం
దముఁ డగునాథుపుండు శరధారల నాతనిఁ గప్పె నంతటన్. 169

ఉ. తాఁకినతాఁకుచుమాడ్కిఁ గదుర రోఁజుచు నాబలుఁ డోరిపంద!నీ
వెక్కడి కేగి తింత కిపుడేమని సిగ్గటి వచ్చి తంచుఁ దే
రెక్కి శరాసనంబు నడిఁ నెక్కిడి యెక్కటికయ్యమందు నీ
యుక్కణఁగింపనే యనుచు నొక్కెడనమ్ములు కుమ్మరింపఁగన్. 170

చ. ఉరుభుజగర్వులయ్యు నుభు లొక్కని కొక్కఁడు తీసిపోక సం
గర మొనరించి రస్త్రములఁ గాండములన్ శితచక్రసంతతిన్
బరశుకృపాణకుంతముల భండనరంగము గానరాక యం
బరమున బ్రహ్మదేవుఁడు విమానము నట్టిటు ద్రిప్పి చూడఁగన్. 171

క. ఇరువురు నట్లాయుధములు
సరిపడునంతాఁకఁ బోరి సంరంభమునం
బరుసంపునియుద్ధంబున
నరదంబులు డిగ్గ నుఱికి రయద్భుతలీలన్. 172

ఉ. కారెనుపోతులట్లు కడుఁ గావర మెక్కినకొమ్ము టేన్గుల
ట్లీరస మెత్తుమత్తవృషభేంద్రములట్టులు పోతరించుకుం
భీరములట్లు నైమఱచు బెబ్బులులట్టులు పోరునట్టియ
వ్వీరులబాహుయుద్ధమున విహ్వలభావము గాంచి రెల్లరున్. 173

గీ. పెద్దయుం బ్రొద్దు వారట్లు హద్దు లేక
దండదెబ్బలు మెడపట్లు దండపట్లు
గుంజులాటలు దోపాటు గ్రుద్దులాట
లాడనాడంగఁ దుదకు బకాసురుండు. 174

గీ. ధ్రువుని మెడ గట్టిగాఁ బట్టి దూరమందు
తల్లక్రిందై పడంగ బంతిఁ దోసి
దివిజవీరులగుండెలు దిగ్గురనఁగ
నార్చెఁ దననామ మన్వర్థమగుచు వెలయ. 175

క. ఆదెబ్బ దానిమించిన
యాదీనత యంగ మంతరంగము నొంపన్
ఖేదంబున ధ్రువుఁడును బ్రా
చీదిఙ్ముఖుఁ డగుచుపీడు చేరఁగ జనియెన్. 176

నముచి యధ్వరు నేపణఁచుట

ఉ. అత్తటి వేఁచుచో నముచి యధ్వరు మార్కొనె, వారు శౌర్యసం
పత్తిని వాసి లేక తమబాణపరంపర నంబరంబు ను
వ్వెత్తుగఁ గప్పి యొక్కమెయి విశ్వభయంకరలీలఁ బోరుచో
నుత్తలపాటు నుత్సవము నోలిఁ గనంబడె వారివారుగులన్. 177

చ. నముచి పదాఱుముల్కు లెదనాటిన నధ్వరుఁ డల్క రుక్మపుం
ఖములును వాఁడివాతు లగుకాండము లిర్వది మేని గ్రుచ్చియ
య్యమరవిరోధి కేతు వాక్రయమ్మునఁ గూలిచె వాఁడు యూథనా
థము బరిగోలలంబలె శితప్రదరంబులఁ గొట్టె నధ్వరున్. 178

ఉ. అంతట నధ్వరుండును మహారభసంబున నద్దురాత్ము తే
రింతలు నంతలై పగులనేసిన,నాతఁడు బెగ్గడిల్ల ది
గ్దంతులు శంఖమూఁది శితధారము సూర్యనిభంబు కీలవి
క్రాంతము నైనచక్రము నరాతిరథంబున నేసె యేసినన్. 179

క. అరనిముసంబున నధ్వరు
నరదము మసియయ్యె సూతుఁ డంతము నొందెన్
దురగంబులు పారిపోయెను
బరివారం బెల్ల పిక్కబలముం జూపెన్. 180

ఆ. దాన నధ్వరుండు తల వంచుకొనిపోయె
వచ్చినట్టిదారిఁ బట్టి యట్టె
నముచి విజయభేరినాదంబు మిన్నంట
నమరసేనఁ జక్రమంటి తఱిమె. 181

మయుఁడు త్వష్ట నోర్చుట

ఉ. వెండియుఁ ద్వష్టయు న్మయుఁడు విశ్రుతసర్వవిధాస్త్రసిద్ధియున్
భండనరంగచండతరబాహుబలంబును జెచ్చు మీఱ నా
ఖండలుఁడున్ బలీంద్రుఁడు సుఖంబున ముజ్జగ మేలుకోర్కెఁ దా
మొండొరు లాహవంబున జయోత్సుకతం దలపడ్డ నోడ్డునన్. 182

క. అన్నిర్జరసేనాగ్రణి
మున్నాఱుశరంబు లొక్కమొగిఁ జాపమునం
బన్ని ప్రయోగించిన మయుఁ
డన్నారాచముల సమమ నడఁగించి వడిన్. 183

గీ. మేటితొలకరిమొగులు వర్షించువాన
కురియునట్టులు శరపరంపరలు పరఁగ
యతనిరథసూతతురగచయంబుతోడఁ
గలఁచె ముమ్మాఱు లూపిరి గలుపకుండ. 184

ఉ. అందు కమర్త్యవీరుఁ డురుకోపనుఁడై కనుదోయి నిప్పుకల్
చిందఁగఁ దేరిపైఁ గినుకఁ జిందులు ద్రొక్కుచు, గాలరుద్రమూ
ర్తిం దలపెట్టునాకృతి సుదీర్ఘ మరిందమ ముష్ణరశ్మిరో
జం దులకించుదాని నొకశక్తిని జేతికొలంది వేసినన్. 185

క. అది రథశిఖరము దాఁకెడి
యదనున మయుఁ డేడుములుకు లడరించి వడిన్
చిదురలుగాఁ గొట్టి శిత
ప్రదరంబులు విడిచె సమరవల్లభు మేనన్. 186

గీ. ఆతఁ డన్నింటిఁ దెగఁగొట్టెన్ యగ్నిశిఖలఁ
గ్రక్కునుక్కుమ్మ లైదునూఱ్ గ్రొక్కమాఱు
రక్కసునిమీఁదఁ బరప నన్మొక్కలేఁడు
వాఁడిగద త్రిప్పి వానిఁ జెండాడి మఱియు. 187

క. ఏనుశరంబుల సూతుఁ బ
దేనింటఁ దురంగరాజిన్ నీల్గింప,ధను
ర్జ్యానాదముతో నిర్జర
సేనాని రథంబు డిగ్గెన్ శితబాణములన్. 188

ఆ. మయునిచేతివిల్లున్ మధ్యకు నఱికిన
నాతఁ డొండుచాపన్ మందుకొనుచు
సమరవరునికార్ముకము తుంచి వెండియు
వాఁడితూపు లేడున్ నేడు గాఁగ. 189

చ. తొడిగి తదంగరక్షకులఁన్ దూలఁగ నేయుడు దేవవిశ్వక
ర్ముఁడు పదునాల్గుసూదిమొనన్ ములుకులు తో నపారించి నీమదం
బడఁగెనుగాదె యంచు వడిన్ నార్చిన నమ్మయుచేతివింటితోఁ
గుడిబుజముం బతాకరథన్ కూబరమున్ విదళించి వెండియున్. 190

ఆ. అస్తమించునట్టి యాదిత్యమండలం
బందు చొచ్చువెలుఁగున్ లట్లుపుట్ట
కలుఁగులందు చొచ్చున్ కాలసర్పములట్లు
పుడమిలోనఁ జొచ్చెఁన్ బోడమ వింత. 191

గీ. ఆశరాహతి కోర్చి మన్ యాసురుండు
త్వష్టతో మొక్కయమ్మునన్ వ్రక్కలింప
నతఁడు కంఠగతప్రాణుఁన్ డగుచు వెడలె
మయుఁడు తత్సేనపైఁ బడెన్ మఱియునంత. 192

వాయుదేవుఁడు పులోమాదుల నిర్జించుట

మ. తనవా రట్టులు పాఱిపోవఁ గని సంతాపంబుతోఁ దన్ను మిం
చినవేగంబునఁ బోవుతేరిపయిఁ దా నాసీనుఁడై వాయు వ
య్యనిరంగంబున కేగుదెంచు తఱిఁ బేరల్కం బులోముండు త
ద్ఘనమార్గంబున కడ్డవచ్చి ధను వత్యంతంబు మ్రోఁగించినన్. 193

శా. ఆవిస్ఫారము విన్నమారుతుఁ డసూయారోషసంరంభుఁడై
దేవారాతిబలంబు బెగ్గిలఁగ నుద్రేకించి ఝుంఝాధ్వనిన్
ద్యావాభూములు నించి తీవ్ర మగువాయవ్యాస్త్ర మొండేయఁగా
నావేగంబున దిర్దిరం దిరిగె బెండై వానితే రంతటన్. 194

క. అరుణాక్షుఁడై పులోముం
డరిఁబోసి సహస్రబాణ మడరింపఁగ నా
శరములు కిరణంబులుగా
నరుణుం డుదయించినట్టు లతఁ డలరారెన్. 195

క. తనకఱకుటమ్ము లమ్మొయి
ననిలుని మొయిఁ గాఁడకునికి యారసి వాఁ డ
గ్గిని బోలునంపగమి నే
సినఁ బూచినమోదుగట్లు చెలఁగె నతండున్. 196

క. సురవైరి యంతఁ దనయిరు
తరకసములు వట్టిపోవ ధనురాగమచా
తురి యంతయుఁ జూపఁగ నా
శరములు పెనుమంటఁ జొచ్చు శలభము లయ్యెన్. 197

చ. అనుపమశక్తి నయ్యసుర యమ్ములు వమ్మొనరించి యట్టు ల
య్యనిలుఁడు వానితో మిఱుపదమ్ముల నాటఁగ నేయ వాఁడు తే
రున నొఱఁగెన్ బలంబఱి మరుద్గణముల్ దివి నార్చె నారవం
బును విని వచ్చి యద్దనుజపుత్రులు సప్తమహారథుల్ వడిన్. 198

ఉ. వారిదముల్ మహీధరముపై జలధారలు నించుమాడ్కి న
మ్మారుతుమీఁద నుద్దవిడి మార్గణముల్ పరగింప నాతఁడున్
వారణహస్తతుల్యనిజవామకరంబును బెంచి వానినే
వారిశిరంబులందు పడవైచెను గూలిరి వార లుర్విపై. 199

క. పిదపఁ బులోముఁడు తాఁకిన
మద మణఁగఁగ వానిఁ గొట్టి మఱి తద్బలముం
బ్రదరంబుల విదళింపఁగ
మొద లూడినచెట్లునాఁగ మ్రొగ్గిరి వారల్. 200

ఉ. నాఁటిరణంబుతీరు జననాయక! యేమని యుగ్గడింతు? బ
ల్మేటిముగండు మారుతుఁ డమేయపరాక్రమశాలి యాతని
స్రాటగణంబు లేటికదుపట్టులు వేఁటయొనర్చి గైరికా
పాటలశైలజాల మనుభ్రాంతిని గూర్చెను జూచువారికిన్. 201

ఉ. రాసులు రాసులై సమరరంగమునల్లడఁ గూలినట్టియ
య్యాసురసంఘహస్తివిసరాశ్వగణంబుల నెత్తురస్రవ
త్రాసకరంబు భూతసుఖదాయకమై చదలంటఁ బొంగి వ
ర్షాసరిదుద్ధతిన్ జవభరంబున నల్లడ వెల్లువై చనెన్. 202

క. శరచాపముసలముద్గర
కరు లగుచుఁ బులోముఁ డేలు కాల్బంటులు వే
వురు వచ్చి చుట్టుకొని పరి
పరివిధములఁ బోరుసలుపఁ బవనుం డంతన్. 203

చ. తనజవసత్త్వముల్ సువిదితంబులుగా భుజయుగ్మ ముబ్బఁగాఁ
గనుఁగవ జేవురింపఁ బటుకాండపరంపర లేసి వారిలోఁ
నెనిమిదినూర్లమంది వధియించి మహాపథ మేర్పరించి యా
ర్చెను, ఇవి నేఁటి కా తెరువు చేసినచొప్పున నొప్పు భూవరా! 204

గీ. అమరరాక్షససంగ్రామసమయమందు వాయు
దేవుఁ డానరించినట్టి యాగ దివ్యపథము
వాయురథు లనఁ బరఁగుసిద్ధగణమ్ము లెపుడు
నేమఱక కాచుచుందు రకలంకభక్తి. 205

వ. అట్లు సమీరణసుతుండు పులోమసుతు నుక్కణంచి నిశాచరమర్దనంబునం దనివి తీఱక తనయరదంబు వేల్పుబిండు చోటికిఁ దరలించుకొనిపోయి నయనంతరంబ. 206

హయగ్రీవుఁడు పూషుని విరథుని జేయుట.

ఉ. దేవవిరోధిసేనలకుఁ దేకువ చేకుఱునట్లు మత్తదం
తావళపంక్తిఁ బూన్చినరథంబున నెక్కి బిరాన నాహయ
గ్రీవుఁడు సింహనాదము మొనఁ గొలుపుచు నచ్చటు చొచ్చి దైత్యయో
ధావళి నొంచుపూషుఁ డెదుర్కొని చనుదెంచినఁ గిన్కపేరిమిన్. 207

చ. గుదుసువడంగ హేమమయకోటిరశోభనమాననంబు పె
ల్లడరఁగ నల్లియం దివిచి కయమ్ముతనైపుణి నంబకంబులం
దొమగుట మోయు పేటికిని కదోఁచకయుండెడుభంగి మించుకై
వడిఁ గురియించె శత్రుభట కవారము తల్లడ మంద నవ్వడిన్. 208

ఉ. గొప్పదిన్నై మహాశిఖరి కనూటముఁ బోలినవానివింటియం
దప్పటి కప్పు దుష్కృతిలు కన్నట్లు లనంతము లై తనర్చి వే
యుప్పరపిని బాణములు యోలిఁ జరించెమదేగపిండుల
ట్లొప్పినయాశరవ్రజము లొక్కటఁ బూషుని తేరు గప్పినన్. 209

క. గణనకు మీఱిన యాశర
గణములు పూషునివిశేష కాంతికిఁ దొలుతన్
మిణుఁగురులై సాగినజల
కణములునై పిదప నతని కరములఁ గనఁగెన్. 210

గీ. దాని కద్భుతపడుచు నద్దానవుండు
వాఁడిసాయకముల జడి వాన గురియ
నది యతని వేఁడి వెలుఁగున నంతరించె
వాఁడు నిది పని కా దని పరుసపెట్టి. 211

చ. పొగడిక గన్న యట్టిపొలి వా పవికోలల నేసి కేతువుం
బగిలిచి రశ్మియోక్త్రములు వ్రయ్యలుచేసినఁ బూషుఁడల్కన
ప్పగతునివిల్లు ముష్టి కెడఁ బాపి సిడంబును గూల్చి సూతుకే
లగలిచె నంత వేఱొకశరాసన మాతఁడు పట్టి యుద్ధతిన్. 212

క. సారథి రెండిట వ్రాల్చియు
వారువముల మూఁటఁ గూల్చి పలుపటిమలుగాఁ
దేరిని నాల్గిటఁ జీల్చియు
బీరము చెడి యడలఁ బూషు విరథుని జేసెన్. 213

గీ. అపుడు పూషుఁడు లజ్జించి యమరనాథు
తేరివంకకుఁ బఱచె సద్ధీరుఁ డగుచు
నచట నప్పుడె పొసఁగె మహారణంబు
భగున కగధీరుఁడై నశంబరున కందు. 214

శంబరుఁడు భగునిఁ దఱుముట.

గీ. పొడుగు పండ్రెండుమూరలు♦వెడలు పేడు
జేనలై లావు బిగి జిగి♦మైనయట్టి
ధర్మకార్ముక మొండు చే♦పట్టి నారిఁ
బిడుగు మ్రోఁగినకరణి నె♦వ్వాడిని లాగి. 215

ఆ. కడలితరఁగలట్లు ♦కంపించి కంపించి
కలఁగఁ బాఱ వేల్పు♦బలఁగ మెల్ల
నిసుము చల్లుమాడ్కి నిషు♦కోటిఁ బరఁగించి
మొగ్గరంబు నొక్క♦మొగిని జీల్చి. 216

గీ. అంతకాలనిరూపాత్ముఁ♦డనఁగ శంబ
రుండు భగుఁ డున్నయెడఁ జొచ్చు♦చుండ నతఁడు
నధర మదరంగఁ గ్రోధర♦క్తాత్ముఁ డగుచు
విల్లు మోపెట్టి పెడబొబ్బ♦పెట్టినపుడు. 217

చ. పరిసరవర్తు లచ్చెరువు♦పాటున మ్రాన్పడి చూచుచుండ నం
బరచరులు న్నిజానిమిష♦భావము జంకున దూలుచుండ ని
ష్ఠురశరపాతభీతి రణ♦శూరులుఁ ద్రొక్కుడు లాడుచుండ న
య్యిరువురు నంపవానఁగురి♦యించి రనంతము తూఁటువోయె నాన్.

చ. నురుగులు గ్రక్క వాహములు,♦నొవ్వున కోర్వక చక్రరక్షకుల్
పరుగులు వాఱ, సారథులు ♦బాణపుదెబ్బలఁ జాలసోలి కూ
బరముల వ్రాల, నొండొరుల♦వర్మము లొక్కటఁ జీలఁ బోరుచే
సిరి రుధిరంబు పైకెగయఁ♦జిమ్మనగ్రోవులఁ జిమ్మునట్లుగన్. 219

మ. అప్పు డాశంబరుఁ డాత్మమాయ గగనం♦బత్యంతగాఢాంతకా
రపరీతంబుగఁ జేసి తాను ధనురా♦రాకైక విజ్ఞేయుఁడై
కపటాయోధనబుద్ధియై పటుశరా♦ఘాతంబునం జేసి సూ
తుపదంబుల్ హయకంఠముల్ నఱికి తో♦డ్తోఁ గూల్చి తేరంతటన్.

ఆ. భగునిమేను తూటు♦పఱిచి జల్లెడచేయ
నతఁడు వింటిమ్రోఁత♦నాకళించి
దాని తెన్నువట్టి దశసా♦యకము వేసె
వాని శంబరుండు ♦వమ్ముచేసి. 221

ఉ. ఆతనిచేతివిల్లు దును♦మాడియు నచ్చట నంతరించి మా
యాతిమిరంబు వాపి సమ♦రాంగణమం దిఁకనొక్కచక్కి వి
ద్యోతితమూర్తియై యమర♦యోధుల నుక్కడఁగించి తాను ని
శ్చేతనునట్లు కూలి కడు♦ జిత్రముగా మఱియొక్కపట్టునన్. 222

ఉ. పర్వతతుల్యగాత్రుఁ డయి♦భవ్యదిశాగజ మెక్కి తోఁచి సా
పర్వగణంబు నొంచి బహు♦పర్వతరూపము దాల్చి వెండియున్
సర్వరణాంగణంబునఁ బ్ర♦చారము సల్పి నిమేషమాత్ర న
గ్గర్వగరిష్ఠుఁ డాకసము♦గ్రమ్మె జగత్ప్రలయాంబుదాకృతిన్. 223

మ. అతఁ డారీతి ననేకభీషణతర♦ప్రాకారముల్ చూపి య
ద్భుతవర్షం బాకతూరి యొక్కపరి వి♦ద్యున్మాలలిం గొక్కమా
ఱతితీవ్రాగ్నికణంబులం గురియ దే♦వానీక మల్లాడి కుం
ఠితవీర్యం బయి సింగముం గను మృగా♦నీకంబునా నట్లైసన్. 224

గీ. పఱవ నాతఁడు వెండియుఁ♦బ్రాంశుదేహ
మలర శతమస్తకోదరుఁ♦డగుచుఁ దోఁచి
సిద్ధసాధ్యులు శస్త్రముల్♦చిమ్మ వాని
నెల్ల దిగమ్రింగి భగునిపై♦కెగిరె మఱియు. 225

సీ. ఆతాఁకునకు నోర్వ♦కాతఁడు భీతిల్లి
పరువెత్తి యింద్రుని♦శరణుచొచ్చెఁ
బరభయంకరుఁడు శం♦బరుఁ డంతఁ బరుసంపుఁ
బలుకులఁ బావకుఁ♦బిలిచి యతఁడు
పోరుచున్నెడ కేగి♦యోరి! నాచేత నీ
యంత మంచంతనె♦యంతరించె
నంతలో రోహిణీ♦కాంతుండు సమరధీ
రులు తోడరా నని♦తలకుఁ జేరి

గీ. శిశిరశస్త్రాస్త్రనిష్ఠుర♦విశిఖకోటిం
బరరథికరాజిఁ బరిమార్చి♦యరదములను
నుగ్గుగావించి గజముల♦మ్రొగ్గఁగొట్టి
తురగములఁ గూల్చెఁ బటుకోప♦భరితుఁ డగుచు. 226

గీ. శివునిచేతిపినాకంబు నవలఁ ద్రోయు
నతనియస్త్రంబు మహిమ మేమనఁగ వచ్చు?
చండమారుతుఁ డడవి వృక్షములఁ గూల్చు
నట్లు భటవర్గమును గూలఁ గొట్టె నపుడు. 227

ఉ. దానవచంద్రభాస్కరులు తాలసమానశరాసనంబులం
బూని శశాంకు నంపజడి ముంపఁగ, నయ్యిరువాఁగుశింజినీ
ధ్వానము భేరిభాంకృతులు వారణఘీంకృతు లశ్వహేష తో
నానన మాఱుమ్రోఁగఁ దుములాహవసంకులమయ్యె నత్తఱిన్. 228

గీ. విండ్లు మబ్బులు, ములుకులు పిడుగు మెఱుము,
లరదములచప్పు డుఱుములు, నిరుబలంబు
కాలిబంట్లతలల్ వడగండ్లుగాఁగ
వఱదలై పాఱ నెత్తుటివాన గురిసె. 229

చ. తలలకు మొండెముల్ మిగులదవ్వుగఁ గూలెడుకాలుబంట్లు, రా
తులు తలక్రిందులై పడఁగఁ దున్కలుగాఁ బడుగుఱ్ఱముల్, కరం
బులు మునికాళ్లు ద్రెవ్వ గజముల్ వడిఁ గూలినఁ గూలుతేరు, ల
ప్పొలికల నెల్ల నిండెఁ దరుమూలమహీధరరాసులో యనన్. 230

క. కను మూసి తెఱచులోపల
ననలంబునఁ గూలుమిడుతలట్లు తమబలం
బణఁగారఁగ హతశేషులు
దనుజులు కడుసాహసంబు ధైర్యము మిగులన్. 231

ఉ. చావఁగఁ దక్కినట్టిసురజాలముబీర మణంప వారిపైఁ
బోవ శరక్షతాంగు లయి మూలల డాఁగినవేల్పుబంట్లు సీ!
చావున కిన్ని చావులో కొ? సంగరరంగము చొచ్చి చత్తమం
చావిబుధాళి కండయయి యాహవపర్వము చూపిరయ్యెడన్. 232

ఆ. అమరపూజ్యుఁ డైనశయ్యట్టివిష్వక్సేను
వీఁచ మఱచుమతి విరోచనుండు
బాణ మొండు నొసలికపై నాట నాతఁడు
నమ్ము లేను వానికటొమ్ము గ్రుచ్చె. 233

ఉ. అంతట వాఁడు తోత్రమున ♦ సద్గతమైనగజంబుమాడ్కి దు
ర్దాంతరుషారుణాక్షుఁ డయి ♦ రౌద్రిమ గ్రక్కుచు నసురాధ్యక్షా!నీ
వింతటినేర్పుకాఁడ వని ♦ యేఁ గలనైనఁ బల్కఁ గాని నీ
వింతకు మున్నె యంతకుని ♦ యింటికి విందవు గానియుందువే? 234

చ. అనుచును వాఁడివాయి గల ♦ యుంగనిశస్త్రము సంగిల్చి గ్ర
త్తనువు పవిల్చి యార్చిన,స ♦ తండును దెక్కలిడాఁగెలు మూఁతగాఁ
గొని కడుసొమ్మసిల్లె,నరి ♦ గూలె నటంచు విరోచనుండు ద
క్కినసురరాజి నాజి శర ♦ కీలితగాత్రులఁ జేయుచుండెలో. 235

క. విష్వక్సేనుఁడు దెప్పిఱి
యిష్వాసముఁ బూని మరల ♦ నేర్పెల్ల నదుదా
నిష్వాసు లైనదనుజుల
విష్వఙ్నారాచతతుల ♦ విదలించుతఱిన్. 236

వ. విరోచనుండు బహువిచిత్రగతులం దనతేరు నడపించుచుఁ గమలా
కరంబు చొచ్చినమత్తదంతావళంబు భంగి నిర్జరవాహినీమధ్యంబునం
బ్రవేశించి కలగుండువెట్టుచు గదాశూలాభిఘాతంబులఁ బదాతిబాహా
నలినీవలయంబు చిక్కుపఱచి శరాసారంబుల నాశ్వికశిరఃశకలంబుల
రూపుమాపి శక్తిదంతప్రహారంబుల రథకుంజరఘోటకసమూలంబులు
పడఁగొట్టి ప్రలయకాలజీమూతంబుమాడ్కి గర్జించి యెక్కడఁ
జూచినఁ దానయై కనుపట్టుచు భ్రాంత ముద్భ్రాంత మావిద్ధ
మాప్లుతము విప్లుతము యుగము సంపాతము సముదీర్ణము నానని

ఖిదిసంయుగప్రకారంబులు చూపుచుఁ బ్రలయపావకునిమాడ్కి-విజృంభించినంత నిహతశేషం బై నబృందారకబృందంబు చెల్లాచెదరై నలుఁగడలం బఱచె నంతవిష్వక్సేనుండు సపరివారుఁడై పలాయితుఁడగుటయు,నతనికి బాసటయై నిలిచినయంశనామకాదిత్యుఁడు పదివేల యేనుఁగులతో రాక్షససైన్య మెదుర్కొనె నట్టియెడ. 237

క. దనుజవరుండు కుజంభుఁడు
ఘనతర మగునినుపగుదియ♦ గైకొని లయవా
యునిమాడ్కిఁ దద్గజావళి
ఘనముల విరియంగఁగొట్టెఁ ♦గడురభసమునన్. 238

చ. సమధికబాహుదర్పుఁడు కు♦జంభునిపెన్గదవ్రేటులన్ విశీ
ర్ణము లగుగండతుండచర♦ణంబుల నెత్తురు గాఱ ఘీంకినా
దము దివి మాఱుమ్రోయఁగ వి♦తాకున నల్గడఁ బాఱుదంతిబృం
దము గనుపట్టె దైత్యవిభు♦నాశనసూచకవారిదాళినాన్. 239

ఉ. అప్పుడు దేవరాజు సక♦లామరసేనకుఁ జేయి వీవఁగా
నుప్పెనవోల్కి నమ్మొనయు ♦నుద్ధతి వచ్చి కుజంభు ముట్టినం
జెప్పెడి దేమి?యయ్యసుర ♦సింహనినాదము చేసి పెన్గదం
ద్రిప్పుచుఁ జెట్టు దుల్పుపగ♦తిం రథకుంజరవాజిఁ గూలిచెన్. 240

చ. సురభటు లప్పుడచ్చెరువు ♦శూరత సిగ్గును దోఁప నన్నిశా
చరు గుఱిచేసి క్రూరశర♦జాలము లేయ నదెల్ల పోతుపైఁ
గురిసినవాన యయ్యె నిటు♦ఘోరరణం బగువేళ దానవే
శ్వరుఁ డసిలోముఁ డయ్యమర♦సైన్యముపాలిటిధూమకేతువై. 241

క. చనుదెంచి హరిణమధ్యం
బున సింగ మొ గగనమధ్య♦మున లేవెలుఁగో
యన ననితల దేవగణం
బునకు భయభ్రాంతు లొదవఁ♦బో రొనరించెన్ 242

గీ. ఉక్కనిదారుణపరిఘగ♦దాస్త్రిశస్త్రి
సాయకాఘాతములఁ బ్రతి♦క్షణము నాత్మ
దేహములు తూటువడుచున్న♦దేవవీరు
లపజయాశంకఁ బోరి ర♦య్యసురతోడ. 243

క. ఆరోమహర్షణం బగు
పోరున నిరువాఁగు మోహ♦మూర్ధాత్మంబై
ఘోరాస్త్రవ్రణశోణిత
ధారాక్తమ్ముఁ జేసి♦ధరణితలంబున్. 244

క. పదపడి తుములంబునకును
మొదలిడి చేపడినయంగ♦ములఁ దుంపఁగ న
క్కదనక్షోణి యనంగా
స్పద మద్భుతహాస్యరౌద్ర♦పదమును నయ్యెన్. 245

చ. హరి యనుదేవవీరుఁ డప్పు♦డయ్యసిలోముని దాఁకి బల్లెముం
బరపి తదీయకార్ముకము♦బద్దలుచేసి సువర్ణపుంఖభా
స్వరనతపర్వనిష్ఠురపృ♦షత్కచతం బరఁబోసి యేయ నె
త్తురు వడిఁ జిమ్మువానిమెయి♦తోఁచె సధాతుకమేరువో యనన్.

చ. అప్పు డసిలోముఁ డొండొకశ♦రాసన మూని విషానలంబు గ్ర
క్కుపరుషశాతబాణమునఁ♦గోపభరంబున నొమ్మ గ్రువ్వ మూ
ర్ఛపడి విచేష్టుఁడై నురుఁగు♦గ్రక్కుచు నాహరి, దేవకోటి స
త్రపమయి దుఃఖనాదమును♦దైత్యులు హర్షరవంబు చేయఁగన్.

గీ. అంత నసిలోముఁ డాహరి♦ననుసరించి
నట్టిముప్పదియొకవేయి♦యమరభటుల
నేలఁ గూలిచి జయలక్ష్మి♦నెమ్మిఁ గొలువ
శక్రరథ మున్నదెస కేగె♦సంభ్రమమున. 248

ఉ. ఆసమయంబునందు ధను♦రాగమకోవిదుఁ డుద్ధతుండు వృ
త్రాసురుఁ డొక్కచో నమరు♦ లాకులతం బడ శంఖ మూఁదిబా
ణాసన మెక్కుపెట్టి సమ♦రాంగణ మల్లలనాడ నిస్వనం
బేసర నల్లె లాగి పగ♦యేత్తెఱ నశ్వియుగంబుఁ దాఁకినన్. 249

ఉ. వారును వారివారును జ♦వంబున మార్కొని శస్త్రసాయకా
సారమున న్నిశాటభట♦సంఘము ముంచి తదీయరక్తకా
సారముఁ జేసి రొక్కనిమి♦షంబున సంగరభూమి,హస్తపా
దోరుశిరోభుజానివహ♦మూర్మ్ముల మీఁ లయి తేలి యాడఁగన్. 250

ఉ. దానికి వృత్రుఁ డోర్వ కొక♦దాఁటునఁ బైఁబడి యెందుఁ జూచినం
దా నయి యాశ్వినేయులప♦దాతిదళంబుల నూఁచముట్టుగాఁ
బీనుఁగుపెంట చేసి గజ♦బృందము గూలిచి తేజిగుంపు ను
త్తానముఁ జేసి యాశ్వికవి♦తానము వ్రేయుచునుండ నశ్వులున్. 251

చ. సునిశితసాయకాళివడి♦సోనల వృత్రుని ముంచి వానివిం
టిని దెగఁగొట్టి ఱొమ్మునఁ బ♦టిష్ఠవిషాంబకపంచకంబు గ్రు
చ్చిన నతఁ డల్గి సొమ్మసిలి♦చెచ్చెర లేచి గదాద్వయంబు గొ
బ్బునఁ గొని యాశ్వినేయశిర♦ముల్ గుఱిగా సరిచూచి కొట్టినన్. 252

క. కఱకుశరంబుల వారును
జెఱియొకగద నఱుక నసుర♦చిఱచిఱ వడిచి
చ్చులవాఁడి వాతిములుకులఁ
దఱతఱఁదద్భటులతలలు♦తఱుగఁగఁ జొచ్చెన్. 253

ఉ. దానికిఁ దాళఁజాలక య♦థాయథలై పరుగెత్త వేల్పు ల
ద్దానవవీరు నశ్వు లతి♦దారుణశస్త్రవిదీర్ణకార్ముకుం
గా నొనరించి రాతఁ డిది♦గా దని వేఱొకవిల్లు పూని దీ
ప్తానలసాయకంబులఁ ద♦దంగములన్ విదళింప నశ్వులున్. 254

వ. శక్తి శూల గదా యుధంబులు గొని వానిరథం బగిలించినూత నటికి యిదె చచ్చితి వంచు సునిశితశూలంబుల నాసింహమ్ము నొవ్వఁగుచ్చిన వాఁ డాపోటులు తృణప్రాయంబులుగాఁ గైకొని నిలిచి యొకమహాశూలంబు నొకయశ్వినీపుసం గ్రుచ్చి తేయుండు బన్నగంబుం బోలి లేవనెత్తి యుప్పరం బెగసి క్రిందికిఁ బడవైచిన నతం డాదెబ్బతోఁ బోరు విడిచి పోవరుంగూడి వాసవుం డున్న దిక్కునకుఁ బరువెత్తె. అంత నచ్చోటనే దేవసత్తముఁ డగువాజియు దైత్యవీరుఁ డగునేకచక్రుఁడును, మృగవ్యాఘ్రనామకుం డగుసుగ్రుండును బలదృప్తుండగుమహాసురుండును, ఏకపాదుం డగుసజుండును శతముఖుం డగురాహువును, త్రిలోకవిప్రియుం డగుసుగ్రముండును దానవశేఖరుం డగుకేశియు, మహాసంరంభుం డగునిశుంభుండును శౌర్యగర్వుం డగువృషపర్వుండును, ఒండొంట నసహ్యంబుగాఁ జండభండనంబునకుఁ గడంగి రోమహర్షణంబు లోకభీషణంబు నగు ఘోరరణంబు సలిపినంత నుభయపక్షంబుల ఖండితగండంబు లగు వేదండంబులును నికృత్తగ్రీవంబు లగుసైంధవంబులును విచ్ఛిన్నకరపాదంబు లగుపదాతివర్గంబులును రాసులు రాసులై యభ్రంకషంబుగఁ బోలికలనం బ్రవహించునెత్తురుటేటఁ దేలియాడు వియత్తలంబున నున్నచూపఱకుఁ బ్రలయంబు ప్రత్యక్షమైనట్లుండె; నట్టి తఱి రణాంగణంబున లుంగడల హతశేషం బగునిరువాఁగుల హాహారవంబులు విషాదనాదంబులు సింహగర్జనంబులు కరతాళంబులు భేరీభాంకారంబులు చెలంగి మిన్నుముట్టె; నంత నుభయసైన్యంబుల జయాపజయంబులు సమంబు లగుట యెఱింగి బలీంద్రుఁ డత్యుగ్రహాస్యగ్రహుఁడై ప్రహ్లాదుని డాయంజని. 255

శా. తాతా! యేమిది? దేవసైన్యము మదాంధంబై [illegible]
దైతేయోత్తమశూరరాజి కెనయై తా వచ్చునే? య[illegible]
ప్రీతుల్ యుద్ధము చేయనేర్తురె? యిసీ! బృందారకశ్రే[illegible]
రీతిం బోవఁగనిచ్చినన్ మనము కీర్తింబాయమే యన్నిటన్? 256

ఉ. కాలునిబీరమున్ నరుణుకావరమున్ ధననాథునుద్ధతిన్
శూలిబలంబునుం దన కనూనజయం బొనగూర్చు నంచు [illegible]
కాలను బోవువానవునిగర్వ మణంగఁగ మున్ను వారలన్
గూలిచినన్ జయంబు మనకుం బ్రమటిలో లభియింపకుండునే? 257

క. నినుబోటి మేటివీరులు
తనుఁగాచుచునుండ నిట్లు దానవసైన్యం
బనిమిషహాతకులచే నె
గ్గునఁ బోయినఁ బెద్దపులిని గోట్ట కఱవదే? 258

మ. అనఁ బ్రహ్లాదుఁడు పిన్ననవ్వు నగి వత్సా! శత్రులైనం[illegible]
ల్కన చూడందగువారలే సుర? లమోఘంబైన శౌర్యంబునన్
దనుజాధీశులఁ దోల్లి గెల్వరొకో? యైనన్ వీరి సేనాళికిన్
మనమే గెల్చెద మంచుఁ దోఁచు ననుమానం బేల [illegible]? 259

ఉ. అంతకుపీటి కంతకుని నంపఁగఁ జాలుదు నేను, బాశ[illegible]
తింతలుచేసి యావరుణునే వణఁగించును విప్రచిత్తి, యు
ద్ధ్యంతర మేమి లేకయ ధనాధిపు నోర్చును నా[illegible]
డింతకు మున్న కేశి శివునేడ్తెఱ మాన్పఁ బ్రతిజ్ఞ [illegible] 260

క. కావున నీపరివారము
చేవ చెడిన దంచు నీవు చింతింపకుమీ
దేవగణంబుల నోర్చుట
నీ విప్పుడ చూడఁ గలవు నిక్కము తాతా! 261

క. అని వారిం బురికొల్పుచు
ననికాయితపడుచునుండు నాసమయమునన్
దనుజగురుం డగుభార్గవుఁ
డనితరసాధ్యంపువిజయ క్షమతనికిఁ గలుగన్. 262

వ. సత్వరంబుగ హుతాశను నారాధించి జపహోమతర్పణంబు లాచ
రించి తనపదివేలశిష్యులు దానవచక్రవర్తికి జయము కలుగ శాంతి
క్రియ లొనరించుచుండ సురభిగంధం బగునొకపూలమాల తెచ్చి
ప్రహ్లాదుని శిరంబునకుం జుట్టె; నంతఁ గార్ముకహస్తులు కవచనిషం
గధారులు నగుదైత్యవీరు లసంఖ్యాకులు బలికి నమస్కరించి యతని
దీవనలు వడసి తనవెంటరాఁ బ్రహ్లాదుఁడు మణికాంచనమయంబై
బాణాసనాస్త్ర శస్త్రసంతానంబులంగూడి మేరుశిఖరోపమంబై
భాసిల్లుదివ్యరథం బధిరోహించి, తనకు మున్న యఱువదివేలరథి
కుల మోహరించి వారినడుమ నిలచి వీరాతివీరుం డగుకాలనేమి
ధనుష్టంకారంబులతో సింహనాదంబు లొనరించుచుండ, భేరీకాహ
ళనిస్వనపూర్వకంబుగాఁ బాలికలని కేతెంచి యుద్ధదుర్మదుండై
యెల్లరు విన నట్టహాసంబుగావించె. 263

సీ. గీర్వాణవీరదోర్గర్వతూలాగ్ని నా
చేతులబలిమి వీక్షింతు రిపుడు
పౌలోమకుండ వేల్పురనైనఁ గూల్చునా
కార్ముకశక్తిని గాంతు రిపుడు
కఱకుటమ్ముల కింతకోర్వఁత రానినా
దొనలమహత్త్వంబుఁ గనుదు రిపుడు
రణభూమి రేఁగుపరాగంబు శాత్రవ
శోణితం బణఁగింపఁ జూతు రిపుడు

గీ. ఈయుగంబున నీక దానవేశ్వరుండు
కత్తి పట్టంగ నక్కఱ గలుగకుండ
నందనసుఖంబు గాంచి యానంద మొందఁ
జేయఁగా ముందు కాలుని జెల్లు నిపుడు. 264

గీ. అనుచుఁ జేసిన దైత్యసైన్యంబు లొక్క
పూనిక నంతకుసేనల నుఱ్ఱట్ట నంత
నుభయసేనలఁ బుట్టినయులివు నగిరి
కాననావని విఱిగినకరణి నయ్యె. 265

ఉ. ఆయురువాఁగువార లపుడద్భుతలీల మెలర్ప నస్త్రశ
స్త్రాయుధశూలముద్గరగదాంకుశనిర్దళితాఖిలాంగులై
గాయములైనకాయములఁ గాఱెడి నెత్తుటఁ దోఁగి తేఁకువం
బాయక పోరి రాత్మజయభావన మేను లెఱుంగ కయ్యెడన్. 266

ఉ. ఆదనుజాళి బాసటగ నాహవరంగము చొచ్చినట్టి ప్ర
హ్లాదుని జూచి యంతకుఁడు వ్యాధిగణంబుల మున్ను పంపి క్ర
వ్యాదులమీఁదఁ, దానును మహారభసంబున దేవసేవ కా
హ్లాదము గాఁగ నాతనిఁ బబాఱుశరంబులఁ గొట్టె నుత్తటిన్. 267

క. వ్యాధిగణంబులు దనుజుల
బాధలఁ బెట్టంగఁ గినిసి ప్రహ్లాదుఁడు నా
వ్యాధుల వాఁడిశరంబుల
వేధించియు దేవసేన భేదించి మొగిన్. 268

క. సైనస్వాఁతు నెదిరించుడుఁ
బ్రావృష్టలఘనములట్లు వా రసువుదు క్రో
ధావేశంబున శరధా
రావిల [illegible] మెల్లన్. 269

క. పోరంగ నా ప్రహ్లాదుని
దారుణబాణములవడికిఁ దాళక కాలుం
డారణరంగము విడి చనె
దూరంబుగఁ దనదుసేనతోఁ నట్టియెడన్. 270

ఉ. ఆదివిజారి తేరి కెదురై ధనదుం డరుదేరఁ గా నను
హ్లాదుఁడు వాని కడ్డపడి యంతకుఁ డేగినదారి కీవునుం
బోదువు గాక యంచు నరిఁబోసిశితప్రదరంబు వేయ ని
స్సీ!దితిజాధముండు విలు చేకొను నే యని యాకుచేరుఁడున్. 271

చ. దరహసితాననుం డగుచు దానవమారణదారుణంబు నాఁ
బరిఘ మొకండు వైవ నది బాణములం దిగఁద్రోసి వచ్చి యా
సురరిపుకాలిబంట్లగమి శోణితధారల ముంప వారెసం
గిరి మధుమాసపుష్పితపుఁ గింశుకపాదపజాతమో యనన్. 272

వ. అంత ననుహ్లాదుఁడు. 273

చ. కనుఁగవఁ గెంపు లొల్కఁ ధనగర్వితి!వడ్డికి నిచ్చి జీవనం
బొనరుచువాఁడ వీవును రణోద్ధతిఁ జూపెదె యంచు నంపనా
నను గురియింప గుహ్యకగణంబు విదీర్ణనిజాంగరక్తవా
హినిఁ బడి మున్గి తేలు టదియెంతయుఁ జోద్యమ యయ్యె నత్తఱిన్.

గీ. కినిసి ధనదుండు బాణాగ్నికీల లొక్క
మొగిని బఱపి నిశాటులమూఁకలందు
నార్తనాదంబు చెలఁగఁ దదాస్యబాహు
కవచతూణీరములఁ గాల్చెఁ గాల్చినంత. 275

చ. ఇరువురు పోరి రాత్మవిజయేచ్ఛ యెలర్ప నిశాటకోటిని
ర్జరతతు లద్భుతంపడఁగ శస్త్రగదాపరిఘాయుధంబులం
బరమును గప్ప,నప్పు డొకపాదపముం బెకలించి వైచె నా
శరవిభుఁ డాధనాధిపతి సైంధవముల్ పడ దైత్యు లార్వఁగన్. 276

వ. ఇట్లిరువురు పెద్దయుం బ్రొద్దు పోరి విరథులై నేలకు డిగ్గి యొక్కింత
తడవు శిలాసాలజాలంబులను,గొంతసేపు బాహుజానుముష్టిఘాతంబు
లను,జెట్టపోరు సలిపి వెండియు గదాప్రహారంబులఁ జీర్ణితాంగు
లైనంత ననుహ్లాదుండు ప్రయోగించినగిరిశృంగంబాకండు వ్యాది
తాస్యుం డై సయంతకుండునా నరుదెంచుట గని కుబేరుండు దానిం
దప్పించుకొనునుపాయంబుతోఁచక భయంపడి పాఱిపోయి దివస్పతి
మఱుఁగు చొచ్చె నాసమయంబున. 277

క. వరుణుఁడు రణరంగంబున
కరుదేరఁగ విప్రచిత్తి కయ్యంబై దు
ర్భరసాయకపావకశిఖ
లెరియించిన,నార్చి వాని కనెల్ల వరుణుఁడున్. 278

క. ఆశరయోధుల క్రింగఁగ
నాశీవిషవీరకోటి కశానతి యిడి తాఁ
బాశము చేకొని దనుజవి
నాశన మొనరింపఁ గడఁగ కనారకుఁడున్. 279

గీ. గారుడాస్త్రంబునం బన్నగవ్రజంబు
నంత మొందింపఁ బాశి వాకయవ్య మేసె
నాతఁ డాగ్నేయ మేయంగ కనబ్ధిపతియు
విసరెఁ బర్జన్య మంత నకవ్వీరవరులు. 280

మ. పరమాస్త్రంబులఁ గొంత పోర సమరకవ్యాపారదీక్షాధురం
ధరుఁడై శస్త్రగదాకృపాణశరసంకతానంబు గుప్పించి క
ర్బురనాథుండు తురంగసూతరథముల్ కపోకార్ప,నబ్ధీశ్వరుం
డరిగెన్ వాసవుచెంతకున్ భయము దైకన్యం బొప్పఁగా నంతటన్.

చ. అమరపరాజయంబు గని యాత్మ నలందురి హవ్యవాహనుం
డమలసహస్రకాంతు లెరియయంగ వెలుంగుచు దివ్యపావకా
స్త్రము విడువంగ దానిఘనతాపశిఖావళి నగ్గమై సహ
స్త్రము నయుతంబు నర్బుదమసంఖ్యమునై పడె దైత్యసంఘముల్.

వ. అట్లు లనివార్యప్రతాపం బైనయయ్యాగ్నేయాస్త్రంబు బారికిం జిక్కినదానవులలో మృతశేషు లగువారు నలుదెసల మంట లలము టం జేసి యెట్లునుం దప్పించుకొని పోవ నలవి గాక ప్రాణరక్షణో పాయంబు గానక యిటునటు మతిచెడి పరువు లెత్తుచుఁ జందులు ద్రొక్కుచు నరదంబులమఱుఁగు చొచ్చుచు నేనుఁగులకాళ్లసందుల దూఱుచు మొఱ్ఱ లిడుచు విలపించుచున్నంత మహాసంక్షోభపరీతం బై నయారణరంగంబునుండె. 283

చ. ప్రలయహుతాశనుండు మనపాలిటిమిత్తిగ వచ్చెఁ గాని యే
బలియుఁడు దానవాళి నిటు భస్మముచేయఁగలాఁడు? చూడ వే
ల్పులమొనఁ గానరాఁడు సెగలుం బొగలుం జెలరేఁగునట్టిఘో
జ్వలనపరంపరం బఱపువాఁడని వెల్వడె నార్తనాదముల్. 284

చ. మయుఁడును శంబరుం డనెడిమాయలవారలు కిచ్చి నప్పుడ
మ్మయ మగుమాయఁ గొల్పి వెనుమంటన నార్చి దైత్యసేనకున్
భయ మెడలంగఁ జేసిన, సుపర్వగురుండు తదగ్నిశాంతి వి
స్మయ మొనరింపఁ దొట్రువడి పావకుఁ గన్గొని పేర్మి నిట్లనెన్. 285

చ. జలమున కీవు కారణము సర్వజగంబున కీవు ప్రాణమై
వెలయుదు వెల్లలోకములు విశ్వాలయంబున నిన్నుఁ జొచ్చు నీ
బల మనిలుండు, జన్నములభాగము ముందుగఁ గొందువీవు, ని
ర్మల మగునీమహత్త్వ మరిమాయ నణంగుట సైఁపవచ్చునే? 286

చ. అని నిగమార్థయుక్తి గురుఁ డాడినమాట హవిస్సు గాఁగ న
య్యనలుఁడు పరిష్వంగించి ప్రళయాగ్ని యనన్ దివిజారిమాయతో
దనుజగణంబులన్ మరల దగ్ధముచేయుచునుండఁ జావు ద
ప్పినతొలివేల్పుమూఁక దురపిల్లుచుఁ బోయె బలీంద్రుచెంతకున్.

ఉ. ఆదనుజేశ్వరుం డపజయంబున కించుక కొంకుచుండఁ బ్ర
హ్లాదుఁడు వానిఁ గన్గొని స్వయంభువు నీకు నొసంగలేదె యిం
ద్రాదుల కందరానివర మట్టిది కల్ల విచార మేటికిన్
నీది జయంబు నాపలుకు నిక్క మనంగ నతండు నుద్ధతిన్. 288

చ. హితులు పురోహితుల్ సచివు లెల్ల జయంబును గోర మాగధుల్
నుతులొనరింప సేసలఁ గనుంగొని మీకు భయంబు లేదు పో
రిత నొనరింప రం డనుచుఁ దబ్బోచి మహాహవదివ్యసాధనాం
చితరథ మెక్కి వచ్చి నడిమి సింహనినాదము చేసి కిన్కమై. 289

ఉ. పౌరుషవిక్రమేంధనుఁ డపారశరోత్కరధూముఁడు దుర్వారా
భారవహోగ్రచండతరబాహుసమీరుఁడు ఘోరవీక్షణాం
గారకణుండునై ప్రళయకాలధనంజయుఁడో యనంగ దు
ర్దారుణమూర్తియై యమరరాజబలంబులు భీతి నొందఁగన్. 290

క. ఒక్కొక్కసాయకంబునఁ
బెక్కుర ప్రాణములు నూడఁ బెకలుచుఁ గన నే
దిక్కునఁ దానై చూపఱ
కక్కజముగ నర్బుదమ్ము లమ్ములు విడిచెన్. 291

గీ. వానిశరవేగమునకు దేవతలు వెఱచి
యవుడుగఱచుచుఁ దొట్రిల్లుచుఁ జదరిపడుచు
బొబ్బవెట్టుచు నేడ్చుచు మొత్తు లిడుచుఁ
బఱచి రింద్రునికడకుఁ గాపాడు మనుచు. 292

బలిచక్రవర్తి విజయము.

సీ. ఇంద్రుఁ డయ్యమరుల నీక్షించి చేయెత్తి
యదలించి భయము లేదనుచుఁ బలికి
వేయికన్నులు వేయి వేఁడివెల్గులు గాఁగ
సంవర్తపావకప్రభలఁ జిలికి
సర్వతోముఖ మైన శతకోటి చేపట్టి
యుద్ధసన్నాహసంసిద్ధ మైన
రథము మాతలి తోల నరయ మాఱఁగా వచ్చి
బలితేరు గావంగ బాసటైన
గీ. దనుజవీరులఁ జెండాడి దారిచేసె
బలిరథంబును గుఱిచేసి బాణ మేసెఁ
బ్రభువు లిరువురిపోరు ప్రారంభమయ్యె
నుభయసైన్యంబు మరల నుద్యుక్తమయ్యె. 293
సీ. ఇంద్రుఁ డైంద్రాస్త్రంబు నేయ నద్దానిని
బలిచక్రవర్తి ముక్కలుగఁ జేసె,
అమరరా జాగ్నేయ మస్త్ర మేయఁగ బలి
వారుణంబున దాని జోరణంచె
అసురారి పర్జన్య మడరింప నమరారి
యనిలాస్త్రమున దాని నణఁగఁగొట్టె
వజ్రి వాయవ్యంబు పరగింప సురవైరి
సౌరాస్త్రమున దానిఁ జక్కఁబెట్టె,
గీ. అంతఁ బురుహూతుఁ డమితకోపావిలాత్ముఁ
డగుచు బలి నొక్కదెబ్బకు నణఁతు ననుచు
శైలశృంగాభ మైన వజ్రంబు నెత్తె
నంత నశరీరవాణి యిట్లనుచు వెడలె. 294

ఉ. వాసవ! వద్దువద్దసురవైరిని గెల్వఁగలేవు నీవు ప
ద్మాసనుఁ డిచ్చినట్టివర మట్టిదియీజతనంబునన్ వృథా
యాసముగాని లాభ మిసుమంతయుఁ గల్గదు సర్వవేదవి
ద్యాసదనుం డశేషజగదంతరవర్తి జయించు నీబలిన్. 295

గీ. అని వినఁగ నచ్చుపల్కుల నాలకించి
కినుక నెడ డించి వజ్రంబు క్రింద దించి
యమరసైన్యంబు లెల్ల దన్ననుసరించి
నడువ నింద్రుండు రణభూమి విడిచె నంత. 296

చ. దనుజులు వేడ్కతోఁ డికిరతాళరవంబులు హర్షహాసని
స్స్వనములు మంత్రగానములు వాద్యరవంబులు మిన్నుముట్ట నీ
ఘనతకు నష్టులే దికఁ జగత్త్రియరాజ్యరమాధురంధరా!
యనుచును దైత్యనాథునికి నప్పుడు పట్టము గట్టి రత్తఱిన్. 297

గీ. జయము జయమంచు జయలక్ష్మి సన్నుతించి
దానవేంద్రుని వరియించె దానిఁ జూచి
శాంతి కీర్తి ప్రభాదు లచ్చరలు నతనిఁ
గూర్మితో నాశ్రయించిరి కురువరేణ్య! 298

క. అని వైశంపాయనముని
వినిచిన జనమేజయుండు విస్మితుఁ డగుచున్.
దనుజేశ్వరు నేగతి లో
కనివాసుండు గెల్చెఁ దెల్పు కరుణ ననుటయున్. 299

ఇది

శ్రీ వేంకటగిరి సంస్థానాధీశ్వర జి. సి. ఐ. ఇ. మహారాజేత్యాది
బిరుదాంకిత సంస్కృతాంధ్ర సాహిత్య నిష్ణాత శ్రీరాజ
గోపాలకృష్ణయాచేంద్ర మహీంద్రాస్థాన కవియు,
తత్సమాదరణప్రణీత సంస్కృత కవిజీవితాంధ్ర
దశరూపకాది కృతియునైన మల్లాది సూర్య
నారాయణశాస్త్రి నిర్మించిన యాంధ్ర
భవిష్య పర్వమునందు
ద్వితీయాశ్వాసము
సమాప్తము.

ఆంధ్ర భవిష్య పర్వము

తృతీయాశ్వాసము.

శ్లో॥ అఖండమవ్యయంపూర్ణ మనాదినిధనంమహః
జ్ఞాతృజ్ఞేయజ్ఞానరూప మద్వితీయ ము పాస్మహే.

వ. దేవా! వైశంపాయనుండు జనమేజయునకిట్లని చెప్పంబోడంగె.

ఇంద్రాదులు కశ్యపునివెంట బ్రహ్మపాలికిఁజనుట.

చ. బలరిపుఁ డట్లు సంగరముఁ ♦బాసి సుపర్వులఁగూడి కిన్నరాఁ
దోలి దెసదారి పట్టి వడి♦తోఁజని నాకముఁజేరి యంతయున్
దెలియఁగఁ జెప్పెఁ దల్లి నది♦తిం గని,యామెయు దెప్పవా
ల్కులు పొలివోవునే! సురల♦కున్ బలిఁ గెల్వఁగ రాదు [illegible].

ఉ. స్రుక్కఁగనేల! దివ్యవర♦శోభితుఁడైన బలీంద్రు గెల్వఁగా
నొక్కసహస్రశీర్షున కె♦యొప్పుఁ జరాచరసాక్షి యాతఁడే
దిక్కన నెట్లు వానిఁ గడ♦ తేర్చునో? మీజనకుండు కశ్యపుఁ
డక్కటికంబునం దెలుప ♦నర్హుఁడు కొల్వుఁడు మీర లాతనిన్.

క. అని పల్కునదితి మున్నిడు
కొని వాసవుఁ డఖిలదేవ♦గుహ్యకయక్షుల్
తనవెంబడి రాఁ గశ్యప
మునియాశ్రమమునకు నేగి ♦ముద మలరారన్.

సీ. సురదీర్ఘికాస్నాన♦శుచిభూత దేహుండు
భస్మరేఖాంచిత♦ఫాలతలుఁడు
నికటవిన్యస్తదం♦డకమండలుండు ని
ర్మలమంజువల్కలాం♦బరధరుండు

కృష్ణాజినపరీధా♦నితకుశాస్తరణుండు
పద్మాసనాస్థాంగ♦పరవశుండు
బాలసూర్యశతప్ర♦భాభాసమానుండు
బ్రహ్మతేజోమూర్తి♦భాస్వరుండు
గీ. బ్రహ్మనిష్ఠాగరిష్ఠతా♦పసఘనుండు
దేవహితుఁ డాదితేయదై♦తేయగురుఁడు
నైన కశ్యపపరమేష్ఠి♦ నరసి భక్తి
నంజలి ఘటించి మ్రొక్కి యి♦ట్లనుచుఁ బలికె. 5
ఉ. ఓబుధలోకసన్నుతమ♦హోదయ!లోకవిధాత! నీకుఁగా
రాబహుబిడ్డ లెల్లరు దు♦రాత్ముఁడు దైత్యుఁడు ఘోరరచిం
తాబడబానలంబునకుఁ♦దాళఁగఁ జాలక వచ్చి రిట్లు తం
డ్రీ! బలిచక్రవర్తిని జ♦యించు పరాత్పరుఁ జూపవే కృపన్. 6
చ. అన విని కశ్యపుండు తన♦యా! వినియుంటివి దివ్యవాణిప
ల్కును, మును బ్రహ్మఁగూర్చి బలి♦ ఘోరతపం బొనరించి యిట్టిగె
ల్పును గనె వాని గెల్వఁ దగు♦పోటరి నెవ్వని బ్రహ్మ తెల్పునో
వినదము గాక రం డిపుడె ♦వేగమె పోదము బ్రహ్మసాలికిన్. 7
ఆ. అనుచు లేచి యదితి ♦నాదితేయులఁగూడి
కామయానములను♦ గడియలోనఁ
బోయి బ్రహ్మలోక♦మును జేరి ముందటఁ
జూపె బ్రహ్మసభను♦ సుతుల కపుడు. 8
సీ. నాల్గువేదములు వి♦న్నాణంబుగా స్వర
యుక్తిఁబఠించువా ♦రొక్కచోట
నఖిలశాస్త్రంబుల ♦నన్వయవ్యతిరేక
యుక్తిఁ జర్చించువా♦ రొక్కచోట

నర్చనోపాసనా♦ప్రార్థనాదులకు ది
క్కెక్కలే యనెడివా♦రొక్కచోటఁ
ముక్తిభేదంబుల♦ముఖ్యతాత్పర్యంబు
లుగ్గడించెడివార♦లొక్కచోటఁ

గీ. దనదుపీఠంబునలువలం♦కున వసింప
నత్రిదక్షాదు లిరువంక♦ నధివసింప
గరిమఁ బేరోలగంబున్న♦కమలభవుని
గొలువుకూటంబు గని వారు ♦కుతుకమలర. 9

చ. అవుర! సుధర్మకే గరువ ♦మందుచు నుందుము గాదె? యీసభా
భవనముకాలిగోటి కెన♦వచ్చునె యీసభ!యంచు వేడ్కఁ గ
న్గవ విరియంగ నల్గడలు ♦గాంచుచు నద్భుతశిల్పచాతురిం
దవిలినచిత్తవృత్తిమెయిఁ ♦దండ్రిపిఱుందన పోవుచుండఁగన్. 10

సీ. ఆబాలగోపాల ♦మమరలోకం బిందు
వచ్చెనేమో యని ♦వగచువారు
కశ్యపబ్రహ్మను ♦గాంచి తత్తఱపడి
లేచి దోసిలి యొగ్గి ♦చూచువారు
చిఱునవ్వుతో శచీ♦పతిముఖంబును జూచి
చే య్యూఁచి కూర్మి ♦సూచించువారు
నేఁడు పుణ్యదినంబు♦నిఖిలనిర్జరమాత
యదితిదర్శన మయ్యె ♦ననెడువారు

గీ. గాఁగ నతిహర్షవిస్మయా♦క్రాంత మైన
యీసభాభ్యంతరంబున ♦నల్ల నడచి
కశ్యపుఁడు తాను ముందుగాఁ ♦గాంతఁ గూడి 11
పద్మభవుపాదపీఠంబు♦ప్రక్కఁ జేరె.

గీ. వినయవినమితగాత్రుఁడై విశ్వపతికి
యంజలి ఘటించి యభివాదనార్థమంత్ర
పూర్వకంబుగఁ జాఁగిలి మ్రొక్కి నిలిచె
నంత నింద్రాదిగీర్వాణు లధికభక్తి. 12

బ్రహ్మస్తవము

ఉ. కారణకారణా! భువనకారణ! తాపకభక్తలోకసం
తారణ! వేదకారణ! నితాంతసదాత్మకధారణా! నమ
స్కారము లంచు భక్తిభయసంభ్రమయుక్తిఁ [illegible]పాదపం
కేరుహపీఠిపైఁ దలలు కేలును మోడ్చుచు మ్రొక్కి నిల్చినన్. 13

చ. దరహసితాననుండయి పితామహుఁ డప్పుడు కశ్యపామరే
శ్వరులను జూచి మీ రిపుడు వచ్చినకార్య [illegible]యొ, ని
ర్జరులకు కామ మాకను నజయ్యుఁడు దా[illegible], కా
వరుఁ డగువాఁడు దుష్కరతపంబునఁ [illegible]. 14

ఉ. ఆపరమేశ్వరుం డొకఁడె యాదనుజేశ్వరు [illegible]
తాపము నార్చువాఁ డనుట తథ్యము, [illegible]
నోపెడివాఁడు వేఱొకరుఁ డుండఁడు [illegible] చెప్పుదున్?
బాపమువంతు వచ్చె భువనంబుల నేలఁగ [illegible]! 15

చ. అనవుడు నింద్రుఁ డుల్కిపడి యక్కట! [illegible]!
దనుజులదాడి కొక్కప్పుడు దక్కి సహించినవాఁడనొక్కొ? నా
మనమున నిండియున్న యవమానము చెప్పినఁ [illegible]యీ
దినదినగండమై తనరు దేవవిభుత్వము చాలు దేవరా! 16

చ. అనినఁ బితామహుండు దిగులందినలాభము లేదు ధైర్యముం
గను మని చెప్పి కశ్యపునిఁ గాంచి కుమార! యచింత్యమానసా
తనునిమహత్త్వ మేరికి నెఱుఁగ [illegible] హెచ్చినయప్పుడాతఁడే
తనువునఁ బుట్టి యేకరణి ధర్మము నిల్పునొ చెప్ప నేర్తుమే. 17

గీ. ఐనఁ బరమేశ్వరానుగ్రహంబుకలిమి
దీని కొక్కయుపాయంబు గానవచ్చె
దానిఁ దెల్పెద మీర లాదారి నడచి
కనుఁడు ఫల మంచుఁ గూర్మి నిక్కరణిఁ బలికె. 18

సీ. క్షీరాబ్ధియుత్తర తీరంబునం దున్న
యమృతనామక మైనయాశ్రమంబు
యోగీంద్రసేవ్యమై యొప్పు నందుల కేగి
పరమాత్ముఁ గూర్చి తపంబుచేయు
నుఱుమునా గంభీర ముచ్చైస్స్వనంబు వి
స్పష్టాక్షరము నైనసత్యవాణి
యెవ రేమి కోరెద రే నిచ్చెద నటంచు
వీనులవిందుగా వినఁగవచ్చు

గీ. దాని విని నీవు నదితియుఁ దత్పరమతి
“నీవు మాగర్భమునఁ బుట్టు నెమ్మి”ననుచు
వేఁడుకొనుఁ డప్పుడే మీకు వినఁగవచ్చు
నట్టు లగుఁగాక యనునట్టి యమృతవాణి. 19

గీ. ఆవరంబునఁ గృతకృత్యు లయ్యెద రని
వత్సలతఁ బల్కఁ గశ్యపబ్రహ్మ దార
పుత్త్రులం గూడి విధిపాదములకు మ్రొక్కి
యప్పుడే పాలకడలికి నరుగఁ దలఁచి. 20

ఉ. అంత నవీనకో ల్పడసిన యందఱదీవనలున్ గ్రహించి స
న్మాండజులు కొంతద వ్యాసప నాసభ వెల్వడి వచ్చి కోరినం
తం దమచెంతఁ జేరినసనాతనయానము నెక్కి నచ్చిదా
నందమయా! పరాత్పర! సనాతన! జే యను నవ్విమానమున్. 21

కశ్యపాదుల తపస్సు – శ్రీమన్నారాయణస్తవము.

చ. కదలి నదీదానంబునిధి కాననపర్వతసంఘములన్నటన్
బాదవఁగ దాఁటి యుద్ధవడి నుత్తరదిక్కునఁ బోయి కేవనా
స్పద మగుదుగ్ధసాగరముఁ బారముఁ జేరి తదంతికంబునం
బదిలముగాఁగఁ గొంత దిగి భానుఁడు చూడనియట్టి తావునన్.

గీ. చొచ్చి పెంజీఁకటులు క్రమ్మి శూన్య మైన
యతివిశాలంబు నైనయయ్యమృతపదము
నందు నిలిచిన, వారందఱ అవతరించి
తపము చేయంగఁబూని రత్యంతనిష్ఠ. 23

గీ. పెక్కువే లేండ్లు తపముగావించి యట్లు
కాంక్షితార్థాభిసిద్ధికై కశ్యపుండు
పలికె నిట్టులు వేదాంతభవ్యఫణితి
నిస్తులం బగునారాయణ స్తవంబు. 24

వ. "నమోఽస్తు దేవదేవేశ! ఏకశృంగవరాహ వృషాసింహ వృషాకపే
విష్వక్సేన త్రేతావర్త భద్రకపిల ధర్మరాజ వైకుంఠ అనాదిమధ్య
నిధన సనాతన త్రికామ త్రిధామ త్రిగుణధామ పరంధామ మహా
నాభ లోకనాభ పద్మనాభ ధర్మనాభ గభస్తినాభ ధర్మరూప
విరూప విశ్వరూప సత్యరూప సర్వలోకప్రతిష్ఠ శిపివిష్ట సుతపస్త
పోఽగ్రజ ఖండపరశో హృషీకేశ సూక్ష్మ పరసూక్ష్మ విశ్వమూర్తే
సహస్రశీర్ష సహస్రపాద సహస్రనేత్ర సహస్రబాహో బ్రహ్మేశయ
బ్రహ్మమయ బ్రహ్మదే ద్యావాపృథివీపురుషరూప భూతేశనయ
భూతాధార యజ్ఞాంగ! యజ్ఞపురుష! యజ్ఞఫల హిరణ్యమయ విశ్వ
తోముఖ విశ్వసంభవ త్రిభువనవిక్రమ ప్రభాకర శంభో స్వయంభు
విశ్వంభర సురాసురగురో హిరణ్యాగ్రకేశ పద్మేశయ విశ్వపాలక

సర్వజ్ఞ వరార్థినో స స్త్రాయస్వ త్రాయస్వ నమస్తే నమః" అనుచు
శ్రద్ధాభక్తిపూర్వకంబుగ నామపారాయణంబు గావించినంత నింద్రా
దిబృందారకబృందం బాకశ్యపునితోఁ గలసి యుచ్చైస్స్వనంబున
నిట్లని స్తుతియించె. 25

శా. శ్రీకల్యాణగుణాభిరాము మని కీర్తిం గాంచు చిత్త్వంబునన్
లోకం బెల్లను నీవయై తనరి నీలో నీవయుప్పొంగు నా
నాకారాత్మక చిత్రదివ్యమహిమావ్యాపారపారీణ! నీ
యేకత్వంబు తలంప మాకుఁ దరమానే సర్వలోకేశ్వరా! 26

మ. ఒకయాకాశమె పెక్కుకుంభములయం దొక్కొక్కఁడై తోఁచున
ట్లొకయాదిత్యుఁడె యూర్మిమాలికలఁ దానొక్కొక్కఁడై తోఁచుపో
లిక నీ వొక్కఁడవే చరాచరము లోలిం జొచ్చి నానావిధా
త్మకభావంబునఁ గానవచ్చెదు మహాత్మా సర్వలోకేశ్వరా? 27

మ. సగుణం బంచును నిర్గుణం బనుచు నీసత్త్వంబుఁ జర్చించునా
నిగమాంతంబులగూఢభావమును వాణీనాథుఁడే విప్పి చె
ప్పఁగఁ జాలం డన మాకు వేద్యమె మహావాక్యార్థగాంభీర్య! మో
జగతీనాటకసూత్రధార! సకలజ్ఞా! సర్వలోకేశ్వరా! * 28

శా. వేదోక్తం బగునెల్లధర్మములకున్ విచ్ఛిత్తి ప్రాప్తించె మా
భూదేవోత్తమయాగభాగములకుం బూర్వామరుల్ సిద్ధమై
రో దేవా పరమేశ్వరా! దివికి దైత్యుల్ నాథులై యుండ మే
మీదీనత్వము నెంత నోర్చెదము తండ్రీ! సర్వలోకేశ్వరా? 29

* ఇంతవఱకు గల గ్రంథము 1919 సంవత్సరము పరభాగమందును, దీని తరువాత గ్రంథ మంతయు 1939 సంవత్సరము కడపటి భాగమందును రచియింపఁబడినది.

శా. లోకంబెల్ల నధర్మతప్త మగు టాఁకర్ణించి దుఃఖించి మా
నాకంబున్ బలియిచ్చి యాబలికి మూర్ఖనుం బెల్ల పోఁకార్చి యీ
వీకాశంబున విశ్వపాలనవిధిన్ గ వేంచేయుసిరిష్టుఁడై
నీకాళ్లం బడవచ్చినాము కరుణన్ వీక్షింపు సర్వేశ్వరా! 30

క. అని బహుభంగుల వారలు
వినుతుల్ సేయంగ నాదివిష్ణువు గగనం
బుననుండి యదృశ్యుండై
స్తనితోక్తుల నిట్లనెం బ్రసన్నుం డగుచున్. 31

గీ. విమలవిజ్ఞానకశ్యపా! విబుధులార!
మీతపోయోగనిష్ఠకు మీస్తుతులకు
సంతసించితి, మీయాశ్రమ సార్థకముగఁ
గోరుకొనుఁడు వరంబు మీకోర్కె తీర్తు. 32

సీ. ఆమాట వీనుల కమృతోపమానమై
తనరంగ నమరుల తల్లిదండ్రు
లదితికశ్యపులు బ్రహ్మానందపడి నమ
స్కారం బొనర్చి యంజలిఘటించి
యవ్యయానందద యామయా! సురలక
ష్టంబు గట్టెక్కింప జగముఁ బ్రోవ
నమరేంద్రుతమ్ముఁడ వగుచు మాగర్భంబు
నం బుట్టు మంచు వరంబు వేఁడి

గీ. రంత నిర్జరు లైకకంఠ్యంబు గాఁగ
నిఖిలలోకేశ! మాజన నీజనకుల
కోర్కె నెఱవేర్చి మామది కుందు వాపు
మనుచుఁ బ్రార్థించి మఱియు నిట్లనిరి భక్తి. 33

గీ. అనఘగర్భంబునందు సి♦నవతరించి
తేని విలసిల్లు మాయందు♦ తేయసంజ్ఞ
దివ్యతేజంబు శోభెను ♦ తేజరిలుట
మాను దేవపదంబు స♦మ్మాన్య మగును. 34

చ. అనఁగ సనాదిమధ్యలయుఁ♦ డాభగవానుఁడు వారిచిత్తముల్
తనియఁగ మీదుకోర్కి సఫ♦లం బగు మీ కగు భద్ర మిండ్లకుం
జనుఁ డొనరించి శత్రుకుల♦నాశము మీ దగు యాగభాగభా
జనతయు మీమహత్త్వమును♦ జక్కఁగ నిల్పెద నంచుఁ బల్కినన్.

చ. అమరులు సిద్ధసాధ్యమరు♦దాదులు ధన్యుల మంచు హర్షనా
దము లెసఁగంగ నందనశ♦తంబు లొనర్చుచు నప్పుడే బలి
ప్రముఖు లడంగినట్లు సుర♦రాజ్యము చేకుఱినట్లు పొంగుచున్
దమమునుపడ్డపాట్లు పరి♦తాపము తీఱె నటంచుఁ గుల్కుచున్. 36

గీ. ఆత్మసంకల్పసిద్ధికి ♦నలరుదితి
కశ్యపస్వామి వెంబడి ♦గగనగతిని
తూర్పుగా వచ్చి మునిగణ♦స్తుత్య మైన
కశ్యపాశ్రమమునకు ను♦త్కంఠఁ జనిరి. 37

వ. అట్లు వా రండఱు బ్రహ్మర్షిగణసేవితం బైన యాతపోవనంబునం దాపుణ్యదంపతుల నారాధించుచు బ్రహ్మపారాయణపరాయణు లై నారాయణావతారమున కెదురుచూచుచున్నంత. 38

వామనావతారము

చ. త్రిదశకులాప్తి భవ్యగుణ♦దివ్యసుమాంచితకల్పవల్లి య
[illegible] యుద♦యా[illegible]ంబులు లేక వెల్గుచున్
గిరులను [illegible] ♦[illegible] నిండిన యాదితేజమున్
మునిమనముల్ [illegible] ♦ [illegible] దివ్యసహస్రవర్షముల్. 39

వ. అంత. 40

చ. కలఁ డని విశ్వసింపఁ దగు♦కార్యముచూపినసన్మయుండు నీ
కలిగిన దెల్ల కల్ల యని ♦గట్టిగఁ దెల్పిన యైంద్రజాలికుం
డిల మును నాల్గుమాటలు లుద♦యించినచిన్మయుఁ డాది తేయవీ
రులు ముదమంద దైత్యు లసు♦రుల్ భయ మందఁగఁ బుట్టె బొట్టియై.

ఉ. అప్పుడు కశ్య పాదికమ♦హర్షులు దక్షముఖప్రజాపతుల్
ముప్పులు దప్పినార మని♦మ్రొక్కుచు నుండఁగ నేమిచెప్ప?మా
తిప్పలు తప్పె నంచు నహి♦దేవనరాదులు భక్తిభావముల్
చిప్పిల శ్రీహరిం దలఁచి♦ చిందులు ద్రొక్కిరి ముజ్జగంబులన్. 42

గీ. అంత లోకేశుఁ డచ్చటి ♦కరుగుదెంచి
యదితిసుతునకు సాష్టాంగ ♦మాచరించి
యీకుమారుండు ప్రభవిష్ణు ♦వీశ్వరుండు
విష్ణు వని పల్కి చయ్యన ♦వెడలె నపుడు. 43

సీ. కాలాంబుదశ్యామ♦కమనీయవిగ్రహా!
వామనాకార! శ్రీ వత్సవక్ష!
ఉత్ఫుల్లరక్తాంబు♦జోల్లసల్లోచనా!
ధీరప్రసన్నగం♦భీరవీక్ష!
శతకోటిసూర్యతే♦జఃపుంజభాస్వరా!
సాక్షాత్కృతాఖిల♦సాధురక్ష!
ధర్మసంస్థాపనా♦ర్థప్రాప్తసంభవా!
స్పష్టీకృతాఖిల♦దుష్టశిక్ష!

గీ. యోగ మష్టగుణైశ్వర్య ♦మాగమములు
నిగమములు నీవ యజ్ఞప్ర♦ణేత నీవ
క్రతుఫలంబును నీవ యా♦గంబు నీవ
సర్వమును నీవ యీశ్వరా! ♦శరణు శరణు. 44

గీ. అనుచు బ్రహ్మర్షి దేవర్షు ♦లమరవరులు
బహువిధంబులఁ బొగడ నా♦పరమపురుషుఁ
డెఱిఁగి యుండియు నెఱుఁగని♦తెఱఁగు దోఁప
ముద్దుపల్కుల నిట్లని ♦మొదలించె. 45

క. ఎందుకు వచ్చితి రిందుల
కుం దెల్పుఁడు వేల్పులార! కోరిక పారం
బొందఁగఁ జేతును నావుడు
నందఱు నంజలి ఘటించి ♦యని రేకముగన్. 46

చ. బలి యనుదైత్యనాయకుని♦బారికిఁ దాళఁగ లేక లోకముల్
నలఁగిన నెల్లధర్మములు ♦నాశనమైనవి, యేమి చెప్ప? మా
ఖలుఁడు విరించి దత్తవర♦గర్వమదాంధుఁడు పెట్టినట్టితి
ప్పలు తలపోసినంత మది♦ భగ్గున మండుచునుండె నీశ్వరా! 47

గీ. హరిహరీ! యాతఁడాడిన ♦ దాట గాఁగఁ
బాడినది పాట గాఁగ ని♦ప్పటికిఁ జెల్లు
ముజ్జగంబుల వానికి ♦ నుజ్జి లేఁడు
నీవుదక్కంగ, మాకింక ♦నీవ దిక్కు 48

క. ముని దేవపితౄణము దీ
ర్చ్చనుపాయము లేక భూమి♦సురులేడ్వఁగఁ ద
ర్పణహవ్యకవ్యములు చెం
దనుపాయము లేక మేము ♦దుఃఖింతు మిటన్. 49

గీ. నాకవాసంబు తొలఁగిన♦మాకు నింక
నాకలోకంబుగతి చెప్ప ♦నాల్కరాదు,
దేవరా! నీకుఁ దెలియని♦ దేమి కలదు!
మనసు నిల్వక చేసిన♦మనవి గాక. 50

చ. శరణు పరాత్పరా! శరణు ♦ సర్వజగన్నిలయా! ... !
శరణు, భవత్పదాబ్జముల ♦ సన్నిధి పెన్నిధిగా ...
కరుణకుఁ దోసి లొగ్గితిమి ♦ కావుము దేవ ...
ల్లరకును దొంటిధర్మవిధు ♦ లన్ విలసిల్లఁగ ... దేవ! 51

చ. కడపటిజైత్రయాత్ర గ జ ♦ గం బఖిలంబును ...
ప్పుడు హయమేధయాగమును ♦ బూనిక ... , నే
వడుపున నాబలిం గనియ ♦ వచ్చునొ ...
యెడఁదఁ దలంచి లోకముల ♦ కెల్లశుభం ... యీశ్వరా!

చ. అనవుడు ... నర ♦ హోసముతో ...
స్తనయుఁడు వేదవేత్త ముని ♦ ...
త్యనిహయమేధవాటికిని ♦ ...
నను వగుకీర్తితో మెలఁగి ♦ యచ్చటి ...

గీ. ఆసుధామయవాక్కుల ♦ నాలకించి
సురల సోత్సాహమునఁ బంపం ♦ ...
యాతఁ డానందమునఁ గాంచ ♦ నమరగురుఁడు
నతఁడు ధన్యుండ దేవరా! ♦ యనిమొ ... 54

వామనమూర్తి బలియాగశాల ...

సీ. బ్రహ్మచర్యం బుట్టిక ...
మజినోపవీతమహాం ♦ జ్యాదు లలర,
వేదవేదాంతవి ♦ వేకంబు కనుపట్టు
నట్టులు మేధావి ♦ బొట్టు తనర,
జ్ఞాననేత్రము వికా ♦ సము నొందినట్టులు
బ్రహ్మతేజంబు వ ♦ క్త్రమున నెలయ,
ధర్మసంస్థాపనార్థము పుట్టినట్టులు
దండంబు నాతప ♦ త్రంబు మెఱయ,

గీ. పొత్తులం దున్నయాచిన్ని పొట్టిపాప
క్రొత్తవడు గైనబాలుని కొమరుమిగుల
నఖిలమునులును దేవత లరయుచుండ
నాబృహస్పతియెదుటఁ బ్రత్యక్షమయ్యె. 55

క. గురుఁ డామాయావటుకుని
కరముంగొనె, నంత వారు గగనగతి నిశా
చరయజ్ఞవాటిదరి జే
రిరి, కరమును వదలి గురుఁ డదృశ్యుం డగుచున్. 56

గీ. వెనుక నేతెంచు నింద్రాది విబుధవరులఁ
గలసి యాకాశమందుండి కాంచుచుండె
వామనుఁడు క్రిందికిం దిగి వచ్చి యెల్ల
నల్లనన్ యాగశాలలో నడుగుపెట్టె. 57

సీ. దైతేయవీరు లంగదఱు మెచ్చి తల లూఁప
బలిచక్రవర్తి వైభవము పొగడి
పండితు లెల్ల సెబా సని యాలింప
హయమేధయాగంబు నభినుతించి
మును లెల్ల తత్త్వంబు గని కన్ను తెఱవంగ
హోమమంత్రార్థంబు నలుగ్గడించి
సభ్యులచిత్తకంజాతముల్ వికసింప
బహుయజ్ఞఫలము నుపన్యసించి

గీ. ఇతఁడు హరిహరధాతలం దెవ్వఁడో యనుచు
వింతగా నెల్లరుం జూడ వేదశాస్త్ర
మూర్తియో యన వామనమూర్తి ముందు
క్రమముగాఁ జని దానవప్రభుని గాంచి. 58

ఉ. [illegible]వంశవర్ధన! పదాన్వయశోధన! లోకపాలసం
భావితలోకపాలన! విమర్దితవీరవితాన! ధీరతా
[illegible]మహేంద్ర! నీవు కడు ధన్యుఁడ వీహయమేధమందు నీ
[illegible] చూడ నెంతయు నపూర్వము దీన శుభంబు నీ కగున్. 59

తే. అనుచు దీవించి, యానంద సమాదరంబు
[illegible] బలి లేచి తనవంకఁ గాంచుచుండ
మఱియు బ్రహ్మాదిఋత్విగంతరముఁ జొచ్చి
మంత్రతంత్రపరిజ్ఞానమహిమ తెలుప. 60

సీ. ఒకచోట వేదపాఠకులు కవళ్లలోఁ
దడఁబడ ముందుపదంబు తెల్పి,
ఒకచోట యజ్ఞాంగ మొకదాని కొక్కటి
గోచరింపఁగ దానిగుర్తు చెప్పి,
ఒకచోట యాగోపయుక్తవస్తువులలో
గట్టితప్పులు వేలు పెట్టి చూపి,
ఒకచోట మంత్రంబు లుచ్చరించుటలోని
స్వరదోషములు చెప్పి సంతరించి,

తే. తనదుమాటకు నడ్డంబు దగిలినట్టి
దైత్యగురుఁ డగుశుక్రుని దక్కినట్టి
[illegible]జ్ఞుల యుక్తిశాస్త్రప్రమాణ
[illegible] నిశ్శంకముగ నిరుత్తరులఁ జేసె. 61

క. అంత బలీంద్రుం డద్భుత
సంతోషము లెసఁగ మ్రొక్కి సాత్త్వికవృత్తిన్
[illegible] గలపై పీఁటఁ ద
[illegible] వామనుని నిలిపి యభిముఖుఁ డగుచున్. 62

ఉ. ఎక్కడివాఁడ? వెక్కడికి నేఁగెద? వెవ్వరివాఁడ? వేలసీ
విక్కడి కేఁగుదెంచితి? మునీంద్రకుమార! భవాదృశుండు నా
కెక్కడఁ గానరాఁడు గన నీడునఁ జిన్నవు తెల్విఁ బెద్ద వై
వక్కజ మయ్యెఁ జిన్నవడుగా! తెలుపందగు నీదువృత్తమున్. 63

చ. అన విని వామనుండు దరహాసముతో నసురేంద్రపాకశా
సనవరుణాంబుజాసనులు సల్పినకైవడి నశ్వమేధ మీ
వొనరుచువార్త వించుఁ గని నుత్సుకతం జనుదెంచినాఁడ నా
కనుఁగవ ధన్యమయ్యె నధికం బగుపుణ్యము నీకుఁ గల్గెడున్. 64

గీ. వర్ణములయందు బ్రాహ్మణవర్ణ మాఢ్య
మాశ్రమములందు గార్హస్థ్య మర్హతమము
క్రతువులం దశ్వమేధయాగంబు ఘనము
దానవులయందు సత్యవర్తనుఁడ వీవు. 65

వ. సువర్ణశృంగుండు లోహక్షురుండు వాయుజవుండు స్వర్గకేతుండు
కాంచనగర్భగౌరుండు విశ్వయోనియు నగుపరమపురుషుని కభీష్టఁ
బగునశ్వమేధము సర్వకామప్రదంబై సకలపాపనాశకంబై స్వర్గాది
సకలసౌఖ్యంబు లొసంగు నని శ్రుతి చెప్పుచున్నది. అచింత్యవైభ
వంబున దాని నాచరించునీ కందరానిఫలంబు గలదె? దైత్యనాయకా!
నీజన్మము తరించినది. అని పలుక బలీంద్రుఁ డానందపరవశుండు
భక్తియుక్తుండునై యంజలి చేసి. 66

చ. అనఘ! మహానుభావ! సకలాగమకోవిద! విప్రబాల! నా
జననము ధన్యమయ్యెను నిజంబుగఁ దావకర్శనంబునన్
ననుఁ గరుణించి తెల్పుము వినం దగునీచరితంబు, నీవు కో
రినవర మిచ్చెదం గొని తరింపఁగఁ జేయుము నన్నుఁ గూరిమిన్. 67

వ. అనిన విని వామనుం డిట్లనియె. 68

క. తల్లియుఁ దండ్రియుఁ గూఁతురు
నల్లుండును గొడుకు కోడ కలస్నయుఁ దమ్ముం
డిల్లును వాకిలి యనునది
యెల్లయుఁ దెల్లంబు కల్ల కయే మనువాఁడన్ ? 69

ఉ. కోరిక లేదు రాజ్యమున, గగ్జములు లేన్గులు పల్లకీలు సం
బారము వెండి బంగరువు భామినుల లక్కఱలేదు నాకు నేఁ
గోరుదు వేని ధర్మమునఁ గూరిమి యేని త్రిపాదమాత్రమా
ధారుణి నగ్ని దాఁచుకొనఁ దానము చేయుము దానవోత్తమా !

వ. అనవుడు మాయావటువున కసురపాలకుం డిట్లనియె. 71

చ. వడుగవు చిన్నపిల్లఁడవు వాంఛ లెఱుంగవు పెద్దవారి నే
నడుగవు తోడివారిసుఖమైనను జూడవు గాక, నన్నుమూఁ
డడుగుల నేల కోరుదె? యిదా భవదీయవరంబు? లక్షకో
టడుగుల మేరకోరుకొను మా మునిబాలక! నీ కొసంగెదన్. 72

వ. అన విని శుక్రాచార్యుండు. 73

ఉ. ఈవల దీవరంబు దనుజేశ్వర! యీవర మివ్వవద్దు మా
యావటు వీతఁ డాహరి, సురావళికోరిక దీర్పఁ బుట్టె ని
ద్రావరజుండుగా, నిది యథార్థము నమ్ముము, నేల గీల తే
దావల కొంప మున్గు నిపు డావలి కీతని సాగనంపుమీ ! 74

చ. అన విని దైత్యరాజు నిజమా యిది యంచు నొకింతసేపు నె
మ్మనమునఁ జింతచేసి హరి మాణవకుం డయి యాచియించు న
న్నని తనలోన నవ్వుకొని యబ్బినపాత్రము వీడవచ్చునే
యనుకొని లేచి చేతఁ గొని యర్ఘ్యజలాంచిత హేమపాత్రమున్. 75

వ. వామనుం జూచి ససంభ్రమంబుగ. 76

చ. తిరుగును తూర్పుగాఁ, దినకరుతిన్, గొను, మీఁదగు, నేమి కావలెన్?

ధరణి కియత్ప్రమాణము? పదత్రయమాత్ర, మొసంగినాఁడ, నా
కరమున ధారవోయు, మనఃస్థగా గురునానతి దాఁటుచుంటి నా
స్థిరమతి లేనియట్లు గురుఁడిక్కు కనుంగొనె, శుక్రుఁ డిట్లనెన్. 77

చ. కరమున ధారవోయకుము, కారణ మేమి? వటుండు కాఁడు నే
నెఱుఁగుదు, నెవ్వఁ డీతనుఁ, డుపేంద్రుఁడు, సత్య, మొ? సత్య, మైనచోఁ
బరమము డంబు, వంచనము, వంచనమా? హరి తానుగా మద
ధ్వరమును జూడ వచ్చి సనుదానము కోరెను ధారవోసెదన్

ఉ. ఎందు లభించు శ్రీహరికి నీ డగునుత్తమదానపాత్ర? మే
నిందుకు జంక నంచుఁ గవికి కేర్పడఁ బల్కి, బలీంద్రుఁ డార్య! చా
పెందగు నీకరం బసఁగ వామనుఁ డింకను వానిపాప మే
పొందఁగ దూర్పుగాఁ దిరిగియుండియె చాఁపెను సవ్యహస్తమున్. 79

వ. అంత దానవాన్వయవినాశసూచకంబుగా దక్షిణహస్తంబు చాచిన యావటువు నభూతపూర్వం బశ్రుతచరం బాసురశ్రీజిహ్వాసముత్పన్నకం బచింత్యవైభవం బమేయమహిమంబు నైనదివ్యరూపం బవలోకించి పరేంగితజ్ఞుండును బరమపావనుండును బద్మనాభభక్తుండు నగు ప్రహ్లాదుఁ డాసన్నం బగుపౌత్రునియధఃపతనంబున కంతరంగంబునఁ దలంకియో వామనావతారతత్త్వం బుపదేశింప నూహించియో సత్వరంబుగ మునుమని సమీపించి. 80

ఉ. ఆఁగుము ధారవోయ కసురాధిప! నీప్రపితామహున్ మహా
భాగుని నాల్చినట్టిహరి వామనుఁడై నిను మట్టువెట్టఁ దా
నీగతి వచ్చె నన్న బలి యిట్లనె నా కిఁక నేమి కావలెన్?
యాగఫలప్రదాత తనకై యాచన వచ్చుట భాగ్యమే కదా! 81

చ. అడిగెదువాఁడు విశ్వమున కెంతకుఁగారణ మైనయీశ్వరుం,
డిడియెడువాఁడు లోకముల నెల్ల జయించినదానవేశ్వరుం,
డడిగినభూమి మూఁడడుగు లంచు మనంబునఁ గొంకుచుండ,ని
వ్వడువున నడ్డపెట్టఁ దగవా?పరమేశ్వరభక్తబాంధవా! 82

గీ. 'దేహి' యని వచ్చు నెవ్వఁడు, ♦'దేహి' యన్న
వానిఁ బొమ్మను నెవ్వఁడు,వారిరువురి
నాశ్రయించును బెద్దమ్మ ♦యంచుఁ బెద్ద
లన్నమాటలు వినవె? నీ♦వదియుఁ గాక. 83

గీ. బ్రాహ్మణుని కిచ్చెద నటంచుఁ ♦బ్రతినచేసి
యివ్వ కుండినపాపాత్ముఁ ♦డీధరిత్రి
బ్రతికి నింద కలక్ష్మికిఁ ♦బాత్రుఁ డగును
జచ్చి నరకముఁ గాంచు నిశ్చయము గాఁగ. 84

గీ. అన్యవిప్రుండు యాచకుఁ♦డైనయపుడె
యాడి తప్పినచో నిట్టి♦కీడు గలుగ
దాదివిష్ణువె యర్థి యై ♦నప్పు డాడి
తప్పితే వచ్చుదోషంబు ♦చెప్ప నగునె? 85

క. కావున నీకు నమస్కృతి
గావించెద నీదుమాట ♦గావింపమి కే
నీవడుగున కిచ్చెద నితఁ
డీవేఁడిన దంచుఁ బలికి ♦యీక్షించి హరిన్. 86

చ. మరల నిఁకొక్కమాటు బ్రితి♦మాఁటెద వామన!యల్పమాత్రభూ
తర మిది యేల?యిప్పుడును ♦బట్టుము వార్ధిపరీత విస్తృతం
ధర సకలంబు నా,వటువు ♦దానవనాథ! త్రిపాదభూమియీ
దగమున నిమ్ము చాలు నని♦ దాన జగత్త్రియు మిచ్చినట్లగున్. 87

గీ. అనఁగ బలిచక్రవర్తి వా♦మనుకరమున
"విప్రరూపాయ విష్ణవే ♦విశ్వరూప
ధారిణే త్రిపదాని ద♦దామి తుభ్య"
మనివచించుచు ధారవో♦సెనుముదమున. 88

వామనుని విశ్వరూపము

వ. అంతవామనుండు వామనుండై భూవలయంబు పాదద్వయంబు,పిశాచంబులుపాదాంగుళులుమరుత్తులుపాద సంధులు,సాధ్యులు జంఘలు, విశ్వేదేవులు జానువులు,రుద్రలూరువులు,లక్ష్మీమేధాధృతికాంత్యాదినిద్యాగణంబు కటిప్రదేశంబు,ప్రజాపతిగుహ్యాంబు,వసువులుపృష్ఠంబు గంధర్వభుజంగు లూర్ధ్వాధరోదరభాగంబులు,స్వర్గద్వారంబు నాభి, వేదం బురంబు,బ్రహ్మ హృదయంబు,ధర్మంబు మానసంబు,విదిశలు బాహువులు, గుహ్యకులు హస్తాంగుళులు, యక్షులు నఖంబు, లదితిమహాదేవి కంఠంబు,వైశ్వానరుండు ముఖంబు,వాయుదేవుండు నాసిక,సర్వయజ్ఞంబు లోష్ఠంబులు,సర్వచ్ఛందస్సులు దంతంబులు, సరస్వతి జిహ్వా,బుత్రతేష్వష్టలు భ్రూయుగంబు,రవిచంద్రులు నేత్రంబులు, దిగశ్వి దేవతలు కర్ణంబులు, వైకుంఠంబు లలాటంబు,ద్యులోకం బుత్తమాంగంబు,మేఘమండలంబు శరీరకాంతి,సూర్యకిరణంబులు శిరోజంబులు,తారకలు రోమకూపంబులు,దివ్యాప్సరసలు దేహరేఖలు,శక్రాదిదేవతలు సర్వాంగతేజంబు,దేవర్షులు పౌరుషంబు నుంగా,వివిధదేవమయం బగువిశ్వరూపంబును గ్రమక్రమముగా దశదిశలకు విస్తరింపఁజేయ నచింత్యమైనయావిజృంభణంబున కత్యాశ్చర్యపులకితాంగులై మహర్షులు. 89

చ. మొదల నురంబుతోడ సరి♦పోయినకశ్యపసూర్యమండలం
బదె కనుచుండఁగా నుదర♦మందు కనంబడి యంతలోనె నా
భిదరిఁ గనంగ వచ్చి య టు♦పిమ్మట నూరుయుగంబుచెంతఁ దాఁ
బొదలుచు నంత జానువుల♦పొత్తున నొప్పె మహాద్భుతంబుగన్. 90

వ. అనుచుం బ్రశంసించి యానందపరవశుండై ... [illegible]
కించుచున్నంత. 91

గీ. దానవేంద్రునిమాట సత్యంబు గాఁగ
విశ్వరూపంబు దాల్చిన విష్ణు వపుడు
ధారవోసినయాత్రిపదంబు లనఁగఁ
ద్రిభువనంబులు గైకొని తృప్తి గాంచె. 92

వ. ఆసమయంబున. 93

శా. లోకాతీతము లోకపూర్ణము దురాలోకంబు [illegible] విశ్వాకారప్రతిమంబు దానవవిభుం డాశ్చర్య మేపార నా
లోకింపం గని దైత్యవీరులు ఖలుల్ క్రమ్మిరి నాచక్రము
నేకంబై పడి రావతంగములు సంహిన్నం బోచుపురా గేస్పెడెన్.

వ. మఱియు వివిధాయుధహస్తులైన విప్రచిత్తి ముఖులగు మహాయోధు
లుగ్రక్రోధమూర్తులై హ్రాపీకేశుం జుట్టుముట్టి [illegible] నాంమష్ట
శిక్షకుండు. 95

చ. కరపదతాడనంబు లసిఘాతగదాహతి [illegible]
ద్గరపరిఘాప్రహారములు గాఁ బలి యట్టులె [illegible]
ర్వ్వరపయిఁ గూల్చి [illegible]
హారణ మొసర్చి సిల్చె దనుజాధిపుముందట వామనుండయ్యెన్. 96

వ. అప్పుడు బలీంద్రుండు చేతులు జోడించి మ్రొక్కి. 97

—బలి వామనుని స్తుతించుట.—

శా. ఏయోగంబున నేతపోమహిమ నిన్నీక్షింపఁగా నచ్చు? నో
మాయామానుషవిగ్రహా! విదితసన్మ్యాయాగ్రహానుగ్రహా!
నాయాధ్ధత్యము నిన్ను సీనగాఁ గంగా [illegible] నా
కీయోగం బెటు లబ్బెఁ? గాన నదిమత్ప్రేమ చేసి సంవెంపుచున్. 98

ఉ. ధన్యుఁడ నైతి నీపదసరోరుహదాసుఁడ నైతిని, ముజ్జగంబులన్
గణ్యుఁడ నైతి నీయనుభవంబులు నీకు వశంబుచేసి, నే
మాన్యుఁడ నైతి నీపరమమంబగు తత్త్వము గాంచువారిలో,
నన్యునిగాఁ దలంపకు మిఁక న్నిక నైన నను గృపఁ జూడు మీశ్వరా!

వ. అనుచు ముకుళితనయనుండై యొకింతసేపు మహామహిమసంపన్నుం
బగు శ్రీమన్నారాయణునిదివ్యరూపంబు మనసార ధ్యానించి యావ
ల్యరూపపరమేశ్వరునకు మరల నమస్కరించి దేవదేవా! ఇఁక నా
గతి యేమి? నే నేమి చేయఁదగు నాన తిమ్మని సవినయంబుగ
నర్థించిన నప్పరమాత్ముఁడు. 100

చ. మనుజుల బాధపెట్టకు మహాత్ములతోఁ గలహింపఁబోకు మిం
ద్రునికి మదగ్రజన్మునికి ద్రోహముచేయకు మెన్నఁడుం దదు
క్తిని శిరసా వహించి పరస్త్రీత్వము దాఁటకుమీ మదాజ్ఞ యీ
విని నను నప్పుడాఁడ నమరవేల్పులుఁ జూతురు నిన్నుఁ గూరిమిన్.

మ. ధరణీచక్రము నాకలోకమును బాతాళంబు దేవేంద్రుఁడే
పరిపాలించెడుఁ, దక్కులోకములు దిగ్భాగంబులుం దొల్లి యె
వ్వరు పాలించిరి వార లేలెదరు, నావాక్యం బలంఘ్యంబు, యీ
మదిమీరం జెడఁగొట్టి చక్రమునకుం బ్రాణంబు లీఁబోకుమీ!

మ. హిత మే నొక్కటి చెప్పెదన్ వినుము నీ వీయిక్కట్టు నూహించి నీ
యతిదైత్యంబు నివదాన్యతయు సత్యంబు న్బెంచి నీతోంటియు
న్నతి భావించి వధింప లేక బ్రతుకం గాచితి నీ కిచ్చితిన్
సుతలం బందుల కేగు మింక దితివంశ్యుల్ తోడుగా దానవా!

ఉ! [illegible] నబ్బలీంద్రుఁడు జనార్దన! వందన, మానతిమ్ము నా
[illegible] పుట్టుకో? యచటఁ దాఁ జేసెడినాపని యేమొ? నీకు నే
సేవిధిఁ గూర్తునో? యనఁగ నీశ్వరుఁ డిట్లనె దానవేంద్ర! దై
త్యావన మాచరింపు సుతలావనిపాలన మీ వొనర్చుచున్. 104

సీ. నియమంబు లేనియధ్యయనంబు నశ్రోత్రి
యం బైనపితృదేవతార్చనంబు
దక్షిణ లేనియధ్వరము ఋత్విజులు గా
కున్నవార లొనర్చుహోమములును
శ్రుతివిహితముగ సంస్కృతము కానిహవిస్సు
నశ్రద్ధగా నిచ్చునట్టియీవి
మద్విరోధు లొనర్చుమహితకార్యంబులు
మద్భక్తనిందకుమంచిపనులు,
గీ. అనెడు నివి యెల్లనీభాగమునకు వచ్చు
వానితో జీవనము చేయవచ్చు నీకు
సుతలలోకనివాసంబు సుఖ మొసంగుఁ
బొమ్ము దానవ! సపరివార మ్మనంగ. 105
గీ. భగవదాజ్ఞాప్రకారమా బలి వెడలెను
వామనుఁడు మాయమై త్రిదివంబుఁ జేరె.
శక్రుఁ డగ్రేసరుం డయి చనుచునుండ
సకలదేవత లరిగిరి సదనములకు! 105
వ. అంత. 107

నాగబాధితుఁడగు బలి సుతలమున శ్రీహరిని స్తుతించుట

మ. దనుజానీకము బంధుమిత్రగణముల్ దారాత్మజుల్ తోడ రాఁ
జని వైరోచని యిమ్ముగా సుతల మాసాదించెనో లేదొ యం
తన నాగంబులు వచ్చి వానికరపాదం బొందుగాఁ గట్టెనై
చె నహా! యీశ్వరమాయ! చూడు బలికిం జేటయ్యె సర్వంబులన్.
వ. అయ్యవసరంబున నాగబంధంబులవలని వేదన దుర్భరం బై కనుపట్టి
గుట్టు వదలక బలీంద్రుఁడు లోలోనఁగుందుచుండ భార్యాపుత్త్రమి
త్రాదులతనికష్టంబు గాంచి మొత్తుకొట్టుచుండ దానవేయు లంపటు

ని దేమి వింత! పాములెక్కడ? బలిచక్రవర్తిని బధించు టెక్కడ?
చూచెదరేమి? పట్టిలాగి కొట్టి కోసి చీల్చెదము గాకయనుచుఁ
బెద్దగా నఱచుచుండి రప్పుడు. 109

క. ఆదారిఁ బోవునారదుఁ
డేదో సంకులనినాద ♦మీక్షించెదఁ గా
కాదెసకుఁ బోయి యని తా
నాదానవు లున్నచోటి ♦కరుదెంచి వెసన్. 110

ఉ. కాంచి బలీంద్ర! నీవు పడు♦కష్టము చూచి విచార మయ్యె, భా
వించఁగ దీనికారణము♦ విష్ణునిమాయగఁ దోఁచె, బంధముల్
ద్రెంచఁ దలంతురేని పది♦రెట్లగునాగులబాధ, గానఁ గా
వించుము శ్రీహరిస్తవము ♦ క్రీడతొలంగునుబన్నగాళిచే 111

గీ. అనుచు వైరోచనికి విరిం♦చసుతుండు
ఘనతరం బగునాగపీ♦డనము తొలఁగ
దేవదేవస్తవంబు బో♦ధించి చనియె
భక్తితోఁ దానిఁ జఠియించె ♦బలియు నిట్లు. 112

గీ. సప్తలోకంబులను మీఁద ♦సప్తలోక
ములను గ్రిందను నిర్మింప ♦మూల మగుచు
సప్తసూర్యాత్మమహిమ వి♦శ్వమున వెలుఁగు
సచ్చిదానందతత్త్వంబు ♦ సంస్మరింతు. 113

గీ. విశ్వ మంతయు నెందు నా♦విర్భవించు
నిఖిలలోకంబు లెద్దాన ♦నిలిచియుండు
సర్వజగములు నెందులో ♦సమయు నట్టి
సచ్చిదానందతత్త్వంబు♦సంస్మరింతు. 114

గీ. సకలభూతప్రపంచంబు ♦ సంహరించి
యోగియై సంవిదాకృతి♦ నుండియుండి
వెండియును దాని సంతను ♦ విడుచునట్టి
సచ్చిదానందతత్త్వంబు ♦ సంస్మరింతు. 115

గీ. శిష్టసంరక్షణము దుష్ట♦ శిక్షణంబు
ధర్మసంస్థాపనంబు న♦ధర్మనిహతి
యాచరింపఁగ నవనిపై ♦ నవతరించు
సచ్చిదానందతత్త్వంబు ♦ సంస్మరింతు. 116

గీ. వేదములు భూమి విప్రులు♦ విబుధవరులు
కష్టముల మున్గినప్పుడు ♦ కావఁ బూని
మత్స్య కూర్మ వరాహ సిం♦హాంబులైన
సచ్చిదానందతత్త్వంబు సంస్మరింతు, 117

గీ. తనయు నొకని నపాంత♦రతముఁ డనంగ
నాత్మసంకల్పమునఁ గాంచి ♦ యతనిచేత
వేదముల కర్థములను జె♦ప్పించినట్టి
సచ్చిదానందతత్త్వంబు ♦ సంస్మరింతు. 118

గీ. మున్ను గురుశాపహతుఁ డయి ♦ పుట్టుగుడ్డి
యైనదీర్ఘతముం డను♦ నసఘమతికి
ఋషికులాలంకృతికిఁ గన్ను ♦ లిచ్చినట్టి
సచ్చిదానందతత్త్వంబు ♦ సంస్మరింతు. 119

గీ. పరిబల మైనట్టి మొసలికిఁ ♦ బట్టువడుచు
దిక్కు గానక మొఱపెట్టి♦ దేవదేవ!
కావు మన్నట్టి గజరాజుఁ♦ గాచినట్టి
సచ్చిదానందతత్త్వంబు♦సంస్మరింతు. 120

గీ. భక్తవత్సల! నీపాదా♦బ్జములు తలఁప
సకలసంసారబంధముల్ ♦సడలు ననఁగ
భుజగబంధంబు సడలు టిఁ♦బ్బురమె? దేవ!
సకలజగదీశ్వరా! నమ♦స్కారశతము. 121

క. అని భక్తియుక్తుఁడై బలి
వినుతింపఁగ సంతసంచి ♦విష్ణువు గరుడున్
బనిచెను బలిపన్నగబం
ధనమోక్షము నొనర్ప నతఁడు♦తత్క్షణము వడిన్. 122

చ. సుతలము చేరఁ జూచి యహి♦శూరులు కాతరులై బలీంద్రుతో
ధృతియుఁ బరిత్యజించి పరు♦గెత్తిరి భోగవతీపురంబు,న
ట్టితతిని నైజదుర్గతి క♦డిందివిషాదము గొల్ప దైత్యుఁడా
నతముఖుఁ డైనఁ గాంచి ఖగ♦నాయకుఁ డిట్లని నూఱడించుచున్.

ఉ. కాలవశంబు దుఃఖము సు♦ఖంబును దీనికి నింత కుందఁగా
నేల! మదాంధవృత్తి జగ♦దీశ్వరుఁ గానక నేన కా జగ
త్పాలుఁడ నంచుఁ బొంగి బహు♦భంగులఁ బాప మొనర్చినాఁడ వా
కాలమునందు తత్ఫలము ♦గాంచక తప్పునె దానవేశ్వరా! 124

ఉ. ఇప్పటికైన నీహృదయ ♦మే గతి నున్నదొ చూడఁగోరి తా
నిప్పగిదిన్ జగత్పతి ప♦రీక్ష యొనర్చి యహీంద్రబంధముల్
తప్పఁగఁ జేసె నింకఁ బని♦కలంబుగ నుండుము నీకుఁ దానుగాఁ
జెప్పు మటన్న మాటలు వ♦చించెదఁ జక్కఁగ నాలకింపుమా! 125

గీ. "సుతలమం దిప్పు డీవున్న♦చోటినుండి
రెండుక్రోసులపయికిఁ బో♦కకుండవలయు
దాఁటఁ గూడదు సమయంబు ♦దాఁటితేని
చెప్పుచున్నాఁడ నీతల ♦చెక్కలగును". 126

గీ. "నాదుసమయంబు దాఁటక నడతు వేని
నిరతమును నన్ను మదిని ధ్యానింతు వేని
వేయిసంవత్సరంబులపిదప నాదు
లోకమును జేరుదువు దైత్యలోకనాథ!" 127

క. ఆసమయము విని బలి యేఁ
జేసెద హరియాజ్ఞ యనుచుఁ జే మొత్తి జగ
చ్ఛాసకునకు మ్రొక్కెను విన
తాసుతుఁడును విష్ణుసన్నిధానము చేరెన్. 128

ఉ. ఈకథ విన్నవారు పఠియించినవారును నారదోక్తసు
శ్లోకహరిస్తవంబు మదిలో జపియించినవారు నెల్ల దూ
రీకృతసర్వపాపులు రరీకృతపుణ్యులు నై సమస్తభూ
లోకసుఖంబు లొంది పరలోక సుఖార్హత గాంతు రెంతయున్.

క. అని వ్యాసునిశిష్యుఁడు వా
మనుకథ వినిపింప హృష్టమానసుఁ డగుచున్
జనమేజయుండు గౌరవ
మున వినయము భక్తి దోఁప మ్రొక్కి మునీంద్రా! 130

గీ. విశ్వమంతయుఁ దనయందు విశ్వవిశ్వ
మెల్ల దా నిండియుండ నింకెందుకోన
మబ్జనేత్రుఁడు కైలాసయాత్ర చేసె
నయ్యుదంతంబు తెల్పుమం చడుగుటయును. 131

ఇది

శ్రీజటప్రోలుసంస్థానాధీశ్వర శ్రీరాజాసురభిలక్ష్మారాయమహీశ
సత్కృతచిరకాలవార్షికసమ్మానుండును, శ్రీనూజవీడు
సంస్థానవిభువర శ్రీరాజా నారయప్పారాయ
శ్రీరాజాసింహాద్ర్యప్పారాయ రాజసోదరాస్థాన
చిరకాలసమ్మానితుఁడును, తదారణప్రణీత
భీష్మప్రతిజ్ఞాదికృతియు నైన
మల్లాది సూర్యనారాయణశాస్త్రి సంతరించిన
యాంధ్రభవిష్యపర్వమునందు
తృ తీ యా శ్వా స ము.

ఆంధ్రభవిష్యపర్వము.

చతుర్థాశ్వాసము.

శ్లో॥ వాసుదేవం మహాదేవం కేశవం శివమవ్యయమ్
రమానాథ ముమానాథం నారాయణ మహంభజే. 1

రుక్మిణీదేవి శ్రీకృష్ణుని బుత్త్రవరమడుగుట.

వ. దేవా! వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

క. నరనాథ! వినుము పరమే
శ్వరుకైలాసాద్రియాత్ర వర్ణించెద శ్రీ
హరిహరమతత్త్వవివేచన
పరమార్థం బెల్ల దానఁ బ్రబత్యత మగున్. 3

ఉ. ద్వాపరమందు రక్కసులు దర్పితులై చెలరేగి లోకముల్
మాపుట యాలకించి పరమాత్ముఁడు విష్ణుఁడు కృష్ణుఁడై జగ
ద్గోపన మాచరింప దయతో ధరణీస్థలి యాదవాన్వయో
ద్దీపనుఁడై జనించి తన తేజ మెలర్పఁగ బాల్య మాదిగా. 4

చ. ఖలు లగుదానవాధములఁ గంసుఁడు మున్నగుదుష్టధూర్తరా
జుల నరకాసురాదిప్రముఖులఁ గూలిచి దేవమర్త్యబా
ధలు తొలఁగించి ధర్మము యథాస్థితికిం గొనివచ్చి యెల్ల రా
జులు దనయాజ్ఞలో మెలఁగుచుండ వసించెను ద్వారకాపురిన్. 5

క. శ్రీకృష్ణునివాసంబై
నాకంబును మించి నందనప్రాసాద
శ్రీకంబై ద్వారక భూ
వైకుంఠం బనఁగఁ బుణ్యపట్టణ మయ్యెన్. 6

చ. ధరపయి రాజధానులకుఁ దక్కువయే? జగదీశుఁడున్న యా
పురిసరి రావు గాక, తలపోయఁగ వెండిపసిండిప్రాఁతలన్
మెఱసెడియట్టికోటలును మేడలు మిద్దెలు గోపురంబులా
పరిఖలు సర్వపుష్పఫలవస్తుసమృద్ధియు నెందుఁ గల్గునే? 7

గీ. వివిధవిద్యలకును సాంగవేదములకుఁ
బ్రకటనిజధర్మగతచతుర్వర్ణములకుఁ
బరభయంకరచతురంగబలములకును
బుట్టినిల్లయ్యె ద్వారకాపట్టణంబు. 8

ఉ. అంబుధివేల నంటి చతురశ్రముగా దశయోజనప్రమా
ణంబుగ నొప్పునప్పురమునన్ నడుచక్కి విచిత్రశిల్పర
మ్యం బగుపెద్దరాచనగరంబర మంటుచుఁ బట్టణంబు స
ర్వంబును గాంచుచుండెను సువర్ణఘటాంచితవజ్రకాంతులన్. 9

గీ. అష్టమహిషీసమేతుఁడై యిష్టసుఖము
లానర నందున్న శ్రీకృష్ణుఁ డొక్కరాత్రి
యంతిపురమున రుక్మిణీకాంతఁ గూడి
యలరుచుండంగఁ బ్రియుఁ గాంచి యాలతాంగి. 10

గీ. "మనసు సిగ్గును దోఁప నిందనుక మీకుఁ
జెప్పనా మాననా యని చిడిముడిపడి
ప్రాణనాయక! యీవేళ పట్టలేక
చెప్పఁదలఁచితి నాకోర్కె సెలవుగోరి. 11

క. ఏమీ యనుకోరుగదా!
నామాటలు విన్న మీరు నవ్వుదు రేమో!
సామాన్యపుఁగోరిక గా
దేమందురు?" నాఁగ నాతఁ డిట్లనె నగుచున్. 12

చ. తలఁచిననీమనోర్కె కవతారికయా యిది? లేక ప్రోషకాం
తలసరసోక్తిచాతురివిధానము? కాక వినూతనప్రసం
విలసనమా? చెలీ! తెలుపవే భవదీయమనోరథంబు నా
యలవికి మించినం దగినయత్నమున న్నెఱవేర్చి తీర్చెదన్. 13

మ. అనినన్ రుక్మిణి భర్తచేయి గొని నాథా! స్వర్గసౌఖ్యంబు మిం
చినసౌఖ్యంబును గాంచుచుంటి మని నాచిత్తంబు శాంతింప దే
మనుదానన్? మగమొల్క లేనిమన కీయైశ్వర్య మ్మెల్లన్ వృథా
యనిపించెం గరుణించి పుత్త్రవర మిమ్మా నంశము న్నిల్పుమా!

చ. అడుగక యుండియుం డడిగినందుకు మక్కువ దీర నీవు నా
కడుపునఁ బుట్టువాఁడు సరిగా నినుఁబోలినవాఁ డనంతుఁ డా
రుఁడు యదువంశవర్ధనుఁడు క్రూరవినాశనుఁ డెల్లవిద్యలం
బడసినవాఁడు గావలె నవశ్యము నామన సెట్లు తీర్చెదో! 15

చ. అనుడు జనార్దనుండు దరహాసముతోఁ జెలియా సెబాసు! పు
త్త్రునరకంబునుండి కుల మంతయుఁ బ్రోచును బుత్త్రుఁ డట్టిపు
త్త్రునికయి తీర్థయాత్రలు క్రతువ్రతదానతపోజపాదులం
దును బచరింతు రెందఱో! సుతుం గనుకందెను భాగ్యమున్నదే!

గీ. కొడుకు పుట్టినశ్రీమంతు నెడఁ దలంచి
పోయె నొకపుత్త్రకామేష్టి పోయె ననుచు
నాకులంపడు దేవేంద్రుఁ డంద్రుఁడు, కొడుకు
గలుగు టెంత యలభ్యమో గంటొ చూడుము. 17

గీ. ఐన నెయ్యది కష్టసాధ్యంబొ? దానిఁ
గోరుచుండుట సర్వసాధారణంబు,
అందు నిహపరసాధన మైన పుత్త్రి
జనన మాసించు టెంతయు సాజము గద! 18

ఉ. కావున నెల్లరుం గొడుకు గావలె నందురు కాని, వాఁడు వి
విద్యావినయాది సంపదల కాకరుఁడేని కులప్రసిద్ధి, పా
పావహుఁ డయ్యెనేని కులహానియు వచ్చును, గోరకుండియుం
గావలుఁ డైనపుత్త్రిఁ గను కామినకంటెను వంధ్య మే లగున్. 19

ఉ. కోరకకోర కీ విపుడు కోరినకోరిక కోరినట్లుగాఁ
దీరఁగ నాదిదేవు నజు దివ్యతపోమయు నీలలోహితుం
గూరిచి బ్రహ్మచర్యమున ఘోరతపం బొనరించి యాజగ
త్కారణుదీవనం బడసెదన్ రజతాద్రికిఁ బోయివచ్చెదన్. 20

క. అని పలికి రుక్మిణీసతి
యనుమోదము గాంచి కృష్ణుఁ డరుణోదయవే
ళను వార్చి వేల్చి విప్రుల
కును దక్షిణ లిచ్చి, కొలువుకూటంబునికున్. 21

కృష్ణుఁడు యాదవాది వీరులకు ద్వారక యొప్పగించుట.

క. చనుదెంచి రత్నసింహా
సనమునఁ గూర్చుండి బంధుసచివాప్తభ్రా
త్రనుజాదులు యదువీరులు
పనివిన గాంభీర్య ముట్టిపడ నిట్లనియెన్. 22

ఉ. పిన్నటనాఁటఁగోలెఁ బృథివిస్థలిఁ బాపము మాపఁ బూని నే
మొన్నటిదాఁక శాత్రవసమూహ మణంచుచు వచ్చి సౌఖ్యసం
పన్నత గూర్చితిన్ సకలమానవజాతికిఁ గాని, పౌండ్రికుం
డన్నమహీశుఁ డొక్కఁడు మదాంధుఁడు నిల్చెను శత్రుశేషమై. 23

ఉ. ఒక్కని కేమి యంచు మన మొప్పరికింపఁగరానిదిట్ట పే
రెక్కిన జెట్టి భౌమునికి నిష్టసఖుం డఖిలాస్త్రశస్త్రముల్
చిక్కినద్రోణశిష్యుఁ డనిఁ జేయఁగ రెండవజామదగ్న్యుఁ డా
యుక్కరి కన్నువేసి కనుచుండెను ద్వారక ముట్టడింపఁగన్. 24

గీ. ద్వారకాపురి వానికిఁ దలఁపువచ్చె
నేని యడుకాలిమంట నెత్తెక్కునంట!
యాదవునిపేరు వాఁడు విన్నంత లేచి
తోఁక తొక్కినతాఁచునా బుసలుకునంట! 25

చ. ప్రకటితమత్సరుండు సమరప్రియుఁ డాతఁడు సు[illegible] జీ
రికిఁ గొనఁ డెప్పు డెన్ని చెలరేఁగునొ సందు లభింపనేని ద్వా
రకపయి కెత్తివచ్చును గరంబు నిజంబు, పరాకు లేనిపూ
నికమెయి రాజనీతిసరణిం బురరక్షణ మాచరింపుఁడీ! 26

వ. అని పలికి యుగ్రసేనాదిబంధుమిత్రామాత్యుల సాకూతంబుగ నవ
లోకించి— 27

ఉ. ఏ నిపు డేగుచుంటిని మహేశ్వరుఁ జూడఁగ నెండికొండకున్
గానఁ బురంబు వీడి యరుగం జన దాటలు వేఁట లంచు మీ
లో నొకరేని నేను బురిలో మఱి పాదము పెట్టుదాఁక, నే
మైనఁ బరాకునం బడుదురా పురనాశము సిద్ధమేసుఁడీ! 28

గీ. ఏను బురమున లే నని యెఱిఁగెనేని
ద్వారకాపురి నిర్వాదవం బొనర్ప
వాఁడు తప్పక దండెత్తి వచ్చి పడును
గాన జాగ్రత్తగాఁ బురిఁ గావవలయు. 29

సీ. రాకపోకల కుత్తరద్వార మొక్కటి
వదలి తక్కినపురద్వారములను
గట్టిగా మూయించి యట్టాలకంబుల
పై యుద్ధసామగ్రి పట్టఁజేర్చి
ఉత్తరద్వారంబునుభయపార్శ్వంబులఁ
బటుగాత్రసాయుధభటుల నిలిపి

వచ్చిపోయెడివారి ద్వారంబునందు చూ
పంగ రాజముద్ర లేర్పాటుచేసి

గీ. ముద్ర లేనట్టివారల ముదల నుంచి
స్వీయుఁ బరు నర్హరీతి శిక్షించుచుండి
వేగు నడపుచుఁ బుర మెల్ల వేళలందు
వేయికన్నులఁ జూడుఁడీ వీరులార! 30

వ. అని యానతిచ్చి మఱియు బలభద్రాదివీరుల నొక్కొక్కరి
నుద్దేశించి. 31

సీ. పరభయంకరగదాపాణి!హలాయుధా!
ద్వారకాపురము భద్రంబునుమ్ము
శస్త్రాస్త్రవిద్యావిశారద!సాత్యకీ!
ద్వారకాపురము భద్రంబునుమ్ము
పరహస్యనయశాస్త్రసారజ్ఞ!ఉద్ధవా!
ద్వారకాపురము భద్రంబునుమ్ము
యుద్ధతంత్రప్రవీణోగ్రసేనమహీశ!
ద్వారకాపురము భద్రంబునుమ్ము

గీ. సర్వసంపత్సమృద్ధంబు సకలసౌఖ్య
భాజనం బగుయాదవరాజధాని
మీకు విడిచితి నే వచ్చుదాఁక రిపుని
బారిఁ బడకుండఁ గావుఁడీ ధీరులార! 32

వ. అని హెచ్చరించి కొలువు చాలించి సభ్యు లెల్లను యథోచితంబుగ
సెలవు గైకొని వెడలిరంత. 33

శ్రీకృష్ణుఁడు బదరికాశ్రమమేగుట

మ. కమలాక్షుండు తలంచె వాహనము, బుద్ధ్యాసమమాత్రప్రసన్నుండు యా
గమయాంగుండు యజుశ్శిరుండు జితనాకస్వామి నాగాంతకుం
డమరాభీష్టసుధాహరుండు హరిభక్తాగ్రేసరుం డావిహా
గమనాథుం డరుదెంచి, "వచ్చితి నమస్కారంబు స్వామీ!" యనన్.

మ. అనురక్తిం గని వీఁపు తట్టి "ఖగనాథా! వచ్చితే సేమమా?
నను గైలాసము చేర్తువే? హరుని సందర్శింపఁ గాంక్షింతు" నా,
వినతానందనుఁ "డింతకంటెఁ గలదా? సేవించెయు మీపాదవా
సునియంసస్థలి" నంచు వేఁడుకొని కృష్ణుం జక్క నుత్సాహియై. 35

సీ. బాల్యంబునందు గోవర్ధనం బెత్తిన
పురుషోత్తముఁడు భుజంబుల వసింపఁ
పౌరబృందము నేత్రపర్వమై యూరేఁగి
పురి దాఁటి మిన్నంటి పుష్పవృష్టి మునఁ
జెవిదాఁక లాగి యేసినముల్కివడి మించి
చండమారుతమహాజవము నొంచి
మెఱుపువేగంబును మిహిరాంశుజాలర
యంబును దాఁటెనో యనఁగ నొప్పు

గీ. వడికి దివి నేగుపక్షులు పుడమిఁ బడఁగఁ
బుడమి వనపర్వతంబులు బోరగిలఁగ
జవరవంబు లయాబ్ధిఘోషంబు నాఁగ
సంజవేళకు బదరికాశ్రమముఁ జేరె. 36

గీ. అత్తఱిని విష్ణుపదవర్తులమరసాధ్య
సిద్ధగంధర్వు లెల్ల జేజే యటంచు
గరుడివాహను వెంబడి నరుగుదెంచి
క్రిందికిం దిగి భక్తిఁ గీర్తించి రిట్లు. 37

శ్లో. "జయాజేయ నమోదేవ భూతభావనభావన!
నారాయణ నమోదేవ కృష్ణకృష్ణ హరేహరే!
నమస్తే సకలేశాయ నిర్గుణాయ గుణాత్మనే
ఆదికర్తఃపురాణాత్మన్ బ్రహ్మయోనే సనాతన!
అచిన్త్యమూర్తయే తుభ్యం నమస్తే సత్యరూపిణే
జయాజేయ హరే దేవ యోగిధ్యేయ పరాగతే!" 40

బదరికాశ్రమవాసులు కృష్ణుని సత్కరించుట

క. అప్పు డాశ్రమవాసులు వే
దపురాసు లనంగ వచ్చి తచ్ఛబ్దార్థం
బు పరోక్షముగా దిదిగో
యపరోక్షమె యంచు మ్రొక్కి రచ్యుతుఁ గనుచున్. 41

గీ. అంత గరుడుని డిగ్గి జనార్దనుండు
సకరుణాలోకనంబుల సకలదివిజ
తాపసులఁ గాంచి వారి నంతటివిఁగూడి
యాశ్రమముఁ జూచువేడుక నరుగఁజొచ్చి. 42

సీ. మునులయభ్యర్చనార్థనముతో శుకశారి
కాకోకిలములు స్వాగతము చెప్ప
బ్రహ్మర్షు లిచ్చునర్ఘ్యంబుతో జాహ్నవి
విమలశీతలశీకరములు చల్ల
మాణవకస్తుతిమంత్రపాఠంబుతో
సకలజంతుగణంబుస్వస్తి చెప్ప
స్త్రీజనంబులు చల్లులాజలతో లతా
పాదపంబులు పూలవాన గురియ,

గీ. ఐదువలతోఁ బహుతాగ్నులు శహోరతీయ
శాంతరస మొల్కునట్టియాశ్రమము శోభ
కంతరంగంబు పొంగంగ నల్ల నల్ల
నడచి యాతండు బదరికాశ్రమము చేరె. 43

వ. అప్పుడు. 44

గీ. కశ్య పాత్రి భరద్వాజ♦కణ్వ రైభ్య
వామదేవ వసిష్ఠ జా♦బాలి ధూమ్ర
గౌత మాంగిరో యాజ్ఞవ♦ల్క్య ప్రముఖులు
కృష్ణపరమాత్మఁ గని నమ♦స్కృతు లొనర్చి. 45

క. ఇదె పాద్యం బిదె యర్ఘ్యం
బిదె దర్భాసనము లోడి♦కృష్ణాజిన మి
య్యదె పేయం బిదె పుష్పం
బిదె ఫల మని సత్కరించి ♦యెంతయు భక్తిన్. 46

శా. దేవా! మాజననంబు పావనము మా♦తీర్థంబు సార్థంబు, మా
భావం బెంతయు శాంతిఁ జెందెను భవ♦త్పాదావలోకంబునన్,
జీవన్ముక్తుల మైతి మేము, ఫలియించెన్ మానసో యోగముల్,
నీవాత్సల్యము నిర్వచింపఁ దరమా♦నే? విశ్వవిశ్వంభరా! 47

క. అని వినుతించినఁ జెలువగు
వున వారలఁ గాంచి హరి త♦పోధనులారా!
మును పున్నతపోవన మని
కనుఁగొన వచ్చితిని బదరి♦కాశ్రమ మనుచున్. 48

చ. కుశలమె యెల్లతాపసుల♦కున్? సుఖ మున్నవె హోమధేనువుల్?
కుశఫలమూలధాన్యముల♦కున్ గొఱ లేదు గదా? యభీష్టముల్
ప్రశమిత మయ్యెనే? జపత♦పంబులు వహ్నులు వేదపాఠముల్
వశితయుఁ దత్త్వబోధము న♦వారణ నిత్యము సాగుచున్నవే? 49

క. అని యడుగ, నీయనుగ్రహ
మున నేమియుఁ గొఱంత లేదు ♦ మురహర! నీద
ర్శన మొక్కవిశేషము నేఁ
డని యతనికి విందుచేసి ♦ రమ్మునివర్యుల్. 50

సీ. శ్రీరామునికి విందు♦చేసిన యాభర
ద్వాజుఁడే యం దున్న♦వాఁడు గాన,
ఆవిందు వర్ణింప ♦ నలవి గాదిల భర
ద్వాజవిం దందు ర♦ద్దాని నేమొ,
అది భరద్వాజ మ♦హాముని యన్నమో
శ్రీమహావిష్ణుమ♦హామహిమమొ?
చెప్పశక్యంబు గా♦ దప్పురుషోత్తముఁ
డతని వెంబడి వచ్చి♦నట్టి సురలు,

గీ. అమృతవాంఛను మఱపించు♦నట్టివివిధ
ఫలరసాజ్యపయోదధి♦భక్ష్యభోజ్య
చోష్యలేహ్యాదిసర్వవ♦స్తువులతోడ
నారగించిరి విందు లా♦హా యటంచు. 51

గీ. అంత నందఱు ముచ్చట♦లాడుచుండ
గరుడి గూర్చినపల్లవా♦స్తరణమందు
నడుము వాల్చి హరి కొంత♦తడవు కునికి
వేకువను లేచి తత్కాల♦విధులు తీర్చి. 52

నరనారాయణాశ్రమమునఁ గృష్ణుఁడు యోగనిష్ఠనుండుట

వ. తోడ వచ్చినవారి నెల్ల వీడుకొలిపి యాశ్రమవాసులయనుమతి నంది గరుత్మంతు నంద నిలిపి నారాయణుండు దా నొక్కరుండ గంగోత్తరతీరంబునఁ దాను దొల్లి నరునిం గూడి తపస్సు చేసినప్రదేశం

బవలోకించునభిలాషంబున బయలువెడలి గంగాతీర్థంబులు తపో
వేదికలు ఋషులరచ్చపట్లు ఫలపుష్పభరితంబు లగు నుపవనపఙ్క్తులు
కదళీవనంబులు మొదలగునాశ్రమవిశేషంబు లభిజ్ఞానపూర్వకంబుగా
నీక్షించుచుం జనిచని. 53

సీ. అఖిలపురాణేతి♦హాసార్థముల విచా
రంబు గావించు పు♦రాణమునులు
కర్మకాండజ్ఞాన♦కాండసంబంధంబు
తర్కించు వేదవే♦దాంతవిదులు
సగుణనిర్గుణతత్త్వ♦సామరస్యరహస్య
ముగ్గడించెడు మహా♦యోగివరులు
ముక్తిభేదములతో♦ ముక్తాత్మభావంబు
పన్యసించెడు పర♦బ్రహ్మవిదులు

గీ. తనరఁ బరమాత్మునాస్థాన♦మనఁగ సత్త్వ
శమదమానంద విజ్ఞాన♦సదనమైన
యోగసిద్ధాశ్రమంబున ♦కుత్తరమున
వెలయుచుండిన తనతొంటి♦ నెలవు చొచ్చి. 54

వ. ప్రశాంతపావనంబు మనోహరంబు నిశ్శబ్దంబు వివిక్తంబు నగు నొక
బదరీషండమధ్యభాగంబునఁ గుశకల్పితాస్తరణంబున సుఖాసీనుండై
మానసంబు సమాధినిష్ఠంబు గావించి యాత్మధ్యానంబున నున్నంత
నిశాసమయంబున "రండి రండి పాఱిపోవుచున్నవి మృగములు.
పరుగెత్తండి. అమ్ములఁగూలఁ గొట్టండి తినండి. భగవంతుఁ డగు
శ్రీకృష్ణుఁ డీప్రాంతముననే యున్నాఁడు. దేవా మధుసూదనా కేశవా! నమ
స్కార నమస్కార" మను మృగయుల కేకలతో భయవిహ్వలంబులై
పరుగు లెత్తు మృగంబులయు వానిం దఱుము వేటకుక్కలయు నఱపులతో

సంకులంబగు మహానినాదంబు సహాంఘిక్షోభకరంబై శ్రవణగోచరం
బగుడు నాజగత్పాలకుండు. 55

క. కడుదారుణ మీశబ్దము
కడలి కలఁగినట్లు వనము కలఁగంబడె, నె
క్కడినాడు వీడు? నన్నొక
యెడఁబాగఁ డుటయేమి? వేఁటయే మొక్కయెడన్? 56

ఘంటాకర్ణునికిఁ గృష్ణుఁడు వరమిచ్చుట.

చ. అని కనువిప్పి చూచి విపినాంతర మంతయు నెండగాసిన
ట్లెసయుచు దివ్వటీలవెలుఁగారుట కచ్చెరువంది యార్తని
స్వనములఁ బరులెత్తివడి వచ్చుమృగంబులు విండ్లు నమ్ములున్
గొని పఱతెంచుభూతములు క్రూరపిశాచికలుం బిశాచులున్.

క. తనయున్నెడ కేతెంచుట
కనుగొని యిదియేమి యనుచుఁ గమలదళాక్షుం
డనుకొనుచున్నంతనె గొ
బ్బున నిద్దఱు భూతవరులు పొడచూపి రటన్. 58

సీ. పాఱపండ్లును గునపాలకోఱలు తాటి
పట్టెనాల్కలు నెఱ్ఱమిట్టగ్రుడ్లు
దూలాలకాళ్లు కంబాల చేతులు చేట
చెవులు బూరాల నాసికలు గలిగి
భీకరాకారులై పేగులు నమలుచు
నెత్తురు ద్రాగుచుం మత్తు చెంది
తూలుచుం జిందులు ద్రొక్కుచు నవ్వుచు
నార్చు నడగొండలనఁగ వారు

గీ. తారసిల్లుచు శ్రీహరి♦దానవారి
మాధవుం డెక్కడున్నాఁడు♦మాయలాఁడు?
మాకు దర్శన మీయఁడే?♦ చూపి శాప
జన్మముల కింక నైన మో♦క్ష... సీఁడే? 59

ఉ. స్వామి మహానుభావుఁడు కృ♦పానిధి విష్ణువు ... ...డే? మా
పాపములు తప్పవే? యనుచు ♦ బారలు సాఁచి ... ... మ్రొక్కి కృ
ష్ణా! మముఁ బ్రోవవే యనుచుఁ ♦ జంపిన జంతువు లార్తిఁ గొ... దే
వా మధుసూదనా పరమ♦పావన పాపవినాశనా హరీ! 60

చ. అని పలలంబు మెక్కుచు జ♦నార్దన! దానవ... ...
సనమునఁ బాపజీవనము ♦ సల్పఁగ లే మిఁకఁ జాలునయ్య! యీ
యనుభవ మేముచేసిన మ♦హాదురితంబున కంతె ...చు నో
య్యన నటు వచ్చివచ్చి కనిశయంబుజనాభుని నిల్చి యి...సన్. 61

ఉ. ఎవ్వఁడ వీవు? నీ వొకఁడ ♦ విచ్చటి కెచ్చటినుండివచ్చినా?
వెవ్వరివాఁడ? వెందులకు ♦ నెందుకుఁ బోవుచు నాఁగి తింటు? ...
రెవ్వరు? నిర్మనుష్యము మృ♦గేంద్రముఖాఖిలదుష్టసత్వమా
నివ్వనిలోఁ బిశాచముల♦కెట్లు భయంపడ కున్నవాఁడవో! 62

క. నీసంగతి తెలియఁగ మా
కాస పొడమెఁ జెప్పు మనుచు♦నర్థింపఁగఁ ట
ద్భాసనమం దుండియె శ్రీ
వాసుం డిట్లనియె భూత♦వరులం గనుచున్. 63

గీ. క్షత్త్రియుండను యదువంశ♦సంభవుండ
శిష్టరక్షకుఁడను దుష్ట♦శిక్షకుండఁ
బార్వతీ నాయకుని గాంచి♦ భక్తిఁ గొలువఁ
బోవుచున్నాఁడఁ గైలాస♦మునకు నిపుడు. 64

సీ. బదరికాశ్రమము నా పాలనలోనిది
బ్రాహ్మణావాసంబు పావనంబు
సత్ఫలం బగుయోగ నిష్ఠకు నిర్విఘ్న
మగుతపశ్చర్యకుఁ దగిన, దిందు
చొరరాదు నీచులు శునకంబు లెప్పుడు
వేఁటాడ రా దిందు వేఁటకాండ్రు
మీ కెవ్వఁడీదురా చారం బిదే మింక
ముం దొక్క యడుగైన మోవరాదు

గీ. సెలవు మీ కిటు లేని శి క్షింతు మిమ్ము
ననుచు నదలింప, వారిలో నగ్రజుండు
దైవవశమున జడిసి యం దఱిని నిల్పి
యంజలి ఘటించి మ్రొక్కి యి ట్లనియె హరికి. 65

సీ. వినవయ్య నేను గు బేరునియనుచరుం
డైనఘంటాకర్ణుఁ డనెడువాఁడ
విష్ణునామము నాకు వినిపింపకుండ గం
టలు వీనులందాల్చి మెలఁగువాఁడ
భూతపిశాచపరి భుండనై చనువాఁడ
నపరమృత్యు వనంగ నలరువాఁడ
నశ్రాంత మాంసర క్తాశనంబున ఘోర
దర్పుండనుకీర్తిఁ దనరువాఁడ

గీ. నంతకుని నంతకుం డను నంతవారుఁ
జితుఁడు నాపేరు మ్రొక్కుఁ డిందలి యోగణంబు
నాదుపరివార మన్నపా నములు మాంస
రక్తములు నాకు వేఁటయే బ్రతుకుతెరువు. 66

గీ. ఇట్లు భూతవరఖ్యాతి ♦ నెసఁగునేను
హాయనముక్రింద సర్వభూ♦తాధినాధుఁ
గొలువఁ గైలాసమున కేగి ♦ ఘోరతపము
సలుప నాతండు మొన్న ద♦ర్శన మొసంగి. 67

క. మెచ్చితి ఘంటాకర్ణా!
యిచ్చెద వర మడుగు మనఁగ ♦ నెంతయుభక్తిన్
దచ్చరణంబుల కెరఁగుచు
హెచ్చినయుత్కంఠ ముక్తి ♦యిమ్మంటి,ననన్. 68

మ. పరమేశుండును బ్రీతి నన్నుఁ గని ని♦ర్వాణంబు నీఁజాలువాఁ
డరవిందాక్షుఁడు గాక యన్యుఁ డది యీ♦యం జాలునే? తొల్లి యా
నరనారాయణు లున్నచోట నిపు డా♦నారాయణుం డుండె వే
గిర మయ్యాశ్రమ మేగు మవ్విభుని భ♦క్తిం గొల్చి ముక్తిం గనన్.

క. నారాయణనామావళి
పారాయణ విష్ణుమంత్ర♦పఠనంబులు సం
సారారణ్యచ్ఛేదన
కారణములు గా నెఱింగి ♦కను మవ్విభునిన్. 70

క. అని యానతీయ నద్దే
వుని పాదద్వంద్వ మాత్మఁ ♦బూనియు గోవిం
దుని పాదంబులు గొనఁ జ
య్యన వచ్చితి నయ్య బదరి♦కాశ్రమమునకున్. 71

గీ. చెవులఁ గట్టినగంటలు♦చవులఁగొట్టి
పాఱవైచితి నిప్పుడు♦పంకజాక్షు
నామసంకీర్తనంబె నా♦నేమ మయ్యె
మానసంబును హరిపదా♦ధీన మయ్యె. 72

గీ. సహజధర్మంబుగా వేఁట ♦ సల్పుచున్న,
స్వపరివారంబు నన్నంటి ♦ వచ్చుచున్న,
నైజ మగుభోజనం బే నొ ♦ నర్చుచున్న,
వాసుదేవుని గనుట నా ♦ వాంఛితంబు. 73

సీ. వేదాంతవేద్యుఁడై ♦ విశ్వంభరుం డైన
యోగనిష్ఠుం డెందు ♦ దాఁగినాఁడొ?
సత్యస్వరూపుఁడై ♦ సంవిదాకారుఁడై
నెగడునీశ్వరుఁ డెందు ♦ నిలిచినాఁడొ?
సర్వలోకాత్ముఁడై ♦ సర్వజ్ఞుఁ డైనట్టి
శ్రీవిష్ణు వెందు వేం ♦ చేసినాఁడొ?
ద్వారకావాసుఁడై ♦ ధర్మసంస్థాపనం
బొనరించుకృష్ణుఁ డెం ♦ దున్నవాఁడొ?

గీ. ఆ పరంధాముపాదంబు ♦ లాశ్రయించి
ముక్తి గాంచెద నన్నయా ♦ సక్తితోడ
నాశ్రమంబెల్ల వెదకుచు ♦ నరుగుచుంటి
నీ వెఱింగినఁ దెల్పుమీ ♦ నృపవరేణ్య! 74

చ. తొలి నేఁ జేసినపాప మెట్టిదొ! జగ ♦ ద్ద్రోహంబుగా జాలికిన్
వలినై ప్రాణివధం బొనర్చుచు హరి ♦ ద్వేషంబు మీఱన్ విశృం
ఖలవృత్తిం జరియించినాఁడ నిపుడా ♦ గర్వంబు శాంతించె నెం
దుల నున్నాఁడు పరాత్పరుండు హరి? నా ♦ తోఁ జెప్పవా మానవా!

గీ. యదుకులంబునఁ బుట్టిన ♦ యట్టినీవు
ద్వారకానాథు యదువీరు ♦ వాసుదేవు
నెఱుఁగవే? యాతఁ డిచ్చోటి ♦ కేగుదెంచెఁ 76
జూడవే? వచ్చిపోయిన ♦ జాడ గనవె?

గీ. శంకరుం డన్నమాట యసత్యమానె?
యీశ్వరునితోంటియాశ్రమ మిదియె కాదె?
యనుచుఁ బ్రశ్నించి, హరిమాన మాకళించి
హరిని గన్గొనుదాఁక నిం దధివసింతు. 77

వ. అనుచుఁ దనతో నున్న రక్తమాంసంబులు కంఠపూర్తిగా నారగించి తత్పాత్రంబులు మృగయాసాధనంబులు దూరంబుగఁ బెట్టి శ్వగణంబుతోఁ బిశాచగణంబును వెనుకకుఁ బంపి శుద్ధజలంబుల హస్తపాదముఖంబు గడిగికొని శుచియై యించుకదూరంబునఁ గూర్చుండి విష్ణునామజపంబు చేయుఁ డమ్మని నియమించి తా నొక్క కుశాసనం బేర్పఱచుకొని సుఖోపవిష్టుండై పరమేశ్వరుపాదారవిందంబు లంతరంగంబునఁ బాదుకొల్పి యంజలి ఘటించి భక్తియుక్తుండై యుమామహేశ్వరోపదేశవిశేషాధిగతవాగ్విభవుం డగుట భవ్యవాక్కుల నిట్లని స్తుతించె. 78

దండకము:-శ్రీసత్త్వసత్యస్వభావా! స్వభావానుభావాంకురత్ప్రపంచభూతా! ప్రభూతాత్మదివ్యామృతానంద తేజోనుభాస్వత్సహస్రాంశుభాభాసమానానలామేయ చిన్మాత్రవిస్తారితాజాండభాండోదరాంచజ్జగజ్జాలమూలాత్మమాయాప్రవిష్టస్ఫురజ్జీవభావా! స్వయాపాత్మసంధానవిద్యోతితాద్వైతభావానుభూతిప్రతీతిప్రతీతాన్వయానంద! సాకారపాపాసురానీకనిర్మూలకానేకదుర్దానవామూల నిర్మూల నారంభ సంరంభ సంభావనాభవ్యదివ్యావతార ప్రణీతామరస్తోమ భూమీసురానంద! గోవింద! బ్రహ్మర్షిదేవర్షులే నిన్నుఁ గాంచంగ నిష్ఠాగరిష్ఠాత్ములై పెక్కువేలేండ్లు లష్టాంగయోగంబున దీరినారన్న ఘోరాఘుండనై యోగమో యాగమో జ్ఞానమో ధర్మమో యేదియు న్లేక నీపాదపద్మంబులం గాంచ నాసించునాసాహసం

బింత యంతెనె? లోకావనా! పావనా! యాదిమధ్యాంతహీనా!
జగత్కారణా! విశ్వరూపా! విరూపాక్షభావంబునన్ లోకముల్
ద్రుంచి యేకార్ణవసంబందు నేకాకివై సచ్చిదానందభావస్వయం
జ్యోతివై యోగివై యుండి యట్లుండి విశ్వంబు నావిష్కరింపం
దలంపూని లోకేశరూపంబుతోడన్ యథాపూర్వభూతప్రపంచంబు
నిర్మించునోయాదిదేవా! మహాదేవ! దివ్యప్రభావా! భవన్మాయ
లాబ్రహ్మరుద్రాదులే చాటంగా నేరకున్నారనన్నాకు దిక్కేమి?
నీపాదపద్మంబులే దిక్కుగా నాకు ముక్కంటి చూప న్నినుం
జాడ నీవాడ కేతెంచి యున్నాడ రక్షింపుమోదీనరక్షా! నమస్తే
నమస్తే నమః.

చ. అని నిజఘోరపాపపరి♦హారముగా మనసార నాజనా
ర్దనుచరణాంబుజం దలంచి♦తత్పరుడై సకలేంద్రియప్రవృ
త్తిని మరలించుమంత్రజప♦దీక్షను బూనంగ నాంతరిక్షనాశబం
ధనమున మేను గట్టి మది♦దామరసాక్షుని నిల్పి భక్తిమై. 80

వ. చక్రపాణీ! నీచక్రంబున నాఘోరశరీరంబు సంహరింపుమునిన్నుం
గొలుచుచు దేవదూతనై యుందు. భక్తసల్లభమా! జన్మరాహి
త్యం బనుగ్రహింపుము. అనుక్షణంబు నీధ్యానంబు దప్ప నాకితర
చింత లేకుండ నామానసంబు నిష్కామంబు గావింపుము. పంచ
భూతంబులు నాపంచేంద్రియంబులు వశీకరించుకొన నాచిత్తంబు
భవదాయత్తంబై భవదీయదివ్యనామామృతాస్వాదసంబున మత్తు
గొనం గటాక్షింపుము. జాగ్రదాదిసకలావస్థల సుఖదుఃఖంబులు
రాగద్వేషంబులు మఱచి నాహృదయంబు త్వదీయపాదారవింద
లగ్నం బగుటయే నాయభిలషితంబు. దేవదేవా! మహానుభావా!
శరణుశరణు, అనుచుం బ్రార్థించి. 81

శ్లో. ఓన్నమో నారాయణాయ
విష్ణవే ప్రభవిష్ణవే
మమ భూయా న్మనశ్శుద్ధిః
కీర్తనా త్తవ కేశవ! 82

వ. అనుచు గొంతెత్తి ముమ్మాఱు పఠించి క్రూరతముండు జాతి హీనుండు నయ్యు నప్పిశాచవీరుం డగుఘంటాకర్ణుండు వంశాల్లో భగవద్భక్తిపరవశుండై సర్వేంద్రియనిగ్రహంబుగాఁ జిత్తం బేకాగ్రంబు గావించి నారాయణమంత్రంబు జపించుచుఁ దదేకధ్యానపరవశుండున సమాధిం బడియుండి యుండినిర్మలాంతఃకరణంబున నీలమేఘ నిభంబు శంఖచక్రగదాఖడ్గాంచితచతుర్భుజంబు కిరీటకటకాద్యంబు పీతకౌశేయవసనంబు పద్మాక్షంబు శ్రీవత్సకౌస్తుభాలంకృతవక్షంబు నిశ్చలంబు నగుదివ్యరూపంబు సందర్శించి నారాయణా! మాధవా! దేవా భక్తబాంధవా! దానవాంతకా! దీనరక్షకా! కృతార్థుండ నైతి స్వామీ! నాజన్మ తరించినది. నాపాపము నశించినది. శ్రీహరీ! కేశవా! మహానుభావా! విశ్వరూపా! విశ్వాధారా! విశ్వాకారా! యనుచు భావంబు పట్టఁజాలక యానందాశ్రుపూరంబు గ్రమ్ముకొనఁ దేవ నాథహరీ! కృష్ణకృష్ణా! యనుచుఁ దన్మయత్వంబున నృత్యము సల్పుచు నొక్కమాఱు కన్ను దెఱచి తాను మున్నటఁ జూచి పలుకరించిన మానవుండే సమాధిలోఁ గన్నమాధవుండని గుర్తించి గోచరించు హర్షపులకితాంగుండై. 83

మ. ఇతఁడే విష్ణు వితండె కృష్ణుఁ డితఁడే ♦ యీవిశ్వముం బ్రోచువాఁ
డితఁడే నేను సమాధిలోఁ గనినవాఁ ♦ డీతం డెనాపాలిదై
వత మీశానుఁడు నాకుఁ దెల్పినకృపా ♦ పారీణుఁ డీతండె నా జ
న్మ తరించెం గనుఁగొంటి నంచుఁ బరమా ♦ త్మా! దాసునిం బ్రోవుమా!

క. అని ముమ్మాఱు ప్రదక్షిణ
మొనరించిసాష్టాంగనతులు♦నొనరించి హరీ!
విను నీమహిమము దెలియఁగ
మనుజుఁడ ననుకొంటి తప్పు♦ మన్నింపఁదగున్. 85

ఉ. పాపుఁడఁ బాపవర్తనుఁడఁ♦బాపశరీరుఁడఁ బాపబుద్ధి నా
పాపము నిన్నుఁ జూచి ననుఁ♦బాసె,దయారసపూర్ణలోచనా!
పాపవినాశనా! పతిత♦పావన! యీతను వింక మోయఁగా
నోపను నీచజీవనము♦నొల్లను ముక్తి నొసంగుమీ కృపన్. 86

క. పాపం బెడలును బశ్చా
త్తాపంబున నందు రదియ♦ప్రాయశ్చిత్తం
బో పురుషోత్తమ! కాదే
నీపాదాలోకమునఁ బు♦నీతుఁడఁ గానే? 87

సీ. శబ్దపూర్వకసృష్టి♦సాధనవేదంబు
దొంగకు ముక్తి నొ♦సంగలేదె?
సర్వభూమండలిఁ ♦జాపచుట్టగఁ జుట్టు
పాపబుద్ధికి ముక్తి♦చూపలేదె?
హరిహరీ! యనుభక్తు♦నగచాట్లఁ బెట్టిన
కూరాత్మునకు ముక్తి♦ గూర్పలేదె?
పరమసాధ్వీపతి♦వ్రత నెత్తుకొనిపోయి
మొనఁగుకూళకు ముక్తి ♦నీయలేదె?

గీ. నిన్ను నిందించి యెదిరించు♦నీచమతుల
కందఱికి నీవు ముక్తి నీ♦యంగలేదె?
అట్టులే నన్నుఁ జక్రాన ♦మట్టుపెట్టి
దీనవత్సల! యిమ్ము వి♦దేహముక్తి. 88

క. నీమహిమఁ బుట్టె జగములు
నీమహిమనె విశ్వ మెల్ల ♦నిలిచెను దుదకన్
నీమహిమనె యణఁగారును
నీమహిమన నీవ యందు ♦[illegible] దానా! 89

ఉ. మందర మెత్తినావు నృప♦సంతతి నిర్వదియొక్కమాఱులు కి
న్కం దునుమాడినావు బల♦గర్వితుఁ డైనబలీంద్రు నుద్ధతిన్
గ్రిందికిఁ ద్రొక్కినావు చెల♦రేఁగినయాశిశుపాలు దంతవ
క్త్రుం దునియించినావు బహు♦రూపము నీమహిమంబు కేశవా! 90

ఉ. రాతిని నాతిఁ జేసితి భ♦రాజును బ్రోచితి గోపభామినీ
ప్రీతి యొనర్చి తంధునికి ♦విశ్వముఁ జూపితి కుబ్జమేను వి
ద్యోత మొనర్చి తాశబరి♦కుత్తమలోక మొసంగి తుద్ధతా
రాతుల సంహరించితివి♦ద్రౌపదిమానము గాచి తీశ్వరా! 91

చ. కొడుకును గూల్చి తండ్రి కొన♦గూర్చితిరాజ్యము,తండ్రిఁ జీల్చియుం
గొడుకునకున్ సుఖంబు నొడఁ♦గూర్చితి,తల్లి నణంచి తండ్రియా
నుడిపితి,వన్నఁ జంపి యొడ♦యుం బొనరించితి తమ్ముఁ,దమ్ములం
గెడపినయన్నగర్వ మణఁ♦గించితి వేమన నీమహత్త్వమున్? 92

గీ. కశ్యపునిశిక్ష గాంచితి ♦కాలకంఠు
నుపచరించితి కౌశికు♦నొద్ద నేర్చి
తధిగమించితి సాందీప♦నాంతికమున
విశ్వగురుఁడవు నీమాయ♦వేద్య మగునె? 93

క. నీయవతారంబులు నీ
మాయలు లీలలు ననంత♦మహిమలు తెలియన్
నాయట్టివాని కగునే?
మాయామానుషశరీర!♦మహిమాధారా! 94

క. కనుఁగొనఁ వచ్చితి నిన్నే,
కనవచ్చితి వీవె నాకుఁ♦గలలో,నీవే
కనిపించితి విచ్చట,నిం
కను సందియ మేమి? లోక♦కర్తవు నీవే. 95

క. హరిహరి!కృష్ణాకృష్ణా!
మురహర!సురవర!ముకుంద!♦మునిజనవంద్యా!
కరుణింపుభక్తినన్ముని
శరణాగతవత్సలా!ప్ర♦సన్నగభీరా! 96

వ. అని యాడుచుఁ బాడుచు నవ్వుచు నాట్యంబు సల్పుచు హరినామ సంకీర్తనపూర్వకంబుగాఁ బునః పునః ప్రదక్షిణనమస్కారంబు లాచరించి యెదుర నిలిచివినయవినమితగాత్రుండై బద్ధాంజలియై యిట్లు మానసికపూజావిధానంబున మాధవు నర్చింపఁ గడంగె. 97

సీ. ఆవాహనంబు స♦హస్రశీర్షా!, జగ
ద్వ్యాపకా!రత్నసిం♦హాసనంబు,
అబ్ధిశయాన!పా♦ద్యం బర్ఘ్య మభిషేక,
మంబుదాభాంగ!పీ♦తాంబరంబు,
యజ్ఞఫలప్రదా!♦యజ్ఞోపవీతంబు,
మందారవనవాస!♦చందనంబు,
వనమాలి! సురభిళ♦పత్రపుష్పంబులు
రవిచంద్రనేత్ర! నీ♦రాజనంబు

గీ. కామధేనువుపాలును ♦గల్పవృక్ష
ఫలము నైవేద్య మఖిలజీవ♦నవిధాన!
భక్తరక్షణతత్పరా!♦వందనములు 98
సర్వలోకేశ! సర్వోప♦చారవిధులు.

మ. అని పాదంబుల వ్రాలఁగా హరి యనన్యంబైనయాభక్తికిం
దనియం జిత్తము చేతితో నిమిరె ఘంటాకర్ణు, వాఁడంత వే
హానరూపంబును దాల్చి యచ్చెరువు నాహ్లాదంబు మీఱఁగన్ జనా
ర్దన! దేహంబున మార్పు గాను భవబంధచ్ఛేదముం జేయుమా! 99

గీ. అనుడు హరి వానిఁ గని నేఁటియమరనాథుఁ
డెంతకాలంబు నాకంబు నేలునంత
వఱకు నందుండి నీ వటుపైని సన్నుఁ
గలియుదువు పొమ్ము నాకలోకమున కనుచు. 100

గీ. ఆదరంబున వర మిచ్చి యతనియనుజుఁ
గాంచి నీ వన్నతోడ నాకమున నుండి
నేఁటియింద్రుండు చనినంత నీవుశక్ర
పదవి నొందెదు పొ మ్మని పలికి లేచి. 101

శ్రీకృష్ణుఁడు కైలాసశిఖరికేఁగి తపస్సుచేయుట

క. తనవిడిదికిఁ జని మునులకు
వినిపించెఁ బిశాచకథ సవిస్తరముగ న
మ్మునులు లలరి నుతించిరి యం
తన తూరుపు తెల్లవాఱెఁ దత్సమయమునన్. 102

వ. వాసుదేవుండు తాపసోత్తములం గూడి గంగాస్నానం బాచరించి ప్రాతఃకాలానుష్ఠానంబు దీర్చి వచ్చి ప్రయాణోన్ముఖుండై యుండు నంత, మునీంద్రు లతని నాలోకించి మహాత్మా! నీవు చెప్పిన వృత్తాంతంబు విన్నపిదప ఘంటాకర్ణుఁ డెక్కడ యెక్కడ? యని మాహృదయం బద్భుతాక్రాంతం బయ్యె. ఘోరదానవుం డైనవాఁ డొక్కజాములో నిన్ను భక్తిం దలంచినంతనే వానికి స్వర్లోకసౌఖ్యం బబ్బెనే? అంతయత్యల్పకాలంబున వాని కట్టిమన

శ్శుద్ధి గలిగించినది నీయనుగ్రహంబు గాక వే ఱేమి! చిత్తశుద్ధి లేక నీయనుగ్రహంబు రా దందురుగాని, నీయనుగ్రహంబు లేక చిత్తశుద్ధి గలుగ దనియుఁ గర్మపరిపక్వం బైనఁగాని నీయనుగ్రహంబు రా దనియు విదితి మైనది. మే మెంతకాలంబునుండి యో తపోయోగనిష్ఠులమై యుండ నేఁటికిఁ గదా నీదర్శన మైనది! ఆహా! అతండు పిశాచకులుం డైననేమి! ప్రాణిహింసకుఁ డైననేమి? నిన్నెఱుఁగక చూచియు నంతలోనే నిర్మలచిత్తుండై సంయుజుండై నిన్నంతరంగంబునఁ గాంచఁ గల్గుటకుఁ గారణంబు వానికర్మంబు పరిపక్వం బగుటగదా! దేవా! యింతటినుండి ఘంటాకర్ణునుదంతము మనస్శుద్ధిబోధకంబై లోకంబున వ్యాపించుఁ గాక. మహానుభావా! నమస్కారము. అని ప్రస్తుతింప నతండు దరహాసవికసితాననుండై యందఱి నొక్కమాఱు వీక్షించి మీ రందఱు కైలాసంబునకు రండని సెలవిచ్చి గరుడవాహనం బెక్కి కైలాసాభిముఖుండై 103
వెడలి.

సీ. శివుఁ గొల్చి మున్ను దాఁ ♦ జెందెఁ జక్రం బెందు
భార్గవుం డస్త్రముల్ ♦ వడసె నెందు
నలినగర్భుశిరంబు ♦ నఱికె హరుం డెందు
పౌలస్త్యగర్వంబు ♦ తూలె నెందు
గణదేవతలు కాల ♦ కంఠుఁ గొల్చెద రెందు
యోగసిద్ధమహర్షు ♦ లుందు రెందు
రాజరాజేశ్వరా ♦ రాధకుం డగు నెందు
పుణ్యతరంగిణుల్ ♦ పొడము నెందు

గీ. అట్టికైలాసగిరిమీఁది ♦ కవతరించి
మానసానందకర మగు ♦ మానసంబు
నుత్తరతటంబుఁ జేరి య ♦ య్యోగివరుఁడు
ద్వాదశాబ్దతపశ్చర్య ♦ తలఁపుచేసి. 104

సీ. పరిచర్య లొనరింప ♦ గరుడచక్రాదులు
నిత్యాగ్నిహోత్రంబు ♦ నెఱపుచుండి
యజ్ఞక్రమంబున ♦ నాహారనియమంబు
పాటించి ఘోరత ♦ పం బొనర్చి
కడపటినెల నత్రి ♦ కశ్యపాదులఁ గూడి
భక్తి నారణ్యక ♦ పఠన సల్పి
ప్రణవపూర్వక మైన ♦ పంచాక్షరి జపించి
యగ్నిఁ బూర్ణాహుతి ♦ నాచరించి
గీ. ఈశ్వరధ్యాననిరతుఁడై ♦ యెసఁగునంత
ధ్యేయుఁ డైనట్టికృష్ణుండు ♦ ధ్యాత యయ్యె
కనుచుఁ జూడంగ నచ్చటి ♦ కమరసిద్ధ
సాధ్యగణములు వచ్చె నా ♦ సమయమందు. 105

సీ. గంగాతరంగసం ♦ గతసుధాకరఖండ
శోభితం బగుజటా ♦ జూట మలర,
డిండిమదర్పకుం ♦ డీదీపికాశూల
భూషితం బగుచతు ♦ ర్భుజము లలర;
నాగేంద్రరుద్రాక్ష ♦ నాగచర్మవిభూతి
దీపితం బగుదివ్య ♦ దేహ మలర,
అఖిలప్రపంచమూ ♦ లాధారశక్తి యీ
శ్వరి తనవామపా ♦ర్శ్వమున నలర,
గీ. మునులు ముందును భూతాళి ♦ వెనుక నడవఁ
గర్మమోటులు రెండుప్ర ♦ క్కలను నడవ
వృషభవాహనుఁ డగుచు వి ♦ శ్వేశ్వరుండు
గరుడవాహనుఁ జూడంగఁ ♦ గదలె నపుడు. 106

గీ. శివుఁడు కైలాసశిఖరి కవలె
ననఁగ నందలివా రెల్ల ననుగమించి
నాను దేవుని జూడంగ వచ్చియున్న
యసురగణములఁ జేరి రత్యాసనమున. 107

ఉ. వారును నీవు నేకమయి వాహినులట్టులు, భక్తిగౌరవో
దారతరంగపంక్తులు వ్యాకరణాంతరసీమల వెల్లివాఱ నో
ఙ్కారము వేదమూలము జగన్నిలయంబును సర్వసృష్టిసం
హారకరంబు నాహరిహరాత్మకతత్త్వముఁ గాంచి యుబ్బుచున్.

శ్లో. జయ దేవ జగన్నాథ! జయ రుద్ర జనార్దన!
జయ విష్ణో! సరోజాక్ష! జయ శంభో! త్రిలోచన! 109
జయ కౌస్తుభసంపన్న! జయ భస్మవిరాజిత!
జయ శంకర! గౌరీశ! జయ గోవింద! మాధవ! 110
చక్రపాణే జయానన్త! శూలపాణే జయాభవ!
నాను దేవ! మహాదేవ! సనాతన! హరే! జయ! 111

హరుఁడు హరికి దర్శనమిచ్చి పుత్త్రవర మొసఁగించుట

గీ. అనుచు నుతియించుచుండ వాహనము డిగ్గి
యాశ్వరిం గూడి తన చెంతకేగుదెంచు
నీలలోహితుఁ గాంచి సద్భక్తి భక్తి
నిలఁగాత్రంబు శిరమున కేలు మోడ్చి. 112

శ్లో. నమ శ్శివాయ శాన్తాయ ప్రణవాయ పరాత్మనే
నమ ఆద్యాయ బీజాయ శబ్దరూపాయ మూర్తయే
మాయాయుక్తహస్తాయ శక్తియుక్తాయ శూలినే
విశ్వాయ విశ్వనాథాయ విశ్వకర్త్రే నమోనమః. 114

చ. అనుచు నమస్కరించి నిగఽమాగమమూర్తి నిను న్నుతింప నె
వ్వనితర మీశ్వరా!హృదయఽపద్మమున న్నినుఁ బాదుకొల్పి పే
ర్మిని భజియించుచుంటిని సఽమీహితసిద్ధి నొసర్చి భక్తునిం
దనుపు మనంగ శంకరుఁడు తఽత్కరముం దనకేలఁ బట్టుచున్. 115

క. ఏమిది విపరీతము!నీ
వేమి!తపం బేమి!వరము ఽలిచ్చెడినీవే
కామితసిద్ధికిఁ దాపస
భూమిక ధరియించినావె!ఽభువనాధీశా! 116

చ. తనయునికై తపించువనిఽతామణిరుక్మిణికోర్కె దీర్చుదీ
క్షను దప మిట్లొనర్చితివి ఽకాని,యొసంగితిఁ దొల్లి నీకు నం
దనవర మట్లు తప్పదు జఽనార్దన!నీ కెఱిఁగింతుఁ దత్ప్రస
క్తిని విను మంచుఁ జెప్పఁదొడఁఽగెన్ మునిదేవగణంబు మెచ్చఁగన్.

సీ. తండ్రియానతిని భూఽధరరాజపుత్రి యీ
సతి నాకుఁ బరిచర్య ఽసల్పుచుండఁ
గృతయుగాదిని నేను ఽజితమానసుండనై
నిశ్చలం బగుతఽపోనిష్ఠ నుంటిఁ
దనమనోరథసిద్ధి ఽదలఁచి యింద్రుండు నా
తప మణంపఁగఁ బుష్పఽధన్వు నంపఁ
గుఱిచేసి నాపైని ఽగుసుమాస్త్ర మాతండు
పఱపి నాకోపాగ్నిఽ భస్మమయ్యె

గీ. అపుడు దానికిఁ గారణఽ మాత్మఁ దలఁచి
నాకలోకేశు నాలోచఽనంబు తెలిసి
నిరపరాధుండు మన్మథుఽమరణమునకు
జాలిపడుసంతలోఁ బద్మఽసంభవుండు. 118

వ. అతిరయంబున హంసవాహనారూఢుండై నాసన్నిధి కరుదెంచి
బద్ధాంజలియై. 119

చ. జరిగినదాని కిప్పుడు విచార మదేల మహేశ్వరా!రతీ
శ్వరుఁ డశరీరుఁ డయ్యు సుమసాయకుఁడై త్రిజగంబులందు సం
చరణ మొనర్చి కామపురుషార్థము నిల్పఁగ,భూమిపై మహా
పురుషునిపుత్రరత్న మయి పుట్టివెలుంగ ననుగ్రహింపుమీ! 120

చ. అని నను వేఁడ మే లనుచు నప్పుడె తొంటివరంబు దీరఁగా
ననుమతి యిచ్చి,ద్వాపరమునం దభిజాతులు రుక్మిణీజనా
ర్దనులమనోరథంబు ఫలితంబుగఁ బుట్టెడు భూమి నంచుఁ ద
క్కనవర మిచ్చినాఁడ,నెఱిఁగించితిఁ గాని యెఱుంగవే హరీ? 121

శివుఁడు దేవాదులకు విష్ణుతత్త్వ మెఱిఁగించుట.

క. అని పలికి హరుం డచ్చటి
మునివరగంధర్వసురసమూహము వినఁగా
వినుతించె విష్ణుతత్త్వం
బనితరవేద్యంబు సచ్చిదానందంబున్. 122

చ. కనులకు గోచరించునది గాక మఱొక్కటి లే దటంచు నీ
కనఁబడుదానికిం బ్రకృతి కారణ మంచును దేహభిన్నుఁడై
తనరును వేఱొకం డనుచుఁ దద్వ్యతిరిక్తుఁ డొకండు కర్తయం
చును వివిధంబుగాఁ దలఁచుచుందు రెఱుంగక విష్ణుతత్త్వమున్. 123

చ. "అనవరతంబు నీవు కనులారఁ గనుంగొని వీనులారఁగా
విని మనసారఁగా ననుభవించిన దెల్ల నశించు దీని నం
తను వెలయించు నొక్కపరతత్త్వమె సత్య"మటంచు నెంత చె
ప్పిన విపరీతవాద మని వీఁడె పల్కఁడె?వేత్త పల్కునే? 124

చ. తెలియఁడుగాక మందమతి దీనిరహస్యము, తెల్పి యిందుఁ
గలిగిన దీని కంతకును గారణ మొక్క ...యుఁడీ తెలుపఁ
దలఁపఁడె? లేకయున్న వివి... బగునే ... మూపనం
కలితచరాచరాత్మకజగంబు ... యుప్పతిల్లునే? 125

చ. కదలునె గంధవాహుఁడు ... ?
బొదలునె కర్మసాక్షి? శశి పొల్చునె? భూ... ?
చదల నుడువ్రజంబు దిగజాలిక నిల్చునె? యగ్ని ... నే?
యుదధులు వేల నా...నె? య... నే? 126

చ. అవగత మైనవిశ్వమున కంత కనాది యనంతుఁ ...యుం
భువు విభుఁ డాదివిష్ణు వగుమూల, మతండు గుణాత్ర...కం
బవునిజమాయఁ జొచ్చినఁ దదవ్యక్త శక్తిని ...
భవభువనంబు లేర్పడియె మాయి యటందురు ... .

క. ఆవిష్ణువుసత్వాంశం
బీవిష్ణువు, తామసాంశ మేను, రజోంశం
బావిధి, సృష్టిస్థితిలయ
భావన మే మందు మిదియ పరమార్థ మగున్. 128

ఆ. ఆదివిష్ణు వనఁగ నాపరబ్రహ్మంబు
సర్వసంగతుండు సర్వసాక్షి
ప్రత్యగాత్మ మైన పరమాత్మ ...
కర్మభోక్త యైన కర్త యతఁడె. 129

సీ. అతఁడు సహస్రశీర్షాక్షి సహస్ర స
హస్రపా దోరు సహస్రభుజుఁడు,
అతనిమూర్ధంబున నాకాశ ముదయించె
నగ్నిం ... లుదయించె ...,

అతనికన్నుల సహస్రాంశుండు జనియించెఁ
చిత్తంబునం బుట్టె శీతకరుండు,
అతనిప్రాణంబున ననిలంబు పుట్టెఁబా
దంబుల ధరణి; శ్రోత్రముల దిశలు,

గీ. అతనివదనభుజోరుపాదతలమందు
వరుసగాఁ బుట్టె నాలుగువర్ణములును
బంచభూతంబు లాతనిప్రకృతు లట్టి
విశ్వరూపుం డతండు సర్వేశ్వరుండు. 130

సీ. విశ్వవిశ్వవ్యాప్తివిష్ణుఁ డయ్యె నతండు
హరి యయ్యె హరుఁ డయ్యె సంహరణశక్తి,
నారసంవాసియై నారాయణుం డయ్యె
శంకరుం డయ్యె శివంకరేచ్ఛ,
విధివిష్ణురుద్రప్రవృత్తిఁ గేశవుఁ డయ్యె
నింద్రియేశత హృషీకేశుఁ డయ్యె,
వేదత్రయక్రమవిధిఁ ద్రివిక్రముఁ డయ్యె
నీశ్వరుం డయ్యె భూతేశుఁ డగుట,

గీ. వివిధవిద్యలు గాంచి గోవిందుఁ డయ్యె
సమధికానందమూర్తియై శంభుఁ డయ్యెఁ
ద్రిజగదావాసమై వాసుదేవుఁ డయ్యె
నణు వగుచు వామనుం డయ్యెఁ బ్రజ్ఞాన మయ్యె. 131

గీ. అతనిమహిమను వెలసినయఖిలజగము
లతనియందె విలీనంబు లగు నిజంబు,
సర్వవిధకార్యకారణజాత మైన
యాతఁ డొక్కండె తథ్య మసత్యంబు మిథ్య. 132

క. తనయందు జీవరాశిం
గనుచుం దను జీవరాశిం గనుచుం దనుఁదాఁ
గనువాఁడు నేన నేనే
యనుకొని బ్రహ్మాహ మస్మి యని సుఖయించున్. 133

క. ఇది యాదివిష్ణుతత్త్వం
బిదియే వేద్యంబు దీని నెఱిఁగినయతఁడే
మది దన్నుఁ దా నెఱింగెడు
నది జీవన్ముక్తి యందు రాద్యమునీంద్రుల్. 134

-హరిహరైక్యప్రశంస-

క. హరుఁ డిట్లు చెప్ప నందఱు
హరి హర కేశవ శివా జనార్దన శంభూ!
పరతత్త్వజ్ఞానంబునఁ
జరితార్థుల మైతి మనుచు సంతోషమునన్. 135

వ. సర్వజ్ఞుం డగునమ్మహేశ్వరుం డుపదేశించినపరమాత్మతత్త్వం బంత రంగంబునఁ జింతించుచు హరిహరాత్మకపరమాత్ముని కనేకసాష్టాంగ నమస్కారంబు లాచరించి పరమానందవికసితవదనారవిందులై చేతులు జోడించుకొని నిలిచి రంత నీశ్వరుండు మఱియు వారి నెల్లర నుద్దేశించి— 136

ఉ. వినుఁడు శివుండు విష్ణు వను భేదము లే దని నమ్ముఁ డీజనా
ర్దనుఁడును నేను నొక్కటి యథార్థ, మితండు తపంబున న్ననుం
గనినది లోకసంగ్రహముగాఁ దలపోయుఁడు, కృష్ణుఁ డేమి! నం
దనుఁ గనుకోరికం దప మొనర్చుట యేమి! నిజం బెఱుంగుఁడీ!

వ. అని సదాశివుండు తమయేకత్వం బెఱిఁగించినంత సకలదేవదేవ యోనియోగీంద్రమునీంద్రు లందఱు నైకకంఠ్యంబుగా హరిహరాత్మ కతత్త్వం బిట్లు స్తుతియించిరి. 138

శ్లో. సర్వాణి శివనామాని విష్ణునామాని సర్వశః
అర్థత శ్శబ్దత శ్చాపి నాస్తి తేషాం భిదా క్వచిత్, 139
మహేశ్వర శ్శివ స్సాక్షా ద్విష్ణు స్స్యా జ్జగదీశ్వరః
జనార్దనో హరి స్సోఽయం రుద్ర ఏవ జనార్దనః 140
అనయో రంతరం నాస్తి ద్వా వేతౌ పరమేశ్వరః
పరం బ్రహ్మ పరం ధామ పరమాత్మా హరో హరిః,
శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే
మహావిష్ణుస్వరూపాయ మహితాయ నమోనమః 142

గీ. అనుచు వినుతింప నీశ్వరుం డాలకించి
భక్తవరులార! మీకిదే పరమధనము
సర్వతపములు జపములు సకలవిధులు
నిదియె, మోక్షంబునకు మార్గ మిదె నిజంబు. 143

చ. హరి పరమేశ్వరుం డొకఁడె యందఱికోర్కెలు తీర్చువాఁడు,స
స్స్మరణమె చేయుచుండుము సదా మది నీతఁడు నేనుఁ గాన సు
స్థిరమతి భక్తియోగనిరతిన్ భజియింపుఁడు ముక్తికాంక్షమైన్
బరమస్వరూపబోధి శరణాగతవత్సలు నాదివిష్ణువున్. 144

క. అని పలికి వారి కందఱి
కిని ఘనసాసతి నొసంగి కృష్ణునిభుజముం
గొని యేగు మింక నేనుం
జనియెద నని చెప్పి వెడలె సగణుం డగుచున్. 145

గీ. అంతఁ గృష్ణుండు శంకరు నాత్మఁ దలఁచి
భక్తిపారబ్ధిఁ జిత్త ముప్పొంగుచుండ
బాగు మించినత్రోవనే మరల బదరి
కాశ్రమముఁ జేర గరుడవాహనము నెక్కె. 146

క. అని చెప్పిన వైశంపా
యనమునిఁ గని కౌరవాన్వయాభరణుం డా
జనమేజయుండు యదునం
దనుపిమ్మటివృత్త మెఱుఁగఁగోరెదలఁతు ననుటయున్. 147

ఇది
బ్రహ్మసూత్రార్థదీపికారజోఽన స్తర వివాహాసంస్కృత కృతికర్తయు
శ్రీ చర్ల బ్రహ్మయశాస్త్రి గురువరకరుణాధీతపాణినీయుఁడు
శ్రీ మంథా చెన్నయశాస్త్రి గురుపాదకరుణాధీతోత్తర
మీమాంసుఁడునగు మల్లాది సూర్యనారాయణశాస్త్రి
రచియించిన యాంధ్రభవిష్యపర్వమునందు
చతుర్థాశ్వాసము.

ఆంధ్రభవిష్యపర్వము.

పంచమాశ్వాసము.

శ్లో. సన్మయంకల్పితాజాండః, తన్మయంచిన్మయంమహః
లీలాప్రశమితాధర్మం, కృష్ణస్త్వాంస్మరామ్యహమ్. 1

వ. దేవా! వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

గీ. వాసుదేవుండు బదరికావనమునందు
జాహ్నవీతీరపావనాశ్రమములందు
భక్తిపరవశులైనతాపసులకోర్కి
సంతసంబునఁ గొన్నివాసరము లుండె. 3

వ. ఆసమయంబునఁ బౌండ్రకరాజస్థానంబున. 4

పౌండ్రకునిగర్వోక్తులు

ఉ. పోరికిఁ బేరుపడ్డబలుపోటరి రాజుల నోర్చి వారికై
వారము లందుమేటి యదువంశజిగీషువు వాసుదేవుఁడ
న్పేరిడుకొన్నమచ్చరి వివేకవిహీనుఁడు పౌండ్రకుండు దై
త్యారి నణంచుపూన్కి మెగయన్ సభవారలఁ గాంచి యిట్లనెన్.

చ. ఇలఁ గలరాజు లందఱి జయించితిఁ గాన్కలు గొంటిఁ గాని వృ
ష్ణులు పొగరెక్కి నాకడిమిచూడక యుండిరి కృష్ణు నమ్మి, యా
ఖలుఁడును శంఖచక్రములుఖడ్గగదాధనురాదిసాధనం
బులు నెద నమ్మి గర్వమునఁబొంగుచు నన్ను గణింపఁ డెయ్యెడన్.

ఆ. పులిని బోలఁ జూచి తెలివితక్కువనక్క
వాత లెట్టుకొన్నరీతి నతఁడు
నన్నుఁ బోలఁ జూచి నావాసుదేవుఁడ
న్పేరు పెట్టుకొనియె నీతిమాలి.

సీ. అస్థినిర్మిత మైనకయతనిశంఖం బీడె
సహజ మైనట్టినాకశంఖమునకు?
పాతగిల్లినవానికరోతచక్రం బీడె
సరికొత్త దైననాకచక్రమునకు?
మొక్కపోయినవానికమొద్దుఖడ్గం బీడె
కడవాయిదేలునాకఖడ్గమునకు?
తుప్పుపుట్టినవానికచిప్పిడిగద యీడె
నూతనం బైననాకచేతిగదకు?

గీ. కొమ్మువింటికి సద్వంశకజమ్మువింటి
కేమిపోలిక? చెప్పెడిక దేమి యింక?
నాదుపరమాయుధంబులకయాదవేంద్రు
మట్టుపెట్టెదఁ దప్ప దీకమాట నిజము. 8

చ. వసుధను వాసుదేవుఁ డనఁకబౌండ్రమహీంద్రుఁడ నేను గాక యా
తనుకులమారిగోపవనితావిటధూర్తుఁడు వాసుదేవుఁడే? *
యసమపరాక్రమార్జిత జకయంబుల నేనును జక్రపాణి నా
పసులను మేప డొంకిగడక పట్టిన మూతఁడుఁ జక్రపాణియా? 9

గీ. కన్ను గానక కృష్ణుండు కత నెన్నఁగక
న న్నెఱుంగక వర్తించుకచున్నవాఁడు
వాని నేఁ జక్కఁబెట్టెదఁకగాని యిప్డు
సభ్యులార! వినుండు నాకశాసనంబు. 10

చ. ఇది మొద లెల్లవారలు నకహీనబలు న్నను నొక్కనిన్ మహీ
విదితుని వాసుదేవుఁ డనికపిల్వఁగ నొప్పను,గానికృష్ణు దు
ర్మదు నిఁక వాసుదేవుఁ డనకరా దిది తప్పితి రేని మీకుఁ ద
ప్పదు పదివేలనిష్కములకబంగరుదండుగ చెప్పితిం గదా! 11

* తనుకులమారి గొల్లతలదాసుఁడు చోరుఁడు వాసుదేవుఁడా? పా. అం.

చ. అనుడు సదస్యులందు సచివాప్తపురోహితు లెల్ల మేలు మే
లని యెలుఁగెత్తి యాజ్ఞఁ గొనియాడిరి, శూరులు కొంద ఱేము వి
ష్ణునిపయి కెత్తి వత్తు మనఁజొచ్చిరి, కొందఱు రాజు ఱేమిశా
సన మని సిగ్గు చెందియును జల్లగ నూరకయుండి రత్తఱిన్. 12

గీ. సకలలోకవిహారి తాపసికలమారి
తత్త్వవిజ్ఞాత లోకవృత్తాంతవేత్త
నారదమహర్షి కైలాసనగమునుండి
వచ్చి యచ్చట దర్శన మిచ్చె నంత.

నారదుఁడు పౌండ్రకుని నిరసించుట

ఉ. అందఱు వేచి భక్తివినయంబుల మ్రొక్కుచు మౌనిదీవనల్
పొందఁగ, నాతిథేయవిధిపూర్వకముగా మునినాథుఁ బైఁడిగ
ద్దెం దగ నిల్పి పౌండ్రకుఁడు దేవమునీశ్వర! నీవు పోనిచో
టెందును గల్లఁ బో దనుచు నెంచితి నీ కొకమాట చెప్పఁగన్.

చ. అని మది సిగ్గు లేక తమయంతర మేని యెఱుంగ కాతఁడో
మునివర! నీవు నిత్యమును బోయెడిచోటుల నెల్లఁ బౌండ్రకుం
డనునరనాథుఁ డొక్కఁడె సమస్తజగంబున వాసుదేవుఁ డీ
జనపతి చక్రపాణి యని శార్ఙ్గి యతం డని చెప్పుచుండుమా! 15

చ. మహితుఁడు భూతలేంద్రుఁ డసమానయశోరుచిరప్రతాపధూ
ర్వహుఁడు విశిష్టరాజకులపావనవర్తనశత్రుదుర్మదా
పహుఁ డత డొక్కఁడే యనియు "పౌండ్రమహీశసమాన కేశ్వరో
వహి" యనియున్ సమస్తభువనంబుల నెల్లెడఁ జాటిచెప్పుమా!

క. సమయజ్ఞుండవు గావున
సమయమునకు వచ్చినావు సంతస మయ్యెన్
శ్రమ యిచ్చితి సంయమివర! 17
క్షమియింపుము తెలుపు మీనిజస్థితి జగతిన్.

చ. కలఁ డనుకొంకు యాదవుని గన్గొని వేఱొకవాసుదేవుఁడే
యిలపయి, నాదుపేరు ధరియించినయాతఁడె, సౌర్యశౌర్యదో
ర్బలముల వాఁడు నాకు సరివచ్చునె? సరికిఁ బిల్చి చెప్పఁగా
వలయునె? వాసుదేవుఁ డనఁగ నొక్కఁడె నీవును నల్లనొల్లనిన్. 18

సీ. అశ్వసందోహమా హతవాయువేగంబు,
కరియూథమా మహాగంధసింధురంబు,
స్యందనవ్యూహమా సర్వతోగమనంబు,
భటసంఘమా కాలభటనిభంబు,
ఘనరాజబృందమా గాంగేయకల్పంబు,
శస్త్రాస్త్రజాలమా సారతరము,
సచివాప్తవర్గమా సర్వసమర్థంబు,
కాలమా యుద్ధానుకూలతమము,

గీ. ఇన్నిటం జేసి నేఁ డెల్లి యెత్తి వెడలి
కృష్ణుతో వృష్ణివంశంబు గీటణంచి
ద్వారకాపురిఁ గాల్పించి తెరలి వత్తుఁ
జెప్పు మీమాట కనఁబడ్డజీవి కెల్ల. 19

వ. అన విని నారదుం డశ్రావ్యదురాలాపనిరాసనసూచకంబుగా నపహ
సించి. 20

చ. హరిహరి! యెంతమాట వినవచ్చె? నిదెంతటిదుస్సహార్తమో?
యరి యగుఁ గాక నీకు హరి యైనను నీ విటు లాడవచ్చునే?
సరసిజనేత్రుమీఁదఁ బగఁ జాటినమాటలపాప మంతయున్
సరసిజమిత్రుమీఁది కెగఁజల్లినదుమ్మయి నీతలం బడున్. 21

ఉ. ఎక్కడివాసుదేవజగదీశ్వరుఁ డెక్కడినీవు పౌండ్రకా!
యక్కట! క్రొవ్వి యిట్లు తెగనాడుదె? యెత్తిన వెండి వత్తువే?
కుక్క మొఱుంగుఁ గాక మదకుంజరముం గని చెంత కేగునా?
తక్కక యేగెనేని మఱి దానికరాహతిఁ దప్పి వచ్చునా? 22

గీ. సర్వలోకంబు తనయందు సర్వమందు
తాను నుండుట, వసుదేవతనయుఁ డగుటఁ,
గేశవుఁడు వాసుదేవుఁడై కీర్తి కెక్కెఁ
దలఁచుకొమ్మర్థ మాపేరు తగునె నీకు? 23

గీ. చక్రి యని శార్ఙ్గి యని కొంకు జంకు లేక
కాఁకుకూఁతలు కూసెదు గాని నీవుఁ
జక్రివై తేని కుమ్మరిచక్రి కాఁడె?
తొండ మున్నంత దోమ వేదండ మగునె? 24

గీ. పట్టుఁ బగ్గాలు లేకుండ ♦మిట్టిపడిన
యతిదురాత్ములు నరకాసు♦రాదిఖలుల
కెట్టిదుర్గతి పట్టెనో♦యెఱుఁగవొక్కొ?
నిఖిలజగదీశు నెదిరింప♦నీతరంబె? 25

చ. పలుకులు వేయు నేల విను♦పౌండ్రక! నీవును నీబలంబులున్
శలభములట్టు లాభువన♦శాసనుకోపలయానలంబునన్
మలమల మాఁడిపోవుదు ర♦వాంతముగా నిది నిశ్చయంబు, పె
ద్దలు నినుఁ జూచి నవ్వుదురు♦తప్పదు, పాపిమ్మిఁకఁ జెప్ప నేటికిన్?

క. అని పలికినఁ బౌండ్రుఁడు మదిఁ
గనలియు నేమైన నెదురు♦గాఁ బల్కిన న
మ్మునిని కోపించి శపించెడు
ననుభయమున శాంతచిత్తుఁ♦డై యుల్లసియెన్. 27

క. శాపాయుధుండ వని నేఁ
గోపము దిగమ్రింగి యూర♦కుంటి మునీంద్రా!
యీపాటి కేగు మీ రని
చాపలమున నతఁడు కొల్వు♦చాలించి చనెన్. 28

నారదుఁడు పౌండ్రకు నవినయంబు కృష్ణునకుఁ జెప్పుట.

ఉ. నారదుఁ డంతఁ గామగమనంబున శ్రీహరి యున్నచోటికిన్
జేరి ముకుంద! యే మనుచుఁ జెప్పుదుఁ బౌండ్రకుఁ డను దుర్మదాంధుఁడై
ద్వారకమీఁది కెత్తి చనుదెంచెడి యంచును బాటుమంచు నన్
గోరినవాఁడు, వానిచెడుకోర్కులఁ జెల్లుబడౌనెయొఁ గన్నముల్. 29

గీ. వాసుదేవుండ నే నని వాఁడు తనను
శంఖచక్రగదాఖడ్గచాపములకుఁ
బాంచజన్యాదిసంజ్ఞ లేర్పఱచుకొనియెఁ
జిత్ర మిది వాఁడు నొకశబ్దకస్పృష్టికర్త. 30

క. అతని దురాలాపంబులు
ప్రతిహతముగ దుష్టగర్వపరిహారముగా
క్షితిపతులయెదుట దూషిం
చితి నైనను మొండి కేమి సిగ్గు? మహాత్మా! 31

చ. అనుడు మురారి యా మని నిజమాబలసర్పితు పుష్టచింతసం
బును మును నే నెఱుంగుదు సపూర్వము గా దిది తాపసోత్తమా!
కనియెదు గాక రేపటని కాయము ముక్కలు ముక్కలై పడన్
వినియెదు గాక నన్ను తఁడు పేర్మి నుతింపఁగ నింద్రుకొల్వునన్.

ఆ. అనిన నమ్మునీంద్రుఁ డానందమునఁ జన
హరియు నాశ్రమంబునందు యుండె
నిచటఁ బౌండ్రకక్షితీశ్వరుం డప్పుడె
జైత్రయాత్ర పురిని బాటించి. 33

పౌండ్రకుఁడు ద్వారకపై నెత్తివచ్చుట.

క. పదివేలరథంబులు ని
ర్వదివేలతురంగ మత్తవారణములు న
ర్బుదపత్తిబలంబులు గొని
కదలె రథం బెక్కి చక్రఖడ్గసంయుతుఁడై. 34

చ. అతనికిఁ దోడుగాఁ గదలి రంగబలంబులఁ గూడి శౌర్యద
ర్పితు లగు నేకలవ్యపృథివీవరముఖ్యనరేంద్రు లప్పు డు
ద్ధతగతి వాహినుల్ నడవ ధారుణి కుంగినచోట్లు వారణ
ప్రతతులదానధారల భరంబున వాహిను లయ్యె వింతగన్. 35

చ. ఇనుఁ డపరాద్రి కేగు నతి కెల్లబలంబు నగంబు మేర దాఁ
టెను, భటు లంత నెత్తుదివటీల వెలుంగు దినేశకాంతియై
యనువు పడంగ రేయి పగలయ్యెను, మృత్యువు జుట్టుపట్టి యీఁ
డ్చినగతి దండు లన్నియును జెచ్చెర సాగె నవార్యవేగమై. 36

ఉ. ఘోరతరాస్త్రశస్త్రములు గుప్పలువోసినబండ్లు వెంబడిన్
వారణయోధవార మిరువంకల నాశ్వికకోటి ముందు నొ
ప్పారఁగ నర్ధరాత్రి మగునప్పుడు పౌండ్రకుఁ డు ద్వారకాముఖ
ద్వారము డాయ వచ్చి నృపవర్గము నచ్చట నిల్పి యిట్లనెన్. 37

ఉ. మీరును మీబలంబులు సమిద్ధబలోద్ధతిఁ బశ్చిమాదిక
ద్వారము లాక్రమింపుఁ డనివారణ మే నిటు లేగి యుత్తర
ద్వారము ముట్టడించెదఁ బదం డని తాఁ జనె మేరుధీరుఁడై
వీరభటాహతప్రథనభేరులు మ్రోఁగుచునుండ నత్తఱిన్. 38

చ. అది విని పౌరవర్గ మకటా! యిది యే మని భీతి నొందఁగా
యదుకులవీరశేఖరు లహో! కుటిలాత్ముఁడు పౌండ్రరాజు దు
ర్మదమున వచ్చె నంచుఁ బురరక్షణసాధనతీవ్రచిత్తులై
కదలిరి నాల్గువైపుల కఖండరుషారుణభీషణాస్యులై. 39

వ. ఆసమయంబున. 40

గీ. "పరభయంకరపౌండ్రకవాసుదేవ
భూతలేశుండు మీతోడఁ బోరవచ్చె
వెడలి రం డింక యాదవవీరులార!
రానిచోఁ గప్ప మంపించి బ్రతికిపొండు." 41

చ. తలపడ, వానిసేనలు యథాతథలై చెదరంగ నంపవా
నలు గురియించి వానియెదనాటఁగ వాఁడిశరంబు లేసి ని
చ్చలముగఁ జొచ్చెఁ బౌండ్రుఁ డసియసాత్యకి పెట్టినబొబ్బతోన మూ
ర్ఛిలి ఇడిలేచి వాఁ డతఁడ చే గుఱిచేసి శరంబు లేసినన్. 46

చ. అనుమచారు నైపుణిఁ దర్దాసగముల్ తెగఁగొట్టి యొక్కము
ల్కిని గాని వానివి ల్లతికిఁ కేతన మాతఁడు గూల్చునంతలో
వెనుకను వచ్చినట్టి పరసేవబలంబు హాలాయుధంబుతోఁ
దునుముచు వచ్చి తమ్మునికిఁదోడయి నిల్చెను రాముఁ డయ్యెడన్.

క. ఇచ్చటికయ్యపువార్తల
నచ్చుపనడి యోధలవ్యగ్రదరసంబున వే
చొచ్చిరణాగంగ మంతటఁ
బచ్చలవిమలప్లు బాణశిఖి గురియింపన్. 48

ఉ. ఆనడి కాంగలేక భయమందుచుఁ బర్విడు యోధవర్గముం
బ్రోవకుఁ దెచ్చుసారణుఁడు శోద్ధుడఁగా నిశితాదివిరు లే
పావహిలంగ వాని కెదుర్గైయని చేయుచునుండఁ బౌండ్రధా
త్రీవిభు నడ్డగించె బలదేవుఁడు సాత్యకిఁ గూడియుద్ధతిన్. 49

చ. ఉరవడి నుగ్రసేనుఁ డప్పుడొరి నిషాద! ధనుశ్శరంబులం
గరముల బట్టినంతనె మగంటిమిఁ దీరినబంట వౌదె? నూ
కర ముదుకోల లబ్బె నని గంధగజం బగునొక్కొ? నీదుపో
తర మణఁగింతుఁజూడు మని దారుణబాణము నొవ్వ నేసినన్. 50

చ. అది యెద నాట నొచ్చియు లయాంతకుఁడైఁ యతఁ డుగ్రసేను ని
ష్ఠురపటుసాయకంబుల నశాగతచాపవరూథుఁ జేసి మే
నదరఁగఁ జేర్చి నారగునట్టులు త్రొమ్మున నమ్ము గ్రుచ్చి యో
ముదుసలి! చాలునా యనఁగ మూర్ఛిలి లేచి యతండు పెన్గదన్.

గీ. విసరె నది వేఁకలవ్యుని♦విల్లు పట్టి
యరద మగలింప సత్యఁడెక్కె♦నన్యరథము
నితఁడు వేఱొక్క విల్లందె♦నింతలోన
నిరుబలంబుల పోరాట♦మెచ్చుచెందె. 52

చ. మునుమిడి కామపాలుఁ డరి♦భూపతిసేనలఁ దున్నుమండఁ బొం
డ్రిని జలపట్టి సాత్యకి ప♦టుప్రదరంబుల నొంచుచుండె, హా
ర్దినపగ నుద్ధవుండు మద♦సింధురలీలఁ గలంగి పోయినా
యనిబలగంబులన్ జదుప♦నాఁడు శాంబ్రుఁడు మేను దాఁకెనాన్.

సీ. అయి దేసిముల్కుల♦నక్రూరు హార్దిక్యు
"బ్రతుకు జీవా! యనుచుఁ ♦ [illegible]" నగుచు
దశసాయకములను నుద్ధవుఁడు "కృష్ణా! మును
పురము దిక్కై పాఱి♦పోవఁ" నగుచు
తొమ్మిదిక్రూరభ♦ల్లమ్ముల సారథిం
దరదంబుపై ద్రొబ్బ♦[illegible] నగుచు
తొంబదికోలల♦తో నుగ్రసేనుండు
వసుదేవుఁ బడఁబొ♦డుచును నగుచు

గీ. కాఱుచిచ్చనఁగాఁ బొలి♦కలను గుబుర
కడలఁ బుంఖానుపుంఖంబు♦గాఁ బ్రచండ
శరపరంపర లడరింపఁ ♦బరువులెత్తఁ
బడుచు లేచుచు యాదవ♦భటగణంబు. 54

గీ. ఇట్లు వార్ష్ణేయబలముల♦యే పణంచి
సింహగర్జన మొనరించి,♦సీరపాణి
సాత్యకియు నేరి? యని జయ♦శంఖ మూఁదఁ
బౌండ్రుఁ డది విని యుత్సాహ♦భరితుఁ డగుచు. 55

ఉ. ద్వారకవాటముల్ నగరి♦వాకిటనల్వురు పెల్లగించి ప్రా
కారపుకోడ కొట్టి పరి♦ఖం బడఁద్రోసి యవారణంబుగా
ద్వారక కొల్లగొట్టి యదు♦వల్లభమేడలు గూల్చి తద్ధనా
గారము లెల్ల దోఁచుకొన♦గాఁ జనుఁడీ యని చేయి వీచినన్. 56

వ. సహాయభూపతు లానన్న యెఱిఁగి తమతమబలంబులం బురికొల్పి నంత నవి యెల్ల వివిధసాధనసమేతంబులై పఱచి యొక్కుమ్మడి తూర్పుద్వారంబు కూలఁగొట్టి కోటలోపలఁ జొచ్చె నప్పటియాదవ బలంబులహాహారవంబులు పెడబొబ్బలు వీరాలాపంబులు విస్ఫారంబులు భేరీభాంకారంబు లాకాశకుహరం బగలింప నమ్మహాసంకుల నినాదం బాలకించి సాత్యకి రోషవిషాదవికలాంతరంగుండై యాదెసఁ దిరిగి చూచి. 57

మ. అవురా! యెంతపరాభవంబు? నగర♦ప్రాగ్ద్వారముం గొట్టి శ
త్రువు దుర్గంబునఁ గాలుపెట్టెనె? యదు♦ద్రోహంబు గావించి మృ
త్యువువాతం బడకుండఁ బౌండ్రుఁడుఁ డీక నిం♦దున్నిల్చునే? నేను శా
త్రవనిర్మూలము చేయకుండఁగ బలి♦ధ్వంసి న్నిరీక్షింతునే? 58

చ. అని పటుకోపవేగమున♦నచ్చటికిం గరదీపికాళి వె
ల్గున సరసంబునం జని ని♦లుండు నిలుండు దురాత్ములార! కృ
ష్ణునిపురి నర్ధరాత్రమునఁ ♦జొచ్చినదొంగలు మీ కిదే ఫలం
బని గురునిం దలంచి యని♦లాస్త్రము నుద్ధతి నేసె నేసినన్. 59

ఉ. బాపుఁడ మద్భుతంబు నగు♦వానికిఁ బాళక శత్రుసైనికుల్
బూపగుదూదియు నైగిరి♦పోయి నలుంగడ నెందు కూలియే
మైరో రెఱుంగరా, నపుడు ♦యాదవవీరులు తక్కుమూఁక నే
పారఁగ నద్దలించుటయుఁ♦బౌండ్రుని సాత్యకి దాకి యిట్లనెన్. 60

ఉ. పౌరుషశాలివే పెట్టికి♦పందవు దొంగవు గాక? యానిసిన్
ద్వారక దోఁచుకోఁ దలఁచి♦వచ్చితె? నీతల గొట్టి కట్టెదన్
ద్వారమునందు చూడు మని♦దారుణబాణము లైదు కూర్చి నిం
డారఁగ లాగి యేయ నతఁ♦డా శరములు తెగఁగొట్టి యిట్లనెన్. 61

సీ. సాత్యకీ నీకునుర శరములా? గోపృను
మగుసఁ జంపినబంటు♦మాయలాఁడు
యుద్ధంబు వచ్చు నం♦చూహించి ముఁదుగా
ద్వారకాపురము నీ♦తలకు నెత్తి
కైలాసగిరికిఁ బి♦క్కజలంబు చూపెనే?
కుజ్జకుఁకవు నీవు♦కోట గాతె?
కోట గొట్టితి నన్న♦మాట దక్కిన నేమి?
మన్నామ-చోరుండు♦మడియకుండె

గీ. అట్టిమెడ నిన్నుఁ జంప నే♦మగును? పొమ్ము
వద్దు వద్దుండు పౌండ్రిక♦వాసుదేవు
చేతిలో నీవు చచ్చిన♦రీతి తెలిసి
గొల్లభామల మిండఁడు♦కూలుఁగాక. 62

వ. అనిన విని సాత్యకి పట్టరానికోపంబునఁ బెదవు లదర మొగంబు జేవురింప నాకర్ణపూర్ణశరాసనుండై 63

ఉ. కాలము తీరె నీకు, నినుఁ♦గాకులు గ్రద్దలు పీఁకునంతకున్
బ్రేలెదు గాక, నీవు నొక♦వీరుఁడవే? పురి దొంగపోటుగాఁ
గాలిడినంతనే గెలుపు♦గాంచితివే? జగదీశుఁ దిట్టునీ
నాలుక యూడి క్రిందఁబడె♦నా? యని కర్కశకాండ మేసినన్. 64

క. నెత్తురు గ్రక్కుచు నించుక
తత్తఱపడి పౌండ్రుఁ డపుడు♦దారుణకోపా
యత్తుఁడయి యమ్ము చేకొని
సత్త్వజీ బలరాముఁ డచటి♦కరుదెంచుటయున్. 65

గీ. ఏకలవ్యుండు చెచ్చెర నేగుదెంచి
కోపితాత్ముఁడు నసహాయ్యు నౌకౌద్ర మెసఁగ
నప్పు డారెంపుకంటుల మాహవంబు
భువికి దివికిని గూడ సంబ్బురముగాఁ ల్చె. 66

వ. సాత్యకిపౌండ్రు లొండొరులకొండొరు లేసి పోక శస్త్రాస్త్రంబులఁ బోరిపోరి విర
ఘులై నేల కొఱుక శక్తిగదాతోమరంబుల శక్తికి మీఱఁ బోరాడి
పోరాడి కాయాపాయంబు లెఱుఁగక యనూయాగ్రహంబుల నంత
రంగంబు లల్లాడ మల్లయుద్ధంబునకు దిగి చేతిదెబ్బలు పిడిగుద్దులు
మోఁకాలిపోట్లు తన్నులు సందుపట్లునుంగా నోడ లెఱుఁగక క్రిందఁ
బడుచు మీఁదఁబడుచుఁ ద్రొక్కుచుఁ జిక్కుచుఁ బెడగాలుపట్టి
గొట్టుచుఁ బెడగేలుపట్టి దొర్లించుచు ధూళిధూసరితాంగులై
స్వేదధారలు రక్తధారలుం బొరఁగ నెడతెగక యార్చుచు నిరు
బలంబులు నెఱఁగుపడి చూచుచుండ గెలుపోడులు లేక యలసి
సొలసి చేతియుక్కి ప్రక్కఁగూలఁబడి రయ్యవసరంబున. 67

గీ. రామరావణులట్టులు కాముపాలుఁ
డేకలవ్యుండు పోరాడి రేమి చెప్ప?
సైన్యములు కొంట పార్థవిషాదములకు
నరనిమిషమైన నిలుకడ యబ్బకుండె. 68

గీ. అస్త్రశస్త్రమహాయుద్ధ మెసఁగ నదియె
ముందు లెక్కింపఁదగు, నట్లు పోరుచుండఁ
గొంతవడికి నిషాదులగుంపు మీఁది
కడరుటయుఁ జేసి విగి యచ్యుతాగ్రజుండు. 69

చ. హల మొకచేతఁ బూని ముసలాయుధ మింకొకచేతఁ బట్టి య
ప్పలమునఁ జొచ్చి గ్రుచ్చి యుసవంకలకుం బడలాగి మోఁది య
ప్పాలికల నెల్ల నుంగుల పోగుల నిండఁగఁ జేయునంత మొ
క్కలుఁగు నిషాదరాజు గిద నెక్కొని క్రిందికి డిగ్గి యుద్ధతిన్. 70

చ. హలిపయి కేగుదెంచె నతఁ♦డప్పుడు సైన్యవర్గ మెల్లనితోఁ
దలపడె వీర లిచ్చట గ♦దాసమరంబొనరించి, రక్కసా
విలమతిఁ బౌండ్ర సాత్యకులు♦ వెంచియుఁ బూనిరి మల్లయుద్ధ, మా
చలమును శౌర్యమున్ సమర♦చాతురి వారికి వారికే తగున్. 71

గీ. అమ్మహాద్వంద్వయుద్ధంబు ♦ లద్భుతంబు
లగుట నిరువాఁగు నిశ్చేష్ట♦ మయ్యె నప్పుడు,
అవ్వి కనలేక తారక♦ లంతరించెఁ
జూచుకోరికఁ దలయెత్తె ♦ సూర్యుఁ డంత. 72

(శ్రీకృష్ణుఁడు ద్వారకకువచ్చి పౌండ్రునిం సంహరించుట)

గీ. బదరికాశ్రమమునుండి ♦ బయలుదేరి
గరుడుపై నెక్కి కృష్ణుండు ♦ గడియలోన
ద్వారకాపురిచెంతకుఁ♦ జేరి యచట
నాద మాలించి యుద్ధంబు♦ గాంచ దలఁచి. 73

గీ. వృష్ణియదువీరభటకోటి♦ వేడ్క సొచ్చి
శత్రుయోధబలంబును♦ తాఁపడ మునుఁగ
దిక్కు లెల్లెడ శబ్దంబు ♦ పిక్కటిల్లఁ
బాంచజన్యంబు పూరించెఁ♦ బౌరు లప్పుడు, 74

మ. హరిశంఖధ్వని యాలకించి యదునా♦థా! ద్వారకాపాలకా!
కరుణం గావుము నీపురం బనుచు ప్రా♦ర్థింపఁ, బుత్రాదిసంఘంబు సం
బరముం జూపఁగ, శత్రుసైనికులు కం♦పం బొందఁ, గృష్ణుండు సం
గరరంగస్థలి డిగ్గి భిన్నమగుచుం♦ గ్రావాణంబు లీకెంచుచున్. 75

గీ. తన కని దారకుఁ డప్పుడు
గొనివచ్చినయరద మెక్కి ♦ గురుతరశంఖ
ధ్వని గావించినఁ బౌండ్రుం
డని మాని మురారి నెదుర♦ నరుదెంచె నెక్కెన్. 76

గీ. అపుడు సాత్యకి తేరికి ♦ నడ్డమగుచు
యుద్ధమర్యాద దాఁటుదే ♦ యోద్ధలేని
పోర నను గెల్చి పోవుట ♦ పొసఁగు నీకుఁ
గానిచో నిన్ను ముందుకుఁ ♦ గదలనీను. 77

క. అని గద చేకొని త్రిప్పఁగ
నను జన్ముని బిలిచి కృష్ణుఁ ♦ డాఁగుము నీచె
ప్పినది నిజంబైనను వా
నిని విడువుము తన్మదంబు ♦ నే నణఁగింతున్. 78

క. ఆమాటలు విని పౌండ్రకుఁ
డేమీ! నానుద మణంతు ♦ వే? యింతకు నీ
వేమూలల దాఁగినాఁడవు?
రా మఱి, యణఁచెదవు గాక ♦ రా యని యెదురై. 79

చ. జగతిని వాసుదేవుఁడను ♦ చక్రిని శార్ఙ్గిని నేను గాక నీ
వగుదువె! యావు నెద్దు ముస ♦ లవ్వను బండిని గూల్చినందుకా
మొగుదుచునుంటి వోరి! చల ♦ మెక్కినమాటలు కట్టిపెట్టి నీ
పొగ రణఁగింతు విల్లు గొని ♦ పోరికి సిద్ధము కమ్ము నావుడున్. 80

గీ. మందహాసంబు గావించి ♦ మాధవుండు
పౌండ్రకా! నీదు చిత్తంబు ♦ వచ్చినట్లు
ప్రేలుకొనవచ్చుఁ గాని నా ♦ పేరు విన్న
నింతదుఃఖంబు నిన్నెల ♦ హింసపెట్టు? 81

గీ. కోరుకొన్నది గాదు నా ♦ పేరు నాకు,
కోరుకొన్నను రాదు నా ♦ పేరు నీకు,
కొత్తగా నీవు తగిలించు ♦ కొంటి గాని
పిలిచెనే యెవ్వఁడేని యా ♦ పేర నిన్ను? 82

ఉ. మానవు గాక చక్రి నను మాట వృథాశ్రమ చేసి మోసి చ
క్రానన నోసర్పినట్టి ఘన కార్యము చెప్పుము చూత, మెట్టులో
మానిక నా సుదర్శనముతో సరివచ్చిన వచ్చుఁగాని యీ
బ్యానికి సాటివచ్చునె? యయ్యః ఫలకంబును జక్ర మంచునే! 83

గీ. బ్రతికినా చచ్చినా నీకు వాసుదేవ
పదము చెల్లదురా వెఱ్ఱి పాడెకట్ట!
మాట లింకేల? తుచ్ఛపు నోటిపంద!
నన్ను గెలువు మటంచు బాణంబు విడిచె. 84

చ. అది యొనఁగి చి పౌండ్రుఁడు సదా ఆరథై యజున్నై క్రమంబుగాఁ
బ్రదరము చేసి సారథిఁ దురంగములం దనుఁ గొట్ట నాత్మలో
యమునకి మెచ్చి మొల్క గగనారఁగ శార్ఙ్గము లాగి, తేమసె
ల్లడరఁ బత్రాక సారథి హయంబులు నేలకుఁ గూలనేసియున్. 85

గీ. చక్రరక్షకు లిద్దఱిఁ జావఁగొట్టి
రథము చెక్కలు బడఁగఁ జక్రములు నఱికి
మొనరిదో శార్ఙ్గ మిప్పు డే నెఱుకపడెనె?
యనుచు సర్వాంగఁ బౌండ్రకుఁ డరద ముఱికి. 86

చ. సిరగిరఁ ద్రిప్పి కత్తి పరఁగింపఁగ ముక్కచేసి కృష్ణుఁ డ
య్యరి గద వేయఁ జిప్పి పరిఘాయుధ మేయఁగ రెండుచేసి దు
ర్భర మగుశక్తి పూన్కి విసర న్నదిగాఁ బడఁగొట్టి, యోరి! నీ
గరువ మణంగెనే? గదలికీడ్గిపి గా వశ పయంచు దెప్పినన్. 87

చ. మన మెఱియంగ వాఁ డపుడు మాధవ! నో రణఁగింతు నఁడు మం
చనుపమసారమై దశశతారమునై బహుభారలోహభా
జన మయి ఘోర మైనతన చక్రము చేకొని నన్నుఁ జంపఁ బు
ట్టినయది కాచుకొ మ్మని కఠిండిమగంటిమి నేసె నార్చుచున్. 88

క. గిరగిరఁ దిరుగుచు మొఱయుచుఁ
జరచర చనుదెంచు [illegible]ని♦జవముం గని య
[illegible] వొందుచుఁ గృష్ణుఁడు తన
యనకము [illegible] యు♦నవనిం బడియెన్. 89

మ. అది గని [illegible] తన♦మాయుధ మట్టులు పొల్లవోవఁగా
[illegible] మాధవ! చచ్చితి వంచు వేసినన్
[illegible] గూల్చి యసు♦రాంతక మమ్మహనీయచక్రమున్
[illegible] జీల్చి యది ♦వచ్చెను వెండియుఁ గృష్ణుచేతికిన్. 90

గీ. [illegible] నగతుని [illegible]ంచి నా♦రాయణుండు
[illegible] మెసఁగ
[illegible]తులు♦ వెంట రాఁగఁ
[illegible] సుధర్మ కా♦సమయమునను. 91

ఏకలవ్యుఁడు పాఱిపోవుట

క. [illegible] యేకలవ్యుని
[illegible] గొట్టి యొమ్ము ♦పటపట లాడన్
[illegible] మారఁగ నాతండును
[illegible]భద్రునురంబు గొట్టెఁ♦బటుతరగదతోన్. 92

ఉ. [illegible] హలాయుధుండు తులు♦వా! యిదె కూలితి వంచు నొక్కఁడు
[illegible] దనచేతులఁ బట్టి యెత్తఁగా
[illegible] మిది♦యాఁపఁగ రా దని యేకలవ్యుఁడ
[illegible]లుం దగుచు♦నంబుధిలోఁ బడఁ బాఱిపోవుచోన్. 93

ఉ. [illegible] వంబడించి బల♦భద్రుఁడు పర్విడఁ బూనె నప్పుడా
[illegible] డొక్కగతి ♦మన్నును మిన్నును గాన కేగి వే
[illegible] జొచ్చి హలి ♦గట్టిన నాఁగుట చూచి, యీశ్వరా!
[illegible]నుని గాచి తంచు నొక♦దీవికిఁ జేరె గజీఁతనేర్పునన్. 94

గీ. కామపాలుండు యుద్ధరంగంబుఁ జేరి
యరిబలం బెల్ల నిశ్శేష మగుట చూచి
వృష్ణియదువీరవరుల వేర్వేఁ బొగడి
సాత్యకిం గూడి కృష్ణుని సభకు వెడలె. 95

ఉ. అందుల కేగుదెంచి రప్పు డాప్తులు మిత్రులు బంధువుల్ మహా
నందముతోఁ గనుంగొనఁగ నందునినందను భక్తులుం జిదా
నందుని వాసుదేవుని గనం జనుదెంచిరి, నాఁటిదేవకీ
నందనునాసుధర్మ సురనాథుసుధర్మను మించెనో యనన్. 96

ఉ. ఆసభలోని పెద్దలకు నంజలిచేసి నమస్కరించి వి
శ్వాసము దెల్పి పిన్నలకు సన్ననినవ్వునఁ గృష్ణుఁ డాశ్రమా
వాసులసాదరంబు వనవాసిపిశాచయుగంబుభక్తికై
లాసముఁ జేరుకొంట నరలాభము నన్నియుఁ జెప్పి వారికిన్. 97

శ్రీకృష్ణుఁడు రుక్మిణ్యాదులకు దర్శనమిచ్చుట

గీ. కొలువు చాలించి దరహాస మలర లేచి
యంతిపురి కేగి రుక్మిణి యనుమతింప
సత్యభామాదిసతుల నచ్చటికిఁ బిలిచి
సర్వమును దెల్పె వారలు సంతసింప. 98

వ. అనంతరంబ. 99

సీ. రుక్మిణీదేవికోర్కులు దీరఁ బ్రద్యుమ్నుఁ
గాంచి యానందంబుఁ గాంచుచుండ
సత్యభామాదులు సర్వసంపదలతోఁ
దులఁదూఁగుచుం దన్నుఁ గొలుచుచుండ
ద్వారకాపురము శాత్రవబాధఁ దొలఁగి భూ
తలనాకమై వృద్ధిఁ దనరుచుండ,
అవని నిష్కంటకంబై ధర్మబద్ధమై
పాఁడిపంటలతోడఁ బరఁగుచుండ

గీ. నిజకలోచితవృత్తులై నిఖిలజనులు
భక్తివాత్సల్యగౌరవభయనయములు
వెలయఁ దనయాజ్ఞ మీఱక మెలఁగుచుండ
సకలజగదీశ్వరుం డయ్యెఁ జక్రపాణి. 100

వ. అని పౌండ్రకవధాఖ్యానంబు వినిపించుటయు జనమేజయుండు సంతుష్టస్వాంతుండై మునీంద్రా! శ్రీకృష్ణకథామృతాస్వాదనంబునఁ దనివి చెందువా రుండఁబోరు. శ్రీహరిమహత్త్వంబు ప్రతిపాదించు నుపాఖ్యానము లెన్ని విన్న నింకను వినవలె నని యే మనస్సు వ్విళ్లూరుచున్నది గావున నింకొకటియడుగుచుంటి ననుగ్రహింపుము.

గీ. 1. హంసడిభకుల నణఁగించె హరియటంచు
విందు వా రెవ్వరో వారి చంద మేమొ!
వారిసఖుఁడు విచక్రుని వార్త యేమొ!
నుడువు మంచును భక్తితో నడుగుటయును. 102

ఇది
ప్రేమతత్త్వకలివిడంబనసత్యకీర్తి భీష్మప్రజ్ఞాంధ్ర దశరూపక
భాసభవభూతినాటకవచనాది కృతులకును, శృంగారరస
విమర్శన కర్ణార్జునశీలపరిశీలనాది వివిధవిషయక
వ్యాసంబులకుం గర్తయగు మల్లాది
సూర్యనారాయణశాస్త్రి నిర్మించిన
యాంధ్రభవిష్యపర్వమునందు
పంచమాశ్వాసము.

---

1. హంసడిచికులనియు, హంసడింభకులనియు, పాఠములు కలవు.

ఆంధ్రభవిష్యపర్వము.

షష్ఠాశ్వాసము.

శ్లో. ఓంకారాక్షరరూపాయ। యోగగమ్యాయయోగినే
రజస్తమోవినాశాయ। శ్రీకృష్ణాయనమోనమః. 1

వ. దేవా! వైశంపాయనుండు జనమేజయునకిట్లనియె. 2

హంసడింభకులజననాదికము

గీ. విమలతరకీర్తి తత్త్వవివేకమూర్తి
యాగదీక్షారతుండు సత్యపరుండు
సాల్వరాజ్యంబు నేలుసుక్షత్త్రియుండు
తనరుఁ గాంపిల్యపురి బ్రహ్మదత్తుఁ డనఁగ. 3

మ. అనపత్యుం డగునాతఁ డిర్వురను భార్యల్ వెంబడింపం దపో
వనముం జొచ్చి పదేండ్లు దీక్ష గొని శర్వాణీపతిం గొల్వ నా
తని కాతండు కలం గనంబడి మహీంద్రా! నీకు శీఘ్రంబుగాఁ
దనయుల్ పుట్టుదు రిద్ద ఱేగు మని యంతర్ధాన మైనంతటన్. 4

క. నరపతి మేల్కాని వేడ్కన్
వరలాభము తెల్పి తనదువనజాక్షులతోఁ
బురమునకుం జనుదెంచెను
బరమేశ్వరుకరుణకలిమిఁ బరవశుఁ డగుచున్. 5

గీ. ఆసమయమందె యైదేండ్లు హరిని గొలిచి
బ్రహ్మదత్తునిమిత్త్రుండు బ్రాహ్మణుండు
మిత్త్రసహుఁడును బడసెను పుత్త్రవరము
వార లట్లు కృతార్థులై వఱలుచుండ. 6

మ. మను[illegible]లు ప్రకాశంబుగ హంసుఁడు డింభకుండు నాఁ
డనయులు [illegible] కుజద్వసుధామరుపత్ని యొక్కనం
దనుని [illegible] జనార్దనసన్నిభుఁ గాంచి,రంత వా
డును [illegible] నెసకంబుం గను నెయ్యమునన్ మెలంగుచున్. 7

చ. కులగురుసన్నిధానమునఁ గోరిక నేర్పును మీఱ వేదవి
ద్యలు ఘనరా[illegible]మునఁ దండరహస్యము లాహవంబులన్
మెలఁగెడి[illegible]ములు నేర్చినయంతట సర్వరాజులన్
గెలిచినవారలై [illegible]ఘనకీర్తి గడింపఁగ హంసడింభకుల్. 8

క. కుల[illegible] మునిసూనాళిం
గొలువఁగ హిమగిరిక నేగి ఘోరతపంబుల్
సలిపిరి, యింటనె చక్రిన్
దలఁచుచు విద్యారతిన్ జనార్దనుఁ డుండెన్. 9

గీ. రాజపుత్రులు పంచవర్షంబు లట్లు
గాలి మేసిన [illegible]గాఁ దపింప
హరుఁడు ప్రత్యక్షమై కోర్కు లడుగుఁ డనియె
నెలమి యే[illegible] మ్రొక్కి వా రిట్టు లనిరి. 10

చ. [illegible] శంకర! భక్తియుక్తి నీ
పా[illegible] దలఁచు సజ్జను లిష్టము గాంచుచుండ, నీ
[illegible] గాంచుచునుండ నింక నీ
[illegible] వాంఛితసిద్ధిని గాంచు టబ్బమే? 11

సీ. [illegible]లయందు
నొకఁడేని మము నోర్వ కుండునట్లు,
[illegible]త్రంబు
ల[illegible]లబ్బునట్లు,

పగఱ కభేద్యంబు♦లగుకవచంబులు
ఘనశక్తిపరశువుల్♦గలుగునట్లు,
పాయక యుద్ధస♦హాయులై యుద్ధులు
ప్రథమ వీరులు వెంట♦వచ్చునట్లు,

గీ. వరము లిమ్మన నట్టులే♦హరుఁ డొసంగి
యంతఁ గుండోదరుని విరూ♦పాక్షుఁ బిలిచి
యాజి వీరికిఁ దోడగుఁ♦డనుచుఁ జెప్పి
యంతె యంతర్హితుం డయ్యె♦నప్పుడు [illegible]. 12

వ. ఈశ్వరానుగ్రహంబున నభీష్టంబు సిద్ధించినయంతనే [illegible]ంత రంగులై భస్మోద్ధూళితవిగ్రహులును [illegible]లంకృతులును జటావల్కలవ్యాఘ్రచర్మాంబరధారులునై శివ[illegible] యుండి పడినట్లు శివరూపంబుల నొప్పుచు "నమశ్శివాయ శాంతాయ నిత్యాయ పరమాత్మనే" ఇత్యాదిగా శివస్తోత్రంబులు చేయుచు నిజగృహంబున కరుదెంచి. 13

గీ. తల్లిదండ్రుల పాదప♦ద్మముల కెరఁగి
గురునికిని మిత్రసహచరునికిఁ♦ [illegible] మ్రొక్కి
మిత్రుఁ డైన జనార్దను♦మేను నిమిరి
సేవకుల నెల్లఁ గరుణ నీ♦క్షించి రంత. 14

వ. వీరపురుషలక్షణంబుల నిరు[illegible] [illegible] సామంతులు ప్రజలు భయభక్తివినయ[illegible] [illegible]హంసడిభకులు రాజ్యకార్యంబు [illegible] నుత్తమరాజవంశసంజాత [illegible] స్వధర్మంబులు యథోక్తంబుగ [illegible] యుండిరి. జనార్దనుండును [illegible]

యుగసుశీలను వివాహమాడి గృహమేధివిధుల మెలంగుచు
క్రతువు లాచరించుచుండె. అంత నొక్కనాఁడు. 15

హంసడిభకులు వేటకేగి యతులను బాధించుట.

చ. మునులు వసించునాశ్రమము ♦ప్రాంతల దుష్టమృగంబు లున్నవా
ర్తను విని వేట సల్పుమతిఁ ♦దద్వని కేగిరి హంసడింభకుల్
మునికొని వేటకాండ్రు పని♦ముట్లు సమస్తము వాహనంబులం
గొని చనఁగా జనార్దనుఁడు ♦కూరిమిఁ దోడయి రా రథంబులన్. 16

చ. చని వని ముట్టడించి యదె♦చార్గమెకంబు సివంగి యే దదే
నని మహిషంబు ఖడ్గ మదె♦భల్లుక మిందు వృకంబు సింగముం
గను మదె దుప్పి లేడి శశ♦కం బను కేకలుతో మృగార్తని
స్వనము లెసంగఁ గ్రూరమృగ♦జాల మణంచిరి శస్త్రచాతురిన్. 17

వ. అంతట మట్టమధ్యాహ్నం బగుటయు మృగయ చాలించిపరిచరవర్గం
బుం దామును గొంతయలసట దీర్చుకొని యచ్చటి కనతిదూరంబున
నున్న యొక్కకమలాకరంబుం జేరి శ్రమాపనోదంబుగ నవగాహన
స్నానం బాచరించి జలంబు లాని తత్తీరతరుచ్ఛాయల విశ్రమించి
యుండె. 18

ఉ. వేసవినాఁడు ముచ్చటికిఁ గ్రీడలవిందుగ నేగుదెంచి యా
శిష్యమునుల్వెంగాఁ బరిచారావళి నచ్చట నిల్పి వార లా
శ్రమముఁ జూడ నేగి మునినాథపరీతుని వైష్ణవాఖ్యస
త్రసదిత్రుఁ గార్గ్యమహామునిఁ గాంచి నమస్కరించినన్. 19

గీ. వారు మువ్వురకిని మునివర్యు లెలమి
నతిథిసత్కారవిధు లెల్లనాచరించి
వారసు హంసుంపు వినయంబు హర్ష మలరఁ
గార్గ్యమునీంద్రుఁ గాంచి యిక్కరణిఁ బల్కె. 20

చ. అనఘుఁడు తత్త్వవేత్త వివిధాధ్వరకర్త మహీశ్వరుండు మా
జనకుఁడు రాజసూయమును సల్పఁ దలంచి నృపాళిఁ బిల్వఁగాఁ
బనిచెను, దానికిం దిరుగుబా టొనరించెడువారి గెల్చి నా
యనుజుఁడు నేను మాజనకు నాహవశాలకుఁ జేర్తు మేత్తఱిన్. 21

ఉ. శూలిదయాతిరేకమున శూరుల నెల్లర నోర్చుసత్త్వయూ
భీలపరాక్రమాదులు లభించెను మాకు, మమున్ జయింపఁగాఁ
జాలెడువాఁడు లేఁడిది నిజం బిఁక నాయనగారియాగ మే
జాలము లేక సాగుటయు సత్యము, కావున మీర లందఱున్. 22

గీ. రాజసూయంబు చేయింపఁ రాఁదగు నని
మనవిచేయుచున్నాఁడ నన, మునీంద్రుఁ
డప్పటికిఁ దీరెనేని మా యాగదీక్ష
శిష్యులం గూడి వత్తుము సిద్ధ మనియె. 23

వ. అంత హంసడిభకులు కాశ్యపాదులకు బహుశః ప్రణామంబు లాచరించి వారివీడుకోలు వడసి జనార్దనుం గూడి బయలువెడలి వెనుకటి సరోవరంబు నుత్తరతటంబునఁ జనుచు నొక్కచో నుపాంతంబునం బ్రశాంతమైనయొక్క యాశ్రమంబు గాంచి సమీపించి యందు. 24

సీ. యమనియమాదియోగాంగసాధనమున
నింద్రియంబులను జయించువారు
శమదమాదికషట్కసంపద నాత్మత
త్త్వానుసంధానంబు సలుపువారు
సర్వవేదాంతార్థసారవిచారణఁ
జిత్త మేకాగ్రంబు చేయువారు
జీవాత్మపరమాత్మ భావనాద్వైతైక్యజీ
వన్ముక్తిమార్గంబు పట్టువారు,

గీ. అగుచు నమనస్కయోగంబు నభ్యసించు
హంసపరమహంసాను లక్ష్యల్లరయుచుండ
నాల్గవయవస్థ దాఁటి యానందియైన
వానిఁబద్మాసనస్థు దుర్వాసుఁ గాంచి. 25

వ. పాపంబు పండెనో యన దుర్గర్వారంభంబున దురహంకారులై, కోప
కారణంబు కలిగెనేని కన్ను తెఱచి చూచినంత నఖిలప్రపంచంబు
భస్మముచేయఁ జాలునమ్మహర్షి మహామహిమంబెఱుంగక యతనిఁ
దిరస్కరింపఁబూని 36

ఆ. బోడితలలవారు ♦ ఘట్టిగోచులవారు
చుట్టుముట్టి యుండ ♦ నట్టనడుమ
బిఱ్ఱబిగిసి వెన్ను ♦ బిగఁదన్ని కూర్చుండె
వీఁ డెవండొ పెద్ద ♦ వెఱ్ఱిబోడ ! 27

ఉ. ఆసలు మానినట్లు జను ♦ లందఱి మోసముచేసి యెట్టియా
యాసము లేక పొట్ట బలి ♦ యం దిన వేసినవేస మైనస
న్న్యాసము నొక్కయాశ్రమమె? ♦ యర్థము ధర్మము కామ ముత్తమా
భ్యాసమునం జరించెడు గృ ♦ హస్థులకన్నను మిన్న లుందురే? 28

వ. అని పలుకుచు, జనార్దనుం డించుక వెనుక జంక నయ్యన్నదమ్ము
లిరువు రింకొకయడుగు వైచి దుర్వాసోమునీంద్రుకట్టెదుట నిలచి
నిశ్చలసమాధి నట్లేయున్నయతనిం బరిభవదృష్టి నీక్షించి. 29

క. కదలఁడు చూడుఁడు పలుకఁడు,
మదమునఁ గను మూఁతపడెనొ? ♦ మతి పోయినదో?
పెదవులు కదపక యేమో
మదిఁ దలఁచుచున్నవాని ♦ మాడ్కి నటించున్. 30

గీ. వీఁడు గురువని నమ్మి యీ [illegible]యుండె
కొడుకు లెల్లరు పెదదారిఁ [illegible], [illegible]
తాఁజెడుట గాక చెఱిచె నిం[illegible]ని, [illegible]
జెడ్డకోఁతి వనం బెల్లఁ జెఱిచి[illegible]. 31

ఉ. నిప్పుల నీరు వోసి సతి నెత్తిని నిప్పులు వోసి [illegible]
తప్పినయిట్టిమూఢులను దారికిఁ దెచ్చుట [illegible]
నిప్పుడు బుద్ధి చెప్పి తమ యింటికిఁ [illegible], [illegible]
కెప్పుడు తప్పు చేయ నని [illegible]. 32

వ. అనుచు నాడలు మఱచి యిట్లు వ్రేలఁ [illegible]. 33

ఉ. ఎందుకు డాబుచేసెద? [illegible]
బొంద గృహస్థధర్మములఁ బోకడ [illegible]
గం దిగఁద్రొక్కి వీరు నరకంబునఁ [illegible]?
క్లొందఱిఁ బాడుచేసితివొ? [illegible]? 34

ఆ. సతుల సుతులఁ గూడి [illegible]
హరిహరాదు లెల్ల [illegible]?
స్త్రీలు పురుషు లనఁగ సృష్టి చేసిన [illegible]
త్కారణుండు చేత కాని వాఁడె? 35

ఉ. చేసినపాపముం దలఁచి చింతిలి [illegible]
శాసన మాచరింపుము, [illegible]
న్యాసము మాను మానుము గృహస్థత, [illegible]
చేసి సుఖింపు మిందు, [illegible]. 36

గీ. ఆలకించితి వా?—బహుపలాప మేల?
ఒళ్లు తెలియకయున్నాఁడ వోరిమూఢ!
బ్రతుకఁ దలఁచితి వేని మాపలుకు చేయు
మనుచుఁ జిత్తంబు కలఁగ జనార్దనుండు. 37

చ. శరణము సౌఖ్యమునా! గురుఁడు, సజ్జనభూషణ మాలకించు నా
దురితము లంతరించు నిదె దోసిలి యొగ్గితి నంచు మ్రొక్కి,ని
స్తురగతి పొందుదీ ధనులఁ జూచి మదాంధులు బుద్ధిహీను లం
తరము తెలియఁగలేరలయి వృథా మునినాథుని ధిక్కరింతురే? 38

ఉ. ఆయువు తగ్గెఁగానలయు నక్కట! మీఁచదు వెల్ల పొల్లమై
నేఁటికి నేర్పిచె గురువు లెంతటిమూర్ఖులుగాని యింతయ
న్యాయముగాఁ దలంతురె మహామహిమాంచితుఁ డైనయిట్టిశా
పాయుధునుగ్రదృష్టి కిఁకఁ బ్రాణముఁ బాయక నిల్వ నేర్తురే? 39

గీ. ఎట్టిమహనీయుఁడో యిమ్మునీంద్రుఁ డనుచు
వందన మాచరించి దీవనలు గొందు
రంతియే కాని యిట్లు నిందింతురయ్యా!
ఖరము మోయుంగునె చందనపరిమళంబు? 40

గీ. వర్ణములయందు బ్రాహ్మణవర్ణ మట్టు
లాశ్రమములందు సన్న్యాసమధికతమము,
దాని కన్యానఁ గనుపడఁడు ధన్యతముఁడు
పరమపురుషార్థ మాతనిపట్టుఁగొమ్మ. 41

చ. అని నిగమాంతవేత్త లగునాద్యులు తెల్పినతత్త్వసారముం
గనియును మూఢపాపయతిగర్హణ వింటిని,జాలు నింక మి
మ్మున్నను విడనాడి నీటఁ బడిమున్గుదునో గరళంబు తిందునో!
యనలముఁ జొత్తునా!యనుచుఁ హాయనుచున్ విలపించె నత్తఱిన్.42

వ. సన్న్యాసమహాత్ముని మాటలాలకించి యట్లే నిశ్చలుండై యుండి
యుండుమని యన్నది. 43

క. కనియె జనార్దను వత్సల
మును జెల్కొడియొక్కకంటకముందుగఁ, బిజపన్
గనుఁగొనె హంసుని డింభకు
ఘనరౌద్రానలము గ్రక్కుకంటి నొకంటన్. 44

క. కనుఁగొని యాదౌర్జన్యం
బునకారణ మాత్మఁ దెలిసి పురుషోత్తముమా
యను బడి వీరలు తమయం
తన తాము నశింపఁగలయు దర్పితు లనియున్. 45

క. కనుఁగొని "చత్తురు చత్తురు
చనుఁడు చనుం డిపుడు మీరు, శాపంబున మి
మ్మును గాల్పఁ జాలియును శాం
తిని గని యున్నాఁడ విడిచితిం బోపొండీ! 46

చ. విని సయిరింపఁ జాల నిఁక వీతఁడిమాటలు పొండుపొండు నేఁ
గనలితి నేని మి మ్మొకరిఁ గాదు మహీవరవంశ మెల్ల నా
శన మొనరింతుఁ గాని యముసన్నిధి కేగఁగ మాటఁ జంకఁ బె
ట్టినమిము నేను గూర్చినసడిం బడఁజాలను జెప్ప నేటికిన్?" 47

చ. అని యదలించి లేచి విపినాంతరసీమకుఁ బోవఁ జూచున
య్యనఘుని రెక్క పట్టుకొని యట్టిటు ముమ్మఱు గుంజి హంసుఁడే
మనఁ దగు? గోచి చింపెను, భయంపడి శిష్యులు పాఱిపోయి ర
య్యనుచితకృత్యముం గని జనార్దనుఁ డాఁగు మటంచు నడ్డమై. 48

గీ. తప్పు తప్పంచు వానిహస్తంబు వట్టి
పట్టు విడిపించి లాగె నివ్వలికి సంత,
యతియు హృదయంబు భగభగలాడ మీఱు
కినుక దిగమ్రింగి మెల్లగాననియె నిట్లు. 49

మ. హతమార్గం గలనేను మి మ్మధముకులారా! కాని నా కేల సం
యతచిత్తుండను లోకరక్షకుఁడు దైత్యారాతి యుండంగ? నీ
క్షితి మీపేరుప్రతిష్ఠ లుండ వికఁ, మీచేష్టల్ జరాసంధభూ
పతి యాలించినఁ జీయటంచు మిము మీబాంధవ్యమున్ దూఱెడున్.

వ. అని పలికి, జనార్దనువంకఁ జూచి దుర్వాసుండు. 51

గీ. స్వస్తి యగుఁగాక, యిహపరసాధనంబు
లెల్ల ఫలియించుఁ గాక, శ్రీకృష్ణ నీవు
రెండుమూఁడేండ్లలోన దర్శింతుగాక
వెడలు మిది యెల్ల మీతండ్రి కవి నెఱుఁగాక. 53

వ. అని చెప్పుచుండ హంసడింభకులు మఱింత క్రోధావిష్టులై దౌర్జన్యంబు
నకు దిగి. 53

సీ. దండముల్ విఱిచి కమండలుల్ నలిచేసి
దర్భాసనంబులు తతగులఁ బెట్టి
మూఁకుళ్లు ముంతలు గోకర్ణములు కుండ
లింతేసిగా నేల గనేసి కొట్టి
కృష్ణాజినంబులు కేలఁ గాలను జీల్చి
కాషాయవస్త్రముల్ కాళ్ల మట్టి
అగ్నయే స్వాహాయటంచుఁ గుటీరముల్
చిటచిట లాడంగఁ జిచ్చుపెట్టి

గీ. చూడ వచ్చినమొఱకును గూడె మంచి
మైణమాంసంబు తెప్పించి యాగృహాగ్ని
యందె కాల్పించి యింపార నారగించి
పోగ రణంగినదా? యంచుఁ బోయి రపుడు. 54

గీ. బ్రహ్మదత్తునిపుత్త్రి లీశ్వరునిభక్తి
లధిగతామ్నాయు లస్త్రశస్త్రాగమజ్ఞు
లక్కటా! భ్రష్టులై పోయిరని వగచుచు
నరిగె వారిని గూడి జనార్దనుండు. 55

వ. అంతఁ బలాయితులై తిరిగివచ్చిన మైనవేలయతులు నాశ్రమవినా
శంబునకు వగచుచుండ వారి నూరార్చి, దుష్టులైన రాజపుత్త్రులు
చేసినదుండగంబుల కానవాళ్లుగా నగ్నిపాలుగాక యందందు
చెదరిపడియున్న కృష్ణాజినకశాసన కాషాయ కౌపీనంబులచీలికలును,
కాలీకాలనిదండఖండంబులును, కమండలునారావంబులు [illegible]లును
మూటలుకట్టుకొని వారు వెంటరా దుర్వాసుండు ద్వారకామార్గంబు
పట్టెనంత. 56

దుర్వాసుండు తపోబాధ కృష్ణునకెఱింగించుట.

గీ. కాలు నేలను మోపినఁ గాలు గమన
మనఁగ దుస్సహ మగుకోప మనెడిచండ
మారుతము పట్టి త్రోయంగ [illegible]
వాఁడువేళకు ద్వారకఁ జేరుకొనిరి. 57

ఉ. చేరి పురోపకంఠసరసిన్ శ్రమ వాయఁగ [illegible]
తీరిచి యాహ్నికంబు వసుదేవకుమారు[illegible]
ద్వారము చేరి,రంత మునివల్లభుఁ డంపెను [illegible]
హారునిచేత లోపలికి నప్పుడు చక్రి సుధర్మ[illegible]. 58

శా. లీలార్థంబుగఁ దాను సాత్యకియు [illegible] ము
ద్వేలంబై తమకంబు హెచ్చ [illegible]
గోలం బంచును వ్రేళులం గొని తగు [illegible] యుం
జాలోకించెడుబంధుమిత్రతతికిన్ [illegible]. 59

క. సుగ్రీవునితోఁ దొల్లిక
శగ్రీవాంశకుఁడు క్రీడ ♦సల్పినగతిఁ బ్ర
త్యగ్రోత్సాహంబున రా
జగ్రామణి కృష్ణుఁ జూడ ♦సాత్యకి గెలిచెన్. 60

వ. మఱియుఁ గౌతుకాతిశయంబున. 61

క. ఒక్కొక్కయదుకుమారుని
దక్కక యట్లోర్చుచుండఁ, దదఱి చిక్కక వాఁ
డొక్కఁడ నిలిచెను యతిగణ
మక్కడనే నిలిచె రెండుయామము లయ్యెన్. 62

వ. అంత నతం డాట చాలించుటయుఁ బణిహారి చేతులు మోడ్చి దేవా! దేవర దర్శింప వచ్చినమునిగణంబు కోటముంగిట వేచియున్న దని విన్నవించి యుత్తరువు వడసిపోయి విచ్చేయుం డన సశిష్యుండై దుర్వాసుఁడు కక్ష్యాంతరంబులు గడచి సుధర్మ సమీపించి ముఖ ద్వారంబుఁ జొచ్చి. 63

చ. కనఁగ నజాండమో యనఁగఁ గాంచనగోళము చేతఁ ద్రిప్పుచున్
గనుఁగవ సత్వరేఖయు మొగంబునఁ జిక్కుల తాండవింపఁగాఁ
గనులకు విందుగా నెదురుగాఁ జనుదెంచెడుకృష్ణుదివ్యమూ
ర్తిని మనసారఁ గాంచి వినుతించిరి మౌనులు భక్తినమ్రులై. 64

చ. కనలున నెత్రువాఱిన మొగంబున కందలివారు భీతిలన్
[illegible]గినఁగోచి పెట్టుకొని చేరఁగ వచ్చినమౌనినాథు కే
ల్గొని యుచితోపచారమున లోపలికిం గొనిపోయి యందఱిన్
దనిపి యథోక్తపూజల జనార్దనుఁ డిట్లనె నయ్యతీంద్రుతో. 65

శా. కామక్రోధముఖారివర్గమును ధిక్కారించి సర్వేంద్రియ
గ్రామంబుం దిగఁద్రొక్కి బంధపరిముక్తస్వాంతుఁడవై యోగవి
ద్యామార్గంబున నాత్మతత్త్వ మనుసంధానించువిజ్ఞాని వౌ
స్వామీ! నీ విటు లేగుదెంచుట మహాశ్చర్యంబుగాఁ దోఁచెడున్.

గీ. సర్వసంగపరిత్యాగశాంతమతివి
కాంక్షచే రావు,రావు నిరహంకరణముగ,
ఇందు విచ్చేయఁ దగినంతహేతు వేమొ?
తెలియకున్నాఁడ దయచేసి తెల్పుమయ్య! 67

మ. అన దుర్వాసుఁడు కోపవేగమున నేమన్నావు దైత్యాంతకా!
నను వంచించెదవే? సమస్తజగదంతర్వ్యాపి వంచు నే నెఱుం
గనె? నారాకకుఁ గారణంబు తెలియంగా రాదె నీ కోసనా
తన? విశ్వాత్మక విశ్వకారణ జగత్కల్యాణసంధాయకా! 68

ఉ. ఏను బురాతనుండ భవదీయమహామహిమంబు లెఱుంగ వి
జ్ఞానులలో నొకండ,జలజప్రభవాదు లెఱుంగనీరు,పౌ
రాణికదివ్యరూపము ధరాస్థలి ధర్మము నిల్పఁ బూనిన
మానుష మైనరూపమును మానవులు సర్వము నే నెఱుంగుదున్.

చ. ఎఱిఁగి యెఱుంగనట్లు నటియించుచు నుందువె నాయనా? నవిజ్ఞుని
ల్లెఱుఁగఁడె మే మనూను? జగదీశ్వర! శిష్టులఁ బ్రోవ దుష్టులన్
జెఱుప జనించుచుండు నని చేసినతొంటిప్రతిజ్ఞ యుంటెకో
మఱచితె? దొంగనిద్ర గనుక వానిని మేల్కొనఁ జేయవచ్చునే? 70

ఆ. సగము చచ్చి వచ్చి శరణుచొచ్చితి నయ్య!
కష్టపాటెఱింగి కావు నను చు
నాదుకర్మఫలము నానోట వినఁ గోరి
పుడమిమీఁద మొంతి పోసినావు. 71

శా. నీపైఁ గోపము గాదుసూ యిది జగన్నిర్మాణపారీణ! యా
పాపారంభులు పాపపండితకులు నాపై నిన్ను గావించు దు
ర్వ్యాపారంబునఁ గిన్కకిన్క, నను సర్వజ్ఞా! క్షమింపం దగున్
గోపం బింతయు సంతరించ నిఁక నీకు న్నాగతిం దెల్పెదన్. 72

ఉ. మాదురదృష్ట మెట్టిదో? దనూజరమణా! వినిపింప నోరురా,
దీనృశబాధ లొందిన మహీసురు లెక్కడ నుండఁబోరు, ని
ర్వ్యాజము శాంతిఁ గొల్చు సటవిం బరతత్త్వము చింతచేయుచున్
కీదురవస్థ వచ్చుటకు హేతువు కర్మము గాక యే మగున్. 73

గీ. కలుష మడఁగించి ధర్మంబు గావఁదగిన
క్షత్రియకుమారు లెక్కడ? సంయములను
బట్టి బాధించు టెక్కడ? యెట్టిదైన
విప్రుఁడో ముక్కుపై వేలు వేసుకొనఁడె? 74

గీ. పారవరమదాంధు లైనయా హంసడిభకు
లమరపతి నైన గణియింప రాజ సనఁగ
శాంతనవు భాష్మకుని జరాసంధు నైనఁ
జేకకిం గొన రంచు వచింపనేల? 75

గీ. అట్టిఘనసహోదరు లయ్యు వారల్పబుద్ధి
నిన్ను చేసినపాపంబు నిన్ను నిప్పుడ
చేతఁ జక్రంబు వట్టి విచ్చేసి వారి
చేతు లింతింతముక్కలు చేసి రావె? 76

క. యతు లన సన్న్యాసం బన
మతి సంతసిరోఁత వడయు మనుజాధము లీ
క్షితి నుండఁబోరు, వారే
గతిఁ బుట్టిరో యెట్టిగతులు గన నున్నారో!

గీ. శ్రీహరీ! యేమి చెప్పుదు? సిగ్గుసిగ్గు,
"పలికిమాలినసన్న్యాసమును దొఱంగి
యాశ్రయింపుము గార్హస్థ్య మనుచు వారు
నన్నుఁ దిట్టినతిట్లన్నియన్ని కావు. 78

ఉ. ముందుగ గోచి చింపి, నను మున్ముసలుం గుంజినహాంసుఁ జూచి పి
ఱందలు పాఱిపోయి రపు డా సుజనుండు జనార్దనుండు నా
నిం దొలఁగించెఁ, గానియెడ నిప్పని కన్నులనిండుగాఁగ ని
న్నుం దిలకించియుందును మనోరథసిద్ధిని గాంచియుందుఁగా. 79

వ. అని చెప్పి మఱియు నిట్లనియె. 80

ఉ. వేసము మార్చి బంధువుల వీడి యరణ్యము చేరినంత స
న్న్యాసము సిద్ధిగాంచునె? సమస్తము పోయెఁ గాని సన్న్యా
న్యాసము సిద్ధిగాంచ దను సద్ధము నూఱు [illegible]
మాసకలార్థసంచయము [illegible]ల్. 81

వ. చిత్తగింపు మనుచుఁ దను దెచ్చినమూటలు విప్పి [illegible] ముందటఁ బెట్టె. 82

సీ. కంసనిషూదనా! కాంచు మీ శాటీలు
చీల్చినచేతులు చీలిపోను
బలిమర్దనా! చూడు బ్రహ్మాండపుంబులు
విఱిచినహస్తముల్ విఱిగిపోను
నరకాంతకా! కుండలునాశిచూడు మా
పాపుతాల లిక్కసగిలిపోను
దానవారీ! చూడు దర్భాసనాదు లా
చెట్టలచర్మముల్ చిరిగిపోను

గీ. ఉట్టి చిక్కంబు గోకర్ణకు మొక్క యేమి?
సర్వనాశన మయ్యె నాశ్రమము నమ్మ
మమ్మహాఘోరపాపులకనఁ బడకున్న
నామ శేషంబు గాదె సన్న్యాస మింక? 83

క. వారిని గెలువఁగఁ జాలిన
వీరులు లోకమున లేరు వినుమింక నీ వే
తీరున నమ్మదమత్తులఁ
బోరం బరిమార్పువాఁడవో దైత్యారీ! 84

గీ. శిష్టసంరక్షణంబు నీచేత యగుట
రక్షకుం డనుబిరుద మేర్పడియె నీకు
దుష్టు లగుహంసడిభకులను ద్రుంచి యిపుడు
నిఖిలలోకేశ! నీపేరు నిలుపుకొనుము. 85

క. అని రౌద్ర హాస్యకరుణము
లును భక్తియుఁ దోఁపఁ బాపలుంటాకుఁడు యో
గనిధానము దుర్వాసుఁడు
వినిపింపఁగ నఖిలలోకవిభుఁడిట్లనియెన్. 86

శ్రీకృష్ణుని హంసడిభకవధ ప్రతిజ్ఞ—యతిసత్కారము

మ. విని యున్నాఁడను హంసడింభకులు గర్వోన్మత్తు లేరిం గణిం
పనిగుండా లని కాని, తాపసుల నేఁపం జూతురా యంచు నం
టి నుపేక్షామతి, నాది పెద్దపొరపాటే తప్పు మన్నింపు యో
మునినాథా! శివుఁడడ్డు వచ్చినను నిర్మూలింతు నప్పాపులన్. 87

క. హరుఁ డొక్కఁడ కాదు సురే
శ్వర వరుణ బ్రహ్మ లిపుడు వరము లొసఁగినన్
బరిమార్చెద నీకిప్పుడు
గుఱి యగునావంటయింటికిఁ గందెల్ల ననిన్. 88

క. నినుఁ గాఱియఁబెట్టుట త
మ్మను గట్టఁగఁ ద్రాళ్లు తాముకొ మును చేకొను టే
యనుమీ! కాలము కర్మం
బౌనఁగూడెను, సాధుబాధ సూరనఁ జనునే? 89

ఉ. గంధగజంబులట్లు కడుఁ గ్రొవ్వఁ బర మెక్కినవారి కా నా
సంధుఁడు బంధుఁ, డాఖలుఁడు శత్రుజనంబున కేఁగ, వానిసం
బంధము లేకయున్న నతిఁ బట్టి వధించెను హంసు డింభకున్
సంధిలి రేని మువ్వురు నసాధ్యము శత్రుజయంబు, కావునన్. 90

గీ. సత్వరంబుగ వారిని సంహరింతుఁ
దప్ప దిది సంయమీంద్ర! సత్యంబు తోడు,
యతుల నెల్లరగూడి మీయాశ్రమంబు
చేరుకొనవచ్చు నింక విచారముడిగి. 91

వ. అనుచు మునిజనహృదయనివాసుం డగుముకుందుం డానతీయ
దుర్వాసుం డమందానందపరవశుండై యిట్లనియె. 92

చ. వరములదండ కంఠములఁ భాసిల మాఱ్కొను దైత్యవీరులం
బోరిగొనినట్టి నీమహిమ ముందట నిల్తురె హంసడింభకుల్ ?
పరపర కట్టలే నమలు వానికి నప్పము లొక్క లెక్కయే?
మురహర! లోకరక్షక! తమోహర! మెచ్చితి నీప్రతిజ్ఞకున్. 93

ఉ. కారణజన్మ మెత్తినజగత్త్రయకర్తవు కేశవా! నమ
స్కారము, నీమహామహిమ సర్వ మెఱింగియు నిన్ను గన్న నా
వ్వారఁగ మీఱుకోపమున నాడినమాటలు సైఁపుమీ! క్షమా
సారులు భక్తదోషములు సైఁతురు గాదె సుమత్వభావనన్? 94

క. అన విని హరి యిట్లనె నే
ననవలసినయట్టిమాట • యంటివి నీ వో
మునివర! నామాటలలో
ననుచిత మేదేని యున్న • నది సైఁపఁదగున్. 95

క. సారాసారవిచారణఁ
క్షీరసమీనవంటియతులు • తెలియంగ క్షమా
సారు లని చెప్పఁ దగుదురు
సైరణ యేపట్టునందు • సడలకయున్నన్. 96

ఉ. సైరణ చిత్తశుద్ధికిని • సాధన, మింద్రియనిగ్రహంబునం
గారణ, మైహికం బగుసు • ఖస్థితిమూలము, పుణ్యసద్గతి
ద్వారము, తత్త్వచింతకు ని • దానము, సత్యముదారి, ముక్తి కా
ధారము, సర్వసద్గుణ ని • ధానము దానికి సాటి యున్నదే? 97

ఆ. కాన మీరు సర్వ • కాలసర్వావస్థ
లందు దానిఁ దలఁపుఁ డనఘులార!
అనుచుఁ జెప్పి లేచి • యందఱికిని మ్రొక్కి
భిక్ష యారగింప • వేఁడుకొనియె. 98

ఉ. 'ఓ'మని యైదువేలయతు • లొక్కట లేచి గురుండు ముందుగాఁ
దామరసాక్షుతోఁ జనుచుఁ • దద్గృహభిత్తుల నైజవిగ్రహ
స్తోమముగాంచి భ్రాంతిపడి • తొట్రిలనె సాపడి రేమి? యెవ్వ రీ
స్వాములు? తోడివారె? యను • పల్కుల భోజనశాలఁ జేరఁగన్.

గీ. కృష్ణుకనుసన్న యిడువృష్టి • వృష్ణివరులు
యతుల నెల్లర నుచితాస • నాదివిధుల
బహురుచిరభోజ్యపానీయ • భక్ష్యములను
ఫలరసంబుల సంతృప్తి • పఱచి పిదప. 100

గీ. పట్టుకౌపీన మొక్కటి ♦పట్టుపుట్ట
మొక్కటియుఁ గాఁగ నందఱే♦ కొసఁగి రంతఁ
బద్మనాభునిపీఠోక్కలు ♦వడసియతులు
ముద మలరఁ దొంటియాశ్రమం ♦బునకుఁ జనిరి. 101

వ. దుర్వాసుం డొక్కండు మాత్రి మచ్చట న నిలిచి నారదమహర్షిం
గూడి పరతత్త్వవిచారం బొనర్చుచుండె. పుండరీకాక్షుండు హంస
డింభకోపాయం బన్వేషించుచుండె నట్టియెడ.

హంసడిభకులు బ్రహ్మదత్తుని రాజసూయము చేయుమనుట-జనార్దనుఁడడ్డు చెప్పుట

చ. గురుసచివాప్తబంధువులఁ♦ గూడి సభాస్థలి నున్నధర్మత
త్పరుఁ డగుబ్రహ్మదత్తుఁ దమ♦ తండ్రిఁ గనుంగొని హంసడింభకుల్
"నరపతి నిందు నందు నభి♦నందితుఁ జేసెడిరాజసూయమున్
జరపఁగ దీక్షగైకొనుము♦సర్వముసిద్ధ మొనర్తు మెమ్మెయిన్. 103

గీ. యాగసంకల్ప మొనరించి♦నట్టి నెలకు
ధరణినల్గడ విజయప♦తాక నిల్పి
యజ్ఞసంభారములతోడ♦ నవనిపతుల
వెంటఁ గొనివచ్చుపని మాకు♦ విడిచిపెట్టు". 104

క. అనిపలుక, సుతులమాటకు
జనకుం డానంద మొంది ♦ సభ్యులఁ గని, యే
నొనరింతు రాజసూయము
జనపతులకు యోగ్య మైన♦ జన్నం బనియెన్. 105

క. అనుడు జనార్దనుఁ డుర్వీ
శుని గని సైరింపు మడ్డు♦చొచ్చితి ననుచున్
విను మొక్కమాట చెప్పెద
నని హంసుని గాంచి యిట్టు♦ లనె నెయ్యమునన్. 106

చ. బళిబళి! యెట్టిసాహసము? ♦ భారతవర్షము గొడ్డువోయెనే?
యిలపయి సర్వదిగ్విజయ♦మిప్పుడు పోఁకకుఁ బుట్టెఁ డయ్యెనే?
తెలియక రాజసూయమును♦ దీర్చినతొల్లిటివారిశౌర్యముల్,
తలఁపక నేఁటిశూరులయు♦నంతము లీగతిఁ బల్కవచ్చునే? 107

ఆ. ఇరువదొక్కమాఱు♦ ధరణీతలం బెల్ల
ద్రొక్కి చూచి రాచ♦ మొక్క లేఱి
కలుపుతీసినట్టి♦ గండరగండండు
పరశురాము బాహు♦ బలము వినవె? 108

సీ. ఆభార్గవునినగ్ని♦ మణఁగించినట్టియా
చండశాసనుఁడు భీ♦ష్ముండు లేఁడె?
పరభయంకరశస్త్ర♦ పాండిత్యమహితుండు
కురుకులాగ్రణి బాహ్లీ♦కుండు లేఁడె?
సిరూఢాస్త్రబంధుండు♦ నిర్జితారినృపాళి
దొడ్డిఁ బెట్టినమాగ♦ధుండు లేఁడె?
కదనరంగంబునఁ ♦గాలరుద్రుని కీడు
జోడైన తాళధ్వ♦జుండు లేఁడె?

గీ. అఖిలశూరులలోన వి♦ఖ్యాతిఁ గన్న
యస్త్రవిద్యాఘనుండు సా♦త్యకియు లేఁడె?
ఔర! చాలును దిగ్విజ♦యంబుమాట
చెప్ప కిఁక గోడలకుఁ గూడఁ♦ జెవులుకలవు. 109

చ. ఖలుల వధించి భూతల మ♦కంటకముం బొనరించినట్టి ని
ర్మలతరకీర్తి భూవరశ♦రణ్యుఁడు కృష్ణుఁడు ద్వారకాపురిం
గలఁ డని నీవెఱింగియు సు♦ఖంబుగ నున్నటు లుండ కెందు కీ
యలజడి తెచ్చుకొందువు? జ♦యం బన మాటలు కాదు మిత్రమా?

గీ. మొన్న సన్యాసులను గెల్చి♦ యున్నరీతి
యప్పుడే చెప్పె దుర్వాసుఁ♦ డచ్యుతునకు
దానిపై నిప్పు డధ్వరా♦హ్వాన మొకటి
కూడఁ జేరిన నగ్గిపై♦ గుగ్గిలంబె. 111

చ. యతివరపీడ యాదవుల♦ కాగ్రహకారణ మయ్యెనంచు నా
కతిథి యొకండు తెల్పె, మన♦ మార్గము వారలు సాగనీరు, మీ
హితమును గోరి నేను వచి♦యించితి మానుఁడు రాజసూయమీ
హితులును మంత్రులు న్నృపుఁడు ♦నే మను వారలొ యాలకింపుమీ!

చ. అన విని పాండుసుఁ డిట్లనె జ♦నార్దన! వారును వీరుఁ జెప్పఁగా
వినియెడి దేమి? భూవరుఁ డ♦భీష్టము తెల్పెను జాలుఁ, గాని ము
గ్గిన ఫల మైనభీష్ము డివి♦కిం జనఁగాళులు చాఁచి మీఁదికిం
గనుఁగొను బాహ్లికున్ గెలువఁ♦గా దని యేగతి నీవెఱింగితో? 113

మ. బలభద్రున్ గణియించువార మె సురా♦పానప్రమత్తాత్ము? మే
ల్పలికీరా! సాత్యకి లెక్కచేసితివె వి♦ల్కాఁడంచుఁ? గంసారియా
టలు మాదగ్గఱ సాగునొక్కొ? యగచా♦ట్లం బెట్టుమా వానిఁ? గొం
పలలో మాఱక తుచ్ఛయాదవులు మా♦పై కెత్తి రా శక్తులే? 114

గీ. అట్టివారల లెక్కచే♦యంగ నేల?
శౌర్యసంపన్నుఁ డాజరా♦సంధుఁ డొకఁడె,
అతఁడు ధర్మాత్ముఁ డనుకూలుఁ ♦డాప్తబంధుఁ
డింక దిగ్విజయంబున♦ కేమి కొఱఁత? 115

ఉ. తప్పదు రాజసూయవిధి ♦తప్పదు దిగ్విజయంబు, గాన నీ
విప్పుడ ద్వారకానగరి♦ కేగి జనార్దన! యాదవేంద్రుతోఁ
జెప్పుము "మాకు నీవు దరి♦సించెడికష్టము సర్వ ముప్పగా
నప్పనచేసి యాగసమ♦యానికి రమ్మని నామమాటగా. 116

గీ. ఇట్టిపని నిర్వహింపంగ ♦ నీవె తగిన
మిత్రుఁడవు మాకు నీకంటె ♦ మిత్రుఁ డేఁడి?
ఒక్కమఱుమాట చెప్పకు ♦ మొట్టు సుమ్ము!
వెడలిపొమ్మిఁక నెఱవేర్చి ♦ వేగ రమ్ము. 117

చ. అనఁగ జనార్దనుండు బదు ♦ లాడక నవ్వుచు లేచి "నేఁడు రే
పని జరిగించు చక్రిపుర ♦ యాత్ర లభించెను నేటి కీవిధం
బున, నిది యొక్క మేలె తల ♦ పోయఁగ భూపతి వద్ద మాట ద
క్కను హరిపాదసేవ సమ ♦ కూడు" నటంచుఁ దలంచి వేడ్కతోన్. 118

జనార్దనుఁడు జనార్దనుని సందర్శించుట.

గీ. షేవిగురుపతి వడసి తం ♦ డ్రికిని మ్రొక్కి
హంసపీఠాంకకరస్పర్శ ♦ మాచరించి
గ్రామానికి వచ్చి గతి సైగ ♦ యిచ్చునంత
ననిలగతి మించి పోవుహ ♦ యంబు నెక్కి. 119

గీ. ఎండఁ బడి డస్సి గొనుపాంథుఁ ♦ డెదుట నీర
మరసి సర్వోత్తమునట్లు జ ♦ నార్దనుండు
కృష్ణసందర్శనపిపాస ♦ హెచ్చఁ దేజి
దౌడు నడిపించుచున్ మదిఁ ♦ దలఁచె నిట్లు. 120

సీ. కందోయి తనియఁగాఁ ♦ గనుఁగొందునా నేఁడు
కులదైవతంబగు ♦ జలజనేత్రు!
వీనులవిందుగా ♦ విందునా నేఁడు ని
ర్వ్యాజదయామూర్తి ♦ యమృతవాణి!
చేదోయి ఫలముగా ♦ సేవింతునా నేఁడు
పరమేశ్వరుని పాద ♦ పద్మయుగము!
భావంబు వికసింప ♦ భావింతునా నేఁడు
దేవాదిదేవుని ♦ దివ్యమహిమ!

గీ. ఔర! నాపూర్వపుణ్య మేకమగునెగ వచ్చు?
ధన్యుఁడను నేను నన్నుఁ గన్న [illegible]
తల్లిదండ్రులు ధన్యులు, ధర్మపత్ని
ధన్య రాలంచు భక్తిఁ బ్రస్తుతులు సేయ. 121

వ. పురాణపురుషోత్తముఁ [illegible] మన
సార ధ్యానించుచుం [illegible] జనిచని, [illegible]
వచ్చినపని తలఁపునాత్మ [illegible]. 122

గీ. ఉప్పు తెమ్మని హరి [illegible]?
జెప్ప కెట్టులు మిత్రు వంచించ [illegible]?
అక్కటా! యెంత నాత్మజ్ఞుఁ [illegible]
చిక్కనడ కుండఁబోవు [illegible]? 123

గీ. ఐన నాహరి సర్వజ్ఞుఁ డగుటను [illegible]
గా నని యెఱుంగ కున్నె? [illegible]!
ఆటఁ దలదూర్చి [illegible] ను
నెఱవవచ్చునో! యవివేకి [illegible]. 124

వ. అని దాత్మనిర్వాహంబు [illegible] చనుచు
మఱియును. 125

క. నాజన్మము నాకన్నులు
నాజన్మము ధర్మనిరతి [illegible]
నాజిజ్ఞాసయు సఫలము
గాఁ జూచెద యాదవేంద్రు [illegible]. 126

సీ. భక్తినమ్ముండనై [illegible] చేసి
పాదపద్మంబులు [illegible],
ఆపాదమస్తకం [illegible] దివ్య దేహంబు
చూచి [illegible],

శాంతగంభీరప్రసన్నవీక్షణ మైన
 నెమ్మోము గనుఁగొంచు నిల్చియుందు,
ఎన్నఁడే పి తెమరకే తెంచి నవడిబీ
 మణితోషణార్థ భాషణము విందు,

గీ. ఎవనివరమున నే నుదయించినానో?
ఆపరంధాముఁ డైనజనాప్తునందు
తనదు చెలికాని భక్తి భక్తునికుమారుఁ
గరుణఁ జూడఁడే? నారాక గనుఁగొనండె? 127

వ. అని భావించుచు ద్వారవతిఁ జేరి కృష్ణప్రసాదంబుముంగిట గుఱ్ఱము దిగి ద్వారపాలకునిచేఁ దనరాక తెలియ నంపి యాదయాళుననుమతి వడసి సుధర్మఁ జొచ్చి సభాభర్త జనార్దనుండు. 128

సీ. నవరత్నకాంచనోన్నతసింహపీఠిపైఁ
 దనతోడ బలదేవుఁడును వసింప,
ఎదుట కైసేయుండు నెడమవైపున నుద్ధ
 వాదిముఖ్యాప్తులు నధివసింప,
దుర్వాసుఁడును నారదుండు మున్నగువారు
 కుడిప్రక్క సద్గోష్ఠిఁ గూడియుండ,
గంధర్వులు లోకవంద్య గానంబు పచరింప
 నచ్చర లోకవంక నాడుచుండ,

గీ. వందిమాగధసూతస్తవంబు లెసఁగ
సభ్యసామంతహర్షనిస్స్వనము లలర
సామగానంబు కర్ణరసాయనముగ
వినుచు మంగళాంగుఁ బుణ్యవిష్ణుఁ గాంచి. 129

గీ. హంసుదూతను భక్తజనార్దనుండ
దేవదేవ! జనార్దన! దీనరక్ష!
యనుచుఁ బాదంబు లంటి వందన మొనర్చి
యల్లె బలదేవునికి మ్రొక్కె. [illegible] హరియు. 130

వ. అతని యథోచితస్థానంబునఁ గూర్చుండ నియోగించి, మీతండ్రికిఁ గుశలమా? బ్రహ్మదత్తునికి సుఖమా? హంసడిభకులకు నారోగ్యమా? యని యడిగి, యాపదదృష్టపీరు లేమి చెప్పి నిన్నంపిరి? వినిపింపు మననతండు చేతులు జోడించి. 131

ఉ. ఏమని విన్నవింతు! జగదీశ్వర! నీపదపద్మముల్ గనం
గా మది తత్తఱించు నెడఁ గగర్మము చాలక వాల్యమంచు నా
కీమిష వచ్చి మీఁదఁ బడె కనిందుకె తెంపము గొంచుచుంట, నా
రేమని రంచు నన్నడిగెదే? సకలజ్ఞుఁడ నీ వెఱుంగవే? 132

వ. అనిన విని భక్తమందారుం డగుయదునాథుండు. 133

ఉ. భూతలనాథుమాటలను కమాటలుగట్టుకొవచ్చి విప్పు నీ
దూతలవంతు, కాని గుణదోషవిచారణ వారి కేల? నీ
వై తెగనాడ వచ్చితివె? కయ్యా దొర లన్నది తెల్ప నింతగా
భీతిలనేల? చెప్పుము లభించు నె గండము మంత్రసానికిన్? 134

గీ. అనుడు విప్రుండు లజ్జాకులాత్ముఁ డగుచు
దూతకృత్యంబునం దలదూర్చినాను
గాని నీమాట జవదాఁటఁగాని యొకట,
పాపలేశం బెఱుంగ నీపాదమాన. 135

వ. ఇది వాచ్యం బిది యవాచ్యం బిది కర్తవ్యం బిది యకర్తవ్యం బిది గ్రాహ్యం బిది యగ్రాహ్యం బని నిర్ణయింప సర్వజ్ఞమూర్తియు సర్వాంతర్యామియు సర్వజగదాత్మకుండు నగుదేవరగారె ప్రమాణము

ఇఁక వారన్న దన్నట్లు గా విన్నవించుటయే నాపని. మన్నించి
చిత్తగింప వేఁడెద. 136

హంసుఁడు పంపినవార్తకు శ్రీకృష్ణుఁడుక్రుద్ధుఁ డగుట.

చ. నరపతి బ్రహ్మదత్తుఁడు వొ♦నర్పఁగఁ బూనెను రాజసూయ, మ
ధ్వరమును జూడఁ గప్పములు♦పట్టుకు రండని హంసడింభకుల్
ధరఁ గలరాజులం బిలువ ♦దాసుల నంపుచు, నిన్నుఁ బిల్వఁగన్
గరముగ నుప్పు తెమ్మని య♦నన్ బనివంచిరి నన్ను శ్రీహరీ! 137

చ. అన విని వింతనవ్వు నగి♦యంబుజనాభుఁడు కొల్వు గాంచి సా
ల్వుని కిపు డుప్పు మోసుకొని♦పోవలె సిద్ధముకండు యాదవుల్!
మనకు నియంత లైరి పర♦లాభమదాంధులు హంసడింభకుల్
వినుఁ డనఁ గామపాలముఖ♦వీరుల నవ్విరి, యెల్లసాత్వతుల్. 138

గీ. వెఱుగఁబడి నవ్వ చొక్కరి♦వీఁపు నొకరు
చఱచుకొంచు బళీబళి! ♦చక్రపాణి
పన్ను చెల్లించు నంచుఁ జ♦ప్పట్లుగొట్ట
దూత తల వంచుకొనె సిగ్గు♦చేత నపుడు. 139

చ. హరి యతనిం గనుంగొని జ♦నార్దన! పాపము పండె వారికిన్
గరముగ నుప్పు తెమ్మనిరి♦గా! సరి తెచ్చెదఁ దేక తప్పునే?
కర మిడఁ జక్రమో శరమొ♦కత్తియొ వారిశిరంబులం దద
ధ్వరమున, వారిదేహముల♦పాఁతఱ కుప్పు కరంబు తెచ్చెదన్.

ఉ. నీచులు తమ్ముఁ దా మెఱుఁగ♦నేరనిమూఢులు గాక, యెంతసే
పీచికిలింతయొప్పు? హరుఁ♦డిచ్చునుగాక వరంబు పోరఁ దా
నై చనుదెంచి యడ్డపడి♦యామదమత్తులఁ గూర్మిఁ గావఁగా
జూచును గాక, వార లిఁకఁ♦జూడఁగ రారు ధరాతలంబునన్. 141

గీ. యుద్ధమున నుప్పు కప్పంబు ♦సిద్ధమనుము
దాడి యిఁక మూఁడునాళ్లకుఁ ♦దప్పదనుము,
స్థలము మధురాప్రయాగపు♦ష్కరములందు
నేది వా రందు రది మాకు♦నిష్ట మనుము. 142

క. మోమోటపడక వారికి
నామాటలు చెప్పుదె జ♦నార్దన? పోనీ!
నీమనసునొచ్చునేమో!
యామత్తులకడకు వచ్చు ననుజుఁడు నీతోఁ. 143

గీ. వెడలు మింక జనార్దనా! ♦విప్రబాల!
భద్ర మగుఁగాక నీకు మ♦ద్భక్తసమితిఁ
గష్టసంసారనీరధిఁ ♦ గడచి తుదను
గాంచెదవుగాక విష్ణులో♦కంబు సుఖము. 144

క. అని పలికి, సాత్యకిం గని
చని యాతనిఁ గూడి నీవు♦సాల్వని[illegible]న్
మనమాటలు మననిశ్చయ
మును వారికిఁ జెప్పిరమ్ము♦పొ మ్మని [illegible]. 145

సాత్యకి హంసడిభకుల చెంత[illegible].

వ. అంతఁ గొలువువారెల్లను దమ [illegible] సదనంబులకుం జనిరి. సాత్యకియు తనసుస్థా[illegible] మ్ము యుక్త[illegible] హాయుం బథిరోహించి జనార్దనుం గూడి [illegible] నాలుగైదు దినంబులకు [illegible] రాక యతనిచే హంసడిభకుల కెఱిఁగించి [illegible] జని యథోచిత సత్కారపూర్వకంబుగ [illegible] హంసుండు సాత్యకిం [illegible], 146

మ. విని యున్నాఁడను నీపరాక్రమము నీ♦విద్యావివేకంబు మున్,
గనుఁగొన్నాఁడను నేఁడు సంతసము, సౌ♦ఖ్యంబే? సుఖోపేతులే
మనవా రందఱు మాధవాదు, లని సం♦భావించి ప్రశ్నించి, మ
న్ననకున్ మెచ్చినయట్లతండు సుఖ ము♦న్నా రెల్ల రచ్చో ననన్.

వ. హంసుండు జనార్దనుం గాంచి, 148

క. కనుఁగొన్నావా? యదుపతి
ననుమానము లేక నిన్ను♦ నంపినమాటల్
వినిపించినావ? యతఁడే
మనియెను నచియింపు మనుఁడు♦ నతఁ డిట్లనియెన్. 149

జనార్దనుఁడు హంసుని మందలించుట.

క. కనుఁగొంటి నంబుదశ్యా
ముని బీతాంబరుఁ బ్రసన్న♦ముఖుఁ బద్మాక్షున్
మునియదువరపరివృతకాం
చనకిరీటనిష్కు శంఖుఁ ♦జక్రిన్ శార్ఙ్గిన్. 150

క. కనుఁగొంటి వందిమాగధ
వినుతుని సామంతరాజ♦ వినతాంఘ్రిని స
జ్జనులం గావఁగ దుష్టుల
నణఁపఁగ నవతార మెత్తి ♦నట్టిపరాత్మున్. 151

క. కనుఁగొంటి జగత్కారణుఁ
గనుఁగొంటి జగన్నివాసుఁ గనుఁగొంటిని నా
కనువిందుగఁ బరతత్త్వముఁ
గనుఁగొంటిని భక్తలోకకల్పద్రుమమున్. 152

క. వినిపించితి నీమాటలు
విని జగతీనాయకుండు వింతగ నవ్వెన్
విని నవ్వె సభాజన మె
ల్లను గడు పుబ్బంగ నేను లజ్జపడంగన్. 153

ఉ. ఏ మనువాఁడ? హంసునికి నెందుకుఁ బుట్టెనో యిట్టిబుద్ధి? యయ
య్యో! మతి పోయెఁగాని, యిఁక ముప్పు కరం బని యెట్లు చెప్పినా
నో మురవైరితోఁడ? నని యుమ్మలికమ్మున వంచుకొన్న మో
మే మఱి యెత్తలే దడుగు మీ మహితాత్ముఁడు చూచె నాగతిన్.

చ. పొరపడి నోరుజాఱితి విప్రా! యిప్పుడైనను దప్పు దిద్దుకోఁ
దరుణము దాఁటలేదు, మునితల్లజుఁ డొందినబాధ తీర్ప సం
దరయుమురారి కీపలుకు లగ్గిని జల్లినగుగ్గిలంబు నాఁ
జరచర మంట దెచ్చె నది సర్వము సాత్యకి తెల్పు నీపయిన్. 155

హంసుఁడు జనార్దనుని దూషించుట

చ. అన విని కన్ను లెఱ్ఱపడ హంసుఁ డిదేమిర బ్రాహ్మణబ్రువా!
ననుఁ జెడనాడి శత్రువుగుణంబులు మెచ్చెదె? యెంత సాహసం
బున కొడిగట్టినావు? మతి పోయెనె నందకుమారు దొంగడా
బును గని? వానిమాయఁ బడిపోయితె? ఛీ కనరాకు నా కిఁకన్.

చ. సురుచిరభూషణంబులును సొం పగుబట్టలు దాల్చి గద్దెకున్
సరిపడఁ బోఁతవిగ్రహము చాడ్పునఁ జక్కఁగఁ గూరుచుండి, కా
తరు లగురాజులన్ నయసు దాఁటినవీరులుఁ బొట్టకూటిదా
సరులు నుతింపఁ ద్రుళ్ళిపడు జారుఁడు దేవుఁడె నీకు దుర్మతీ. 157

చ. సమయము కార్యము న్మఱచి శత్రుని మోసపువేషభాషలన్
భ్రమపడి నన్ను దూఱి రిపురాజు నుతింతువె? తిన్నయింటివా
సములు గణించుని న్నిపుడు చంపినఁ బాపము లేదు గాని స
ఖ్యము తలపోసి కిన్క దిగనాడితి ని న్విడనాడితిం గృపన్. 158

చ. హితుఁడవె మాకుఁ రోహితుఁడ వే సచివుండవె? రాజభక్తిని
శ్చితమతి వేనివమ్ము నిరసింతె యరాతిని జూచి? యాహవ
క్షితి మముఁ జూచి యూరవుఁడు గీదవుఁ డేమయిపోవునో! భవ
న్నుతులకుఁ బాత్రమెవ్వఁ డగునో! కనుఁగొందువుగాక పాఖ్మికన్.

గీ. అనుచు దూషించి, యంత సాత్యకిని జూచి
యేమి వచ్చితి విచ్చటి? కేమి చెప్పి
పంపె నీయన్న నిన్ను నా పాలి కిపుడు?
తెచ్చునే యుష్ప కప్పంబు మెచ్చు గాఁగ? 160

వ. అనుడు సాత్యకి కోపవేగభీకరస్వరుండై మాయన్నగారు నీకుం జెప్పు
మన్నయనివార్యం బైనయమోఘవచనం బాలకింపు మని యిట్ల
నియె. 161

హంస సాత్యకుల సక్రోధ సంభాషణము

క. "కర మిచ్చెద మీయిరువురి
కరములు పొలికలన నాదు ఖడ్గంబునకున్,
కర మిచ్చెద మీశిరములు
శరవర్ష ముకురిచియు నాదు శార్ఙ్గంబునకున్. 162

క. కరదానవ్రతకల్పము
కరసంగ్రహలక్షణంబు కరఫలవిధియుం
గర మనుమోదించిననా
కరసర్వస్వంబు నీవె కైకొందు వనిన్." 163

వ. అని పల్కిరని చెప్పి యనంతరంబ. 164

ఉ. క్రిందను మీఁదు గానక హరిం గర మిమ్మని దాని కప్పు తె
మ్మందువు? నీదునాల్క మొదలంటఁగఁ గోసిననందకంబు ని
మ్మందువు గాక యుష్మ! పలువా! చెల రేఁగుచు వేగ మీ రనిన్
బ్రముందుటకే శివుం డిడె వరం బది సిద్ధము నేఁట రేపటన్. 165

ఉ. ఎంతటిధైర్యసాహసము ♦ తెంపున వాంఛసే? దమోహిమాంశు! నీ
యంతర మేమి? సర్వ జగ ♦ దాత్మ మహానుభావుఁడౌ భానుఁ డట్టి దై
త్యాంతకుఁ డైన చక్రధరు ♦ నంతటి వాని మీరు? నీవు సాటి బ్రహ్మ
ల్లింతలుపడ్డవారియవ ♦ లీలఫలిల్ తెలిసి చూడుమా! 166

గీ. ఉప్పు తెమ్మన్నయంతనే ♦ మొలకలేదు,
ఇల్లలికినంతనే పండు ♦ గెట్టు లగును?
అయిన మీమాట కడ్డమా? ♦ హరిహరాది
యుప్పుతో మిమ్ముఁ గప్పంగ ♦ మన్న వారు. 167

గీ. హంసడింభకమూర్ధ బా ♦ హాభిషేక
సమయమం దుప్పు సేసలు ♦ చల్లఁగోరి
వేచియున్నారు యదుభోజ ♦ వృష్ణిసుతులు
హరిసహాయులు వారి సే ♦ ళ్లాలకింపు. 168

సీ. వీనులారఁగ మును ♦ విన్నావు జరాసంధుఁ
గన్నారఁగా సన్నుఁ ♦ గాంచినావు,
నుతి కెక్కి రెలుఁగవే ♦ కృతవర్మ సాత్యకుల
బభ్రుఁ సాత్యకుల నా ♦ ర్యులమానసులను?
ఎఱుఁగనివా రుంద ♦ రే తారణాఖ్యుని
సారంగు శస్త్రాస్త్ర ♦ సమునదంతులు?
సంగ్రామరంగము ♦ స్సవాలు లై సవిస్ఫురించు
నుద్ధవుం పును సుశ్రీ ♦ సిస్సాలు గారె!

గీ. ఎంద అని చెప్పనేస్తుఁ గ ♦ న్గొంటు గాక
భండనం బెల్లి లేక రొ ♦ మ్ముల్లసింపు, పోరి
కలను మధురాప్రయాగప్ర ♦ ష్కరములందు
నెద్ది యైనను మీయిష్ట ♦ మెన్నుకొనుఁడు. 169

గీ. లేక గోవర్ధనం బైన ♦ మాకు హితము,
ఏది మీ కిష్ట మెఱిఁగింపుఁ ♦ డీ! బిడౌజుఁ
గొల్వఁ దలఁగోరకున్న మూ♦ర్ఖులు వినండి
నిప్పు మఱ్ఱుంతు మిచ్చటఁ ♦ గదలి రండి 170

వ. అనుచు ససహాసంబుగాఁ దిరస్కరించినశైనేయుపలుకులు కర్ణశూలం
బులు మనశ్శల్యంబులు నై వేధించినంత నయ్యన్నదమ్ము లిర్వురు
పట్టరానికోపంబున నొక్కమాఱు మందిరంబు మాఱు మ్రోఁగ
హుంకరించి. 171

ఉ. దూతవు గానఁ బ్రాణములతోఁ గనిపించెదుగాని యింతకున్
నీతియు నీతియుం దొఱఁగి ♦ ప్రేలినవాలుక గోసి నోటిపై
వ్రాతలు వెట్టుకొందుము? య♦భాజన సాత్యకి! పొమ్ము పొమ్ము నీ
పోతర మాజిలోఁ దనరఁగుఁ♦బోరికి రమ్మనుకట్టిగొల్లనిన్. 172

ఉ. యాదవుఁ డేమి? మాకు ♦ నెదురాడుట యేమి! హరప్రసాదసం
పాదిత ఘోరశస్త్రములు♦మా ప్రమథాధిపమైత్రి గాంచి యై
నా దరిసింపరాఁడె కద♦నంబునఁ గప్పము? నీవు పొమ్ము, రే
పే దురమందుఁ బుష్కరము ♦ నెన్నితి మంచును జెప్పు వానికిన్.

చ. కరము నొసంగ నందు బ్రతు♦కం గలఁడే యెవఁడేని? సర్వభూ
వరమకుటప్రభారుచిర♦పాదసరోజులు సార్వభౌము లీ
శ్వరవరలబ్ధశస్త్రవర♦సాధితదిగ్జయరాజసూయు ల
న్నుతగకీర్తి హంసడిభ♦కుల్ గనువా రని చెప్పు వానికిన్, 174

చ. హరికి సహాయు లన్నసదు♦కంతయు వాచవి కైనఁ జాలునే
సురపతిఁ గేరుపంచశత♦శూరులు సూరెలఁ దీరుమాకు? సం
గరమున నెంద తాపసుల♦కాపరిఁ గాచినఁ ద్రొక్కిపట్టి కం
ఠర వరి పృచ్చుకొందు మిది ♦ తప్పక ముందుగఁ జెప్పువానికిన్.

గీ. అనుడు సాత్యకి లేచి దు♦రాత్ములార!
ప్రతికి పోతిరి దూతనై ♦ వచ్చియుంటఁ,
గానిచో మీర లీగతిఁ ♦గాఱు లఱవ
నింతసే పూరకుండునే ♦యీకట్టాఁడి? 176

చ. అదియును గాక మీమరణ ♦మూజగదీశ్వరుఁ డంబుజాక్షుఁ డా
యదుకులభూషణుండు దితి♦జాంతకుఁ డైనమురారిచేత ను
న్నది, యది గాన నాశరము♦నన్ మృతి తప్పెను మీకు నేఁటికిన్
బ్రదుకుఁడు, రేపు శ్రీహరిశ♦రంబులఁ జత్తురు గాక, యేగెదన్.

క. అన హంసడింభకులు చ
య్యన మీఁదికి వచ్చి దూత♦వగుటం బ్రాణం
బునఁ దప్పితి వీనాఁటికిఁ
దునియదె నీనాల్క రేపు ♦తొలఁగుము పాపీ! 178

వ. అనుచు వారు మాటకు మాట బదులాడి కడుపుమంట దీర్చుకొని నంత, సాత్యకి నవ్వుచు నోరీదురహంకారులార! రేపు జీవంబుతో నే నుందునో మీ రుందురో పుష్కరతీరం బెఱుంగును లెండు రండీ రండీ యనుచీవలికి వచ్చి తనహయం బెక్కి వాయువేగంబున నిజపురంబున కరుదెంచి జరిగిన దంతయు జనార్దనునకు విన్నవించె. అతండు నాక్షణంబ బలాధ్యక్షుల రావించి "రేపు పుష్కరస్తీరంబున మనకు హంసడిభకులతో మహాసంగ్రామంబగు నందుకుం దగిన సకలసంభారంబులతో వివిధసన్నాహంబులతో సిద్ధముకం డని యానతిచ్చె నంత నానాఁటివేకువజామున. 179

యాదవుల పుష్కర ప్రయాణము

చ. అరదములన్ గజంబుల హ♦యంబుల నెక్కిపదాతికోటి ముం
దరుగ, బలాధినాథులు స♦హాయులుగాఁ దురగాధిరూఢులై
గురుతరసర్వసైన్యముల♦కున్ నలుప్రక్కల వృష్ణిభోజభూ
వరయదువీరపుంగవుల♦ బారులుతీరిన తేరు లేగుడున్. 180

చ. పరమితి లేనివీరభట♦వారము ప్రక్కల వెన్క ఘోరని
ర్భరతరభేరిభాంకృతు ల♦రాతులగుండెలు ప్రీలునట్లు
సత్వరగతి వచ్చుచుండ, యదు♦వల్లభుఁ డాహవశూరవేషభా
స్వరుఁ డయి యాయుధంబులు భు♦జంబులఁ గ్రాలఁగ వేడ్క
మీఱఁగన్. 181

గీ. సూతమాగధవంది♦సంస్తుతు లెసంగ
బ్రాహ్మణులమంత్రపాఠంబు♦పరిఢవిల్ల
దారుకుఁడు పూన్కి నడుపుర♦థంబు నెక్కి
చనుచుఁ బూరించె వడిఁ బాంచ♦జన్య మపుడు. 182

ఉ. ఆనినదంబు కొండగుహ♦లంటి గుభిల్లన మాఱుమ్రోఁగుచున్
గానలు నేలఁ గూలిననినాదముతోఁ జని ఘూర్ణితాంబుధి
స్వానముతో దిశాప్రతిర♦వంబులతోఁ జెలరేఁగి పట్పట
ధ్వానతరంగరూపమునఁ ♦దాఁ జద లంతట నిండె నెవ్వడిన్. 183

వ. ఇవ్విధంబున సమధికచతురంగబలంబులతో వాసుదేవుండు పుష్కర
సర స్తీరంబు చేరి యందలిస్కంధావారంబుచెంత నరదంబు డిగ్గి వీర
సామంతదండనాథులు విడిసినపటకుటీరంబు లరయుచుం జనిసరోవరం
బున నుపస్పర్శ మాచరించి యతివర్యులకు నమస్కరించి వచ్చి బల
నాథసమేతులై బలభద్రసాత్యకులు పన్ను మోహరంబులు నిరీక్షించు
చుండె నయ్యవసరంబున. 184

హంస డిభకుల యుద్ధసన్నాహము

సీ. సితచందనాక్షతాంకచితకూర్చభాగులు
భస్మపుండ్రోజ్జ్వలత్ఫాలతలులు
స్ఫటికలింగవిభాసితవక్షఃకవాటులు
తపనీయఘటితరుద్రాక్షసరులు

ధగధగాయితతనుత్రాణశిరస్త్రాణ
గోధాంగుళిత్రాణకరగు_స్తతనులు
బహువిధశస్త్రాస్త్రభరితరథారూఢు
లక్షీణతూణచాపాసిధరులు,

గీ. అగుచుఁ బ్రమథులజంట ముందరుగుచుండఁ
బటహభేరీరవంబు దిక్కటము లంటి
చన, దశాక్షౌహిణీసైన్యసహితు లగుచు
బయలువెడలిరి హంసడింభకులు వేడ్క. 185

సీ. రాక్షసేశ్వరుఁడు సంగ్రామధీరుఁడు ప్రాణ
సఖుఁడు హిడింబుఁడు జయము గోరి
తనతోడ నెనుబదియెనిమిదివేలర
క్కసులతోఁ బోరికిఁ గదలి రాఁగ,
ఆది నింద్రుని గెల్చినట్టిశూరుండును
యాదవతతి నోంచినట్టిఘనుఁడు
హంసడింభకుల కత్యంతప్రియుండు చా
నవనాథుఁడు విచక్రనాముఁడుండు

గీ. యాదవులమీఁదిపగ దీర్చుకోఁదలంచి
లక్షలకొలందిదైత్యబలంబుతోడ
బహువిధాహవసాధనసహితుఁ డగుచుఁ
బటుతరస్యందనం బెక్కి బయలు దేఱె. 186

గీ. హంసడిభకులవా_ర్తవినా_స్తమిత్ర
బంధుజన మెల్ల తోడుగావచ్చెఁ గాని
నిర్నిమి_త్తవిరోధంబు నింద్య మనుచు
సాగి రాఁ డయ్యె నాజరాసంధుఁ డొకఁడు. 187

ఉ. ఆగతిఁ గూడినట్టిచతురంగబలంబులు భూమి యూనిన
న్గ్రాఁగెడునట్టిమ్రోఁతడికిఁ నేళ్లు తటాకము లింకె, వృక్షముల్
పోఁగులుపోఁగులై పడియెఁ గల్లోయలు మెట్టలు మట్ట మయ్యెఁ ద
ద్వేగవిఘాతఘూర్ణితవినూతవిధిని బర్వె విచిత్రరూపమై. 188

గీ. కదనవడిం బొంగి పారెడుకడలిమాడ్కి
లయసమయచండవేగానిలంబుపోల్కి
వారిచతురంగసేనాప్రవాహ మింత
లోనఁ బుష్కరతీరంబు గానవచ్చె. 189

గీ. పుష్కరం బెన్నుకొనె యుద్ధభూమి గాఁగ
హంసుఁ డది యొక్కటే వానియర్హగుణము,
ధరణిఁ గలయెల్లపుణ్యతీర్థంబులందు
ముందుగాఁ జెప్పఁదగినదిపుష్కరంబె. 190

గీ. పుండరీకాక్షుఁడును మఱిపుష్కరంబు
పాప మణఁగించు దర్శనస్పర్శనముల
నట్టియుభయంబు నొక్కమాఱుఁ బొరయునట్టి
భాగ్యము లభించె నిరువాఁగువారి కెల్ల. 191

—యదువీర హంసడిభకుల ఘోరసంగ్రామము—

వ. ఇట్లు వచ్చినసైన్యత్రయంబు సర్వంబును బుష్కరతీరకదనరంగంబు చేరినంత నుభయపక్షంబుల భేరీకాహళపణవఝర్ఝరడిండిమాది వాద్యంబులు కడు మ్రోఁగుటయు రెండుబలంబులు దలపడియె నప్పుడు రథికులు రథికులం గదిసియు నాశ్వికు లాశ్వికులం గూడియుఁ బదాతులు పదాతులం గలసియు నతిఘోరంబుగ సమయుద్ధంబు జరుపుచుండ, రాక్షసబలం బతివేలంబుగ యదుబలంబుపైఁ బడుటయు వృష్ణిభోజవీరు లాగుంపును ముట్టడించి నిశితశర

పరంపరల వారిని గాలుసేతులు ఖండించియుఁ గంఠంబులు తెగనఱ
కియు నురంబులు చీల్చియుఁ బొలికలను రక్తమును బగునట్లు చించి
చెండాడుడు హతశేషం బగునిశాచరగణంబునఁ గొందఱు కాంది
శీకులై కాలికిబుద్ధి చెప్పిరి. కొందఱు పిపాసార్తులై ప్రమ్మగంబు
చొచ్చిరి. కొందఱు నేల కౌఁగిలించుకొని నటించియుండిరి మొద
హంసడిభకులు చెఱియొకప్రక్కనుండి యోహో! ఓడకుఁ డోడ
కుఁడు మే మున్నవార మనుచు, నేఁడిటుగాదవగోపాలుఁ డెక్కడ
నున్నాఁడనుచు, సమరాంగణమధ్యంబున కేతెంచుచున్నంతఁ; వారికి
ముందై విచక్రుం డతిరయంబునఁ జక్రపాణి నెదుర్కొనె. బలభద్రుండు
హంసు నెదిరించె, సాత్యకి డిభకు నడ్డగించె, హిడింబు నుగ్రసేన
వసుదేవు లెదుర్కొనిరి, శక్తిసమూహవాహినీపతులు రథపదాతిమర్ద
నంబున సంసక్తం బయ్యె, నంతఁ గర్మసాక్షి గగనతలమధ్యగతుం
డగుటయు. 192

సీ. చక్రాయుధుండు విచక్రుని దెస్పది
మూఁడుశరంబుల నేయుఁ దనువు
వాఁడిములికిని వానివక్షంబు గ్రుచ్చఁగ
దృష్టలోకము గాంచి గ్రక్కున
నెత్తురు గ్రక్కంగ, రక్తకటకఁ గృష్ణుండు
క్రోధుఁడై సిడమును గోల్పుచును
సారథిఁ గూల్చ నశ్వంబులను గేసె
బాప్పి కట్టఁగ నోసల్ గూలించెను

గీ. తల్లడం బంద గదఁ గొట్టె యుల్లనొచ్చ
బండరా మొత్తి వేయంగఁ బోలకఁ జాత్సుఁ
డందుకొని చానిఁ ద్రిప్పి యుక్కుమ్మసారఁ గొట్టె
వాఁడు మూర్ఛిల్లెఁ బ్రాణముల్ వాసిపుచ్చె. 193

వ. అంతఁ గొంతసేపటికి వాఁడు తెలివి వడసి లేచి కోపావేశంబున ఘోరం బగుపరిఘుం గొని యోరీ! యింతమాత్రంబున కెగిరిపడకు మని యదలించి. 194

మ. తొలి దేవాసురసంగరంబు నెడ నాకతోఁ బోరఁగా వచ్చినా బలముం గన్గొని భీతి చెందితివిగాక వా? వాఁడనే నేను, నా దళితేంద్రామరబాహుదర్పము నదేకద్దై త్యారివా నీవు? నేఁ డిలఁ గృష్ణారిని నేను గాచుకొనుమీకయీదెబ్బ గోపాలకా? 195

క. అని పరిఘ విసరఁగాఁ గ
త్తిని దానిం దునియ నఱికి కదితిజాధమ! పోం
గఱఁగినదా? యని, చెట్టుం
గొని వేయఁగ దానిఁ జేతఁబట్టి కకూలించి పిదపన్. 196

చ. హరి యపు డుగ్రబాణ మనకలాస్త్రముతో జతచేసి యేయ న
ద్దురితుని బూదిచేసి యదికత్తోడన తూణముఁ జేరె నంతఁ గా
తరు లయి దైత్యు లెల్లరు యథాయథలై పరుగెత్తి యబ్ధిఁ జొ
చ్చిరి మఱి చచ్చిరో బ్రతుకిరో కజీవుఁడ! యం చట నుండిపోయిరో!

క. అక్కడ హంసుఁడు హలధరుఁ
డెక్కువతక్కువలు లేక కయెక్కటిపోరన్
నెక్కొని తుద కరదంబులు
ముక్కలుగా నేల కులికి కముంచినకిన్కన్. 198

వ. గదాయుద్ధంబునకుఁ గడంగి కుడియెడమపక్కలకు మాఱుచుఁ గూర్చుండియు నిలచియు వంగియు మోఁకరిల్లియు నొఱగియు మొక్కలించి యిట్టిగదాసంగ్రామంబు గన్నది గా దని యిందలి వారు నంచలివారు నచ్చెరువడుచుండ నొకరి నొకరు వధింపఁ గోరి యొక్కరి కొక్కరు తీసిపోక యలసియు సొలసియుఁ బట్టువిడువ కట్టులై యతిఘోరంబుగఁ బోరుచుండి రాసమయంబున. 197

క. కసి మసఁగుపూన్కి సాత్యకి
కసి దీరఁగ వాఁడిమొనలకోలలనిమ్మల నే
నసియాడఁ గొట్టి డింభకు
నొసటన్ నిశితాంబకంబు నొవ్వఁగ నాటన్. 200

గీ. అతఁడు శైనేయురథముపైఁ గ్రక్కుమేల
శరము లేయంగ జడివాన గురిసినట్లు
సాత్యకియు వాని నడుమన చక్కఁ బెట్టి
డింభకునిచేతివిల్లు ముష్టికిని ద్రుంచె. 201

గీ. వాఁడు వేఱొక్కవిల్లందె వాఁడిములికి
మోమున నాటఁ బూచినట్టె మోదుగట్లు
లమరి సాత్యకి కినిసి వాఁ డందుకొనుట
తడవుగా నూటపదివింట్లు తుడిచిపెట్టె. 202

ఉ. నిక్కము విల్లు చేతఁగొను నేర్పున డింభక! సాటి లేని నీ
కెక్కడి నేని యంచు హసి యించఁగ ఖడ్గము బూని యంతటన్
సెక్కినపూన్కిఁ దేరు డిగ నీసున గర్వి యెట్టివారినిన్
జక్కఁగఁ జూపెదే యనుచు సాత్యకియున్ దిగె దేని కత్తితోన్.

వ. అంత వారిరువురు సౌభద్రద్రౌణ్యాసని సకులసామర్థ్యంబుం బోలి ఖడ్గవిద్యాప్రావీణ్యంబు మెఱయ భ్రాంతము ఉద్భ్రాంత మావిద్ధము ప్రవిద్ధము బహునిస్సృత మాకాశము నికాశము భిన్నము నిర్మర్యాద మమానుషము సంకోచితము కుంచితము సవ్యజానువు విజాను వాహికము చిత్రకము క్షిప్తము నిపాతము లంఘనము సృత ము సర్వబాహువు వినిర్బాహువు సవ్యేతర ముత్తరము త్రిబాహువు తుంగబాహువు సవ్యోన్నత ముదాసి పృష్ఠతఃప్రథితము యథాధికము ప్రథిత మనుముష్టి కెంపుప్రకారంబులఁ బరిక్రమించి పరాక్ర

మించి పరస్పర ప్రహారణపరాయణులై యన్యోన్యజిగీషాయత్త చిత్తులై యొండొరుల బెట్టుంగక యిహమో పరమో యిదే తేల్పవలె నన్నంతదృఢదీక్షతోఁ బోరుచుండ గగనతలంబున దేవగంధర్వులు గుంపులుగూడి యాద్వంద్వయుద్ధం బాలోకించుచు గెలుపోటులు నిశ్చయింపలేక యౌరా! యీఖడ్గయుద్ధం బప్రతిమానంబు. వీరిలో నొకఁడు ద్రోణునిశిష్యుఁడు వేఱొకఁడు పినాకిశిష్యుఁడు. వీరిశౌర్య చాతుర్యంబు లెన్నవచ్చునే? వాసుదేవార్జునసాత్యకులు మువ్వురును శస్త్రాస్త్రకోవిదులు సంగ్రామదుర్జయులు, మహేశ్వరకార్తికేయ డింభకులు మువ్వురు మహారథు లాహవదుర్దాంతులు, మొత్తమా ఱ్వురు సదృశబలపరాక్రములు. ఇఁక వీరి తారతమ్యం బేర్పఱుప నెవరితరము మంచుఁ బ్రశంసించుచుండి రట్టియెడ. 204

క. వసుదేవుఁ డుగ్రసేనుఁడు
ముసలితనం బనక మొనకు ♦ మొనగాళ్లై రా
ఘనసాయకుపై సాయక
నికరము గురిపింప, లక్ష్య ♦ పెట్టక వాఁడిన్. 205

ఉ. కత్తి ఖణేల్ ఖణేల్ లనెడి ♦ కాయమువాఁడు హిడింబుఁ డుద్ధతిన్
మత్తగజంబు తూండ్లు తిను ♦ మాడ్కిని వృష్ణిబలంబువారి ను
ద్వృత్తిగ మొక్కుచుండఁ గని ♦ వృద్ధమహీపతు లాత్మతూణముల్
రిత్తలు గాఁగఁ దక్షలుశ ♦ రీరము ముంచిరి బాణధారలన్. 206

వ. అప్పుడు వాఁ డాసాయకంబు లెల్ల దిగమ్రింగి వారివైపు నవ్వుచు వచ్చి యోరీ! ఒడుగులమేనికండ యొకపంటిక్రిందికైనఁ జాల దని యొంటఁదమనక మిమ్ము భక్షింపకుండుట నాతప్పు గాని యిది మీ తప్పుగా దనుచు వారి నరదంబులనుండి క్రిందికి దిగలాగి విండ్లువిఱచి.

గీ. కాఁగి చల్లారినట్టిదుగ్ధంబులట్లు
లాస దీరంగ మీానెత్తురానువాఁడె
ననుచుఁ దెలివంగ నోరు,నా రాకాసి
పరుగులెత్తిరి తమవెంటఁ ... వాఁడు. 208

చ. అది గని యచ్యుతాగ్రజుఁడు ... కచ్చు... వచ్చి, నీ
మద మణఁగింతు రమ్ము నను మూర్ఖ...ను ... పెండింబుఁ
...వ్వ, వాఁ
డది విని మోము ద్రిప్పి విప్రుతానను... బలభద్రుఁ డే...
మ్మదరఁగ గ్రుద్దె, బాహుబల మారఁగ నాతఁడు గ్రుద్ద సంబడిన్.

క. అడిగెడి దే మిఁక వారల
పిడిగ్రుద్దులు చెంపపెట్లు పిడికిటిపోట్లున్
మడమలతాపులు తన్నులు
నోడుపులు మోఁకాలిపోట్లు హూఁ రస ద్రోఁగెన్. 210

ఉ. ఎందును దీసిపోక యటులిద్దఱు పోరుచునుండ నప్పు...
బొంది హిడింబుఁ డేప్పుచెడి బోరగిలం బడె రాముఁ డాఖలున్
సందిట, బట్టి యెత్తి పదిసారు లెగాదిగ నూఁచి చావరా
పంద!యటంచుఁ గ్రోసుపయిపట్టునఁ గాల గిరాటువేసినన్. 211

ఆ. చచ్చినట్లు వాఁడు చాలసే పట్టుండి
యంతఁ దెలిసి లేచి చెంత నున్న
మడుగునీరు ద్రాగి యడుగులు తడఁబడఁ
దప్పిపోయె నడవిదారి పట్టి. 212

ఆ. అంతనాహిడింబుకహితశేషపరిచరు
లందు నొక్కఁడె దేనికమందు కైనఁ
గానరాక భీతిఁ కగన్నదిక్కై మాయ
మైరి వేవెలుంగు కన స్తమించె. 213

గీ. కలనిలో వారు పడిన నొక్కటికి నొకరు
కనఁబడినఁ బడ్డపోటుచేఁ జీలినట్లు వేగ
సలుపుకొనుచుండఁ గ్రుచ్చినతోర్నలయి వచ్చెఁ
గాని ఘోరంపుయుద్ధంబుకట్టిపెట్టి. 214

సీ. ఆజరంగంబు గోవర్ధనాద్రితటము
ప్రొద్దుపోడుపున నదే సంద్యకపోయి పోనఁగు
ననుచు నిర్ణయ మొనరించి నహరి తెలుపఁగ
హంసడింభకు లాఁగాకనయనుచునప్పుడు. 215

గీ. వచ్చినాఁడు విచిత్రాంగుఁడు వచ్చినట్లు
జాలినాఁడు హిడింబరాక్షసుఁడు, వారి
కాల్బలంబు హతంబు నిర్గతము సయ్యె,
ననుచు వినియును హంసనరకమాత్మఁ దలఁచి. 216

చ. అని మనమెంతయుం దగిన శూరహానరంగ మటంచు సేనకుం
గడలఁగ నానతిచ్చి ఘనకాంతులఁ బోలెడికాగడాలు త్రో
వ వెలుఁగఁ గాంచ కేగిరి వనంబున, దే యట నిల్చి సేనతో
యదుకులవర్ధనుం డరిగెనగ్గిరికిన్ రవితోఁచువేళకున్. 217

గోవర్ధనాద్రిపై రెండవనాఁటియుద్ధము

వ. అంత నప్పర్వతంబును తూర్పుపార్శ్వంబున యమునానదిచెంత నుభయ
బలంబులు వ్యూహంబులఁ దీరుటయు. 218

ఉ. భేరులు మ్రోఁగె, హేషలును బృంహితముల్ చెలరేఁగె, వీరవి
న్నాణము తోఁచెఁ, శస్త్రములసంపది యేచెను, హంసడింభకుల్
సేనల సిద్ధమైరి, వసుదేవుఁడు ముందుగఁ బెద్దపిన్న లా
శూరులు వారి మార్కొనఁ జనుచునుండిరి రామకేశవుల్. 219

సీ. వసుదేవుఁ డేసె డెబ్బదిబాణములు హంస
డిభకులమీఁద గ్రహించికడిమి
సారణుం డిరువది సాత్యకి యఱువది
మూఁ డుగ్రసేనుండు మూఁడుపదులు
ప్రద్యుమ్నసాంబులు పదియాల్గు పదియేళ్లు
విరటుండు కంకుండు నిరువదేసి
ఎనుబది పృథుండు నేయంగ సహస్ర
సితసాయకంబు, లచ్చెరువు గాఁగ
గీ. ఆసహోదరు లాయమ్ములవనిఁ గూల్చి
క్రూరబాణంబులు పదేసి కూల్చి యొక్క-
రొక్కరిని గొట్ట నెత్తురు గ్రక్కు-కొనుచు
భయపడుచు వారు తొలఁగి రాపట్టునందు. 220
ఉ. పాకము తప్పెఁగార్యమని పంకజనేత్రుఁడు హంసుఁ డాఁకఁ గాఁ
దాఁకె హలాయుధుండు బలదర్పితు డింభకు, నాఁకయ్య సూ
నాకమువారు తొంటిసుర నాయకతారకజిత్ప్రధానంబు తీ
రై కనుపట్టె సంచుఁ గొని యాడుచు నుండిరి పుష్పకంబులన్. 221
గీ. తమదుబాణాలు వీరికిఁ దగిలినప్పు
డఱచి శంఖాలు పూరింప హంసడిభకు,
లాత్మశరములు వారిఁ దూఁకొడినప్పుడు
సింహనాదం బొనర్చిరి సేని శౌరి. 222
ఉ. ఆలము సాగుచో సటులు హంసునిబాణము ప్రా[illegible]
త్కేలను బూనఁగాఁ దునిమి కృష్ణుఁడు పట్టఁగఁ [illegible]ద శస్త్రమున్
శూలము లార్చుచున్ బ్రమథశూరులు మీఁటిన వచ్చి [illegible]
ల్లీలగ శౌరి శేరుణికి [illegible]సగ నారఁగ [illegible] నిచ్చెన్. 223

. కేలు కేలును గాలును గాలు కలిపి
పట్టి పైకెత్తి కొంకకంచుక పగిదిఁ ద్రిప్పి
వెండికొండ మొగంబుగా విసర, వారు
హాహాహారా! యంచు బంతులకట్టంబు పడిరి. 224

. ఆపని గనుఁగొని హంసుఁడు
కోపారుణలోచనములఁ గొఱకొఱఁ గనుచున్
గోపాలకుతో నిట్లనె
భూపతులును మింట సురలు మునులున్ వినఁగన్. 225

హంసుఁడు కృష్ణుని ధిక్కరించి యుద్ధముచేయుట.

క. ఏమోచితక్రియము చేసితి
నీమాయలు తుచ్ఛమహిమ♦లీతంత్రంబుల్
నాముందు కట్టిపెట్టుము
నీమదము నణఁగింపఁ గోరి♦నే నున్నాఁడన్. 226

చ. మనుజవరేణ్యు లందఱును♦మా కరియప్పన మిచ్చినారు మా
జనకుఁడు రాజసూయమును♦సల్పఁగఁ గోరుచు, నీ వొకండ వే
మని యది యడ్డుపెట్టెదవు?♦ప్రాణము తీ వగునేని యిచ్చి పో
వెనుకను, నివ్వ వేని నొక♦వ్రేటున కిచ్చునట్లు చేసెదన్. 227

చ. ఎఱుఁగుదువా యమర్త్యతతి♦కీశ్వరుఁ డీశ్వరుఁ డంచు? నట్లె న
న్నెఱుఁగుము మర్త్యసంతతికి♦నెల్లెడ నీశ్వరుఁ డంచు వింటివా?
యఱమఱ లేక చెప్పు మిపు♦డైన మనంబునఁ జింతచేసి నా
కఱకుమెఱుంగుతూపులకుఁ♦గంఠము నిత్తువొ కప్ప మిత్తువో! 228

వ. అనుడు జగన్నాథుం డపహసించి యోరీ దురహంకార! నావల్లఁ గప్పము గొనఁ గోరుదేని నీబలంబు చూపికొమ్ము. నీవు బాధించిన యతులు నిన్ను శపించుచుఁ బుష్కరంబున నున్నవారు. నే

నుండఁగా నీవు వర్ణాశ్రమంబులు [illegible] బ్రహ్మ
ద్వేషులగు దుష్టుల ఖండించి లోకంబు రక్షింప నవతరించిన జగ
త్పాలకుఁడను నే నుండ నీవు [illegible]? నీవు నన్నుఁ
గప్ప మదుగునంత[illegible]? [illegible]! [illegible] నన్నుఁ
బొరియింప నున్నది చూచెదను [illegible], [illegible].

క. ఆకర్ణపూర్ణ ధన్వం
డై కర్కశనిశితబాణ [illegible]
వైకుంఠునిపైఁ గట్టిగ
నోఁకుచు [illegible]. 230

వ. అంత [illegible]. 231

ఉ. శౌరియు [illegible]
సారథిఁ జేసి సాత్యకి[illegible]
గూరిచి, మోరి! [illegible]
డారఁగఁ గాల్చివేయు [illegible] యుదసే.

ఆ. వారుణాస్త్ర మేసె [illegible],
నితఁడు పావనాస్త్ర [illegible],
నతఁడు దానిఁ [illegible] బ్రహ్మాస్త్ర [illegible],
యపుడు హరి [illegible] బ్రహ్మాస్త్ర [illegible]. 233

గీ. అతఁడు రౌద్రాస్త్రము [illegible]
బ్రబలపై శౌచగాం[illegible],
బ్రాహ్మకౌబేర[illegible]
సరి ప్రయోగించి [illegible]. 234

వ. అంత బద్ధమత్సరుం[illegible]. 235

చ. ప్రకటవిరోధినాశకము ♦ బ్రహ్మశిరోఽస్త్రము నెత్తి వేయ నం
దకధరుఁ, డట్టియస్త్రమున ♦ దాని నణంచెను హంసుఁ, డాతఁడం
దుకు వెఱఁగంది నశ్యమతి ♦ తో యమునాజల మాచమించి వ
చ్చి కడఁగి వైష్ణవాస్త్రమునఁ ♦ జేర్చినయమ్మున హంసునేసినన్ 236

—♦ హంసుఁడు పాఱిపోయి యమునలో నణఁగారుట. ♦—

చ. దితిజులఁ గూల్చి తొల్లి యది ♦ త్రిప్రజకున్ జయ మిచ్చి విశ్వవం
దిత మయినట్టిదానివడి ♦ తేఱి కనుంగొన లేక దానికిం
బ్రతి గనరాక బెగ్గిలి గ ♦ భాలునఁ గిందికి దూఁకి కాళియా
హి చెగినచోట వాఁడు పడి ♦ యెన్ యమునాతటినీహ్రదంబునన్. 237

చ. హరియును వానివెంటఁ బడి ♦ యందఱు నచ్చెరు వంది చూడ నీ
కరియును నప్పనంబు నిదె ♦ యంచు శిరంబును గాలఁ దన్ని వె
స్నరిగను, హంసుఁ డప్పుడ మృ ♦ తిం గనెనో యడు గంటి పన్నగే
శ్వరునకు నిక్కమో యెఱుఁగఁ ♦ జాల మొకైనను వాఁడు లేఁ డిలన్.

గీ. హంసుఁ డట్టులు మడుఁగులో ♦ నణఁగి పోవ
"నచ్చొ హంసుండు వైష్ణవా ♦ స్త్రమున" కన్న
మాట నత తాళములతోడ ♦ మాఱుమ్రోఁగె
భువిని గని నొక్కతీరున ♦ భూతలేంద్ర! 239

వ. అని చెప్పి వైశంపాయనుండు. 240

చ. జనవర! హంసు నాగతిని ♦ జంపక యున్న జనార్దనుండు, నీ
జనకుని తాత ధర్మజుఁడు ♦ సల్పఁగఁ జాలునె రాజసూయ? మ
య్యనుపమశస్త్రసంపదయు ♦ నవ్వరముల్ గల వానిముందు ని
ల్చునె నృపరాజులొక? మఱి ♦ నూ! కత మాహరి వానిఁగూల్పఁగన్.

వ. అనుచు జనమేజయునకు హంసవధతత్త్వం బెఱిఁగించి మఱియు నిట్లు
చెప్పందొడంగె. 242

డింభకుఁడు సోదరునికై విలపించుట. యమునం [illegible] చ్చుట.

చ. కలను గలంగ బోరు నలంతగం జనయుగ్మ మహంసహోపలం
బొలిసినవార్త డింభకుఁడు భూధర సానువులం [illegible] గ్రుం
గిలి యరదంబు డిగ్గి హరిఁ గోరుచు [illegible] పడంగ నన్న! నిం
దులఁ బడినా నటంచు [illegible] యమునాప్రవాహంబునన్.

గీ. దుమికి మడుఁగెల్ల గలఁచి లోఁ [illegible] మునిఁగి
కాలుసేతులఁ జడని యొక్కడను గాన
తేలి యప్పటి కప్పటి కేతెంచియున్న
వాసుదేవుని గని కిన్కఁ [illegible]. 244

క. ఓరీ గోపాలక! రణ
ధీరుని మాయన్నఁ జూచితే? యని యడుగన్
శౌరి యమునాప్రవాహంబుం
గోరి యనుగు మనిమె నా [illegible]. 245

ఆ. మరలఁ జొచ్చి మునిఁగి [illegible]
గలయఁ దిరిగి విసిగి తగట్టు చేరి
నెత్తి బాదుకొంచు నేలపైఁ బొరలుచు
నన్న యన్న! యంచు [illegible]. 246

శా. అన్నా! ఒక్కనిఁ జేసి పోయితివె [illegible]! [illegible]?
నన్నుం బ్రాణము కాదె నీవుఁ [illegible]? [illegible]!
నన్నుం బిల్వవె! రాజపుత్రులను [illegible]!
సన్నాహంబును దండ్రిజన్నమును [illegible]! [illegible]? 247

ఉ. ఆహవమెప్పు గాంచి వనర [illegible]
ద్యాహవదుర్మదోత్త [illegible]
బాహుబలంబు నీకు [illegible]
రోషమహావశంబున [illegible] సాహసించితే? 248

వ. పురములను దగ్ధలంబులనుగ భస్మముచేయుదు నైననేమి? సో
దరుఁడవు నీవు చూపవుగదా! నిను మ్రింగిన రాజసూయమహా
దరమునఁ బంక్తి చేయుదుగదా! నినుఁ జేరఁగ వచ్చునే
ధరణీతలంబు నేలను గదా! యని యస్త్రము సన్యసించితిన్. 249

వ. అమ్మో! అన్నా! తలఁచినకొలఁదిని గుండె బద్దలగుచున్నది. మన
యాలోచన మెంతయుఁ దల్లక్రిందై నదిగదా! యని తలనేలఁ బెట్టి
కొట్టుకొని పెద్దపెట్టున నేడ్చి యేడ్చి. 250

గీ. అక్కటా! యెంతయవమానకర మెక్కడైన
సమరశూరుండు రణములోఁ గెచ్చుఁగాని
పాఱిపోవునె?, ఛీ! యింత బ్రతుకు బ్రతికి
యింక శత్రుని మొగము నేనెట్లుచూతు? 251

వ. అని కరతలంబుల మొగంబు గప్పుకొని. 252

సీ. శంకరా! నీసేవ సంతరించిన దివ్య
శస్త్రాస్త్రవితతి నిస్సార మయ్యె,
పురమర్దనా! మాకుఁ బోరిలోఁ దోడైన
భూతనాథులశక్తి పోల్ల యయ్యె,
ఈశ్వరా! నీకూర్మి కేకతావల మైన
మాయన్న యేటిలో మాయ మయ్యె,
రాజశేఖర! నీవరంబులు నమ్మిన
రాజసూయంబు ప్రభ్రష్ట మయ్యె,

గీ. శివశివా! ఉట్టినాలుగుచేర్లు తెగిమె
నన్నుఁజూపింపు మిం నా కనుచు లేచి
వ్రేళులం బట్టి నాలుక పెఱికికొంచు
మడుగులోఁ బడి ప్రాణంబు విడిచె నంత. 253

వ. అట్లు హంసడిభకుల నణగించి పుండరీకాక్షుండు భండనరంగంబునఁ
కరుదెంచి యఖిలబలంబులతో ద్వారకఁ జేరఁ బోవ నాదివీరుల కాన
తిచ్చి బాల్యంబున గోపబాలకులం గూడి క్రీడించిన గోవర్ధనతటం
బులఁ గొంతసేపు విహరించి యనంతరాలంబు పోడిమ బలభద్రసహా
యుండై యందరిగె నాసమయంబున. 254

చ. అనఘులు రామకృష్ణులు విహార మొనర్చుచు నేఁగుదెంచి రి
నని విని నందుఁ డుబ్బి మలరార యశోదను గూడి సాహసం
బున బులగంబు పాలు దధిపొంగలి పప్పును నెయ్యి మీఁగడల్
గొని చనుదెంచి వారిఁ గనుఁగోర్కెలు దీరఁగ మ్రొక్కి యిచ్చినన్.

రామకృష్ణులు యశోదానందులఁ జూచుట.

గీ. రామకృష్ణులు భక్తిగౌరవములలర
వందనము చేసి ప్రేమతోఁ దవారు తెచ్చి
యిచ్చినపదార్థములు భుజియించి రంత
నచ్యుతుండు వారిఁ గన్గొని యడిగె నిట్లు. 257

సీ. వ్రేపల్లె చక్కఁగాఁ వృద్ధి గాంచినదయ్యా?
గోపికాజన మెల్ల కుశలమమ్మ?
గోష్ఠంబు లవి గాక క్రొత్త వేర్పడెనయ్యా?
పెరుగుగూసలసంఖ్య పెరిగెనమ్మ?
గోగ్రాసమునకుఁ దక్కువ కల్గదు గదయ్యా?
మెచ్చ ధేనువులు పాలిచ్చునమ్మ?
ఆలమందల కెల్ల నారోగ్య మగునయ్యా?
పసులకాపరుల గాపాడుదమ్మ?

గీ. పల్లెగొల్లలు నీవశవర్తులయ్యా
గొల్లతలు భక్తితో నీకు గొల్తురమ్మ?
పంట లన్నియు మెండుగాఁ బండునయ్యా?
బీదసాదులఁ గృపఁ గనిపెట్టుదమ్మ? 258

క. అని యడుగ వారు నీదయ
ననుకూలము సుఖము భద్ర మఖిలంబు జనా
ర్దన! నిన్ను సదా భక్తిం
గనుఁగొనలే కుంటి మన్న కష్టము దక్కన్. 259

వ. అనుడు నతం డలంతినవ్వు మొగంబునం దోఁప దాని కేమి లెండు. సద్గుణ సంపన్నుల కెందు నెట్టి లోపంబును గలుగఁబోదు. నాయందు వాత్సల్య ముంచి యిందు శ్రమపడి వచ్చితిరి. కృతజ్ఞుండ నింక సుఖంబుగ మీయింటికి వచ్చెయుఁ డని పలికి, యశోదంజూచి.

శా. అమ్మా! నీసుగుణంబులం దలఁచి ధన్యాత్ముల్ సదా సర్వసౌ
ఖ్యమ్ముల్ గాంతురు, నీకు మ్రొక్కి లిడులోకం బెల్లనాభక్త లో
కమ్మే నమ్మము, నీదుశీలము జగత్కల్యాణ్యమూలంబు స
త్యమ్మో తల్లి! నమస్కరించెదను వాత్సల్యం బెద నిల్పుమా! 261

వ. అని మాతాపితృభక్తి వారికిఁ బునఃపునఃప్రణామంబు లాచరించి వీడ్కొలిపి బలదేవుం గూడి తిన్నగాఁ బుష్కరతీరంబున కేతెంచి యందలి మునీంద్రబృందంబునకు భక్తితాత్పర్యంబుల నతు లొనర్చి నంత వారు పరమానందభరితులై వారికుచితోపచారంబు లొనర్చి.

మునీంద్రులు కృష్ణుని స్తుతించుట.

చ. అమరుల నొంచినట్టి దురితాత్ము విచక్రుని జంపి రెండులో
కములకు మే లొనర్చిన, వకారణ మాశ్రమవాసు లైననం
యముల నలంచినట్టిఖిలు హంసుని డింభకుఁ గూల్చి తుర్యమా
శ్రమమును నిల్పి ధర్మమును శాస్త్రము మమ్మును బ్రోచితీశ్వరా!

ఉ. కారణ మీవు కారణము కారణ మీవు వివేకసార మో
ఙ్కారము నీవు వేదము మఖంబును గర్తయు యోగముం దప
స్సారము నీవు నీమహిమ సర్వము నిక్కము గాదె? ధర్మ ని
స్తారక! నీకృపం బడసె ధన్యుల మైతిమి లోకరక్షకా! 264

వ. అని బహుప్రకారంబుల వినుతించి ప్రణామంబు లాచరించి సంత హృషీకేశుండు మందస్మిత వికసిత నయనారవిందంబుల సందర్శి నొక్కమాఱు కలయం జూచి మమ్ము మఱవకుండు పోయివచ్చెద మని పలికి సాగ్రజుండై నిజపురంబున కేగుదెంచి ధర్మపాలనంబు ధరాపాలనంబు గావించుచు నానందించుచుండె నట్టి శ్రీకృష్ణపర మాత్మని దివ్యచరితంబు పఠించువారికి వినువారికిం గూడ సకలశ్రే యోదాయకం బని పలికిన జనమేజయుండు. 265

క. భారతహరివంశకథా
పారాయణ మయ్యెం దృప్తిపడెం జిత్త మింకఁ
గూరిమిం దీర్పుము పురసం
హారకథాశ్రవణవాంఛ యని యడుగుటయున్. 266

—త్రిపుర సంహారోదంతము.—

వ. వైశంపాయనుండు కురుకులవర్ధనా! వేదసారశ్రవణంబులు విష్ణుకథా శ్రవణము పరమపదప్రాప్తిమూల మని వేత్తలు చెప్పుదురు త్వ మిందు తేటపడు సావధానంబుగ నాకర్ణింతువుగాక. శ్రవణ మనననిదిధ్యా సనములను మూఁడును మూఁడుత్త్రులు గా నాత్మతత్త్వసందర్శనంబు గావించు విద్వాంసుఁ డగుజీవుఁడు త్ర్యక్షుఁ డనఁబడును. స్థూల సూక్ష్మ కారణ దేహంబులు మూఁడును త్రిపురము లనఁబడును. జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలందు క్రమముగా విశ్వ తైజస ప్రాజ్ఞ రూపంబుల నున్నతన కుపభోగ్యము లైన మూఁడుపురంబులను బ్రహ్మాతత్త్వంబెఱింగిన యాత్ర్యక్షుఁడు బ్రహ్మజ్ఞానమనెడి బ్రహ్మా స్త్రంబున నిర్మూలముగావించుట త్రిపురసంహారము లేక త్రిపుర దాహ మనఁబడును. ఈపరమార్థంబె ముఖ్యప్రతిపాద్యమై యీత్రిపురసం హారకథయందు నిగూఢమై యున్న దనుచు నిట్లు చెప్పఁదొడంగె.

చ. తొలి, తొలివేల్పుగుంపొకటి♦ తోడుగఁ గైకొని సూర్యనాభుఁ డ
క్షలుఁడును జంద్రనాభుఁ డను♦కావరుఁడిద్దఱు నాత్మమాయ వే
ల్పులు చొరరానికోట లన♦మూఁడుపురంబులు మూఁడువేల తే
జులు వహియించి యాకసము♦చుట్టెడునట్టివి కట్టి నేర్పునన్. 268

గీ. బహుపదార్థసమృద్ధి న♦బ్బలము తాము
నందు వసియించి చదల న♦నారతంబు
తిరుగఁ జొచ్చిరి పితృయాన♦దేవయాన
మార్గముల నరికట్టుచు ♦మత్తు లగుచు. 269

క. సురరాజపురమె వాటికి
సరి రా దనఁ జెప్పనేల♦సరిరా వని కి
న్నరగంధర్వపురంబులు ?
నిరవధినవరత్నహేమ♦నిధు లాపురముల్. 270

గీ. మెఱుపుకాంతులతో నేగు♦మేఘము లన
నింగిఁ జరియించు సురగిరి♦శృంగము లన
వేల్పునదిఁ దోఁచురవిరథ♦బింబము లనఁ
బురము లామూఁడు సురవీథిఁ♦దిరుగునపుడు. 271

క. వారంద ఱొనర్చెడిహుం
కారంబులు సింహనాద♦కటుభాషణవి
స్ఫారాట్టహాసములు హే
షారవము నెసంగె గగన♦చరభీకరమై. 272

చ. క్షితిజస్థానంబు లక్లు నలు♦దిక్కులఁ గ్రిందికి మీఁదికిన్ మహో
న్నతగతిఁ బోవుచున్ జనప♦దంబులు కానలు కూలఁ ద్రొక్కుచున్
క్షితిచరఖేచరప్రతతి♦కీడ్పడఁ జేయుచు నూఁచముట్టుగాఁ
పితృగతిదేవయానముల♦పేరణఁగింప భయంబునన్ సురల్. 273

వ. నిఖిలదేవయోనివిశేషులు పితృదేవతలు [illegible] బురందర
పురస్సరులై. 274

గీ. అఖిలపైతృకకర్మఫ♦లానుభవము
పుణ్యలోకవిహారాను♦భూతి తోలఁగె
నింక దిక్కేమి మన కంచు♦నేమ్ము కొంచు
బ్రహ్మదేవుని చెంతకుఁ♦బరుగు లెత్తి. 275

చ. శరణుపితామహా! శరణు! ♦ చచ్చి నినుం [illegible], మా
సురపురి కున్న త్రోవలకు♦నున్న లు చుట్టను [illegible]
పురములు చేయుమూఁడుపుర♦ముల్, [illegible]
ర్భరదురవస్థ దాఁ జెడియు♦పాయము [illegible]! 276

చ. అన విని లోకనాథుఁ డిడ♦[illegible], సీ
దనుజపురంబు లీశ్వరుఁడు♦[illegible]
య్యనఘుఁడు శంకరుండు శర♦[illegible]
య్యన విబుధాళి యెల్ల సుర♦[illegible]జన్.

గీ. వేదపఠనంబు వేదాంత♦[illegible]
జపతపోయోగమార్గవి♦చారణంబు
జ్ఞానవైరాగ్యభక్తిప్ర♦శంసనంబు
నాచరించుచుఁ జేరి హా♦[illegible]. 278

క. ధ్యాన ధ్యేయ ధ్యాతలు
జ్ఞానజ్ఞేయములు జ్ఞాత♦సర్వము [illegible]
యానందించెడుశంకరు
మానీంద్రపరీతుఁ గాంచి♦[illegible]. 279

చ. చల మలరం బురాసురులు♦[illegible]
దెలిపి, శివా! సమస్తజగ♦[illegible]! [illegible]!
తలఁపగఁ రానిదుర్గతికిఁ♦[illegible]? [illegible]
ఖిలులవధించునంతకును♦గా [illegible]. 280

చ. మును పడలేదె బాధ దితి♦పుత్త్రులచే? నది యింత ఘోరమా?
యనిలరవిందుకాంతిగతి ♦యాకులపాటునఁ గుందె నన్న నే
మనఁగల? దావిహంగమవి♦యచ్చరఖేచరు లన్నమాట లిం
కను వినవచ్చినన్ నిజము♦గా నవి యన్నియుఁ జిల్కపల్కులే. 281

గీ. గంగపా లయ్యెనయ్య! మా♦గతులు రెండు
హవ్యకవ్యంబులకు దూర♦ మైతిమయ్య!
మీరు మీ రన్న మొఱ్ఱలే♦మిగిలెఁ గాని
యీశ్వరా! యేమి దేవత్వ♦మేమి బ్రతుకు? 282

చ అని మొఱవెట్ట వారి కభయం బిడి శూలి పినాకపాణియై
ధనపతి యస్త్రశస్త్రసహితం బగుయక్షబలంబుతోడ వె
న్కను,వివిధాయుధంబులగణంబులు రుద్రులు ముందు వెల్వడన్
జనె వృషభంబు నెక్కి యురుచక్కల వేల్పులు రాఁగ మింటికిన్.

వ. అంత పురదైత్యు లొక్కడిఁ దార్కొని, రక్తతిని నుగ్రుఁ డుగ్రుఁ డై.

గీ. చాప మెక్కిడి యొక్కొక్కసాయకమున
నెగిరి వెన్కకు నొఱఁగున నేసి కొట్ట
వజ్రనిర్భిన్న పక్షపర్వతములట్లు
కూలె మూఁడుపురంబులు నేలమీఁద. 285

గీ. తలలు బొప్పులు కట్టంగఁ దనువు లెల్ల
కుళ్ళఁ బొడిచినయట్లుగాఁ గూలఁబడిన
దితిసుతులు మెల్లమెల్లఁగాఁ దెలివి చెంది
యురులు గ్రమ్మినయంతఁ బైకెగసి మరల. 186

చ. ప్రమథగణంబు యక్షులు సుపర్వులు మూఁగినచోటు చొచ్చి కుం
తములు గదాసిముద్గరగణంబుల వ్రేయుచు గుంపు భిన్నభి
న్నముగ భయాతిరేకమున నల్లడఁ బర్విడునట్లు ముట్టితీ
వ్రము తఱుమంగఁజొచ్చిరి పురంబులతోఁ జద లెల్ల తామయై.

ఉ. ఆసమయంబునందు ధనదాదులు నవ్వుల నిల్చి [illegible]
నేసినయస్త్రశస్త్రతతి [illegible] గెను [illegible]
రోసము మీఱ దానవులు [illegible] దానిం [illegible]
నాసలు మాని స్థిరులు [illegible] చేరి [illegible]. 288

చ. అది గను దైత్యనాయకులు [illegible] ముల్
చద లగలించునట్టి [illegible] ముల్
కదలఁగఁ జేయుఁ [illegible]
ప్రద మగునాద మొప్ప [illegible].

గీ. అది రథస్థ [illegible] యంబు నాఁగ
బ్రహ్మతేజోమయం [illegible]
వృషభరూపంబు ధరియించి [illegible]
దాని వహియించె ధర్మ [illegible]. 290

క. హరుఁడు రథ మెక్కె నప్పుడు
హరిరథ్యము తన [illegible]
ర్భర మైన [illegible] వేసిన
సురశత్రువు లదరిపడి [illegible]. 291

చ. హరునరదం బెదిర్చి తమ [illegible]
ర్జరులఁ బదేసి బాణముల [illegible]
శ్వరు గుఱిచేసి నర్వవిధ [illegible] శస్త్ర [illegible]
గురిసిన నాతఁ [illegible] సమ్రాచు [illegible]. 292

మ. శర మొక్కం [illegible]
దరుదారంగఁ [illegible] బు [illegible]
శరమే మూఁడుశరంబు [illegible]
పురముల్ మూఁటికి నా [illegible] యుండు ధ [illegible] బుగాన్.

వ. అట్లు త్రిపురదాహంబున దేవపితృయానంబులు నిరాతంకంబులు గావించినలోకశంకరుం డగుశంకరునికిని వృషరూపంబున ధరోద్ధరణం బొనర్చినధర్మస్వరూపుం డగుశ్రీమహావిష్ణువునకును భక్తినమ్రులై యఖిలదేవదేవయోనిపితృదేవతాదులు సాష్టాంగనమస్కృతు లాచరించి సుఖంబుగం దమతమనెలవుల కరిగిరి. సత్యజ్ఞానానందమయంబు ననాదిమధ్యాంతంబు నైనహరిహరాత్మకదివ్యతేజం బంద యంతర్హితం బయ్యె. రాజేంద్రా! యిది త్రిపురదాహవృత్తాంతము. బ్రహ్మజిజ్ఞాసు వగుపురుషుండు సాధనచతుష్టయసంపత్తి నంతరరివర్గంబు నిర్జించి దేహత్రయంబును జ్ఞానాగ్ని నిర్దహించి యాత్మజ్ఞుండై బ్రహ్మభావము గాంచు ననుటయే యిందలినిగూఢం బైనపరమార్థ మని విశదీకరించి. 294

గీ. భావ్యదంతంబు పుష్కర♦ప్రాభవంబు
ఘనవరాహ నృసింహ వా♦మన చరితలు
హారశిఖరియాత్రి పౌండ్రక♦హంస డిభక
పురవధయు నా భవిష్యంబు ♦పూర్తిగాంచె. 295

వ. అని పలికిన జనమేజయుండు మునీంద్రా! మహాభారతేతిహాసంబు వినిపించి నన్నుం గృతార్థుం గావించితివి. నీవాత్సల్యంబున కెంతయుం గృతజ్ఞుండను. నీయనుగ్రహంబున నైహికాముష్మికఫలప్రదంబులగు నెల్ల ధర్మంబు లెఱింగిననాహృదయంబు వినిర్మలంబై సత్త్వసంపన్నం బయ్యె ధన్యుండ నింక నీశతపర్వామ్నాయంబు పఠించువారికి వినువారికిని లభించుఫలం బొక్కటియు ననుగ్రహించి తెలుపు మనుటయును.

భారతామ్నాయపఠనశ్రవణఫలము

చ. జనవర! భారతం బనఁగ♦సత్యదయాంతరశౌచనీతివ
ర్తనపురుషార్థజాతిమత♦ధర్మవివేకవిరక్తిభక్తిసా
ధనపరమార్థచింతననిధానము సద్గురుబోధ రాజశా
సనము హితోపదేశము న♦శక్యము దానిమహత్త్వ మెన్నఁగన్.

గీ. భారతము విన్నఁ జదివినఁ బాప మణఁగు
యాగములు చేసినట్టిపుణ్యము లభించు
దుష్టసంసారవాంఛలు తొలఁగిపోవు
బుద్ధి వికసించు బంధవిముక్తి గలుగు. 298

వ. అని యాదిపర్వాదిభవిష్యపర్వాం[illegible] శ్రవణ
ఫలంబు సంగ్రహించి తెల్పినంత. 299

క. ఘనుఁ డగు వైశంపాయన
మునిపతి నుచితోపచారముల సత్కా[illegible]
బొనరించి యనిపి సుఖముగ
జనమేజయవిభుఁడు ధర్మసంగతి నుండెన్. 300

ఇది

శ్రీమత్పవిత్ర హారితసగోత్ర మల్లాద్యన్వయపా[illegible]
పస్తంబసూత్రోదిత సకలతంత్ర రామస్వామిశాస్త్రి పౌత్త్రుండును,
శిష్టచరిత వెంకమాంబా వేదవేదాంతజ్ఞాని శ్రీరామావధాని
పుత్త్రుండును శ్రీ చర్ల బ్రహ్మయ్యశాస్త్రి గురువరప్రియ
శిష్యుండును సంస్కృత వాఙ్మయచరిత్ర ప్రభావాను
శాసన మహావీర చరితాది గద్య పద్య [illegible]
రూపాద్యనేకకృతికర్తయు నాంధ్ర విశ్వకళా
పరిషత్కళాశాలా సంస్కృతాంధ్రాధ్యాప
కుఁడునైన సూర్యనారాయణశాస్త్రి
నిర్మించిన యాంధ్ర భవిష్య
పర్వము - ఓం తత్సత్.
షష్ఠాశ్వాసము.

తప్పొప్పుల పట్టిక.

[illegible], [illegible], ట-త, శ-స, ఖ-భ, న-స-ప-వ, తాలు మాఱుగుట [illegible]. [illegible] లు కొన్నిపోయినవి. పాఠకులిట్టి యచ్చు తప్పులు [illegible].

పుట.	పం.	తప్పు.	ఒప్పు.	పుట.	పం	తప్పు.	ఒప్పు.
11	18	[illegible]	యుండెనేమొ?	83	5	ఒకొ్రాని	ఒకరాని
13	9	[illegible]	[illegible]	85	9	దయ్యోమా	దయ్యమ
25	12	[illegible]	మాత్రము	88	15	మేని	మేన
,,	19	[illegible]	[illegible]	91	15	మొయి	మెయి
28	1	[illegible]	[illegible]	95	14	గాకైక	రాకైక
30	11	[illegible]	[illegible]	,,	19	వేసె	లేసె
33	8	[illegible]	[illegible]	99	23	లేవెలు	వేవెలు
34	6	[illegible]	[illegible]	100	15	చతం	శతం
38	1	[illegible]	[illegible]	103	16	గల్చన-కిర్యోషన్	(చదువు)
39	12	[illegible]	[illegible]	104	16	గావించె	గావించి
,,	13	[illegible]	[illegible]	105	15	సేవకా	సేనకా
40	4-5	[illegible]	([illegible])	106	7	వేయని	లేయని
,,	16	[illegible]	ముక్త	110	22	పురుహో	పురుహూ
45	6	[illegible]	[illegible]	114	7	కశ్యప	కశ్యపప
50	5	[illegible]	[illegible]	120	16	ప్రారంమె	ప్రారంబో
51	11	[illegible]	[illegible]	121	13	దితి	నదితి
53	9	[illegible]	[illegible]	,,	16	పాశ్రివ	పాశ్రిమ
54	10	[illegible]	[illegible]	124	7	బలలిం	బలిం
59	1	[illegible]	బూన్చిన	,,	13	ఆసుధామయ	(చదువు)
62	16	[illegible]	పడిపోయి	133	19	యతిధైర్యంబును	,,
,,	17	[illegible]	[illegible]	140	7	హరిహరతత్త్వ	,,
66	9	[illegible]	[illegible]	143	12, 15	[illegible], గూర్చుండి	,,
67	23	[illegible]	[illegible]	146	2, 24	బుక్నామాత్మ, గరుడ	,,
74	18		[illegible]	151	10, 20, 22	[illegible], తాగ్రిగుచు,	
76	17	[illegible]	[illegible]			నాచ్చుచు	,,
77	18	[illegible]	[illegible]	156	6, 12	శ్వాగతం,	వాగ్విభ ,,
79	11	[illegible]	[illegible]చంద్ర	158	22	నాపాల	నాపాలి
81	12	[illegible]	[illegible]	160	8	[illegible]	(చదువు)

పుట.	పం.	తప్పు.	ఒప్పు	పుట.	పం.	తప్పు.	ఒప్పు
162	21. 24.	కొక్కిరక, బక్కో	నే(చదువు)	218	4, 10, 12.	మనుము. భవ్రి,	
164	11	కనుచు,	ననుచు ,,			గాంచెదవు	(చదువు)
169	16. 19	పేనుందు, పరమాత్మ	,,	223		వాంతలు పెట్టుకుందు మె	,,
175	11. 13	పుణ్యాస్నము,	గల్ల ,,	228	11	వాదివీరవారము	,,
179	17	లాత్మ్రంము	,,	230	14	కొక్కడ నేని	,,
180	1	మెమురేగ	,,	232	5	యమ్యాతాగ్రి	,,
187	2	యోద్ధ్ర వేని	,,	234	7	విపృఘుండు	,,
188	17, 19. 20	ముక్కలు, న్నలిగా,	,,	236	11	జెనుకచక్కని	,,
		గరిని	,,	237	6	గూల్చితొల్లి	(చదువు)
189	21	గట్టిన	గట్టిన	238	18	నన్ను క్షేమ	,,
197	10	చూకుండు	చూడుండు	239	3	వచ్చునేనునీ	,,
199	9, 12	మనసి, పరమశం	(చదు)	240	1, 18, 22, 26	వు డరీకా,	
201		కమండలల్	,,			పెరిగనమ్మ, కాంపరుల, పెట్టదమ్మ,	,,
204	13	తెలుంగ	తెలుంగు	241	12	న్నిల్పుచూ. 19 లొనర్చిత,	,,
205	22	ధములీ	(దుచవు)	245	24	ముట్టె	ముట్టి
208	22	సమత్వ	,,	246	10	చంమ్రి	చుందుర్రి
212	8	మంతుర్రిలు	,,	247	19	సత్యసం, 21 లభించు	(చదువు)